28-01Pg1fV.qxd:28-01Pg1fV.qxd 1/1/02 6:33 AM Page 1


సాహితీ వనం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-1-2026 బుధవారం సంపుటి: 31 సంచిక: 357 పేజీలు: 16 వెల: 6.50


ఫుట్‌బాల్ మైదానంలో కాల్పులు, 11 మంది మృతి 5లో

ఇరాన్‌పై దాడికి అమెరికా యుద్ధనౌక సిద్ధం








ఇయు-భారత్ వాణిజ్య ఒప్పందం సందర్భంగా మంగళవారం న్యూఢిల్లీలో యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియోతో ప్రధాని మోడి

## ఇయు-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్యం

- ఇండియా వాణిజ్య చరిత్రలోనే అతిపెద్ద డీల్
- 180 బిలియన్ యూరోల స్థాయికి వాణిజ్యం
- ఇయు దేశాల్లో 8 లక్షల భారతీయులు
- ఒప్పందం అనంతరం మీడియాతో ప్రధాని మోడీ, ఇయు నేతలు

**న్యూఢిల్లీ,జనవరి 27:** భారత్ - యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎఫ్‌టీఏ భారత వాణిజ్య చరిత్రలోనే అతి పెద్దదిగా ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఇది కేవలం వాణిజ్య ఒప్పందం మాత్రమే కాకుండా, ఇరుదేశాల సంక్షేమానికి బ్లూప్రింట్‌గా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందంతో భారత వాణిజ్యంలో సరికొత్త శకం ప్రారంభమవుతుందని ఆశాభావంవ్యక్తంచేశారు. మంగళవారం దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో >>2

రెండు దశాబ్దాల కృషికి చిహ్నం: ప్రధాని మోడీ 2లో

## 10 జిల్లాల్లో 20 పైగా సాగునీటి ప్రాజెక్టులు

- పూర్వోదయ నిధులతో సమగ్రాభివృద్ధి
- పెండింగ్ ప్రాజెక్టులు తొలుత పూర్తి చేద్దాం
- డిమాండ్‌కు అనుగుణంగా ఉద్యాన ఉత్పత్తులు
- రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో ఉద్యానవన అభివృద్ధిపై సమీక్షించిన సిఎం చంద్రబాబు



మంగళవారం అమరావతిలో ఉద్యానరంగం అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ.జనవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** గ్లోబల్ మార్కెట్లో డిమాండ్‌కు అనుగుణంగా ఉద్యాన ఉత్పత్తులు పండించాలని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. దానికి అనుగుణంగా అభివృద్ధికి ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పతులను పండించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని సిఎం సూచించారు. 10 జిల్లాలను ఉద్యాన రంగానికి కేంద్ర బిందువుగా చేపట్టే సమీకృత అభివృద్ధి ప్రణాళికలపై మంగళ వారం సిఎం క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్య మంత్రి చంద్రబాబు సమీక్షించారు. పూర్వోదయ, సాస్కీ, రాష్ట్ర ప్రభుత్వ నిధుల వినియోగంలో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఇదే సమయంలో సీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని పూర్తిగా నిరక్ష్యం చేసిందని... చాలా వరకు ప్రాజెక్టులను పెండింగులో పెట్టేసిందని మంత్రులు నిమ్మల, పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. 10 జిల్లాల పరిధిలో ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని... అలాగే తక్కువ నిధులను కేటాయిస్తే త్వరగా పూర్తయ్యే ప్రాజెక్టులను తొలుత చేపట్టాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఈ ఏడాదిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే గత ప్రభుత్వం నిరక్ష్యం వల్ల కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గాలేరునగరి ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను కడప వరకు తీసుకెళ్లే అంశంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ దిశగా సుమారు 20కు పైగా ప్రాజెక్టులను అభివృద్ధి చేయాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. మొత్తంగా ఈ ప్రాజెక్టుల ద్వారా కొత్తగా 8.87 లక్షల ఎకరాల ఆయకట్టు, అలాగే 4.30 లక్షల ఎకరాల స్థిరీకరణకు నీళ్లు అందించవచ్చని అధికారులు సిఎంకు తెలిపారు. సీమ ప్రాజెక్టులతో పాటు... ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలవరం ఎడమ కాల్వ పనులు పూర్తి అయితే గోదావరి జలాలను ఉత్తరాంధ్ర వరకు తీసుకెళ్ల వచ్చన్నారు. అప్పుడు పోలవరంవంశధార నదుల అనుసంధానం ప్రాజెక్టు చేపట్టవచ్చని సూచించారు. ఈలోగాఉత్తరాంధ్ర ప్రాంతం >>2

## వ్యక్తిత్వ హక్కులపై ఢిల్లీ హైకోర్టుకు అకీరా నందన్

### ఎఐ సినిమా లవ్‌స్టోరీపై నిషేధం విధించిన కోర్టు

### యూట్యూబ్, ఫేస్‌బుక్‌కు నోటీసులు



**విజయవాడ.జనవరి 27.ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కుమారుడు అకీరా నందన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి రూపొందించిన ఓ సినిమాతో తన వ్యక్తిత్వం, గోప్యతా హక్కులను ఉల్లంఘించారని తన పిటిషన్‌లో ఆరోపించాడు. ఎఐ మార్ఫింగ్ డీప్ ఫేక్ టెక్నాలజీతో రూపొందించిన ఈ సినిమాలో తన ముఖ కవళికలు, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించారని పిటిషన్‌లో పేర్కొన్నాడు అకీరా. ఎఐ సినిమాతో పాటు, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్‌లలో పెద్ద సంఖ్యలో తన పేరుతో >>2

## కార్మిక హక్కుల భద్రతకే కొత్త లేబర్ కోడ్

### కేంద్ర కార్మిక శాఖమంత్రి శోభాకరంద్లజే

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** కార్మికుల హక్కుల పరిరక్షణ, ఉపాధి అవకాశాల పెంపుతోపాటు పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించడమే కొత్త లేబర్ కోడ్‌ల ప్రధాన లక్ష్యమని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లజే తెలిపారు. స్థానిక నోవాటెల్ హోటల్‌లో మంగళవారం కొత్త కార్మిక సంస్కరణలపై ప్రాంతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సేలో కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లజే మాట్లాడుతూ.. దేశంలో నవంబర్ 21న కొత్త లేబర్ కోడ్ (కార్మిక చట్టం) అమలులోకి వచ్చిందన్నారు. ఈ కొత్త చట్టం రాబోయే రోజుల్లో ఉద్యోగులు, యజమానుల జీవితాల్లో గొప్ప మార్పును తీసుకువస్తుందన్నారు. మన దేశంలో బ్రిటిష్ కాలం నాటి 29 పాత చట్టాలు అమలులో ఉండేవన్నారు. ఆ చట్టాలు మన కార్మికులకు అనుకూలంగా తీసుకురాలేదన్నారు. నవభారతంలో, కొత్తతరం కోసం కొత్త చట్టాలఅవసరం ఉందన్నారు. దీన్ని గుర్తించిన ప్రధాన మంత్రి నరేంద్ర



మంగళవారం విజయవాడలో జరిగిన సదస్సులో కేంద్ర మంత్రి శోభా కరంద్లజే, రాష్ట్ర మంత్రి వాసంసెట్టి సుభాష్

మోడీ నాయకత్వంలో కార్మిక మరియు ఉపాధి శాఖ ఈ కొత్త చట్టాలను తీసుకువచ్చిందన్నారు. కార్మిక రంగం అనేది రాష్ట్రాల పరిధిలోకి వచ్చే అంశమని, దీని అమలు బాధ్యత >>2

## ఇది 'డబులింజన్' బుల్లెట్ రైలు

### టిడిపి బలం, బలగం కార్యకర్తలే

- మంత్రులు వారానికోసారి పార్టీ కార్యాలయానికి రావాలి
- అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు
- పార్లమెంటరీ కమిటీ వర్క్‌షాప్‌లో మంత్రి లోకేష్
- శిక్షణ తరగతులను ప్రారంభించిన మంత్రి



మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్‌లో మంత్రి లోకేష్

**విజయవాడ, జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** "మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలి. తెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలు. పార్టీ అంటే కమిట్‌మెంట్ ఉంది కాబట్టే పార్టీ కమిటీల్లో బాధ్యత కల్పించాం. దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సిబిఎన్. అనేక పరిశ్రమలు ఎపికి వస్తున్నాయంటే కారణం చంద్రబాబు" అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్‌ను టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతులకు ఇటీవల నియమించిన 25 పార్లమెంట్ నియోజకవర్గాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులందరూ హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ "పార్లమెంట్ కమిటీల్లో మొదటిసారి ఎన్నికైన వారు 83శాతం మంది ఉన్నారు. సీనియర్లను, జూనియర్లను సమానంగా గౌరవిస్తా, పనిచేసే వారిని ప్రోత్సహిస్తాను. దానికి మీరో ఉదాహరణ" అని పేర్కొన్నారు.

దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తలు ఒక్క తెలుగు దేశానికే సొంతం. మన బలం, బలగం మన కార్యకర్తలు అని అన్నారు. "దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సిబిఎన్, ఆయన ఎప్పుడూ ఓ ట్రెండ్ సెట్టర్. 75 యేళ్ల వయసులో కూడా యువకుడిలా పనిచేస్తున్నారు. ఆయనలో ముగ్గురు 25 ఏళ్ల యువకులు ఉన్నారు. ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు సేవ చేయాలని నిత్యం ఆలోచించే వ్యక్తి >>2

## ఇంజినీరింగ్ విద్యార్థి హాస్టల్ గదిలో ఆత్మహత్య

### నారాయణవనంలో విషాదం

**నారాయణవనం(తిరుపతి జిల్లా), జనవరి 27 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా పుత్తూరు సమీపం నారాయణవనం మండలం పరిధి సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం (ఇఇఇ) బిటెక్ చదువుతున్న ప్రదీప్‌కుమార్(19) ఓ ప్రవేటు హాస్టల్ గదిలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. విద్యార్థి ఆత్మహత్యకు సంబందించి వివరాలుఇలా వున్నాయి. కర్నూలు జిల్లా పత్తికొండకు చెందిన కృష్ణమూర్తి కుమారుడు ప్రదీప్ >>2

నరసరావుపేటలో మరో విద్యార్థి ఆత్మహత్య 2లో

## పార్టీకి పనిచేయకపోతే బాధ్యత నుంచి తప్పిస్తా

- పార్లమెంటరీ కమిటీల సమావేశంలో సిఎం చంద్రబాబు
- యువ నాయకత్వంపైనే పార్టీ భవిష్యత్తు

**విజయవాడ.జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** భవిష్యత్తులో కూడా ఓటమి చవి చూడని పార్టీగా రాష్ట్రంలో టిడిపికి గట్టిపునాదులు వేయాలని ఆ పార్టీ జాతీయ నేత, సిఎం చంద్రబాబు అన్నారు. 43 యేళ్ల మన పార్టీకి 48 యేళ్ల యువ నాయకత్వానికి బాధ్యత అవసరమన్నారు. ఇప్పుడు సగటున ఆ వయస్సు వారే మన పార్టీ కీలక నాయకులు ఉన్న విషయం గమనించాలన్నారు. పార్లమెంటరీ కమిటీలతో చంద్రబాబు సమావేశం ముగిసింది. పార్టీ కోసం పనిచేయని వారిని తప్పించేందుకు వెనుకాడనని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎవరికైనా పార్టీనే కీలకమని ఈ సందర్భంగా సిఎం గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రతీ బూత్‌లో 10 ఓట్లు పెరగాలే కానీ తగ్గకూడదని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించి చెప్పే బాధ్యత పార్లమెంట్ అధ్యక్షులు తీసుకోవాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

**హంద్రీనీవా నీరు తెస్తామని డ్రామాలు:** పవిత్రమైన తిరుమల వేంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డూలో కల్తీ నెయ్యి కలిపారని సిఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. పాలు లేకుండానే నెయ్యి తెచ్చారనీ, దాన్ని కూడా సమర్థించుకుంటున్నారంటే ఏం చేయాలని ఆక్షేపించారు. కుప్పంలో హంద్రీనీవా నీరు తెస్తున్నామని డ్రామా ఆడారని దుయ్యబట్టారు. మరుసటి రోజు గేటు ఎత్తుకుపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండను కూడా పూర్తి చేయకుండా జాతికి అంకితం చేశారని మండిపడ్డారు. మనం చేసే పనులు ఎంత ముఖ్యమో తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ తిప్పి కొట్టడం అంతే ముఖ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. సోషల్ మీడియా, మీడియాలోనే కాదు. మౌత్ టు మౌత్ కూడా చెప్పాలనీ, అప్పుడే అందరిలో అర్థమవుతుందని సిఎం చంద్రబాబు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. 4వ సారి ముఖ్యమంత్రి అయినా సామాన్య కార్యకర్తలానే సీఎం చంద్రబాబు పార్టీ శిక్షణ >>2



మంగళవారం మన్యం జిల్లా శంబర గ్రామంలో అత్యంత వైభవంగా జరిగిన సిరిమాను సంబరం

## అంబరాన్నంటిన సిరిమాను సంబరం

### అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి సంధ్యారాణి

**మక్కువ (పార్వతీపురం మన్యం జిల్లా), జనవరి 27 ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత పోలమాంబ అమ్మవారి సిరిమాను సంబరం మంక్కువ మండలం శంబర గ్రామంలో వైభవంగా జరిగింది. సిరిమాను సంబరాన్ని తిలకించేం దుకు రాష్ట్రం నలుమూలల నుండి పక్క రాష్ట్రాల నుండి సుమారు రెండున్నర లక్షల పైగా భక్తులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి >>2

28-01Pg2exHNWMJQE.qxd:28-01Pg2exHNWMJQE.qxd 1/1/02 6:34 AM Page 1





మంగళవారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయిన పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల

# రాహుల్‌తో షర్మిల భేటీ

**విజయవాడ,.జనవరి 27,ప్రభాతవార్త ప్రతినిధి:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఢిల్లీలో మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంలో రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై ఆమె రాహుల్‌గాంధీతో చర్చింరారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించేందుకు రాష్ట్రంలో చేసే పోరాటంలో పాల్గొనాలని రాహుల్‌ని కోరారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకానికి ఫిబ్రవరి 2తో 20 ఏళ్లు పూర్తవుతున్నాయి. బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసిందనే అంశంపై షర్మిల్ రాహుల్‌తో మాట్లాడారు. ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరణకు ఎపిలో భారీ ఎత్తున ఉద్యమం చేపడుతున్నట్లు వివరించారు. ఉపాధి హామీ పథకాన్ని తొలుత ప్రారంభించింది ఎపిలోనే అని రాహుల్‌కు ఆమె వివరించారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిన బండ్లపల్లి నుంచి రాష్ట్రంలో ఉద్యమం ప్రారంభిస్తామని రాహుల్‌కు తెలిపారు. రాహుల్‌తో భేటీ అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడుతూ ఉపాధి హామీ పోరాటానికి రాష్ట్రానికి రావాలని రాహుల్‌ని ఆహ్వానించినట్లు వివరించారు. రాహుల్ గాంధీ వచ్చేందుకు అంగీకరించారన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు.

## ఎపి సచివాలయ సిఎస్ఓ మల్లికార్జునరావుకు
# ఇండియన్ పోలీస్ మెడల్



**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం ముఖ్య భద్రతాధికారి(సిఎస్ఓ)గా పని చేస్తున్న పోలవరపు వెంకట శేష నాగ మల్లికార్జునరావుకు భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక మెడల్ అయిన మెరిటోరియస్ సర్వీస్ మెడల్ (ఇండియన్ పోలీస్ మెడల్)ను జనవరి 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం సిఎస్ఓగా పనిచేస్తున్న మల్లికార్జునరావు కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు వాస్తవ్యులు వీరి బాల్యం మరియు విద్యాభ్యాసం గుడివాడలోను, ఉన్నత విద్యాభ్యాసం విజయవాడలోను సాగింది. 1989వ సంవత్సరంలో ఐటిబిపి (పారా మిలటరీ)లో కులు,హిమాచల్ ప్రదేశ్‌లో ట్రైనింగ్ చేసి అక్కడ నుంచి వివిధ యూనిట్లో ఢిల్లీ,హర్యానా,చండీగఢ్ నందు విధులు నిర్వర్తించారు. అనంతరం 1993 సెప్టెంబరులో ఐటిబిపి నుంచి పర్మినెంట్ అబ్జర్వేషన్ మీద ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం (ఎపి ఎస్పిఎఫ్)లో చేరారు. మల్లికార్జునరావు ఎపి ఎస్పిఎఫ్ లో 1993 నుంచి వివిధ యూనిట్స్‌లో అనగా డిజి ఎస్పిఎఫ్ హెడ్ క్వార్టర్స్ హైదరాబాద్,ఐడిపిఎల్,ఏపీ హైకోర్టు, కెటిపిఎస్ పాల్వంచ,ఆర్టిపిపి కలముల,టిటిడి తిరుమల,ఓఎన్జిసి రాజమండ్రి,కడప, రాజమండ్రి, విజయవాడ విమానాశ్రయాల్లోను, జిపిపి విజయవాడలో పని చేశారు. అదే విధంగా విజయవాడ జోన్ కమాండెంట్ కార్యాలయంలో డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారిగా,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గాను విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఎపి సచివాలయంలో ముఖ్య భద్రతాధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. అంతేగాక ఐటిబిపి మరియు ఎపిఎస్పిఎఫ్‌లో 1989 నుంచి చేసిన సేవలు గుర్తించి క్యాష్ రివార్డ్స్ 27,గుడ్ సర్వీస్ ఎంట్రీస్17 కమెన్డేషన్08 ఏప్రిసియేషన్04 మరియు ఏపీ పోలీస్ మెడల్స్ అనగా 2006 ఏపీ పోలీస్ సేవా పథకం,2013లో ఏపీ ఉత్తమ సేవా పథకం వంటి అవార్డులు పొందారు. ఐటిబిపి మరియు ఏపీఎస్పీఎఫ్ లో చేసిన 36 సంవత్సరాల సేవల్లో భాగంగా ఎన్నో రివార్డ్స్,అవార్డ్స్ మరియు పథకాలు పొందిన ప్రస్తుత సచివాలయం ముఖ్య భద్రతాధికారైన అసిస్టెంట్ కమాండెంట్ మల్లికార్జున రావు సేవలను గుర్తించి భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక మెడల్ అయిన మెరిటోరియస్ సర్వీస్ మెడల్ (ఇండియన్ పోలీస్ మెడల్)ను జనవరి 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. మల్లికార్జున రావుకు ఇండియన్ పోలీస్ మెడల్ రావడం పట్ల ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్సన్ ఫోర్సు డిజి,ఐజి, కమాండెంట్లు,ఏపీఎస్పీఎఫ్ సెక్రటేరియట్ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఢిల్లీ హైకోర్టుకు అకీరా నందన్

>> నకిలీ ప్రొఫైల్స్, సోషల్ మీడియా పేజీలు ఉన్నాయని, వాటిని తొలగించాలని హైకోర్టును అకీరా నందన్ అభ్యర్థించాడు. అతడి పిటిషన్ స్వీకరించిన హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఎఐ సాయంతో తీసిన ఓ లవ్ స్టోరి సినిమాపై హైకోర్టు నిషేధం విధించింది. కృత్రిమ మేధస్సు, డీప్ ఫేక్ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా అకీరా నందన్ పేరు, ఇమేజ్, పోలిక, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించడం దోపిడీ చేయడమేనని హైకోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వక్రీకరించిన కంటెంట్‌ను రూపొందించడం ద్వారా అతని గోప్యతా హక్కును ఉల్లంఘించడమేనని పేర్కొంది.
ఈ వీడియోకు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలు తొలగించాలని, ఐపి వివరాలను బహిర్గతం చేయాలని మెటా, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్ బుక్, ఎక్స్ సంస్థలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణ జస్టిస్ తుషార్ రావు ధర్మాసనం ముందు జరిగింది. అకీరా నందన్ తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. గూగుల్‌తరఫున ఆదిత్యాగుప్తా, మెటాతరఫున వరుణ్‌పాఠక్ న్యాయవాదులు కోర్టులో హాజరయ్యారు.

# నరసరావుపేటలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**నరసరావుపేట క్రైమ్, జనవరి 27, ప్రభాతవార్త :** నరసరావుపేట ఆక్స్ ఫర్డ్ విట్ ఇంటర్ కళాశాల విద్యార్థి కొరకుల బాల కోటిరెడ్డి(17) అనే సీనియర్ ఇంటర్ విద్యార్థి హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దారుణ ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికుల సమాచారం ప్రకారం బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామానికి చెందిన బాల కోటిరెడ్డి ఆక్స్ఫర్డ్ విట్ ఇంటర్మీడియట్ కళాశాలలో సీనియర్ ఇంటర్ చదువుతున్నాడు. రాత్రి హాస్టల్ గదిలో ఒంటరిగా ఉండగా, ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడని తెలుస్తోంది. హాస్టల్ వార్డెన్ మరియు రూమ్‌మేట్లు గది తలుపు తెరిచి చూడగా అతడు ప్రాణాలు కోల్పోయి ఉన్నాడని గుర్తించారు. వెంటనే స్థానికులు మరియు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. ప్రాథమికంగా ఇది ఆత్మహత్యే అని నిర్ధారించారు. అయితే ఆత్మహత్యకు కారణాలు ఏమిటనే విషయంలో స్పష్టత లేదు. చదువు ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు లేదా ఇతర కారణాలు ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. దర్యాప్తు కొనసాగుతోంది.

# కార్మిక హక్కుల భద్రతకే కొత్త లేబర్ కోడ్

>> రాష్ట్రాలదే అన్నారు. అందుకే వివిధ ప్రాంతాల్లోని అధికారులు, మంత్రులతో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. కొత్త లేబర్ కోడ్ ద్వారా కార్మికుల జీవితాల్లో ఎలాంటి మార్పులు తీసుకురావాలి, ఇ.పి.ఎఫ్.ఓ ఇ.ఎస్.ఐ సౌకర్యాలను అసంఘటిత రంగంలోని 90 శాతం కార్మికులకు ఎలా అందించాలి అనే అంశాలపై చర్చిస్తున్నామన్నారు. కొత్త చట్టాల ప్రకారం మహిళలకు సమాన పనికి సమాన వేతనం లభిస్తుందన్నారు. పని పూర్తి చేసిన ఒక వారంలోపే వేతనాలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇలాంటి ఎన్నో మార్పులను రాష్ట్రస్థాయిలో, తాలూకా, జిల్లా స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంపై అధికారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.. ఇదివరకే గోవా, జైపూర్‌లలో సమావేశాలు జరిగాయని ఇప్పుడు విజయవాడలో ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. త్వరలో లక్నో, గౌహతి ల్లో కూడా నిర్వహిస్తామని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజె తెలియజేశారు.
రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ మాట్లాడుతూ.. గోవా, జైపూర్ తర్వాత ఈ మూడవ ప్రాంతీయ సదస్సు మన రాష్ట్రం విజయవాడలో జరగడం గర్వకారణమన్నారు. కొత్త కార్మిక చట్టాల పట్ల కార్మికుల్లో ఉన్న అపోహలను తొలగించడానికి, వారిలో అవగాహన కల్పించడానికి ఈ సమావేశం దోహదపడుతుందన్నారు. మహిళల భాగస్వామ్యం పెంచి, వారి భద్రత కోసం పని ప్రదేశాల నుండి ఇంటి ముంగిట వరకు రక్షణ కల్పించడం జరుగుతుందున్నారు. లింగ వివక్ష లేకుండా పురుషులతో సమానంగా వేతనాలు అందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నంలో 50 సీట్ల ఈఎస్ఐ మెడికల్ కాలేజీ, అమరావతిలో కొత్త మెడికల్ కాలేజీతో పాటు 150 పడకల సెకండరీ కేర్ హాస్పిటల్, 500 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, నెల్లూరు, శ్రీసిటీ, గుంటూరు, కర్నూలులో ఈఎస్ఐ ఆసుపత్రుల కోసం భూముల కేటాయింపు, విజయనగరంలో ఈఎస్ఐ ఆసుపత్రి పనుల ప్రారంభం జరుగుతుందన్నారు. పని ప్రదేశాల్లోనే వైద్య శిబిరాల ద్వారా షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధుల గుర్తింపు, ఐటీ ఆధారిత డిజిటల్ సిస్టమ్స్, ఆన్‌లైన్ సేవల ద్వారా పారదర్శకతను పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బ్రిటిష్ కాలం నాటి పాత చట్టాలను సవరించి, కార్మికుల ఆరోగ్యం, భద్రత, న్యాయం కోసం నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను తీసుకువచ్చామని, వీటిపై మీడియా మిత్రులు కూడా అవగాహన కల్పించాలని కోరుతూ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలియజేశారు.

# బాధ్యత నుంచి తప్పిస్తా

>> తరగతుల్లో పాల్గొన్నారు. టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో జరుగుతున్న పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. వర్క్ షాప్ జరుగుతున్న గదుల్లోకి వెళ్లిన అధినేత చివరి సీట్లో కూర్చుని శిక్షణ తరగతులను ఫాలో అయ్యారు. నూతనంగా ఎంపికైన పార్లమెంట్ అధ్యక్షులకు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు నిర్వహించిన శిక్షణ తరగతికి చంద్రబాబు హాజరయ్యారు. నాయకులు చెప్పేది శ్రద్ధగా విని వర్క్ షాప్ జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ రోజు ఉదయం నుంచి పార్టీ కార్యాలయంలోనే ఉన్న మంత్రి నారా లోకేష్ ప్రతి గదిలోకి వెళ్లి వర్క్ షాప్‌లోని అన్ని బృందాల సభ్యులతో ముచ్చటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన వర్క్ షాప్‌లో సిఎంతో పాటు నారా లోకేశ్ పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులు

>> లోని ప్రాధాన్యతల వారీగా నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

**ప్రపంచంలో అతిపెద్ద ఉద్యాన క్లస్టర్ గా రాయలసీమ..**

ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఉద్యాన పంటల సాగు అపారంగా పెరిగే అవకాశం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. మొత్తం 10 జిల్లాల్లోని 201 క్లస్టర్లు, 303 మండలాల్లో ఉద్యాన పంటలను అభివృద్ధి చేసేలా ప్రతిపాదించినట్టు మంత్రి అచ్చెన్నాయుడు సిఎంకు తెలిపారు. అలాగే ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని మూడేళ్లల్లో 8.41 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు విస్తరించేలా ప్రణాళికలు చేపట్టినట్టు వివరించారు. రాయలసీమ ప్రాంతం ఉద్యాన ఉత్పత్తుల విషయంలో దేశంలోనే అగ్ర స్థానంలో ఉందని... ప్రపంచంలోనే అతిపెద్ద క్లస్టర్‌గా రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాలను అభివృద్ధి చేయాలని సిఎం సూచించారు. దుబాయికి చెందిన డిపి వరల్డ్ సంస్థ ఎపిలో ఉద్యాన క్లస్టర్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి సమావేశంలో వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో రాయలసీమ ప్రాంతం ఉద్యాన రంగంలో అభివృద్ధి చెందడానికి ఆస్కారం మెండుగా కన్పిస్తోందని.. దీనికి అనుగుణంగా ఎకో సిస్టం డెవలప్ అభివృద్ధి చేయాలని సిఎం స్పష్టం చేశారు. దీంట్లో భాగంగా అంతర్జాతీయ విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. అలాగే స్థానికంగా ఉద్యాన రంగ అభివృద్ధికి అవసరమైన రూరల్ రోడ్ నెట్ వర్క్, లాజిస్టిక్స్, మార్కెట్ కనెక్టివిటీ, గ్లోబల్ కనెక్టివిటీ వంటి అంశాలపై ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. పూర్వోదయ ద్వారా వచ్చే నిధులతో పాటు ఉద్యాన రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను సాధించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పోర్ట్ కనెక్టివిటీ, గోదాములు, కోల్డ్ చైన్ తదితర లాజిస్టిక్స్ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్ సహ ఆర్థిక, ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన, పోర్టులు, ఆర్ అండ్ బి శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జిల్లాల్లో ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయనున్న ఇరిగేషన్ ప్రాజెక్టులు, కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, పాలేరు రిజర్వాయర్, మల్లెమడుగు లిఫ్ట్ రిజర్వాయర్, శ్రీ బాలాజీ రిజర్వాయర్, కుప్పం బ్రాంచ్ కెనాల్, పుంగనూరు బ్రాంచ్ కెనాల్, మూలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, హంద్రీనీవా ప్రధాన కాల్వ పనులు, అట్లూరు-పాడుమెర్లపాక ఎస్ఎస్ఎల్సీ, నీవా బ్రాంచ్ కెనాల్ పనులు, జీడిపల్లిభైరవానితిప్ప లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, జీడిపల్లి- అప్పర్ పెన్నార్ ఎత్తిపోతలు, అనంతలో కమ్యూనిటీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్, మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులు, పేరూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, కడప, కోడూరు వరకు గాలేరు- నగరి సుజల స్రవంతి, అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు, పశ్చిమ కర్నూలుకు నీళ్లిచ్చేలా వేదవతి అలగనూరు, గాజులదిన్నె ప్రాజెక్టులు ఉన్నాయి. ఏడు జిల్లాల్లో 1011 మైనర్ ఇరిగేషన్ చెరువుల అభివృద్ధి పనులున్నాయి.

# ఇది 'డబులింజన్' బుల్లెట్ రైలు

>> చంద్రబాబు" అని లోకేష్ పేర్కొన్నారు. చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అయితే.. టీం 11 కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్లు అని ఎద్దేవా చేశారు.

**ఒక్క పెన్షన్‌లకే ఏడాదికి రూ.30వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం**

"ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని పద్ధతి ప్రకారం నిలబెట్టుకుంటున్నాం. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా రూ.4వేల వృద్ధాప్య పెన్షన్ చెల్లిస్తున్నాం. వికలాంగులకు రూ.6వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు చెల్లిస్తున్నాం. ఒక్క పెన్షన్‌లకే ఏడాదికి రూ.30వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలుచేస్తున్నాం" అని మంత్రి లోకేష్ వివరించారు. "చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చెప్పుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. 2019 ఎన్నికల ముందు హామీ ఇవ్వకపోయినా రూ.వెయ్యి పెన్షన్‌ను రూ.2వేలకి పెంచాం. గత ప్రభుత్వం పెన్షన్ వెయ్యి పెంచడానికి ఐదేళ్లు తీసుకుంది. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి పెన్షన్ పెంచి రూ.4వేలు చేశాం. ఇవన్నీ ప్రజలకు వివరించాలి. మనం పనులు చేయడం ఎంత ముఖ్యమో.. చేసిన పనులు చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం" అని లోకేష్ పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలని తాను కోరుకుంటున్నానని అన్నారు.

**రాజకీయాల్లో యువతను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉంది**

"యువత రాజకీయాల్లోకి రావాలి. అన్ని కమిటీల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. యువతను కూడా ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉంది. అన్ని పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల్లో దామాషా ప్రకారం సామాజిక న్యాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. పార్టీ పదవుల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలి. మహిళలను కించపరిచే పదాలను విడనాడాలి. పార్టీలో మహిళలను గౌరవించాలి. తెలుగుజాతి కోసం పుట్టిన పార్టీ టిడిపి. ప్రపంచంలో ఏ రంగం చూసినా తెలుగువారు నెం.1గా ఉండే విధంగా మనం కృషిచేయాలి. అదే మన లక్ష్యం" అని లోకేష్ పేర్కొన్నారు.

**పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు లాంటిది**

"పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు లాంటిది. పార్టీ కార్యాలయానికి సమయం కేటాయించాలి. చంద్రబాబు ఎంత పని ఒత్తిడి ఉన్నా వారానికోసారి పార్టీ కార్యాలయానికి వస్తున్నారు. కార్యకర్తలను కలుస్తున్నారు. అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్లు ఉన్నా.. ఎపిలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు, పవనన్న కలిసికట్టుగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. విశాఖ ఉక్కును కాపాడుకోగలిగాం. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. పోలవరం పనులు పరిగెడుతున్నాయి. విశాఖకు పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. రైల్వేజోన్ ఏర్పాటుచేసుకున్నాం. త్వరలో కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకువస్తాం. కేంద్ర సహకారం లేకపోతే మనం అనుకున్న కార్యక్రమాలు చేయలేం. దీనిని అందరూ గుర్తుపెట్టుకోవాలి" అని పార్టీ శ్రేణులకు లోకేష్ సూచించారు. అనంతరం మంత్రి లోకేష్ నిత్య విద్యార్థిలా మారి శిక్షణ తరగతులకు హాజరయ్యారు. శిక్షణ తరగతుల్లో వెనుక కూర్చొని పాఠాలు విన్నారు. వర్క్ షాప్ జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. అంతకుముందు వర్క్ షాప్‌లో పాల్గొనేందుకు పార్టీ కార్యాలయానికి వచ్చిన పార్లమెంటరీ పార్టీ కమిటీ సభ్యులకు మంత్రి లోకేష్ స్వయంగా ఆహ్వానం పలికారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి ఫోటోలు దిగారు.

## వారం - వర్జ్యం

28-01-2026, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శ్రావణ కార్తె
దశమి సా.4.34, కృత్తిక ఉ.9.26
వర్జ్యం : రా.12.09-1.38
దు.ఉ.11.58-12.43
శుభసమయం : ఉ.9.00-9.45
సా.5.30-6.15
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం:** ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు లభిస్తాయి. మానసిక ప్రశాంతత పొందుతారు. రాజకీయరంగాల వారికి విదేశీ పర్యటనలు.

**మిథునం:** చేపట్టిన పనులలో అనేకమైన వాటిని విజయవంతంగా పూర్తి చేస్తారు. ధనలాభం పొందుతారు.

**కర్కాటకం :** నూతన వ్యక్తులు పరిచయమై మాట సహాయం అందిస్తారు. ఇంటా బయటా మీదే పై చేయిగా నిలుస్తుంది.

**సింహం:** సన్నిహితుల నుండి అతి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. ఒత్తిడుల నుండి బయటపడతారు.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. కాంట్రాక్టులు లాభిస్తాయి. ఆరోగ్య సమస్యలు కొంత వరకు మెరుగుపడుతాయి.

**తుల :** భూ వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**వృశ్చికం:** రాజకీయ, కళారంగాల వారికి యోగదాయకం. తద్వారా లాభపడడతారు. బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తారు.

**ధనుస్సు:** కొన్ని వాయిదా పద్ధతులలో వస్తువులను కొనుగోలు చేస్తారు. వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం తగదు.

**మకరం:** శ్రమించి అనుకున్న పనులు ఆలస్యంగానైనా పూర్తి చేసి నామమాత్రపు ఫలితాలు సాధిస్తారు.

**కుంభం:** భాగస్వామ్య పెట్టుబడులలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం చెప్పదగినది. ప్రయాణాలు.

**మీనం :** మీ మాట దురుసుతనం వల్ల మిత్రులు సైతం శత్రువులుగా మారే ప్రమాదం ఉంది. జాగ్రత్త వహించండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే జయకృష్ణ

# అంబరాన్నంటిన సిరిమాను సంబరం

>> సంధ్యారాణి, పాలకొండ ఎమ్మెల్యే జయకృష్ణ, తోయక జగదీశ్వరిలు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారిఘటాలను మోస్తూ మొక్కలు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం 2:30కు ప్రారంభం అవ్వాల్సిన సిరిమానోత్సవం ఎన్నడూ లేని విధంగా సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు ప్రారంభం అయ్యింది. అమ్మవారి ఘటాలను సిరిమాను నుంచి మేళతాళాల నడుమ చదురు గుడి నుండి స్థానిక కార్యనిర్వాహక అధికారి బి.శ్రీనివాసరావు,ఆలయ కమిటీ చైర్మన్ నైదాన తిరుపతిరావు మరియు గ్రామ పెద్దలు సమక్షంలో కమిటీ సభ్యులు పూజారి జన్ని పేకాపు జగదీశ్వరరావును భుజాలపై మోసుకుని వచ్చి సిరిమాను అధిరోహింప చేశారు. తొలుత గిరడ వారి ఇంటి వద్ద పూజలు అందుకున్న తదుపరి అమ్మవారు నాయుడుగా పేరొందిన పూడి వారి ఇంటికి వెళ్లి పూజలు అందుకున్నారు. అనంతరం నడిమి వీధి మీదుగా ఎస్సీ వీధి పనుకు వీధినుండి తిరుగు ముఖం పట్టిన అమ్మవారు మరల గొల్ల వీధి మీదుగా సావిడి వీధికి చేరుకున్నారు. సిరిమాను నుండి పూజారిని కిందికి దింపే కార్యక్రమం సాయంత్రం 6:30 గంటలకు ముగిసింది. పూజారి చదురు గుడికి వెళ్లిన వెంటనే సిరిమాను రథాన్ని మూడు రోడ్ల కూడలి సమీపంలో బోల్తా పడవేశారు. దీంతో సిరిమానోత్సవం ముగిసింది. సిరిమాను ముగిసే సమయానికే పారిశుద్ధ్య కార్మికులు ఎన్నడూ లేని విధంగా అప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో ఎక్కడ అపారిశుద్ధ్యానికి తోవ లేకుండా పారిశుద్ధ్య పనులను చేపట్టామని ఎంపిడిఓ అర్జునరావు తెలిపారు. జాతర ముగిసిన అనంతరం వెనుదిరిగిన భక్తులు, మక్కువ రహదారిలో ఎస్ఆర్ పురం ప్రాంతంలో రోడ్లపై వాహనాలు నిలిపివేయడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.

# ఇయు-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్యం

>> జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్, యూరో పియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో కలిసి ప్రధాని మోడీ మాట్లాడారు. భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు తొలిసారి ఇయు నేతలు ముఖ్య అతిథులుగా హాజరైన మరుసటి రోజే కీలక ఒప్పందం కుదరడం చరిత్రాత్మక ఘట్టమని ఆయన అన్నారు. ఇటీవలి సంవత్సరాల్లో భారత్ ఈయూ సంబంధాలు వేగంగా బలోపేతమయ్యాయని చెప్పారు. ప్రజాస్వామ్య విలువలు, ఆర్థిక అనుబంధం, ప్రజల మధ్య బంధాలే దీనికి పునాదిగా నిలిచాయని తెలిపారు. ప్రస్తుతం భారత్ ఇయు మధ్య వాణిజ్యం 180 బిలియన్ యూరోల స్థాయికి చేరిందని వెల్లడించారు. ఎనిమిది లక్షల మందికి పైగా భారతీయులు ఈయూ దేశాల్లో నివసిస్తూ అక్కడి సమాజాలకు సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ పాలన, అభివృద్ధి భాగస్వామ్యం వంటి రంగాల్లో విస్తృత సహకారం కొనసాగుతోందని మోడీ తెలిపారు. ఈ ఒప్పందంతో రైతులు, చిన్న వ్యాపారులు, సేవల రంగానికి చెందినవారికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని స్పష్టం చేశారు. యూరోపియన్ మార్కెట్లకు భారత ఉత్పత్తులకు మరింత విలువ లభిస్తుందని, పెట్టుబడులు పెరుగుతాయని, సరఫరా వ్యవస్థ మరింత బలపడుతుందని అన్నారు. 16వ భారత్ - ఇయు సదస్సు సందర్భంగా ప్రతినిధి స్థాయి చర్చల అనంతరం కీలక ఒప్పందం ఖరారైంది. ఇదే సమయంలో భద్రత, రక్షణ భాగస్వామ్య ఒప్పందం కూడా కుదిరింది. జపాన్, దక్షిణ కొరియా తర్వాత ఆతరహా ఒప్పందం చేసుకున్న మూడో ఆసియా దేశంగా భారత్ నిలిచింది. ఇండియా ఎనర్జీ వీక్ కార్యక్రమంలో మోడీ, భారత్ ఈయూ ఒప్పందాన్ని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా అభివర్ణించారు. ప్రపంచ జిడిపిలో నాలుగో వంతు వాటా కలిగిన రెండు ప్రధాన ఆర్థిక శక్తులను కలుపుతున్న కీలక ఒప్పందమిదని అన్నారు. భారత్ ఇయు మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి 2007లోనే చర్చలు మొదలయ్యాయి. ఆటోమొబైల్స్, వైన్‌పై దిగుమతి సుంకాలు, ఫార్మాస్యూటికల్స్ వంటి అంశాల్లో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మధ్యలో నిలిచిపోయిన చర్చలు 2022లో తిరిగి ప్రారంభమయ్యాయి. గతేడాది ప్రపంచ దేశాలపై ట్రంప్ సుంకాల నేపథ్యంలో ఈ ఎఫ్‌టిఎ కోసం వేగంగా అడుగులు పడ్డాయి.

# రెండు దశాబ్దాల కృషికి చిహ్నం: ప్రధాని మోడీ
## భారత్ ఐరోపా కూటములమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం మరింత విస్తృతం: ఉర్సులా వాండర్‌లేయన్

**న్యూఢిల్లీ,జనవరి 27:** రెండుదశాబ్దాలుగా విస్తృతస్థాయిలో ఇరువైపులా కృషి, కసరత్తులుచేసిన భారత్ ఐరోపా స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందం ఎట్టకేలకు ఖరారయింది. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జరిగిన ఐరోపా కూటమి నేతలతో జరిగిన విస్తృత స్థాయి సమావేశం అనంతరం రెండు దేశాలమధ్య ఒప్పందంపై సంతకాలుచేసారు. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్‌లేయన్, యూరోపియన్ మండలి అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాలు,ప్రధాని నరేంద్రమోడీల సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. భారత వాణిజ్య చరిత్రలోనే ఇది అత్యంత భారీ డీల్ అని ప్రధానిమోడీ పేర్కొనగా భారత్, ఐరోపా మండలి మధ్య వాణిజ్యసంబంధాలను మరింతగా బలోపేతం చేస్తుందని ఐరోపా ప్రతినిధులు హర్షం ప్రకటించారు. ఇది కేవలం వాణిజ్య ఒప్పందంగానే భావించలేమని పరస్పర అభ్యున్నతికి ఒక బ్లూప్రింట్ వంటిదని అన్నారు. ఈ ఒప్పందం అంతర్జాతీయ సమాజానికి స్పష్టమైన సందేశం ఇచ్చిందని భారత్, యూరోపియన్ యూనియన్‌లమధ్య పరస్పర మైత్రీ బంధం మరింత పటిష్టం అయిందన్నారు. హైదరాబాద్‌హౌస్‌లోనే 16వ ఇయు భారత్ సదస్సు వివరాలను కోస్టా వెల్లడించారు. భౌగోళిక స్థిరత్వానికి రెండుదేశాలకు స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందం అత్యంత కీలకమని ఇరువురునేతలు వెల్లడించారు. కొత్తగా భద్రత, రక్షణరంగ భాగస్వామ్యంవల్ల భవిష్యత్తు భద్రతా ముప్పును ముందుగానే సంరక్షించుకోగలమని చెప్పారు. ఇండోపసిఫిక్, ప్రపంచ వ్యాప్తంగాను, ఐరోపా కూటమి దేశాల్లోను మరింత స్థిరత్వాన్ని తెచ్చిపెడుతుందని చెప్పారు. 2030 వైపు ఉన్న వ్యూహాత్మక సమగ్ర అజెండా ఇరువైపులా ఉన్న ప్రాధాన్యతను స్పష్టంచేస్తుందన్నారు. ఇంధనం, కనెక్టివిటీ, మొబిలిటీని మరింత పటిష్టంచేస్తుందని కోస్టా అన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణకు కూడా ఈ ఒప్పందం కీలకం అవుతుందని వుర్సులా వాండర్‌లేయన్ అన్నారు. అన్ని డీల్స్‌కు తల్లిలాంటి ఎఫ్‌ఎటి ఖరారయిందని కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్‌గోయల్ అన్నారు. ఈ ఒప్పందం ప్రకారం 93శాతం భారత ఎగుమతులు 27 యూరోప్ దేశాల్లో ఎలాంటి సుంకాలు ఉండవు. అలాగే లగ్జరీ కార్లు, వైన్ భారత్‌కు దిగుమతులపై కూడా తక్కువ సుంకాలు ఉంటాయి. కొన్నింటిపై అసలు సుంకాలనే తొలగిస్తారు. ఇరువైపులా 200 కోట్లమందికి ఈ వాణిజ్య ఒప్పందం వల్ల ఎంతో మేలు జరుగుతుందని అంచనా. ప్రపంచ జిడిపిలో భారత్; ఐరోపా రెండూకలిపితే 25శాతం వాటాతో ఉన్నాయి. ప్రపంచ వాణిజ్యంలోమూడో వంతు ఉంటుంది. మొత్తం 33 లక్షలకోట్లడాలర్ల ప్రపంచ వాణిజ్యంలో భారత్ ఐరోపా వాణిజ్యం 11 లక్షలకోట్ల డాలర్లమేర ఉంటుందని అంచనా. 20 ఏళ్లనాడే బీజం పడిన ఈ ఒప్పందం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత్‌కు విశిష్ట అతిథులుగా వచ్చిన మరుసటిరోజే ఖరారు కావడం విశేషం. ఇయు భారత్ డీల్‌తో వస్త్ర పరిశ్రమ ఎగుమతులు 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరతాయని అంచనావేస్తున్నారు. యూరోప్ మారెనకట్‌లో భారత్‌నుంచి 5.5 బిలియన్ డాలర్ల ఎగుమతులు ఉన్నాయి.

# రాష్ట్రంలో ప్రశాంతంగా బ్యాంకుల బంద్

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మంగళవారం బ్యాంకుల బంద్ ప్రశాంతంగా జరిగింది. వరుస శెలవుల అనంతరం బ్యాంకులు ఉంటాయని వచ్చిన ఖాతాదారులకు మంగళవారం కుడా మూసి, సిబ్బంది సమ్మె చేస్తుండటంతో నిరాశకు గురయ్యారు. వేతన సవరణ ఒప్పందంలో అంగీకరించిన అంశాలు సహా తమ డిమాండ్లన్నింటినీ నెరవేర్చాలని కోరుతూ బ్యాంక్ ఉద్యోగులు ఆఫీసర్ యూనియన్లు దేశవ్యాప్తంగా మంగళవారం సమ్మె పిలుపు నిచ్చారు. దాంతో ఏపీలోను బ్యాంకు సిబ్బంది సమ్మెకు మద్దతుగా నిలిచారు. ఒక రోజు పాటు ఈ సమ్మె కొనసాగుతుంది. దేశవ్యాప్తంగా గల పలు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సేవలు నిలిచిపోయాయి,యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్‌బియు) ఈ సమ్మెకు పిలుపునిచ్చింది. తొమ్మిది ప్రధాన బ్యాంక్ యూనియన్లకు ఈ సంఘం ప్రాతినిధ్యం వహిస్తుంది.

# హాస్టల్ గదిలో ఆత్మహత్య

>> కుమార్ సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ప్రదీప్‌కుమార్ కళాశాలకు సమీపంలోని ఓ ప్రైవేటు హాస్టల్ మొదటి అంతస్తులోని ఓ గదిలోని సహ విద్యార్థులతో కలిసి వుంటూ చదువుకుంటున్నాడు. అయితే మంగళవారం ఉదయం సుమారు 11గంటల ప్రాంతంలో హాస్టల్ గదిలోనే ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం ప్రదీప్‌కుమార్ కళాశాలకు రాకపోవడంతో అతని స్నేహితుడు ఫోన్ చేశాడు. ఫోన్ తీయకపోవడంతో మధ్యాహ్నం 3గంటలకు హాస్టల్ గదిలోకి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొని వుండడంతో హాస్టల్ నిర్వాహకులు మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం స్థానిక ఎస్ఐ శ్రీనివాసులకు సమాచారం అందించడంతో వెంటనే ఎస్ఐ మృతదేహాన్ని పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని తల్లితండ్రులకు సమాచారం అందించి, విద్యార్థి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడన్న కోణంలో పుత్తూరు రూరల్ సిఐ రవీంద్ర, ఎస్ఐ శ్రీనివాసులు తన సిబ్బందితో కలిసి దర్యాప్తు చేసుకున్నారు. విద్యార్థి ఆత్మహత్యకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

28-1Pg3exHMNWJQEKL.qxd:28-1Pg3exHMNWJQEKL.qxd 1/1/02 6:13 AM Page 1



### రేపు అమరావతి రైతులకు

# మలివిడత ప్లాట్ల కేటాయింపు

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఈ నెల 29న మలివిడత ప్లాట్ల కేటాయింపు జరుగనుంది. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు ఈలాటరీ విధానం ద్వారా ప్లాట్లు కేటాయించనున్నారు. నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా ఈలాటరీ పద్ధతిలో ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. అయితే ముందుగా ఈ నెల 28న లాటరీ నిర్వహించాలని ప్రణాళిక ఉండగా దానిని సీఆర్డీఏ అధికారులు 29వ తేదీకి వాయిదా వేశారు.సీడ్ యాక్సెస్ రోడ్డు అమరావతి నగరానికి ముఖ్యమైన కనెక్టివిటీ ప్రాజెక్ట్. ఈ రోడ్డు నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాలని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇటీవల జనవరి 23న రైతులకు లాటరీ ద్వారా భూములు కేటాయించిన విషయం తెలిసిందే. గతంలో భూ సమీకరణ ఉన్న ప్రాంతాల్లో భూములు వచ్చిన రైతుల్లో కొందరు తమకు వేరే చోట భూములివ్వాలని కోరారు. దీంతో ఈలాటరీ ప్రక్రియను అనుసరించడంతో పలువురు రైతులు అభ్యంతరాలు తెలిపారు. అయితే వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్న సీఆర్డీఏ అధికారులు ఈనెల 29న మరోసారి పూర్తిస్థాయిలో ఈలాటరీ ద్వారా తుది విడతలో ప్లాట్లను కేటాయిస్తామని పేర్కొన్నారు.

### పాదయాత్రకు మూడేళ్లు

## మంత్రి లోకేష్‌కు శుభాకాంక్షల వెల్లువ

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** యువగళం పాదయాత్ర ప్రారంభించి నేటికి మూడేళ్లు పూర్తైంది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా సంబరాలు చేసుకున్నారు. టీడీపీ నేతలు. మంగళవారం ఉదయం పార్టీ కార్యాలయానికి చేరుకున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌కు టీడీపీ నేతలు పెద్దఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. యువగళం పాదయాత్ర మూడేళ్ల సందర్భాన్ని గుర్తుచేస్తూ లోకేశ్‌తో కేక్ కట్ చేయించి సంబరాలు చేసుకున్నారు. ఏపీ రాజకీయాల్లో యువగళం పాదయాత్ర గేమ్ ఛేంజర్‌గా నిలిచిందని ఆ పార్టీ నేతలు కొనియాడారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుల్లు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, సోమిరెడ్డి, యార్లగడ్డ వెంకట్రావు, ఉగ్ర నరసింహారెడ్డి, గణబాబు, ఆదిరెడ్డి వాసు, ఎంఎస్ రాజు, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి, వేపాడ, గ్రీష్మ, కార్పొరేషన్ ఛైర్మన్లు, తదితరులు అభినందనలు తెలియజేశారు.

**మహిళా మంత్రుల శుభాకాంక్షలు:** పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో లోకేశ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు మహిళా మంత్రులు అనిత, సవిత. ఈ సందర్భంగా పాదయాత్ర ప్రారంభం నాటి స్మృతులను నేతలు గుర్తుచేసుకున్నారు. నేడు ప్రజలు సంతోషంగా, ప్రశాంతంగా ఉండటానికి యువగళం పాదయాత్రది ప్రధాన పాత్ర అని మంత్రులు అన్నారు. ఎన్నో నిర్బంధాలు, ఆటంకాలను తట్టుకుంటూ, ప్రభుత్వ అవమానాలను భరిస్తూ.. ప్రజల కోసంనాడు లోకేశ్ పాదయాత్ర కొనసాగించారని తెలిపారు. నేడు తమకు పదవులు వచ్చాయంటే అందుకు కారణం కూడా యువగళం పాదయాత్రే అని మంత్రులు వెల్లడించారు.



## అనంతలో నేడు గణపతి సచ్చిదానంద స్వామీజీ పర్యటన

**అనంతపురం, జనవరి 27 ప్రభాతవార్త బ్యూరో:** మైసూర్ దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అనంతపురం జిల్లా పర్యటనకు రానున్నారు. ఈనెల 28వ తేదీన బుధవారం ఉదయం అనంతపురం నగరంలోని దత్త మందిరంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించనున్నారని అనంతపురం దత్త మందిరం ట్రస్ట్ సభ్యులు నారాయణ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29, 30, 31 వ తారీకులలో బొమ్మపర్తి జయలక్ష్మీపురంలో దత్త క్రియా యోగా తరగతులను శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ నిర్వహిస్తారు. జిల్లాలోని దత్త భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అనంతపురం దత్త మందిరం ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ మెంబర్ నారాయణ శర్మ కోరారు.

## మాజీ మంత్రి పేర్ని నానిపై కేసు

**విజయవాడ,జనవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ మాజీమంత్రి పేర్ని నానిపై కేసు నమోదైంది.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై ఇనగుదురుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. నానిపై 196(1), 353(2), 351(2), 352 బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు పెట్టారు. రెండు రోజుల క్రితం ఏలూరు జిల్లా చాట్రాయిలో జరిగిన వైఎస్ఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పేర్ని నాని రెచ్చిపోయి మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై మండిపడిన టీడీపీ శ్రేణులు.. మచిలీపట్నంలోని ఇనగుదురుపేట పీఎస్‌లో నానిపై ఫిర్యాదు చేయగా నానిపై కేసు నమోదు చేశారు.

### టిడిపి పార్లమెంట్ కమిటీల శిక్షణా తరగతులు

# సామాన్య కార్యకర్తలా సిఎం చంద్రబాబు



మంగళవారం టీడీపీ పార్లమెంట్ కమిటీల శిక్షణా తరగతుల్లో కార్యకర్తల మధ్య సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** పదవి కన్నా పార్టీయే ముఖ్యమని తరచు సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానిస్తుంటారు. పార్టీ కార్యక్రమాల్లో అందరు సమానమని ఆయన పలు పర్యాయాలు స్పష్టీకరించారు. 4వ సారి ముఖ్యమంత్రి అయినా సామాన్య కార్యకర్తలానే సీఎం చంద్రబాబు పార్టీ శిక్షణ తరగతుల్లో పాల్గొని తన మాటలను కార్యచరణలో చూపారు. ఈ ఘటన సంచలనానికి, ఆదర్శనీయ విధానానికి దారి తీసింది. టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో జరుగుతున్న పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్ లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. వర్క్ షాప్ జరుగుతున్న గదుల్లోకి వెళ్లిన అధినేత చివరి సీట్లో కూర్చుని శిక్షణ తరగతులను అనుసరించారు. నూతనంగా ఎంపికైన పార్లమెంట్ అధ్యక్షులకు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు నిర్వహించిన శిక్షణ తరగతికి చంద్రబాబు హాజరయ్యారు. నాయకులు చెప్పేది శ్రద్ధగా విని వర్క్‌షాప్ జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ రోజు ఉదయం నుంచి పార్టీ కార్యాలయంలోనే ఉన్న మంత్రి నారా లోకేశ్ ప్రతి గదిలోకి వెళ్లి వర్క్ షాప్‌లోని అన్ని బృందాల సభ్యులతో ముచ్చటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన వర్క్ షాప్ లో సీఎంతో పాటు నారా లోకేశ్ పాల్గొన్నారు. నాలుగున్నర దశాబ్దాల పార్టీ ప్రయాణం, పార్టీ ఐడియాలజీ, క్యాడర్ మేనేజ్‌మెంట్, కార్యకర్తలకు ప్రాధాన్యం వంటి అంశాలపై వర్క్ షాప్ జరిగింది. కూటమి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, విజన్ ప్రణాళికలు, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి వంటి అంశాలపై జరిగిన వర్క్ షాప్ లో సీఎం పాల్గొన్నారు.ఒక్కో పార్లమెంట్ కమిటీలో 42 మంది సభ్యులు చొప్పున మొత్తం 25 పార్లమెంట్లకు కలిపి 1050 మంది వర్క్ షాప్‌లో పాల్గొన్నారు. అయితే ఈ వర్క్ షాప్‌లో పాల్గొన్న సీఎం పార్టీ విధానాలు, ఆలోచనలు, సిద్ధాంతాలపై నాయకులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ విజయాలు, భవిష్యత్ ఆలోచనలు వివరించారు. కార్యకర్తే అధినేత అనే పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి అంతా పని చేయాలని నాయకులకు సూచించారు. సామాన్య కార్యకర్తగా చంద్రబాబు ఒదిగిపోయిన విధానం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని కార్యకర్తలు, నాయకులు అభిప్రాయపడ్డారు. ఇంకా ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు హాజరయ్యారు.

### మద్యం మత్తులో మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి

# కూరలో విషం కలిపి ప్రాణాలు పోగొట్టుకున్నాడు

### అదే కూర తిని మృత్యువుతో పోరాడుతున్న ఐదుగురు చిన్నారులు

### చింతూరు మన్యంలో హృదయవిదారక ఘటన





పోసయ్య ఇల్లు, భద్రాచలం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులు.

**చింతూరు , జనవరి 27 ప్రభాతవార్త :** చింతూరు మన్యంలో జరిగిన ఒక హృదయ విదారక ఘటన చూపరులను సైతం కన్నీళ్ళు పెట్టించేలా ఉంది.చింతూరు మండలం ఇర్కంపేట(వలస ఆదివాసి గ్రామం) గ్రామానికి చెందిన మడకం పోసయ్య(45) అనే గిరిజనుడు మద్యం మత్తులో మతి స్థిమితం కోల్పోయి ఇంట్లో భార్య వండిన ఆనపకాయ కూరలో పిట్టల మందు కలిపి తాను తిని అస్వస్థతకు గురై ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు.మతి స్థిమితం లేని వ్యక్తి మద్యం మత్తులో చేసిన పొరపాటుతో ఆ కుటుంబం మొత్తం ఆసుపత్రిపాలు అయ్యింది. మడకం పోసయ్య చింతూరు మండలం ఇర్కంపేట గ్రామములో నివసిస్తున్నాడు.అతనికి ఆరుగురు సంతానం.అందులో ఐదుగురు ఆడపిల్లలే. సోమవారం ఉదయం పోసయ్య భార్య హడమమ్మ,పెద్ద కూతురు లక్ష్మి కూలీ పనులకు వెళ్తూ ఇంటి వద్ద ఆనపకాయ కూర,అన్నం వండి ఇంట్లో ఉంచి వెళ్లారు. మధ్యాహ్నం మద్యం మత్తులో కూరలో పిట్టల మందు కలిపి తిన్న సోమయ్య ఇంట్లో ఓ మూలన పడుకున్నాడు.సాయంత్రం కూలీ పనుల నుంచి వచ్చిన భార్య,కూతురు పోసయ్య పరిస్థితి గమనించి ఏడుగురాళ్ళపల్లి ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ పోసయ్య మృతిచెందాడు.పోసయ్యకు ఏమైందో తెలియని ఆ కుటుంబంలోని ఐదుగురు చిన్నారులను ఇంటి వద్ద ఒంటరిగా వదలేక, పోసయ్యకు అక్క అయిన ముచ్చిక ఐతమ్మ,ఆమె కూతురు లక్ష్మిని ఇంటి వద్ద వదిలేసి వెళ్ళారు.రాత్రి కావటంతో పిల్లలు ఆకలి అనటంతో ఐతమ్మ అన్నం వండి ఇంట్లో ఉన్న కూరను పిల్లలకు పెట్టింది.తాను కూడా తిన్నది.కాని కూరలో విషం కలిపినట్టు ఆమె గుర్తించలేదు.అయితె పోసయ్య కుమారుడు వయస్సు రెండుసంవత్సరాలు అన్నం తినటానికి నిరాకరించాడు.దాంతో ఆ ప్రమాదం నుంచి బయటపడ్డాడు.అయితె రాత్రి కావటంతో ఎక్కడి వాళ్ళు అక్కడ పడుకున్నారు.పిల్లలు,ఐతమ్మ అందరికి వాంతులు, విరేచనాలు కావటంతో ఏదో జరిగింది అని ఊహించిన ఐతమ్మ చింతపండు రసం తీసి అందరికి తాగించింది. రాత్రి 10గం॥ ప్రాంతంలో మృతదేహంతో ఇంటికి చేరిన హడమమ్మ, ఆమె కూతురు,బంధువులు ఇంట్లో ఉన్న అందరు చిన్నారులు,ఐతమ్మ పరిస్థితి చూసి తల్లడిల్లిపోయారు.ఒక వైపు శవం,మరో వైపు ఆరుగురి పరిస్థితి విషమం.కారుచీకటి,కమ్యూనికేషన్ లేని గ్రామం .అలాగే తెల్లవారే వరకు గడిపి మంగళవారం ఉదయం ఏడుగురాళ్ళపల్లి ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఐదుగురు చిన్నారులు, మృతుడి అక్క పరిస్థితి నిలకడగా ఉంది.విషయం తెలుసుకున్న పోలీసులు ఆ గ్రామానికి చేరుకొని పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రి వద్ద మృతుడి భార్య,కుమార్తెతో పాటు బంధువులు,గ్రామస్తులు ఆసుపత్రి ముందు కూర్చొని అమాయకంగా చూస్తున్న దృశ్యం చూరులను సైతం కంట తడిపెట్టించేలా ఉంది.

# ఏడుకొండలస్వామిని చూడాలంటే ఎన్ని క్యూలైన్లో!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానం యాజమాన్యం సామాన్యభక్తులకు ఏడుకొండల వెంకన్న దర్శనం,వసతి సదుపాయాలకు సాంకేతిక పరంగా విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నా ఆ దేవుని దగ్గరకు చేరుకునేందుకు క్యూలైన్లు మాత్రం ఎంతెంతదూరం అనేది భక్తులు అంచనావేయలేక పోతున్నారు. తిరుమలకు చేరుకున్న భక్తులు వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లలో 62 కంపార్టుమెంట్లు నిండితే భక్తులకు సర్వదర్శన కష్టాలు తప్పవు. ఒక్కో కంపార్టుమెంట్‌లో 350నుండి 400మంది వరకు భక్తులు నిరీక్షిస్తారు. ఇలా 25వేలమంది వరకు భక్తులు కూర్చునేందుకు సౌకర్యంగా ఉంటుంది. ఆ తరువాత వచ్చిన సామాన్యభక్తులు ఏటిసి, నారాయణగిరి ఉద్యానవనాల వరకు విస్తరించిన క్యూలైన్లలో నుండి ఆలయంలోనికి చేరుకోవాల్సి ఉంది.ఇక 60వేలమంది భక్తులు దాటితే వెలుపల శిలాతోరణం వరకు, ఆక్టోపస్ భవనం, గోగర్భమ్‌డ్యామ్ వరకు కూడా కిలోమీటర్ల దూరం క్యూలైన్లు వ్యాపిస్తాయి. సర్వదర్శనానికి రద్దీరోజుల్లో, వారాంతంరోజుల్లో ఏకంగా 24 గంటలు సమయం నిరీక్షించాల్సి వస్తోంది.

**క్యూలైన్లు కుదింపుపై అధ్యయనం అవసరం:** తిరుమలేశుని దర్శనం కోసం టిటిడి అధికారులు రోజువారీగా ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలు, కాలినడక భక్తులకు ,సామాన్యభక్తులకు సర్వదర్శన టైమ్‌స్లాట్ దర్శనాలు, సాధారణ సర్వదర్శనం దర్శనాలు అమలవుతున్నాయి. ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేని భక్తులు నేరుగా తిరుమలకు వస్తే గతంలో వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్ వద్ద క్యూలైన్లలో నుండి భక్తులు ఆలయంలోనికి చేరుకునే విధానం ఉండేది. ఇప్పుడు సామాన్యభక్తులు ఈ దరిదాపుల్లోకి కూడా రావడం లేదు. తిరుమలలో సులభంగా భక్తులు ఆలయంలోనికి చేరుకునేందుకు వీలుగా 2014వ సంవత్సరంలోనే వైకుంఠమ్ 1కు సమీపంలో ఏటిసి వద్ద ప్రత్యేక ప్రవేశ దర్శనాల కాంప్లెక్స్‌ను, కాలినడక భక్తులకు దివ్యదర్శనం కాంప్లెక్స్‌ను అప్పటి టిటిడి ఇఒ డాక్టర్ సాంబశివరావు ముందుచూపుతో నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ రెండు విధానాల్లో టిక్కెట్లు ఉన్న భక్తులు నేరుగా ఈ కాంప్లెక్స్‌ల వద్దకు చేరుకుని ఆలయంలోనికి వెళ్ళేవారు.

### ఆలయంలోనికి సులభ క్యూలైన్లు ఏవీ?

300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శన టిక్కెట్లు భక్తులను ఎస్‌ఎంసి వద్ద క్యూలైన్లనుండి ఆలయానికి దగ్గర దారిని అమలుచేశారు. అయితే ఇప్పుడు ఈ విధానం అమలుకాకపోగా కిలోమీటర్లు బారులుతీరిన క్యూలైన్లు సామాన్యభక్తుల ఓపికను పరీక్షించేలా టిటిడి అధికారుల వ్యవహారం తయారైంది. ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్‌లేని భక్తులను రద్దీని బట్టి లేపాక్షి కూడలి నుండి గానీ, పాత అన్నదానం కాంప్లెక్స్ క్యూలైన్ల నుండి భక్తులను అనుమతించే వారు. తిరుమలకు వచ్చిన టిటిడి ఇఒలు, జెఇఒలు తమదైన రీతిలో విధానాల్లో మార్పులు తీసుకుంటూ సామాన్యభక్తులకు దర్శనంలో చుక్కలు చూపిస్తున్నారు. సహనాన్ని పరీక్షిస్తూ ఏకంగా 24 గంటలుపైగానే దర్శనం సమయం నిరీక్షణ తప్పడంలేదు.







శిలాతోరణం ప్రాంతంలో వెలుపల క్యూలైన్లు

# ఆర్టీసీలో 3,673 డ్రైవర్లు, 1,813 కండక్టర్ పోస్టులు భర్తీకి ప్రతిపాదన

### ప్రభుత్వాన్ని కోరిన ఆర్టీసీ బోర్డుసమావేశం

**విజయవాడ.జనవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకాన్ని మరింత సమర్థంగా అమలు చేసేందుకు ఆర్టీసీ చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం ఉన్న సిబ్బంది కొరత సహా బస్సుల కొరత సమస్యలను అధిగమించేందుకు ఆర్టీసి బోర్డు సమావేశమై కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ మీడియాకు అందించిన సమాచారం మేరకు సంస్థలో ఖాళీగా ఉన్న రెగ్యులర్ డ్రైవర్, కండక్టర్ ఉద్యోగాలు భర్తీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఖాళీగా ఉన్నటువంటి 7,673 రెగ్యులర్ పోస్టుల నియామకానికి అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆర్టీసీ పాలకమండలి సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపింది. ఇందులో 3,673 డ్రైవర్ల పోస్టులు, 1,813 కండక్టర్ పోస్టులు భర్తీకి అనుమతించాలని ప్రభుత్వాన్ని బోర్డు కోరింది. ఆన్ కాల్ డ్రైవర్ల రోజువారీ వేతనాన్ని రూ. 800 నుంచి రూ.1000 వరకు పెంచాలని నిర్ణయించారు. డబుల్ డ్యూటీ చేసే కండక్టర్లకు ఇచ్చే మొత్తాన్ని రూ. 900కి పెంచింది. పనిష్మెంట్ కేసులతో సంబంధం లేకున్నా ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరింది. కొనకళ్ళ వివరించిన మేరకు కొత్త ఎలక్ట్రిక్ బస్సులు ఇప్పుడు రూపొందుతున్నాయి. వాటి నిర్మాణాలన్నీ పూర్తయిన తర్వాత వీలయినంత త్వరగా ఇక్కడకు వస్తాయి. త్వరలోనే ఏపీకి 1,050 బస్సులు అందుబాటులోకి వచ్చి సేవలందిస్తాయి. ప్రస్తుతానికి ఆర్టీసీ సిబ్బందికి ఎటువంటి కొరత లేదు. అయితే ఆన్ కాల్ డ్రైవర్లను నియమించుకుని వారికి తగిన తర్ఫీదును అందించి డ్రైవింగ్‌లో నైపుణ్యాన్ని సాధించిన తర్వాతే వారిని పూర్తి స్థాయి డ్రైవర్ ఉద్యోగులుగా నియమించుకుంటాం. అయితే ఈ రోజున తాత్కాలిక సిబ్బంది కావాలనే ఆలోచన సైతం ఉంది.

**జరుగుతోన్న సంప్రదింపులు:** అందుకు అనుగుణంగానే దీన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రం సబ్సిడీని ఇస్తుంది. ఇంతకు ముందుగానే 1,050 బస్సులను ఆర్డర్ ఇవ్వడం జరి గింది. అవి ఇప్పుడు వచ్చినట్లయితే ప్రస్తుతం ఉన్న ఇబ్బంది నుంచి తాత్కాలికంగా బయటపడతాం. ప్రస్తుతం ఆ బస్సుల కోసమే ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ఢిల్లీ వెళ్లి వచ్చారు. ప్రస్తుతానికి కొత్త బస్సుల కోసం సంప్రదింపులు జరుగుతున్నాయి. ఇవన్నీ సకాలంలో పూర్తయితే బస్సులు కొరతనేది తీరిపోతుంది.

# బాలికపట్ల అసభ్యప్రవర్తన: ముద్దాయికి ఆరు నెలల జైలు శిక్ష

### 10,000 జరిమానా విధించిన న్యాయస్థానం

**విజయవాడ.జనవరి 27,ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్నంలోని పాత రామన్నపేటకు చెందిన బాలిక ను 2017 వ సంవత్సరంలో ప్రైవేటు స్కూలు స్కూల్ నందు 10 తరగతి చదువుతుండగా అదే స్కూల్ నందు ఫిజిక్స్ మాస్టర్‌గా పనిచేయుచున్న వీరంకి నాగరాజు అను అతను ఎక్కువ మార్కులు తెప్పిస్తానని ప్రైవేటు క్లాసులు చెప్తానని ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లుగా ఆమె ఇచ్చిన రిపోర్టుపై అప్పటి SI, K.V.S.R.K. కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరము ముద్దాయిని అరెస్టు చేసి తదనంతరం ఛార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది. స్పెషల్ పీపీ మాదివాడ నరసింహారావు సాక్షులను విచారించిన పిదప పోక్సో కోర్టు జడ్జి అయినా బి వెంకటేశ్వర్లు ముద్దాయిపై నేరం రుజువైనందున ముద్దాయికి నిర్దేశిత చట్ట ప్రకారం రూ..10,000 జరిమానా, పెనాల్టీ కట్టని యెడల ఒక నెల రోజులు సాధారణ జైలు శిక్ష, పోక్సో యాక్ట్ ప్రకారము ఆరు నెలలు జైలు శిక్ష మరియు వెయ్యి రూపాయలు జరిమానా, జరిమాన కట్టని ఎడల నెల రోజులు సాధారణ జైలు శిక్ష, U/s.506 IPC ప్రకారము 5000 రూపాయలు జరిమానా జరిమాన కట్టని యెడల ఒక నెల రోజులు సాధారణ జైలు శిక్ష విధించినట్లుగా తీర్పు చెప్పారు. ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడేందుకు సహకరించిన పిఎ ఏపీఎకి, సిబ్బందికి జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ అభినందనలు తెలియజేశారు.

# తిరుమల సమాచారం



## తెప్పపై పార్థసారథిస్వామి కటాక్షం

**తిరుపతి,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి గోవిందరాజస్వామి ఆలయ వార్షిక తెప్పోత్సవాల్లో రెండవరోజు మంగళవారం సాయంత్రం రుక్మిణీ సత్యభామసమేత పార్థసారథిస్వామి భక్తులను కటాక్షించారు. సాయంత్రం నిత్య కైంకర్యాలు ముగించుకున్న అనంతరం ఉత్సవమూర్తులు పార్థసారథిస్వామి, అమ్మవార్లను పుష్కరిణిలోని తెప్పపైకి వేంచేపు చేయించారు. అక్కడ దేవేరులతో కలసి స్వామి సాయంత్రం 6.30గంటలకు తెప్పపై ఐదుచుట్లు విహరించి భక్తులకు అభయమిచ్చారు. భక్తులు గోవిందనామస్మరణలతో పులకించారు. అనంతరం ఉత్సవమూర్తులు ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు భజనల, హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ తెప్పోత్సవంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ నారాయణచౌదరి, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనంజయ,అర్చకులు పాల్గొన్నారు.



## శ్రీమధ్వ విజయం పారాయణం

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** మధ్యనవమిని పురస్కరించుకుని టిటిడిదాససాహిత్యప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం తిరుమల ఆస్థానమండపంలో 140మంది పండితులు శ్రీమధ్వవిజయం పారాయణం చేశారు.భువనగిరి శ్రీరాఘవేంద్రస్వామి మఠం మఠాధిపతి సువిద్యేంద్రతీర్థ స్వామి అనుగ్రహ భాషణం చేశారు. శ్రీమద్వాచార్యులు బోధించిన ద్వైత సిద్ధాంతం ద్వారా భక్తేమోక్షానికి మార్గమని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు, పండితులు పాల్గొన్నారు.



## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్‌లో సినీసంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, సినీ నటుడు రాజీవ్‌కనకాల కుటుంబంతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు.ఉదయం విఐపిబ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయఅధికారులు దర్శనంచేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# సమష్టిగా రథోత్సవం విజయవంతం

### 3.45 లక్షల మంది భక్తులు వాహనసేవల వీక్షణం

### 9.42 మందికి అన్నప్రసాదం

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణంగా ఏడుకొండల వేంకటేశ్వం స్వామికి నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాల తొమ్మిదిరోజుల సందర్భం కంటే, ఒకరోజు బ్రహ్మోత్సవం(రథసప్తమి,జనవరి 25) రోజు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాలు, టిటిడి పాలకమండలి సహకారం...వెరసి అనుభవజ్ఞులైన టిటిడి ,జిల్లాఉన్నతాధికారుల నిర్విరామ కృషి, సమన్వయం విజయవంతమైందని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అర్ధబ్రహ్మోత్సవాన ఏడువాహనసేవలవీక్షణకు 3.45లక్షలమంది భక్తులు మాఢవీధుల్లో విచ్చేశారన్నారు. ఒక్కరోజే 9.42లక్షలమంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయడం జరిగిందన్నారు. 6.30క్షలమందికి పానీయాలు, 2.90లక్షలమందికి పాలు, 2.15లక్షలమందికి తాగునీటి సీసాలు అందించగలిగామన్నారు. మంగళవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, సిపిఆర్ఒ డాక్టర్‌తలారి రవి, పిఆర్ఒ నీలిమతో కలసి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ ఐక్యంగా మీడియాప్రతినిధులతో సమావేశమయ్యారు. టిటిడి సదుపాయాలపై భక్తుల నుండి విశేషస్థాయిలో ప్రశంసలు రావడం ప్రత్యేకత. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ,భక్తుల నుండి సేకరించిన అభిప్రాయాలు ,సలహాలు సూచనలతో మరింత మెరుగైన సేవలందించగలిగామని ఇఒ తెలిపారు. మాఢవీధుల్లో 220మంది శ్రీవారిసేవకులను వినియోగించామన్నారు. 1,800మంది పోలీసులు, 1200మంది విజిలెన్స్‌సిబ్బంది, 150మంది ట్రాఫిక్ పోలీసులు మెరుగైన సేవలందించారన్నారు. గతంలో బ్రహ్మోత్సవాల సమయంలో కూడా లేని విధంగా లగేజికేంద్రంలో 3.65లక్షల గ్యాడ్జెట్లు,బ్యాగులు డిపాజిట్ చేశారన్నారు. తిరుపతి నుండి తిరుమలకు 1,932ట్రిప్పులు ఆర్టీసిబస్సులు నడిపి 60,425మంది భక్తులను తరలించగా, తిరుమల నుండి తిరుపతికి 1,942ట్రిప్పుల ద్వారా 82,241మంది భక్తులను చేరవేశారన్నారు. రథసప్తమిరోజు 23వేలమంది భక్తులకు వైద్యసేవలందించారని, 94మందిని అంబులెన్స్‌లద్వారా తిరుపతిలోని ఆస్పత్రులకు తరలించామన్నారు. రథసప్తమి వేడుకలను విజయవంతం చేయడంలో మీడియాసిబ్బంది పాత్ర అమూల్యమన్నారు. ఉదయం ఐదుగంటల నుండి రాత్రి 9గంటలవరకు తాను(టిటిడి ఇఒ), టిటిడి అదనపు ఇఒ,తిరుపతి జిల్లా ఎస్పీ ,సివిఎస్ఒ అధికారులు కలసి గ్యాలరీలను పరిశీలించడం, గ్యాలరీల్లో భక్తులతో మాట్లాడటం జరిగిందన్నారు. టిటిడి కల్పించిన సౌకర్యాలు,ఏర్పాట్లపై ప్రతి ఒక్కరూ సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. బ్రహ్మోత్సవాల కంటే రథసప్తమిన భక్తులకు కల్పించిన సౌకర్యాలతో ,3.45లక్షలమంది భక్తులకు సకలం సంతోషంగా చేయించడం పట్ల సిఎం చంద్రబాబునాయుడు అభినందనలు తెలియజేయడం తమకు మరింత బాధ్యతను గుర్తుచేసిందని అధికారులు ముక్తకంఠంతో తెలిపారు.

28-1P□g7exHMNWJQE.qxd:28-1P□g7exHMNWJQE.qxd 1/1/02 6:16 AM Page 1



## బిసిల రక్షణ చట్టం అమలుతోనే బిసిలకు భద్రత, న్యాయం



- ఆదరణ-3 పథకాన్ని సమర్థవంతంగా అమలు
- రాష్ట్రవ్యాప్తంగా బిసి భవనాల నిర్మాణం చేస్తాం
- డిఎస్సీ అభ్యర్థుల కోసం జిల్లాల వారీగా కోచింగ్ సెంటర్లు
- రాష్ట్ర బిసి సంక్షేమం శాఖ మంత్రి ఎస్.సవిత

విజయవాడ, జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: బిసిల రక్షణ చట్టంతోనే బిసిలకు భద్రత, ఆత్మరక్షణ సాధ్యమని రాష్ట్ర బిసి సంక్షేమం, చేనేత, జౌళి శాఖ ల మంత్రి ఎస్.సవిత అన్నారు. స్థానిక గొల్లపూడిలోని బిసి సంక్షేమ భవన్‌లో బిసి కార్పొరేషన్ ఛైర్మన్లతో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ బిసిల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బిసి కార్పొరేషన్ ఛైర్మన్లతో భేటీలో మంత్రి స్పష్టం చేశారు. బిసిల రక్షణ చట్టం అమలుపై చర్చించడంతోపాటు, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం బిసిలకు అండగా నిలవడం, గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆదరణ 1, 2 పథకాల తరహాలోనే, ఇప్పుడు ఆదరణ3ను ఏ విధంగా సమర్థవంతంగా అమలు చేయాలనే అంశంపై 39 మంది కార్పొరేషన్ ఛైర్మన్లతో చర్చించామన్నారు. బిసిలకు 34శాతం రిజర్వేషన్లు, నామినేటెడ్ పోస్టుల్లో రిజర్వేషన్ల కల్పనపై సుదీర్ఘంగా చర్చించామన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా బిసి భవన్ల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పిఎం సూర్య ఘర్ పథకం కింద బిసిలకు 20,000 రూపాయల అదనపు సబ్సిడీ అందించడ జరుగుతుందన్నారు. ప్రతి బిసి బిడ్డను ఎంట్రప్రెన్యూర్‌గా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. డిఎస్సీ అభ్యర్థుల కోసం ప్రతి జిల్లాలో కోచింగ్ సెంటర్ల ఏర్పాటు, ఇప్పటికే 300 మంది విద్యార్థులు దీని ద్వారా ఎంపిక కావడం విశేషమన్నారు. లా ఎక్సలెన్స్ ఐఏఎస్ అకాడమీ ద్వారా బిసి విద్యార్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలతో అత్యుత్తమ శిక్షణ సివిల్స్‌లో అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అంటేనే బిసిల ప్రభుత్వం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ నాయకత్వంలో బిసిల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని మంత్రి సవిత పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ, బిసి సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లిఖార్జున్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ అనంత కుమారి, తదితరులు పాల్గొన్నారు.

**ఐదేళ్ల అసమర్థ పాలనలో చేసిన తప్పులే... నేటి కేసులు**

మంత్రి సవిత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనించాలని పనిచేయడం కక్ష సాధింపా..? అని ప్రశ్నించారు. కల్తీ మద్యం కేసులో ఇరుక్కుపోయిన వైసిపి నాయకుడు జోగి రమేష్.. బిసి కార్డు ఉపయోగించడం చూసి జనాలు నవ్వుకుంటున్నారన్నారు. కులం పేరుతో చేసిన తప్పుల నుంచి తప్పించుకోవడం కుదరదన్నారు. మాస్క్ అడిగిన పాపానికి దళిత సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సుధాకర్ ను మానసికంగా వేధించి ప్రాణం కోల్పోయేలా చేశారన్నారు. ఎందరో ఎస్సీలను, ఎస్టీలను, బిసిలను అక్రమంగా వేధించి, జైల్లో పెట్టారన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో తప్పుల మీద తప్పులు చేశారన్నారు. తప్పిద్దాలను సరిదిద్దుకోవాలని జగన్ ను ఆనాటి బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా హెచ్చరించామన్నారు. ఆ తప్పులు ఫలితమే నేటి కేసులని, ఇందులో కూటమి ప్రభుత్వ ప్రమేయమేమీ లేదని స్పష్టంచేశారు. జగన్ హయాంలో జరిగిన తప్పిదాలపై దర్యాప్తు కొనసాగుతోందని, త్వరలో మరికొందరు గజదొంగల వివరాలు బయటకు రానున్నాయని వెల్లడించారు. తప్పులు చేయకుంటే జగన్‌కు, ఆయన బ్యాచ్‌కు భయమెందుకని మంత్రి సవిత ప్రశ్నించారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే



- నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేస్తాం
- చార్జీలు మరింత తగ్గించడానికి యత్నిస్తున్నాం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

బుచ్చి (నెల్లూరు), జనవరి 27 ప్రభాతవార్త: గత ప్రభుత్వం 9 సార్లు విద్యుత్ చార్జిలు పెంచితే, కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జిలు తగ్గించిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు లో 3.37 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కెవి సబ్‌స్టేషన్‌ను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు కోవూరు నియోజకవర్గంలో మరో సబ్‌స్టేషన్ మూడు కోట్ల రూపాయలపై చిలుకు వ్యయంతో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అలాగే రూ.4 కోట్ల వ్యవయంతో డిఇ కార్యాలయం ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఆర్‌డిఎస్‌ఎస్ ద్వారా అనేక పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం నిర్వాహం వల్ల విద్యుత్ శాఖలో రూ.30 వేల కోట్ల నష్టం వాటిల్లిందని దానిని దశల వారీగా రూపు మాపేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజులలో 1.19 పైసలు యూనిట్ కాస్టును తగ్గించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలో మూడు డిస్కంలు పనిచేస్తున్నాయని ఒకటి తిరుపతి, రెండువది విజయవాడ,మూడవది విశాఖపట్టణంలో అయితే విశాఖలో డిస్కమ్ మీద అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. అదివాస్తవ విరుద్ధమని ఖండించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ నుండి 5 వందల నుండి 6 వందల కోట్ల రూపాయాల మేర విద్యుత్ బకాయిలు ఉన్నాయని అన్నారు. త్వరలో విద్యుత్ శాఖలో సిబ్బంది కొరత తీరుస్తామని తెలిపారు. ఏఇల కొరత చాలా ఉందని అన్నారు. రానున్న రోజులలో నెల్లూరు జిల్లాలో లో మరో 10 నుండి 12 విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసి నిరంతరం నాణ్యమైన విద్యుత్తును అందచేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు కోవూరు నియోజకవర్గంలో 33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ మంత్రి రవికుమార్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం శుభపరిణామమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు పది కోట్ల రూపాయాల వ్యయంతో రెండు విద్యుత్ సబ్‌స్టేషన్లకు ప్రారంబోత్సవాలు, డిఇ కార్యాలయానికి శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్వా రైతుల సమస్యలను గుర్తించి విద్యుత్ చార్జిలను ఒకటిన్నర రూపాయి తగ్గించడం ఆనందంగా ఉందని అన్నారు. కిసాన్ సెజ్ వద్ద 132 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ఆమె విద్యుత్ శాఖ మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే లను గజమాలలతో క్రేన్‌తో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు మేయర్ రూప్‌కుమార్ యాదవ్, ఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, ఎపి ట్రాన్స్‌కో డిఇ రమేష్ చౌదరి, బుచ్చి రూరల్ బ్యాంకు ఛైర్మన్ ఏటూరు శివరామకృష్ణారెడ్డి, వవ్వేరు బ్యాంకు ఛైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, హాస్పటల్ డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి, జొన్నవాడ దేవస్థానం ఛైర్మన్ అశోక్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం మాజీ ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు పాల్గొన్నారు.

## మత్తు వదలండి




ర్యాలీని ప్రారంభిస్తున్న హోం మంత్రి అనిత

- డ్రగ్స్ తీసుకోవద్దు... సమాచారం తెలిస్తే పోలీసులకు చెప్పండి
- గంజాయి రవాణాపై ఉక్కుపాదం: మంత్రులు అనిత, సత్యకుమార్
- సైకిల్ ర్యాలీ ప్రారంభం... హాజరైన డిజిపి, ఈగల్ ఐజి, కలెక్టర్

విజయవాడ కార్పొరేషన్, జనవరి 12 ప్రభాతవార్త: డ్రగ్స్ సేవించకుండా ఉండటమే కాదు.. మన చుట్టు పక్కల సమాచారం తెలిసినా పోలీసులకు అందించాలని రాష్ట్ర హోంమంత్రి అనిత పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీసు యంత్రాంగం అధ్వర్యంలో డ్రగ్స్‌పై దండయాత్ర అనే నినాదంతో సైకిల్ ర్యాలీని సిపి రాజశేఖరబాబు, జిల్లా కలెక్టర్ లక్ష్మీశాల అధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా పరిధిలో 35 రోజుల పాటు డ్రగ్స్ రహిత సమాజం కోసం ముందుగు వేస్తూ డ్రగ్స్‌పై దండయాత్ర అనే నినాదంతో 510 కిలోమీటర్ల సైకిల్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుండి సైకిల్ యాత్రను రాష్ట్ర హోం శాఖ మంత్రి వి.అనిత, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్యకుమార్ యాదవ్, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ సమాజ నిర్మాణానికి ఎన్టీఆర్ జిల్లా పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నేటి కార్యక్రమానికి కర్త,కర్మ,క్రియ అంతా సిపి రాజశేఖర్‌బాబేనన్నారు. ఎంతో మంది డ్రగ్స్‌కు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ఈ డ్రగ్స్ వల్ల ఎంతమంది తల్లిదండ్రుల ఆవేదన, ఆక్రందనలు, ఆడబిడ్డల మానప్రాణాలు కాపాడటానికి ఈ మహిళా పోలీసులు ముందుకు వచ్చారని, సెలబ్రిటీ అనే పదానికి కొత్త అర్థం తెచ్చిన ఈ ఐదుగురు మహిళా పోలీసులకు తాను శాల్యూట్ చేస్తున్నానన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ డ్రగ్స్‌పై దండయాత్ర.. ఒక మంచి కార్యక్రమమన్నారు. అన్యాయం, అరాచకం, నియంతృత్వం సమాజానికి ఎంత నష్టం చేస్తాయో, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలు కూడా అంతే నష్టాన్ని చేస్తాయన్నారు. నేడు డ్రగ్స్ అనేవి ప్రపంచానికే మహమ్మారిగా మారాయని, నేడు డ్రగ్స్‌పై దండయాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలన్నారు. మహిళా పోలీసులు నేడు 510 కిలోమీటర్ల యాత్ర ద్వారా ప్రజల్లో మార్పు తెస్తున్నారన్నారు.

ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మహిళా పోలీసులు ఈ చైతన్య కార్యక్రమంలో కీలకంగా వ్యవహరించడం విశేషం.మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి, రవాణాను నియంత్రించండి అని తెలిపారు. సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ డ్రగ్స్‌కు బానిసలుగా మారి నేడు చాలా మంది యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నామన్నారు. సిఎం చంద్రబాబు, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా నేతృత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. సమాజంలో మార్పు తెచ్చే డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా ప్రజల్లో మార్పు తెచ్చేలా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే డ్రగ్స్ రవాణా చేసేవారిని ఎన్‌డిపిఎస్ కింద అనేక మందిని జైలుకు పంపిచామన్నారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రవాణాను నిర్మూలించేలా ప్రజలు సహకారం అందించాలన్నారు. మత్తు పదార్థాలు రవాణా చేసినా, సేవించినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంచి సమాజం కోసం పోలీసులు చేస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని తెలిపారు.

ఈగల్ డిజి ఆకె రవికృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ సేవించకుండా చైతన్యం తీసుకువచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టాం అన్నారు. మత్తు పదార్థాల వల్ల అనేక మంది జీవితాలు నాశనం అయ్యాయని, వారు ఆ మత్తులో ఏం చేస్తారో, ఎలా వ్యవహరిస్తారో కూడా తెలియని పరిస్థితి భారతదేశానికి డ్రగ్స్ పంపించి దేశాన్ని నాశనం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి విషయాలు చాలా మందికి తెలియక డ్రగ్స్‌ను కొనుగోలు చేస్తున్నారన్నారు. దేశానికి, దేహానికి హాని కల్గించే ఈ డ్రగ్స్‌ను అందరూ కలిసికట్టుగా తరిమికొట్టాలన్నారు.

జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి రవాణాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని ముఖ్యంగా యువత కోసమే ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇతర రాష్ట్రాల నుండి కూడ గంజాయి రవాణా అవుతున్నట్లు పోలీసులు గుర్తించారని, వంద శాతం రవాణాను నిరోధించేలా పోలీసులు యజ్ఞంలా పని చేస్తున్నారని తెలిపారు.

కార్యక్రమంలో ఎంఎల్‌ఏ గద్దె రామ్మోహన్, డాక్టర్ జి.సమరం, డిసిపిలు కృష్ణకాంత్ పటేల్, షిరీన్ బేగం, కెజివి సరిత, బి.లక్ష్మీనారాయణ, ఎబిటిఎల్ ఉదయరాణి, ఎస్‌విడి ప్రసాద్, ఎడిసిపిలు, ఎసిపిలు, సిఐలు, సిబ్బంది, సుమారు 10వేల మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## నెల్లూరులో యువగళం జన ప్రభంజనం

### విఆర్‌సి నుండి గాంధీ బొమ్మ వరకు భారీ విజయోత్సవ ర్యాలీ

నెల్లూరు, జనవరి 27 ప్రభాతవార్త -వైద్యం: రాజకీయాల్లో వ్యూహకర్తగా, అభివృద్ధిలో అపర భగీరథుడిగా పేరుగాంచిన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సత్తా ఏంటో నెల్లూరు నగరం మరోసారి కళ్లారా చూసింది. యువనేత నారా లోకేష్ చారిత్రాత్మక యువగళం పాదయాత్ర నేటికి మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నెల్లూరు సిటీలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ ఒక మహా ప్రవాహంలా సాగింది. నెల్లూరు వీధులన్నీ పసుపుమయమయ్యాయి. విఆర్‌సి సెంటర్ నుండి గాంధీ బొమ్మ వరకు బారులు తీరారు. ఈ ర్యాలీలో కార్యకర్తలు "సింహపురి సింహం నారాయణ" అంటూ నినదిస్తూ, ఆయన వెంటే తామంతా ఉంటామని ఎలుగెత్తి చాటిచెప్పారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర ఇంచార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ, 2023 జనవరి 27న కుప్పంలో ప్రారంభమైన ఈ పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకువచ్చిందని, 426 రోజుల పాటు 97 నియోజకవర్గాల్లో లోకేష్ సాగించిన ప్రయాణం ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచిందని కొనియాడారు. మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరులో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ముఖ్యంగా రూ.200 కోట్లతో మున్సిపల్ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దడం, మైనారిటీ విద్యార్థుల కోసం కార్పొరేట్ స్థాయిలో పాఠశాల నిర్మాణం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. లోకేష్ బాబు స్ఫూర్తితో కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని, రాబోయే రోజుల్లో నెల్లూరును ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని రూప్‌కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్లు, స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గ్రావెల్ తరలింపు

- అడ్డుకున్న మైనింగ్, రెవెన్యూ అధికారులు
- మూడు టిప్పర్లు సీజ్



దగదర్తి (నెల్లూరు), జనవరి 27 ప్రభాతవార్త: గతంలో పలుమార్లు అక్రమ గ్రావెల్ తరలింపు పై మైనింగ్, రెవెన్యూ అధికారులు హెచ్చరించి కేసులు నమోదు చేసిన గ్రావెల్ దోపిడి ఆగడం లేదు. దగదర్తి మండలంలోని తిరువీధిపాడు గ్రామ రెవెన్యూలో మోపూరు భక్తవత్సలరెడ్డి కి సర్వే నెంబరు 118లో సుమారు 105 ఎకరాల పట్టా భూమి ఉంది. గత రెండు రోజులుగా తన సొంత భూమిలో కొందరు వ్యక్తులు రాత్రులు, పగలు బరితెగించి అక్రమంగా వాహనాలతో గ్రావెల్ తరలిస్తున్నారని రైతు భక్తవత్సలరెడ్డి మంగళవారం రెవెన్యూ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మైనింగ్ ఏడీ వాణిశ్రీ, మండల ఆర్ఐ ప్రియాంక, వీఆర్వో నరేష్‌లతో కలిసి మైనింగ్ ప్రదేశానికి వెళ్లి గ్రావెల్ అక్రమ తరలింపును అడ్డుకున్నారు. సంఘటన స్థలంలో ఉన్న మూడు టిప్పర్లను సీజ్ చేసి స్థానిక పోలీసు స్టేషన్లో అప్పగిస్తున్నట్లు మైనింగ్ ఏడీ తెలిపారు. అధికార పార్టీ నాయకుల అండతోనే తమ భూమిలో గ్రావెల్ అక్రమంగా తరలిస్తు న్నారని రైతు భక్తవత్సల రెడ్డి చెబుతున్నారు. అధికారులు తగిన విచారణ జరిపి అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతు కోరుతున్నారు.

## అత్యవసర సమయాల్లో ఎంత చురుగ్గా స్పందిస్తే అంతగా ప్రయోజనం

**ఎపిఎస్‌డిఎంఏ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ వెంకట్ దీపక్**

విజయవాడ, జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: అత్యవరసర సమయాల్లో ఎంత చురుగ్గా స్పందిస్తే అంతగా ప్రయోజనం ఉంటుందని ఏపిఎస్డీఎంఏ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ వెంకట్ దీపక్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయాన్ని మంగళగిరి ఎయిమ్స్ నర్సింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు మంగళవారం సందర్శించారు. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డిజాస్టర్ మేనేజ్మెంట్ సెల్ దేశవ్యాప్తంగా "ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రి సంసిద్ధత"పై సామర్థ్య శిక్షణ పెంపుదల్లో భాగంగా విపత్తుల నిర్వహణ సంస్థ ఎమర్జన్సీ ఆపరేషన్ సెంటర్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపిఎస్డీఎంఏ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ వెంకట్ దీపక్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ పరిస్థితుల్లో హాస్పిటల్స్, డాక్టర్లు, నర్సులు విపత్తుల ప్రమాద తగ్గింపునకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ప్రతి నర్సింగ్ విద్యార్థి విపత్తు స్వచ్ఛంద సేవకులుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా భారీ ప్రమాదాలు, విపత్తులు, కోవిడ్19 వంటి ఇతర మాస్ క్యాజువాలిటీ సంభవించినపుడు వెంటనే స్పందించి ప్రాణ నష్టాన్ని వీలైనంత తగ్గించగలమన్నారు. ఇందులో విపత్తు నిర్వహణకు సంబంధించి హాస్పిటల్ ప్రణాళిక, హాస్పిటల్స్ ముందస్తు సంరక్షణ చర్యలు, అగ్నిప్రమాదాలు, ఇతర విపత్తుల సంసిద్ధత, ప్రతిస్పందన, ముందస్తు పరికరాల అవసరాలను వివరించారు. అత్యవసర సమయాల్లో అనుసరించాలని విధానాలపై నిరంతరం అధ్యయనం,అవగాహన అవసరమన్నారు. ఆయా ఘటనల అనంతర పరిస్థితులను పరిశీలించడం వలను మరింత సృజనాత్మకంశాలు స్ఫూరిస్తాయన్నారు. స్టేట్ ఎమర్జన్సీ ఆపరేషన్ సెంటర్లో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ అమలు చేసే ప్రణాళికలు, ఎమర్జన్సీ రెస్పాన్స్ గురించి ప్రాజెక్టు మేనేజర్లు బస్వంత్, సతీష్ తెలిపారు. జిఐఎస్‌లో హాస్పిటల్స్ మ్యాపింగ్, అందుబాటులో ఉన్న అంబులెన్స్ వివరాలు, డెసిషన్ రెస్పాన్స్ వంటి ఇతర సమాచారాన్ని జిఐఎస్ ఎక్స్పర్ట్ హరీష్ వారికి తెలియజేశారు.



## దుర్గమ్మవారి సేవలో కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే

ఇంద్రకీలాద్రి, జనవరి 27 ప్రభాతవార్త: దుర్గమ్మవారిని మంగళవారం కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే, ఏపి, తెలంగాణ ఇన్‌కంటాక్స్ ఛీఫ్ కమీషనర్ ఎం.అనిల్ కుమార్ దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దాతలకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1లక్ష విరాళాన్ని మంగళగిరి కృష్ణాయపాలెంకు చెందిన ఎన్ రమేష్ చౌదరి, పుష్పకుమారి దంపతులు మంగళ వారం అందించారు. సంగారెడ్డికి చెందిన సంపంగి మాధురి, కుటుంబసభ్యులు రు.1లక్ష విరాళం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దాతలకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## జగజ్జనని ఆశీస్సులు రాష్ట్రాభివృద్ధిపై వుండాలి: ఎంపీ కేశినేని



విజయవాడ, జనవరి 27, ప్రభాతవార్త: కృష్ణ పుష్కరాల నాటికి ఇంద్రకీలాద్రిపై సకల సౌకర్యాలు సమకూర్చేందుకు కృషి రానున్న కేంద్ర బడ్జెట్ సమావేశాలలో రాష్ట్రానికి మేలు జరగాలని, నిధుల కేటాయింపు ఎక్కువగా జరగాలని, రాష్ట్రాభివృద్ధిపై ఆ జగజ్జనని అనుగ్రహం, ఆశీస్సులు వుండాలని ప్రార్థించినట్లు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారిని మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ తన తల్లి ప్రసునాంబ, భార్య జానకి లక్ష్మీతో కలిసి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్‌తో పాటు కుటుంబ సభ్యులకు ఆలయమర్యాదలతో వేద పండితులు, ఆలయ అధికారులు, ఆలయ బోర్డ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం ఎంపి కేశినేని శివనాథ్ కుటుంబ సభ్యులను వేద పండితులు ఆశీర్వదించి అమ్మవారి తీర్ధ ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఆ క్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఇంద్రకీలాద్రిపై అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానన్నారు. రాబోయే కృష్ణ పుష్కరాల నాటికి ఇంద్రకీలాద్రిపై సకల సౌకర్యాలు సమకూరతాయన్నారు. ఇంద్రకీలాద్రి ఆలయం మరింతగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని తెలిపారు. రాష్ట్రంతో పాటు దేశం సుభిక్షంగా వుండటంతో పాటు అభివృద్ధి చెందాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం బోర్డు మెంబర్స్ బడేటి ధర్మారావు, సుఖాసి సరిత, మన్నె కళావతి, ఠాగూర్ పద్మావతి, ప్రత్యేక ఆహ్వానితులు వెలగపూడి శంకర్ బాబు, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుఖాసి కిరణ్, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చరణ్ సాయి యాదవ్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.వి.వి వెంకట రెడ్డి, ఆలయ సూపరింటెండెంట్ కె.శ్రీనివాసరావు (చందు) తదితరులు పాల్గొన్నారు.




## బ్యాంకుల్లో ఐదు రోజుల పని దినం

### - అనంత వీధుల్లో బ్యాంకు ఉద్యోగుల ర్యాలీ

అనంతపురం, జనవరి 27 ప్రభాతవార్త బ్యూరో: బ్యాంకుల్లో పని ఒత్తిడి వల్ల తీవ్ర ఇబ్బందికి గురవుతున్నామని, గతంలో చేసుకున్న ఒప్పందం మేరకు తమకు ఐదు రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ యుఎఫ్‌బియు పిలుపుమేరకు అనంతపురంలో మంగళవారం బ్యాంకు ఉద్యోగులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. వివిధ బ్యాంకు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో వందలాదిమంది అనంతపురం వీధుల్లో ర్యాలీ నిర్వహించి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుటిబియు పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా 8 లక్షల మంది బాయంక్ ఉద్యోగస్తులు సమ్మెలో పాల్గొన్నారు. అనంతపురం జిల్లా యుఎఫ్‌బియు ఆధ్వర్యంలో స్థానిక ఇండియన్ బాయంక్ మైన్‌బ్రాంచ్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఇండియన్ బ్యాంక్ నుంచి క్లాక్ టవర్ వరకు 500 మంది బ్యాంక్ ఉద్యోగస్తులు ర్యాలీగా వెళ్లి క్లర్క్ వద్ద మానవ హారాన్ని ఏర్పాటు చేసి 25 నిమిషాల పాటు తిరిగి 5 రోజుల పనిదినాల కొరకు నినాదాలు చేశారు. తిరిగి ఇండియన్ బ్యాంక్ వద్దకు చేరుకోవడం జరిగింది. ఇండియన్ బ్యాంక్ వద్ద సభను ఉద్దేశించి బ్యాంకు ఎంప్లాయీస్ కోఆర్డినేషన్ ప్రెసిడెంట్ కె.శంకర్ మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాలు క్రిందట బ్యాంకు యూనియన్లకు ఐబిఎ మధ్య చర్చలలో 5-డే బ్యాంకింగ్ పట్ల ఒప్పందం కుదిరింది. క్లియరెన్స్ కొరకు కేంద్ర ప్రభుత్వానికి, ఆర్‌బిఐకు నివేదించడం జరిగింది. కాని 10 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం బ్యాంక్ ఉద్యోగస్తుల పట్ల వ్యతిరేక దృక్పథంతో నడుస్తోంది అని, తమ వాదనను పట్టించుకోవడం లేదని, రాబోయే రోజుల్లో ఈ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఎస్‌బిఐ ఎన్‌సిబిఇ లీడర్ ఖాదర్‌బాషా మాట్లాడుతూ.. ఇప్పుడున్న పరిస్థితుల్లో 5 డే బ్యాంకింగ్ అనివార్యం అని, ఇతర ఫైనాన్షియల్ సెక్టార్ అయిన ఆర్‌బిఐ, ఎస్‌ఈడిఐ, ఐఆర్‌డిఎ, ఎల్‌ఐసి, జిఐసి, ఎన్‌పిఎస్ ఆర్థిక సంస్థలన్ని 5 రోజులు పని దినాలు కలిగి ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకింగ్ రంగాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఐబిఓసి, ఎజిఎస్ చంద్రమోహన్ మాట్లాడుతూ.. బ్యాంకులు రైతులకు సాధారణ ప్రజానికానికి ప్రభుత్వ రంగ బ్యాంకులు అనేక రకాల సేవలు అందిస్తున్నాయని, కాని బ్యాంకు ఉద్యోగస్తులనువారి బాధలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. బ్యాంకు ఉద్యోగుల కో-ఆర్డినేషన్ సెక్రెటరీ సంజయ్‌రామ్ మాట్లాడుతూ.. బ్యాంకింగ్ రంగంలో గత పది సంవత్సరాలుగా టెక్నాలజీ చాలా అభివృద్ధి చెందిందని, బ్యాంకుల 5 డేస్ వర్కింగ్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండదని, ముఖ్యంగా బ్యాంకుల్లో నగదుకు సంబంధించి ఎటిఎం, డిపోసిట్ మిషన్‌లు అందుబాటులో ఉన్నాయని మొబైల్ ద్వారా, పేటిఎం, ఫోన్‌పే, ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ మొదలగు సేవలు ద్వారా ప్రజలకు ప్రయోజనాలు కలిగి ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా నుంచి దాదాపు500 మంది బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు. ముఖ్యంగా అధిక ఒత్తిడి కలిగిన స్కేల్-4, స్కేల్-3 ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. అదే విధంగా వివిధ బ్యాంకు సంఘాల నాయకులు సునిత, రవితేజ, చంద్రశేఖర్, రేణుక, లోహిత్, నాగేంద్ర, సిఐటియు అరవింద్,చంద్రమౌళి, నవీన్, మురళీ, వహీద్, హనుమేష్, సతీష్,మల్లికార్జున, రమణరాజు, శివారెడ్డి, ఖైమన్ని బేగం, ఖైరునా, మధుబాబు, రవీంద్రనాయక్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# యాసిడ్ దాడి నిందితుల ఆస్తులు జప్తు

### మరింత కఠిన చర్యలు తీసుకోవాలి

### సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టీకరణ

### రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశం

### విచారణ నాలుగు వారాలకు వాయిదా



**న్యూఢిల్లీ, జనవరి 27:** దేశవ్యాప్తంగా యాసిడ్ దాడి కేసులు పెండింగ్‌లో ఉండటంపై సుప్రీం కోర్టు మంగళవారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. బాధితులకు పరిహారం అందించడానికి దోషుల ఆస్తులను అటాచ్ చేయడంతో సహా మరింత కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం, సుప్రీం కోర్టు గతంలో నిర్దేశించిన మార్గదర్శకాలను అమలు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారిస్తూ, 15 హైకోర్టులు ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న యాసిడ్ దాడి కేసుల వివరాలను అందించాయని పేర్కొన్న విషయాన్ని గమనించింది. సుప్రీం కోర్టు ముందు ఉంచిన స్థితి నివేదిక ప్రకారం, ఉత్తరప్రదేశ్‌లో మాత్రమే 198 పెండింగ్ కేసులు, గుజరాత్‌లో 114, పశ్చిమబెంగాల్‌లో 60, బీహార్‌లో 68, మహారాష్ట్రలో 58 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. సిజెఐ కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం తన ఉత్తర్వులో, మిగిలిన హైకోర్టుల నుండి నివేదికలు ఇంకా ఎదురుచూస్తున్నాయని పేర్కొంది. 'యాసిడ్ దాడులకు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి నిర్ణయం తీసుకోవాలని తాము హైకోర్టులను అభ్యర్థిస్తున్నాము' అని సుప్రీంకోర్టు పేర్కొంది. విచారణ సందర్భంగా, సిజెఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం యాసిడ్ దాడుల నిరోధించడానికి కఠినమైన శిక్షా చర్యల ఆవశ్యకతపై కీలక వ్యాఖ్యలు చేసింది. 'నిందితుల ఆస్తులను ఎందుకు అటాచ్ చేయకూడదు? ఒక వ్యక్తి యాసిడ్ దాడిలో దోషిగా తేలితే, అతని అన్ని స్థిరాస్తులను ఎందుకు సంపాదించి బాధితుడికి పరిహారం చెల్లించకూడదు? మీరు కొన్ని అసాధారణమైన శిక్షా చర్యలు తీసుకోవాలి. చర్య అంత బాధాకరమైనది కాకపోతే, ఇక్కడ నిరోధక సిద్ధాంతాన్ని అనుసరించాలి' అని సుప్రీంకోర్టు పేర్కొంది. యాసిడ్ దాడుల సంవత్సరాల వారీగా జరిగిన సంఘటనలు, ఛార్జిషీట్ల దాఖలు, నిర్ణయించిన కేసుల సంఖ్య, విచారణ దశలో పెండింగ్, ముగిసిన విచారణల నుండి ఉత్పన్నమయ్యే అప్పీళ్లతో సహా నాలుగు వారాల్లోపు సమగ్ర డేటాను తన ముందు ఉంచాలని కూడా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. యాసిడ్ దాడి బాధితుడి విద్యా అర్హతలు, ప్రస్తుత ఉద్యోగ స్థితి, వైవాహిక స్థితి, వైద్య చికిత్స వివరాలు, చికిత్స, పునరావాసం కోసం ప్రభుత్వం చేసిన లేదా ప్రతిపాదించిన ఖర్చులతో సహా ప్రతి యాసిడ్ దాడి బాధితుడి సంక్షిప్త వివరాలను రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తప్పనిసరిగా అందించాలని సుప్రీం కోర్టు పేర్కొంది. యాసిడ్ దాడి బాధితులకు పునరావాసం, పరిహారం, వైద్య సహాయం కోసం అమలు చేయబడిన పథకాల వివరాలను సమర్పించాలని అన్ని రాష్ట్ర న్యాయ సేవల అధికారులను ఆదేశించింది. యాసిడ్ దాడి కేసులను పరిష్కరించే చట్టపరమైన చట్రాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం శాసన జోక్యాన్ని పరిగణించాలని సిజెఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం మౌఖికంగా సూచించింది.

## పాక్ నుంచి భారత్‌లోకి భారీగా నకిలీ కరెన్సీ

### ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై డీ కంపెనీ నజర్



**న్యూఢిల్లీ,జనవరి 27:** భారత్‌లో ఈ ఏడాది వరుసగా జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని, పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న దావూద్ ఇబ్రహీం సిండికేట్ భారీ కుట్రలు ప్రారంభించింది. కోట్లాదిరూపాయల విలువైన నకిలీ కరెన్సీని దేశంలోకి చొప్పించేందుకు సిద్ధమవుతోందని భారత నిఘా వర్గాలు తీవ్ర హెచ్చరికలు జారీ చేశాయి. దీంతో సరిహద్దు రాష్ట్రాల్లో భద్రతా ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయి. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, పాకిస్థాన్‌లో భారీ ఎత్తున నకిలీ భారత కరెన్సీ నోట్లను ముద్రించి, వాటిని బంగ్లాదేశ్, నేపాల్ దేశాలకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి భారత్‌లోకి అక్రమంగా రవాణా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా ప్రాంతం నకిలీ నోట్ల రవాణాకు ప్రధాన కేంద్రంగా మారినట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) అధికారులు గుర్తించారు. బంగ్లాదేశ్ నుంచి పెద్ద మొత్తంలో నకిలీ కరెన్సీ మాల్దాకు చేరనుందని, అందుకు స్థానిక నెట్‌వర్క్ సన్నాహాలు చేసుకుంటోందని సమాచారం అందింది. ఈ నకిలీ నోట్లను అత్యంత నాణ్యతతో, అత్యాధునిక యంత్రాలపై ముద్రిస్తున్నారని ఫోరెన్సిక్ నిపుణులు చెబుతున్నారు. అసలు నోట్లలో ఉండే వాటర్‌మార్క్‌ను సైతం పక్కాగా రూపొందిస్తుండటంతో, వీటిని గుర్తించడం దాదాపు అసాధ్యమని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉండే కరెన్సీ ప్రింటింగ్ యంత్రాల ద్వారానే వీటిని ముద్రిస్తున్నట్లు ఏజెన్సీలు బలంగా అనుమానిస్తున్నాయి. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇస్లామాబాద్ పట్ల ఇటీవల అనుసరిస్తున్న మెతక వైఖరితో, పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌కు సముద్ర మార్గం ద్వారా నకిలీ నోట్ల రవాణా సులువుగా మారింది. ఇదే మార్గంలో ఆయుధాలు కూడా చేరుతున్నాయని ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి. అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల్లో మార్చి నుంచి మే మధ్య ఎన్నికలు జరగనున్నాయి. ఈ సమయంలో భద్రతా సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉంటారు. ఇదే అదనుగా భావించి, నకిలీ నోట్లను సులభంగా చెలామణి చేయాలని డీ కంపెనీ ప్లాన్ చేస్తోంది. ఈ నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల్లో, ముఖ్యంగా మాల్దా పరిసరాల్లో నిఘాను తీవ్రతరం చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కరెన్సీ ఒక్కసారి దేశంలోకి ప్రవేశిస్తే అడ్డుకోవడం కష్టమని, అందుకే సరిహద్దుల్లోనే దీన్ని నిరోధించడం కీలకమని వారు పేర్కొన్నారు.

## రైలు జాప్యానికి విద్యార్థినికి రూ.9 లక్షల పరిహారం

### కోర్టు ఖర్చులుగా రూ.12 వేలు చెల్లించాలని ఆదేశం




**బస్తీ(యుపి),జనవరి 27:** రైలు ఆలస్యంతో ఓ విద్యార్థి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపిన కేసులో న్యాయస్థానం తాజాగా కీలక తీర్పు వెలువరించింది. ఆవిద్యార్థినికి రైల్వే శాఖ నుంచి రూ.9లక్షల పరిహారం చెల్లించాలని వినియోగదారుల ఫోరమ్ భారతీయ రైల్వేను ఆదేశించింది. ఉత్తరప్రదేశ్ బస్తీ జిల్లాకు చెందిన సమృద్ధి అనే విద్యార్థిని 2018లో బీఎస్సీ బయోటెక్నాలజీ ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంది. పరీక్షకు లక్నోలోని జై నారాయణ్ పీజీ కళాశాల సెంటర్ పడింది. దీంతో పరీక్షా కేంద్రానికి చేరుకోవడానికి ఆమె ఇంటర్‌సిటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కింది. కానీ, ఆ రైలు నిర్ణీత సమయం కంటే రెండున్నర గంటలు ఆలస్యంగా చేరుకుంది. దీంతో సమృద్ధి టైమ్‌కి పరీక్షా కేంద్రానికి చేరుకోలేకపోయింది. ఫలితంగా ఆమె ఓ అకాడమిక్ ఇయర్‌ను కోల్పోవాల్సి వచ్చింది. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన విద్యార్థిని రైల్వే శాఖపై న్యాయపోరాటానికి దిగింది. జిల్లా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించింది. దాదాపు ఏడు సంవత్సరాలు జరిగిన న్యాయ పోరాటం తర్వాత కమిషన్ ఆమెకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ లోపాలకు రైల్వే శాఖే బాధ్యత వహించాలని తీర్పు చెప్పింది. విద్యార్థిని కోల్పోయిన విద్యా సంవత్సరానికి గానూ పరిహారంగా రూ.9లక్షలు, కేసు ఖర్చుల నిమిత్తం రూ.12వేలు చెల్లించాలని రైల్వే శాఖను వినియోగదారుల కోర్టు ఆదేశించింది. ఈ మొత్తాన్ని 45 రోజుల్లో చెల్లించాలని స్పష్టం చేసింది.

## సిగరెట్ లైటర్ కోసం ఘర్షణ ఒకరు మృతి



**కోలార్, జనవరి 27:** సిగరెట్ లైటర్ కోసం ఇద్దరు స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణ ఒకరి ప్రాణాన్ని బలితీసుకుంది. మరొకరి నాలుక తెగి, తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా కమ్మసంద్రలో ఈ దారుణ ఘటన జరిగింది. కర్ణాటకలోని కమ్మసంద్రలో క్రికెట్ పోటీలకు ఇద్దరు స్నేహితులు ప్రశాంత్ (35), రోషన్ హెగ్డే వెళ్లారు. మ్యాచ్ ముగిసిన తర్వాత ఇద్దరు మద్యం సేవించారు. ఈ క్రమంలో స్నేహితులు ఇద్దరి మధ్య సిగరెట్ లైటర్ విషయంలో గొడవ జరిగింది. ఈ గొడవ ముదరడంతో బీర్ బాటిళ్లతో ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో రోషన్ హెగ్డే నాలుకకు తీవ్రగాయమైంది. తీవ్ర గాయాలు కావడంతో భయపడిపోయిన రోషన్ తన కారులో అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించాడు. కానీ ప్రశాంత్ అతన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించాడు. కారు డోర్ పట్టుకుని అడ్డగించేందుకు చూశాడు. దీంతో ప్రశాంత్‌ను అలాగే కారుతో ఈడ్చుకెళ్లి వేగంగా చెట్టును ఢీకొట్టాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ప్రశాంత్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. ప్రశాంత్ మృతికి కారణమైన రోషన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రోషన్ నాలుక తెగిపోవడంతో పాటు తీవ్ర గాయాలు కావడంతో ప్రైవేటు ఆస్పత్రిలో అతనికి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘర్షణకు సంబంధించిన దృశ్యాలు కారు డ్యాష్‌బోర్డు కెమెరాలో రికార్డయ్యాయి.

## కేంద్ర ప్రభుత్వరంగ ఉద్యోగులకు గ్రాట్యుటీ రూ.20 లక్షల పరిమితి




**న్యూఢిల్లీ, జనవరి 27:** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల గ్రాట్యుటీ చెల్లింపులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన, ఏకరూప మార్గదర్శకాలను జారీ చేసింది. గ్రాట్యుటీ అర్హత, చెల్లింపు కాలపరిమితులు, రూ. 20 లక్షల గరిష్ఠ పరిమితి ఎప్పటి నుంచి వర్తిస్తుందన్న గందరగోళంపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (డిపిఇ) ఒక ఆఫీస్ మెమోరాండం విడుదల చేసింది. గ్రాట్యుటీ చెల్లింపుల చట్టం 1972కు చేసిన సవరణల నేపథ్యంలో 2017, 2018లో జారీ చేసిన పలు సూచనలను, వివరణలను క్రోడీకరించి ఈ తాజా మార్గదర్శకాలను రూపొందించినట్లు డీపీఈ తెలిపింది. సీపీఎస్ఈలలో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్‌లు, నాన్‌ఎగ్జిక్యూటివ్‌లు సహా అందరు ఉద్యోగులకు ఈ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొంది. గ్రాట్యుటీ చెల్లింపు చట్టం1972కు 2018లో సవరణలు చేసి, గ్రాట్యుటీ గరిష్ఠ పరిమితిని రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షలకు పెంచుతూ కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సవరించిన నిబంధనలు 2018 మార్చి 29 నుంచి అమల్లోకి వచ్చాయి. దీని ప్రకారం 2018 మార్చి 29 లేదా ఆ తర్వాత ఉద్యోగ విరమణ చేసిన లేదా గ్రాట్యుటీకి అర్హులైన సీపీఎస్ఈ ఉద్యోగులందరికీ రూ. 20 లక్షల గరిష్ఠ పరిమితి వర్తిస్తుంది. ఇది చట్టబద్ధమైన నిబంధన కాబట్టి, సంస్థల ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా ఈ మొత్తాన్ని తప్పనిసరిగా చెల్లించాలని డీపీఈ తన మెమో రాండంలో స్పష్టం చేసింది. 2017 జనవరి 1 నుంచి 2018 మార్చి 28 మధ్య కాలానికి సంబంధించిన గ్రాట్యుటీ చెల్లింపులు ఆయా సంస్థల ఆర్థిక స్థోమతపై ఆధారపడి ఉంటాయని కేంద్రం స్పష్టం చేసింది. 2017లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ కాలంలో ఐడీఏ పే స్కేల్‌లో వేతన సవరణ పొందిన ఎగ్జిక్యూ టివ్‌లు, నాన్‌యూనియనైజ్డ్ సూపర్‌వైజర్లకు వారి సంస్థ ఆర్థిక భారాన్ని మోయగలదా అనే అంశాన్ని బట్టి గ్రాట్యుటీ చెల్లింపులు జరపడానికి అనుమతించారు. సీపీఎస్ఈ ఉద్యోగులలో తరచూ తలెత్తే ఒక ముఖ్యమైన అనుమానాన్ని కూడా డీపీఈ నివృత్తి చేసింది. 7వ కేంద్ర వేతన సంఘం సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గ్రాట్యుటీ పరిమితిని 2016 జనవరి 1 నుంచి రూ. 10 లక్షలనుంచి రూ.20లక్షలకు పెంచారు. అయితే, ఈ పెంపు సీపీఎస్ఈ ఉద్యోగులకు వర్తించదని కేంద్రం తేల్చిచెప్పింది.సీపీఎస్ఈ ఉద్యోగులు ఈ ప్రయో జనాన్ని 2016జనవరి 1నుంచి క్లెయిమ్ చేసు కోవడానికి వీలులేదని స్పష్టం చేసింది. ఈ ఏకీ కృత మార్గదర్శకాలను అన్ని సీపీఎస్ఈలు కచ్చి తంగా పాటించేలా చూడాలని, వాటి పరిధిలోని సంస్థలకు ఈ సమాచారాన్ని చేరవేయాలని అన్ని పరిపాలనా మంత్రిత్వ శాఖ లను, విభాగాలను డీపీఈ ఆదేశించింది.

### ఫుట్‌బాల్ మైదానంలో మాఫియా కాల్పులు..

## 11 మంది మృతి , 20 మందికిపైగా గాయాలు



**మెక్సికోసిటీ, జనవరి 27:** మెక్సికోలోని ఫుట్‌బాల్ మైదానంలో దుండగులు తుపాకులతో విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 11 మంది మృతిచెందారు. 20 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో ఒక మహిళ, చిన్నారి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మెక్సికోలోని గ్వానాహువాటో రాష్ట్రం సలమంకా నగరంలో ముందురోజు రాత్రి ఈ ఘటన జరిగింది. సాకర్ మ్యాచ్ పూర్తయిన తర్వాత పలువురు అభిమానులు మైదానంలోనే ఉన్నారు. అదే సమయంలో అక్కడకు వచ్చిన పలువురు దుండగులు కాల్పులకు దిగారు. దాదాపు 100 రౌండ్ల కాల్పులు జరిపినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటన వెనుక గల కారణాలు మాత్రం తెలియరాలేదు. అయితే ఈ ఘటన వెనుక ఆర్గనైజ్డ్ క్రైమ్ గ్యాంగ్ ఉందని సలమంకా మేయర్ సీజర్ ప్రిటో తెలిపారు. శాంతి భద్రతలను అదుపులోకి తీసుకొచ్చేందుకు మెక్సికో ప్రభుత్వం సహకరించాలని కోరారు. అధికారులను లొంగదీసుకునేందుకు క్రైమ్ గ్యాంగ్‌లు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. గ్వానహువాటోలో చమురు దోపిడీ, డ్రగ్స్ ట్రాఫికింగ్‌కు సంబంధించిన గ్యాంగ్‌ల మధ్య కొంతకాలంగా ఆధిపత్య పోరు నడుస్తోంది. ముఖ్యంగా జాలిస్కో న్యూ జనరేషన్ కార్టెల్, శాంటారోసా డి లామా కార్టెల్ గ్యాంగ్‌ల మధ్య గొడవలు నడుస్తున్నాయి. తాజాగా సాకర్ గ్రౌండ్‌లో జరిగిన కాల్పులు కూడా ఈ రెండు గ్యాంగ్‌ల మధ్య వార్‌గానే అనుమానిస్తున్నారు.

## ఇరాన్‌పై దాడికి అమెరికా యుద్ధనౌక సిద్ధం



**వాషింగ్టన్, జనవరి 27:** పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. అగ్రరాజ్యానికి చెందిన యుద్ధ విమాన వాహక నౌక యుఎస్ఎస్ అబ్రహం లింకన్ తాజాగా పశ్చిమాసియాకు చేరుకుంది. దీంతో ఇరాన్‌పై యుఎస్ ఏ క్షణాన దాడి చేస్తుందోనన్న భయాందోళనలు నెలకొన్నాయి. అబ్రహం లింకన్‌తోపాటు యుఎస్ఎస్ ఫ్రాంక్ ఈ పీటర్సన్ జూనియర్, యుఎస్ఎస్ స్ప్రూయాన్స్ డెస్ట్రాయర్లు, యుఎస్ఎస్ మిషెల్ మార్ఫీ కూడా ఇక్కడికి చేరుకున్నాయి. అమెరికాకు చెందిన సెంట్రల్ కమాండ్ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ప్రాంతీయ భద్రత, స్థిరత్వం కోసం దీన్ని మోహరించినట్లు పేర్కొంది. ఈ బృందం ఇరాన్ సరిహద్దుల్లోని అరేబియా సముద్రంలో కాకుండా హిందూ మహాసముద్రంలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ పరిణామాలతో ఈ ప్రాంతంలో అమెరికా సైనిక సిబ్బంది సంఖ్య మరింత పెరిగింది. ఇదిలా ఉండగా పెంటగాన్ పలు ఫైటర్ జెట్‌లు, మిలిటరీ కార్గో విమానాలను ఈ ప్రాంతానికి తరలించనున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జరిగిన ఘర్షణల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఆందోళనకారులకు మద్దతుగా నిలిచిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వారికి వ్యతిరేకంగా ఇరాన్ ప్రభుత్వం ఏదైనా చర్యలు తీసుకుంటే జోక్యం చేసుకుంటామని హెచ్చరించారు. ఈ క్రమంలో భారీగా తమ సైన్యాన్ని ఇరాన్ దిశగా పంపినట్లు ప్రకటించారు. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి.

**చర్చలకు అమెరికా సిద్ధం:** ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ చర్చించాలనుకుంటే అమెరికా అందుకు సిద్ధంగా ఉందని అగ్రరాజ్యానికి చెందిన అధికారి ఒకరు పేర్కొన్నారు. చర్చలు ముందుకు సాగేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో టెహ్రాన్‌కు ఇప్పటికే తెలుసని అన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందుమైనార్టీ హంతకుల రక్షణకోసం ప్రత్యేక ఆర్డినెన్స్



**ఢాకా, జనవరి 27:** బంగ్లాదేశ్‌లో హిందూ మైనా రిటీలపై దాడులు పెరిగిపోతుంటే వాటిని అడ్డుకోవాల్సిన యూనస్ సర్కారు ప్రభుత్వం నిందితులకు అండగా నిలుస్తోంది. హంతకులు, ఆందోళనకారులకు రక్షణ కల్పించే చర్యలు ప్రారంభించింది. ఇందుకోసం ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేసింది. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా తర్వాత ముహమ్మద్ యూనస్ ఆధ్వర్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈ ప్రభుత్వం ఏర్పాటయ్యాక అక్కడ ఆందోళనలు ఎక్కువయ్యాయి. పోలీసులు, భద్రతా బలగాలతోపాటు హిందువులపై, రాజకీయ ప్రత్యర్థులపై ఆందోళనకారులు దాడులు, హత్యలు చేశారు. గత ఏడాది జులై ఆగష్టు సమయంలో ఈ దాడులు ఎక్కువగా జరిగాయి. ఈ ఘటనల్లో పోలీసులతోపాటు హిందువులు, ఇతర పౌరులు మరణించారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు భారీగా ధ్వంసమయ్యాయి. ఈ ఘటనల్లో నిందితులపై చర్యలు తీసుకోవాల్సిన యూనస్ ప్రభుత్వం ఇప్పుడు వారికి అండగా నిలిచింది. వారిపై కఠిన చర్యలు తీసుకోకుండా ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేసింది. ప్రొటెక్షన్ అండ్ లయబిలిటీ డిటర్మినేషన్ ఆర్డినెన్స్ 2026ను ఆదివారం అర్ధరాత్రి జారీ చేసింది. ఈ ఘటనల్లో నిందితులకు రక్షణ లభిస్తుంది, వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి వీల్లేదు. నిందితులపై ఇప్పటివరకు నమోదైన సివిల్, క్రిమినల్ కేసుల్ని రద్దు చేస్తారు. కొత్త కేసులు నమోదు చేయడానికి వీల్లేదు. జూలై, ఆగష్టులో పోలీసులు, హిందువులు, మైనారిటీలు, అవామీ లీగ్ సభ్యుల్ని చంపిన వారిపై చర్యలుండవు. ఇస్లామిస్టులు, అతివాదులు అయిన హంతకులు ఇకపై స్వేచ్ఛగా తిరుగుతారు. బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు వ్యతిరేకంగా అప్పట్లో ఆందోళనకారులు తీవ్ర హింసకు పాల్పడ్డారు. పోలీస్ స్టేషన్లు కూడా తగలబెట్టేశారు. కొందరిని లక్ష్యంగా చేసుకుని హత్యలు చేశారు. అక్కడ ఏడాదిన్నర కాలంగా హసీనా పాలనకు వ్యతిరేకంగా ఆందోళనలు సాగుతున్నాయి. ఈ ఘటనల్లో గత అక్టోబర్ వరకు 44 మంది పోలీసులు మరణించినట్లు అక్కడి నివేదికలు తెలిపాయి. ఆగష్టు 5, 2024న బంగ్లాదేశ్‌లో ప్రభుత్వం కూలిపోయింది. తనకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల నేపథ్యంలో షేక్ హసీనా ఇండియాకు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు.

## సంక్షిప్తంగా..

### ఫ్రాన్స్‌లో 15 యేళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం




**ప్యారిస్, జనవరి 27:** పిల్లలపై సామాజిక మాధ్యమాల ప్రభావాన్ని అరికట్టేందుకు ఫ్రాన్స్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 15 యేళ్లలోపు పిల్లలు సామాజిక మాధ్యమాలు వినియోగించకుండా ఓ చట్టం తీసుకురానుంది. ఈ విషయాన్ని ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమాన్యుయేల్ మేక్రాన్ ప్రకటించారు. 15యేళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా మాధ్యమా లను ఉపయోగించడాన్ని నిషేధించే బిల్లుకు ఫ్రాన్స్ దిగువ సభలోని శాసనసభ్యులు మద్దతిచ్చారన్నారు. సెనెట్‌లో దీనిపై చర్చలు జరిపి, బిల్లుపై నిర్ణయం తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.పిల్లలు గంటలకొద్దీ సమయాన్ని స్క్రీన్‌కు కేటాయించడం వల్ల వారిలో తలెత్తుతున్న ఆరోగ్య, మానసిక సమస్యలను నివారించడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు మేక్రాన్ వెల్లడించారు. ఫిబ్రవరి చివరికి సెనెట్ ఈ బిల్లును ఆమోదించే అవకాశం ఉందని ఫ్రాన్స్ అధికారులు పేర్కొన్నారు. సోషల్ మీడియాపై నిబంధనలు సెప్టెంబరు 1 నుంచి అమల్లోకి వస్తాయన్నారు.

### ట్రంప్ ఇమిగ్రేషన్ విధానాలపై అమెరికాలో అసంతృప్తి



**వాషింగ్టన్, జనవరి 27:** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇమిగ్రేషన్ విధానాలపై అమెరికన్లు అసంతృప్తితో ఉన్నారు. ఈ అంశంలో ట్రంప్ నిర్ణయాలకు ప్రజల మద్దతు భారీగా తగ్గింది. రాయిటర్స్-ఇప్సాస్ నిర్వహించిన పోల్‌లో ఈ విషయం వెల్లడైంది. వలసలపై ఆయన తీసుకుంటున్న కఠిన చర్యలు చాలా దూరం వెళ్లాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. వలసదారుల్ని అడ్డుకోవడానికి అమెరికాలోని పలు ప్రాంతాల్లో ట్రంప్ యంత్రాంగం ఇమిగ్రేషన్ ఏజెంట్లను మోహరించింది. దీనికి నిరసనగా జరిగిన ఘర్షణల్లో ఆ ఏజెంట్ల చేతిలో శనివారం మినియాపొలిస్‌లో మరో అమెరికా పౌరుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనకు ముందు, తర్వాత అంటే శుక్రవారం నుంచి ఆదివారం మధ్య ఈ పోల్ చేపట్టగా ట్రంప్ నిర్ణయాలను ఆమోదించేవారి సంఖ్య తగ్గిపోయింది. తాజాగా 39 శాతం మంది ఆమోదించగా అంతకుముందు ఆ రేటు 41 శాతంగా ఉంది.

### ప్రపంచ ఇంధన మార్కెట్లలో టాప్ భారత్: కెనడా మంత్రి



**న్యూఢిల్లీ,జనవరి 27:** ప్రపంచంలోని అత్యంత కీలకమైన ఇంధన మార్కెట్‌లలో ఒకటిగా భారత్ అభి వృద్ధి చెందుతోందని కెనడా ఇంధన మంత్రి టిమ్ హడ్గ్‌సన్ వ్యాఖ్యానించారు. ఇంధన రంగంలో కెనడా సూపర్‌పవర్ కావాలంటే భారత్‌తో వ్యాపారం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను, ఎనర్జీ ట్రేడ్‌ను మరింత ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. చమురు, గ్యాస్ వాణిజ్యాన్ని విస్తరించడం కోసం ఒట్టావా నుంచి భారత్‌కు ముడి చమురు, పెట్రోలియం, సహజ వాయువులను రవాణా చేయడానికి కెనడా సిద్ధంగా ఉందని టిమ్ హడ్గ్‌సన్ తెలి పారు. కెనడా మంత్రితో చర్చల అనంతరం భారత పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వశాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురి మీడియాతో మాట్లాడారు. ఇరుదేశాల మధ్య పలు వాణిజ్య ఒప్పందాలపై చర్చలు కొనసాగుతున్నట్లు తెలిపారు.

## భద్రతామండలిలో మరోసారి బయటపడిన పాక్ వక్రబుద్ధి

### తిప్పికొట్టిన భారత్ శాశ్వతప్రతినిధి




**న్యూయార్క్,జనవరి 27:** ఐక్యరాజ్యసమితి లో పాకిస్థాన్ వైఖరిని భారత్ మరోసారి ఎండగట్టింది. ఆపరేషన్ సిందూర్ పై ఆ దేశ రాయబారి చేసిన తప్పుడు ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టింది. ఉగ్రవాదాన్ని చట్టబద్ధం చేసేందుకు ఆ దేశం ప్రయత్నిస్తోందని మండిపడింది. ఈ మేరకు ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ ఘాటుగా స్పందించారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సమావేశంలో పాక్ రాయబారి ఆసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్, జమ్ముకశ్మీర్, సింధూ జలాల ఒప్పందం గురించి ప్రస్తావించారు. ఉగ్రవాదాన్ని శిక్షిస్తూ సరికొత్త సాధారణ స్థితి నెలకొల్పినట్లు భారత్ చెబుతున్న పరిస్థితి ఏమీ కనిపించడం లేదని పేర్కొన్నారు. ఈ విషయం ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో తమ ప్రతిస్పందనతోనే తేలిపోయిందని వ్యాఖ్యానించారు. దీనిపై ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ ఘాటుగా స్పందించారు. అంతర్జాతీయ వేదికల్లో పాకిస్థాన్ ప్రతిసారీ భారత్‌కు, దేశ ప్రజలకు హాని కలిగించడమే అజెండాగా పెట్టుకుందని మండిపడ్డారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి, ఆ తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ గురించి వివరించారు. జమ్ముకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని హరీశ్ పునరుద్ఘాటించారు. భారత అంతర్గత అంశాలపై వ్యాఖ్యానించే హక్కు పాకిస్థాన్‌కు లేదన్నారు. 65 ఏళ్ల క్రితం విశ్వాసం, స్నేహం స్ఫూర్తితో భారత్ సింధూ జలాల ఒప్పందం చేసుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తూ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని అన్నారు. అందుకే భారత్ ఆ ఒప్పందాన్ని నిలిపివేసిందని తెలిపారు.

## అమెరికా మద్దతులేకుండా ఐరోపా స్వీయరక్షణ అసాధ్యం: మార్క్ రుట్టే



**బ్రస్సెల్స్,జనవరి 27:** అమెరికా సైనిక మద్దతు లేకుండా యూరప్ తనను తాను రక్షించుకోగలదని భావిస్తే, అది పగటి కలలు కనడమేనని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే సంచలన వ్యాఖ్యలు చేశారు. యూరప్ భద్రత విషయంలో వాస్తవికంగా ఉండాలని, అమెరికాపై ఆధారపడటం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. బ్రస్సెల్స్‌లోని యూరోపియన్ పార్లమెంట్‌లో భద్రత, విదేశీ వ్యవహారాల కమిటీల సభ్యులను ఉద్దేశించి మార్క్ రూటె ప్రసంగించారు. అమెరికా లేకుండా యూరప్ తనను తాను కాపాడుకోగలదని ఇక్కడ ఎవరైనా అనుకుంటే, వారు ఆ కలలు కంటూనే ఉండవచ్చు. కానీ అది సాధ్యం కాదని ఆయన తేల్చి చెప్పారు. ఇటీవలి కాలంలో గ్రీన్‌ల్యాండ్‌పై అమెరికా విధానం, కూటమి సభ్య దేశాల సహకారంపై నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో రూటె వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. యూరప్ భద్రత విషయంలో నాటో, యూరోపియన్ యూనియన్ (ఈయూ) పరస్పరం పోటీ పడకూడదని, ఒకరికొకరు సహకారంతో పనిచేయాలని ఆయన సూచించారు. యూరప్ తన రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం చాలా కీలకమని అయితే అది నాటో ప్రయత్నాలకు ప్రత్యామ్నాయం కాకూడదని అన్నారు. యూరప్, కెనడా దేశాలు తమ భద్రతపై మరింత బాధ్యత తీసుకుంటున్నాయని, ఇది శుభపరిణామమని అన్నారు. ఉక్రెయిన్‌కు అందిస్తున్న సైనిక, మానవతా సహాయాన్ని ప్రస్తావిస్తూ, రష్యాదాడుల వల్ల ఉక్రెయిన్ ఇంధన మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయని తెలిపారు. ప్రస్తుతం యూరప్ తన రక్షణ పరిశ్రమను నిర్మిస్తున్నప్పటికీ, ఉక్రెయిన్‌కు తక్షణ అవసరాలను తీర్చే స్థాయిలో అది లేదని అభిప్రాయపడ్డారు.

### ఎక్కడినుంచైనా..ఎప్పుడైనా ఆధార్ మొబైల్ అప్‌డేట్




**న్యూఢిల్లీ,జనవరి 27:** ఆధార్ కార్డులో మొబైల్ నంబర్ అప్డేట్‌కు సంబంధించి కేంద్ర విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడిఎఐ) కీలక ప్రకటన చేసింది. ఆధార్ కార్డుకు మొబైల్ నంబర్ అప్డేట్ చేసే ప్రక్రియను మరింత సులభతరం చేసింది. దీని ద్వారా ఇప్పుడు మొబైల్ నంబర్‌ను ఇప్పుడు ఎక్కడి నుంచైనా ఎప్పుడైనా అప్డేట్ చేసుకునే వీలు కల్పించనుంది. ఈ మేరకు ఆధార్ తన ట్విట్టర్‌లో దీని గురించి పోస్ట్ చేసింది. ఇక్కడ జనవరి 28 నుంచి ఈ సదుపాయం ఆధార్ కొత్త యాప్‌లో అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేసింది. దీంతో ఇకపై ఆధార్ కార్డులో మొబైల్ నంబర్ అప్డేట్ కోసం ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉం డదు. దీంతో ప్రజలపై భారం తగ్గుతుందని భావిస్తోంది.

28-1Pg6exHMNWJQE.qxd:28-1Pg6exHMNWJQE.qxd 1/1/02 6:15 AM Page 1



# అటవీ శాఖలో ఇంటి దొంగలపై ఉక్కు పాదం

**పీలేరు రేంజ్‌లో ఇద్దరు అధికారుల తొలగింపు**

పీలేరు, జనవరి 27 ప్రభాతవార్త: అటవీ శాఖలో ఇంటి దొంగల పని పట్టింది కూటం ప్రభుత్వం. శాఖలో ఉంటూ సంఘవిద్రోహ శక్తులతో చేతులు కలిపి ఎర్రచందనం అక్రమ రవాణాకు సహకరిస్తున్న ఇద్దరు అధికారులను ఉద్యోగాల నుండి శాశ్వతంగా తొలగించింది. ఈ సంఘటనకు వివరాలు... పీలేరులో ఇంటి దొంగల పైన కూటమి ప్రభుత్వం ఉక్కు పాదం మోపింది. ఇద్దరు ఫారెస్ట్ అధికారులను విధుల నుంచి తొలగిస్తూ జిల్లా ఫారెస్ట్ అధికారి సాయిబాబా ఉత్తర్వులు జారీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పీలేరు అటవీ శాఖలో పనిచేసే నలుగురు అటవీశాఖ అధికారులు తలుపుల సెక్షన్ ఫారెస్ట్ బీట్ అధికారి టి.శ్రీనివాసన్ అలియాస్ స్వామి, ఉస్తికాయల పెంట సెక్షన్ బీట్ అధికారి టి.రెడ్డప్ప, అసిస్టెంట్ బీట్ అధికారి ఎం.విజయ భాస్కర్, నూతన కాల్వ చెక్ పోస్ట్ అధికారి సిఎం జయప్ప 2021లో ఈ ఎర్రచందనం స్మగ్లర్లకు సహకరిస్తూ విలువైన అక్రమంగా ఎర్రచందనం సంపదను కొల్లగొడుతున్న స్మగ్లర్లకు సహకరిస్తూ వచ్చారు. ఈ క్రమంలో స్మగ్లర్ల నుంచి భారీగా ముడుపులు తీసుకుంటూ వారికి రాచబాట పరిచారు. ఈ తరహాలోనే తరలిస్తున్న స్మగ్లర్లకు సహకరించిన కేసులో అరెస్టు చేసి రిమాండుకు తరలించగా వారిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. అనంతరం వీరు 2022లో తిరిగి విధుల్లోకి చేరారు. ఈ కేసుపై ప్రత్యేక అధికారి ద్వారా ఇన్వెస్టిగేషన్ చేసి రిపోర్ట్‌ను అటవీశాఖ ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. ఇదిలావుండగా ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటన తరువాత అటవీ శాఖలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. అటవీ శాఖలో పనిచేసే ఇంటి దొంగల పైన ఉక్కుపాదం మోపారు. పీలేరు అటవీశాఖలో అక్రమ ఎర్రచందనం రవాణాలో పట్టుబడి అరెస్ట్ అయిన ఫారెస్ట్ బీట్ అధికారులలో జయప్ప మృతి చెందగా, ఫారెస్ట్ బీట్ అధికారి టి.శ్రీనివాసన్ అలియాస్ స్వామి, ఏబిఒ ఎం. విజయ భాస్కర్‌లను సర్వీసు నుంచి తొలగిస్తూ జనవరి 3వ తారీఖున జిల్లా అటవీశాఖ అధికారి సాయిబాబా ఉత్తర్వులు జారీచేశారు. అదే విధంగా రెడ్డప్ప అనే అధికారిపై చర్యలు చేపట్టారు. అయితే దీనిని స్థానిక అధికారులు మీడియాకు తెలియజేయక పోవడం గమనార్హం. ఏది ఏమైనా ఇంటి దొంగల పైన అటవీ శాఖలో కూటమి ప్రభుత్వం ఉక్కు పాదం మోపడంపై పీలేరు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



విద్యుత్ కార్యాలయం ముందు పెట్రోల్ బాటిల్‌తో ఆందోళన చేస్తున్న రైతులు

# ట్రాన్స్‌ఫార్మర్ కోసం రైతుల ఆందోళన

రాయదుర్గం జనవరి 27 ప్రభాతవార్త: రాయదుర్గం పట్టణంలో ఎపి ట్రాన్స్‌కో ఆఫీస్ దగ్గర మంగళవారం రాయదుర్గం మండలం బొమ్మకపల్లి మెచ్చిరి గ్రామాలకు చెందిన రైతులు ట్రాన్స్ ఫార్మర్ కోసం ఆందోళనకు దిగారు. డిడిలు కడ్డీ రెండు సంవత్సరాలైనా ఇంతవరకు ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వడం లేదంటూ రైతులు సురేషు ఎల్లప్ప బొమ్మేషు ఆవేదన వ్యక్తం చేశారు మా కన్నా వెనక డిడిలు కట్టిన రైతులకు ట్రాన్స్‌ఫార్మర్‌లు ఇచ్చారని వారు ఆరోపించారు రాయదుర్గం రూరల్ ప్రాంతంలో రైతులు విద్యుత్ కనెక్షన్ల కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కొక్క ట్రాన్స్‌ఫార్మర్ కోసం దాదాపు 70 వేల రూపాయలు దాకా వసూలు చేస్తున్నట్లు, అనంతరం మెటీరియల్ అంటూ మరో 50 వేలు వసూలు చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. మల్లాపురం గ్రామంలో ఈ మధ్యనే ఇద్దరు రైతులతో రూ.70 వేలు కట్టించుకొని అదనంగా మరో రూ.50 వేలు కట్టించుకొని 1.20 లక్షలకు ట్రాన్స్‌ఫార్మర్ స్తంభాలు మెటీరియల్ కలెక్షన్ ఇచ్చినట్లు రైతుల ఆరోపిస్తున్నారు. ఏదేమైనా రైతుకు ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ కనెక్షన్ కోసం విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని రైతుల ఆరోపిస్తున్నారు.



యాదవ మహాసభ అధ్యక్షుడు చింకా నారాయణ యాదవ్‌తో కార్యవర్గ సభ్యులు

# యాదవ జాతి ఐక్యతకు, అభివృద్ధికి కృషి చేస్తా

**యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింకా నారాయణ యాదవ్**

విజయవాడ, జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: సంటితంగా ఉద్యమిస్తేనే సమస్యలను పరిష్కంచుకోగలమని భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింకా నారాయణరావు యాదవ్ ఉద్ఘాటించారు. యాదవ్‌లంతా ఐక్యంగా ఒకే వేదికపైకి రావాలన్నారు. యాదవ జాతి ఐక్యతకు, అభివృద్ధికి కృషి చేస్తానని చింకా నారాయణరావు యాదవ్ అన్నారు. స్థానిక విజయవాడలో నారాయణ రావు అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నారాయణరావు యాదవ్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన యాదవ సంఘ నిర్మాణం చేపట్టి యాదవ జాతి ఐక్యతకు, అభివృద్ధికి, సంక్షేమానికి తోడ్పడతానని అన్నారు. పేద మధ్య తరగతి వర్గాల విద్యార్థులకు వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇచ్చి వారి ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తానని అన్నారు. యాదవులకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా సంఘ పరంగా కార్వర్గం అండగా ఉంటుందని అన్నారు. యాదవ జాతికి అవసరమైన యాదవ భవన్ నిర్మాణం, యాదవ హాస్టల్ కొరకు ప్రభుత్వంలోని యాదవ పెద్దల ద్వారా ప్రయత్నిస్తామని తెలిపారు. త్వరలోనే అన్ని జిల్లాలలో పర్యటించి అఖిల భారత యాదవ మహాసభను బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర యాదవ మహాసభ మాజీ ఉపాధ్యక్షుడు వెంకటసత్యనారాయణ యాదవ్ పాల్గొన్నారు. యాదవ మహాసభ సమావేశంలో అంతర్భాంగా యూత్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ యూత్ అధ్యక్షుడుగా ఆలా అనంతరామయ్య యాదవ్, పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ చైర్మన్‌గా కొలుసు మోహన్ యాదవ్, జనరల్ సెక్రటరీలుగా పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, యర్రాకుల శ్రీనివాస్ యాదవ్, బొడ్డు పైడిరాజు యాదవ్, వైస్ ప్రెసిడెంట్‌లుగా జె.వి. కృష్ణయ్య యాదవ్, అల్లు వెంకట రమణారావు యాదవ్, తోకల రామక్రిష్ణ యాదవ్, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకన్నారు.

# గవర్నరు ప్రసంగం తప్పుల తడక

**- మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు**

విజయవాడ, జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఏపీ గవర్నరు ప్రసంగం అంతా తప్పుల తడకగా ఉందని, ఆయనతో కూటమి ప్రభుత్వం పచ్చి అబద్ధాలు మాట్లాడించిందని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో భారీ హామీలు గుప్పించారని, ప్రతియేటా జనవరి ఒకటిన జాబ్ కేలండర్ అంటూ ప్రకటనలు ఇచ్చారని, రెండేళ్ల గడుస్తున్నా జాబ్ కేలండర్ లేదని పేర్కొన్నారు. ఒక్క నిరుద్యోగికీ మూడువేల భృతి అందడం లేదని, యువతను దారుణంగా మోసగించారని అన్నారు. అమరావతి రైతులకు మొండిచేయి చూపించారన్నారు. తల్లికి వందనం పథకంలోనూ కోతలు విధించారని తెలిపారు. 30 లక్షల మంది విద్యార్థుల తల్లులకు మొండిచేయి చూపించారని, అన్నదాత సుఖీభవ, ఉచిత సిలిండర్ పథకాలు అరకొరగా అమలు చేశారని పేర్కొన్నారు. డైవర్షన్ కోసమే పి4 పేరుతో కొత్త డ్రామా లేవనెత్తారని, ఏ ఒక్క వర్గానికీ మేలు చేయని చంద్రబాబు సర్కారు, ప్రత్యేక విమానాల్లో తిరగడం తప్ప సాధించిందేమీ లేదని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని, మహిళలకు రక్షణ కరువైందని అన్నారు.

# పట్టణాల అభివృద్ధి ఫోకస్

**● రూ.52 వేల కోట్లతో ప్రణాళికలు ● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కార్యాచరణ**



విజయవాడ, జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: నగర,పట్టణ ప్రాంతాల అభివృద్ధిపై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందుకు అనుగుణంగా మొత్తం రూ. 52 వేల కోట్ల అంచనాలతో అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందిస్తుంది. పట్టణ,పురపాలకాభివృద్ధి శాఖ అధికార యంత్రాంగం అందించిన సమాచారాన్ని అనుసరించి మంచినీరు, రోడ్లు, మురుగు కాల్వలు, ప్రజారోగ్యం, వీధిదీపాలు, ఇలా వచ్చే 20 ఏళ్ల అవసరాలు తీర్చేలా కేంద్ర కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఏపీ ప్రభుత్వం ఉమ్మడి రోడ్ మ్యాప్ రూపొంది స్తున్నాయి. నగరాలు, పట్టణాల్లో కొత్తగా 23వేల 611 కిలోమీటర్ల మేర వరద నీటి కాలువలు నిర్మించాలని ప్రతిపాదించారు. ఇందుకు రూ. 4 వేల 849 కోట్లు అవసరమని అంచనా వేశారు. ఇక ప్రతిరోజూ 302.01 మిలియన్ లీటర్ల మురుగునీటిని శుద్ధి చేసేలా ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదించారు. ప్రస్తుతం రోజూ వస్తున్న 1,957 మిలియన్ లీటర్ల మురుగు నీటిలో 533.65 మిలియన్ లీటర్లను శుద్ధి చేస్తున్నారు. మరో 711.76 మిలియన్ లీటర్లు శుద్ధి చేసేందుకు చేపట్టిన ఎస్‌టీపీలు నిర్మాణ దశల్లో ఉన్నాయి. కొత్తగా 289 మిలియన్ లీటర్ల మంచినీటి సరఫరాకు కొత్త ప్రాజెక్టులు ప్రతిపాదించారు.

అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద కేంద్రం నుంచి ఏటా రూ. 10 వేల కోట్ల చొప్పున పదేళ్లలో లక్ష కోట్లు సాధించి వాటితో నగరాలు, పట్టణాల రూపురేఖలు మార్చాలని ప్రణాళిక వేశారు. తొలిదశలో రూ. 30 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు సంబంధించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. సాస్కీ పథకంలో కేంద్రం నుంచి రూ. 2 వేల కోట్లు రాబట్టాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి, ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు రుణాలతోపాటు అమృత్ పథకంలో రూ. 15 వేల 500 కోట్లతో వివిధ దశల్లోని అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. నగర,పట్టణ వాతావరణంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా రహదారులు, వరద నీటి కాలువలు, తాగునీరు, వీధి దీపాలు, ప్రజారోగ్యం అంశాల్లో సౌకర్యాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పట్టణవాసులకు ప్రస్తుతం అందిస్తున్న సేవల్లో లోటు భర్తీ చేయడంతోపాటు వచ్చే 20 ఏళ్ల అవసరాలు తీర్చేలా కార్యచరణ రూపొందిస్తోంది.

కేంద్ర పథకాల సమర్థ వినియోగంతోపాటు పుర, నగరపాలక సంస్థల నిధులతో పట్టణాల్లో మెరుగైన సేవలు అందించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. 2028 నాటికి రూ. 52 వేల కోట్లతో ప్రతిపాదిత పనులు పూర్తి చేయాలని యోచిస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో పట్టణ జనాభా 29.47 శాతం నుంచి 37 శాతానికి పెరిగిందని అంచనా. విశాఖ, విజయవాడ నగరాలు విస్తరించగా గుంటూరు జనాభా పది లక్షలకు చేరువలో ఉంది. నెల్లూరు, ఒంగోలు, కాకినాడ, కర్నూలు, అనంతపురం, కడప నగరాలూ ఏటేటా విస్తరిస్తున్నాయి.

రాష్ట్రంలోని 123 పుర, నగర పాలికలు, నగర పంచాయతీల పరిధిలో ప్రస్తుతం 20 వేల 513 కిలోమీటర్ల మేర రహదారులుండగా కొత్తగా 1450 కిలోమీటర్ల మేర సిమెంట్, తారు రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలు వేసింది. కొత్తగా వెలుస్తున్న చాలా కాలనీల్లో పుర, నగరపాలక సంస్థల సాధారణ నిధులతో అక్కడ రోడ్లు వేయనున్నారు.



## ఎసిబి వలలో సబ్‌ట్రెజరీ అధికారి

శ్రీకాకుళం, జనవరి 27 ప్రభాతవార్త: ఎసిబి వలలో శ్రీకాకుళం సబ్ ట్రెజరీ అధికారి ఎన్.రవిప్రసాద్, సీనియర్ అకౌంటెంట్ ఎ.శ్రీనివాసులు చిక్కారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న సబ్‌ట్రెజరీ కార్యాలయంలో ఒక విశ్రాంత ఉద్యోగి నుంచి శాలరీ ఎరియర్స్ కోసం రూ.15వేలు నగదు తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాధితుడు శాలరీ ఏరియర్ బిల్లు రూ.4,34,697 కోసం రూ.20వేలు డిమాండ్ చేశారని, చివరికి రూ.15వేలు ఇవ్వడానికి అంగీకరించినట్టు తెలిపారు. 17 రోజులుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా డిమాండ్ చేసిన మొత్తం ఇవ్వకుండా బిల్లు పెట్టడానికి నిరాకరించడంతో ఎసిబిని ఆశ్రయించాడు. సీనియర్ అకౌంటెంట్ శ్రీనివాసరావు ద్వారా రూ.15వేలు నగదును సబ్‌ట్రెజరీ అధికారి ఎన్.రవిప్రసాద్ తీసుకుంటుండగా ఎసిబి అధికారులు దాడి చేసి నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం కార్యాలయంలో రికార్డులను పరిశీలించి ఇద్దరినీ విచారించి విశాఖకు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. దాడుల్లో ఎసిబి డిఎస్పీ రమణ, సిఐ భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.




## తిరుపతిలో సూపర్‌మార్కెట్‌లో చోరీ

తిరుపతి, జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి నగరంలో ఏకంగా దొంగలు సూపర్‌మార్కెట్‌లో చోరీ చేశారు. నగరంలో చిన్నపాటి శివార్లలో ఉన్న ఐఎస్ మహల్ సమీపంలోని ప్రాంతంలో ఉన్న ఎస్‌మార్ట్ సూపర్ మార్కెట్ యాజమాన్యం సోమవారం రాత్రి వ్యాపార లావాదేవీలు ముగిసిన తరువాత షట్టర్‌వేసి తాళాలు బిగించారు. మంగళవారం ఉదయం మార్ట్ తెరిచేందుకు రావడంతో షట్టర్ తాళాలు పగలగొట్టి చోరీచేసినట్లు కనుగొన్నారు. రాత్రి షట్టర్‌తెరిచి కొద్దిగా పైకిలేపి ముగ్గురు ముసుగులు ధరించిన దొంగలు ఈ చోరీకి పాల్పడినట్లు సిసికెమెరాల్లో రికార్డయింది. అయితే వారు ఎవరు, ఎలా ఈ చోరీకి పాల్పడ్డారనేది పోలీసులు తేల్చాల్సి ఉంది. మార్ట్ నిర్వాహకుడు కేరళకు చెందిన జబీర్ దొంగతనంపై తిరుపతి పశ్చిమ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసు జాగిలాలు, క్లూస్‌టీమ్ షట్టర్‌ను, లోపల ఉన్న వేలి ముద్రలను సేకరించారు. తిరుపతి వెస్టు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సిసికెమెరా పుటేజీల ఆధారంగా విచారణ చేపట్టారు.

# శివరాత్రి తిరునాళ్ళకు శ్రీకాళహస్తి ముస్తాబు

**- ఫిబ్రవరి 10 నుంచి ఉత్సవాలు**

శ్రీకాళహస్తి, జనవరి 27 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మహాశివరాత్రి తిరునాళ్ళకు ముస్తాబౌతుంది. ఫిబ్రవరి 10 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల పనులు యుద్ధ ప్రాతిపదికపై సాగుతున్నాయి. ఇప్పటికే దేవస్థానం అధికారులు పనుల నిర్వహణలో తలమునకలై ఉన్నారు. ఇప్పటికే పనుల నిర్వహణ, ఇప్పటి వరకు జరిగిన పనులు చేపట్టాల్సిన పనులకు సంబంధించి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ధర్మకర్తల మండలితో కలసి సమావేశం నిర్వహించి సూచించారు. కాగా జిల్లా కలెక్టర్, ఎస్‌పిలు మరోసారి సమీక్షించారు. పలు సూచనలు చేసారు. ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి గత ఏడాది చేసిన పనుల అనుభవం ఉండటంతో ఇంజనీ రింగ్ అధికారులను పరుగులు తీయిస్తున్నారు. భక్తుల బస సదుపాయాలకు, సాంస్కృతిక వేదిక రూపకల్పనతో పాటు పార్కింగ్, సిసి కెమెరాల ఏర్పాటు, స్వర్ణముఖి నదిలో భక్తులకు స్నానాలు, గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది పనుల్లో వేగం పెరిగింది. ఇప్పటికే దాదాపు పనులు పూర్తి కావచ్చాయి. ఇక ఇంజనీరింగ్ విభాగం పనుల్ని ఇఇ శ్రీనివాసులురెడ్డి సారథ్యంలో రథాలు, నారదపుష్కరిణిలో తెప్పలకు సంబంధించి పరిశీలన జరుపుతున్నారు. బందోబస్తుకు సంబంధించి వచ్చే సుమారు 1000 మంది పోలీసులతో బందోబస్తును ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.

**భోళాశంకరుని సన్నిధిలో రంగవల్లులు**

దక్షిణకైలాసంగా పేరుపొందిన శ్రీకాళహస్తి పట్టణంలో మహాశివరాత్రి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఆలయంలో విద్యుత్ దీపాలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఆలయంలో అడుగుపెట్టిన వెంటనే సంప్రదాయాలకు పెద్దపీట వేసినట్లు రూపుదిద్దుతున్నారు. ఆలయం అంతా రంగు



రంగుల ముగ్గుల మయం చేస్తున్నారు. ఇక విద్యుత్ దీపాలంకరణలో చూడటానికి వేయి కళ్ళు చాలవన్నట్లు మారింది.

ఇక బిక్షాల గాలిగోపురానికి అమర్చిన 'ఓం నమ:శివాయ' అనే నూయాన్ లైటింగ్ ఇటు తేరువీధి, అటు బజారువీధులను పాల వెలుగుల్లా మార్చేసింది. ఊరంతా పండగ అన్నట్లు మారింది. ఈ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు ఇఒ బాపిరెడ్డి సూచనల మేరకు ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించుకుంటూ శివరాత్రిని బ్రహ్మాండంగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నారు.

## నేడే మహాత్మాగాంధీ సందేశ యాత్ర

మడకశిర టౌన్, జనవరి 27 ప్రభాతవార్త: మడకశిర మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9 గంటలకు మహాత్మా గాంధీ సందేహ యాత్రను ప్రారంభిస్తారు. నీలకంఠాపురం గ్రామం నుంచి గ్రామాల మీదగా పాదయాత్రగా మధ్యాహ్నం మడకశిర పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని పూలమాలలు వేసి నివాళి అర్పిస్తారు. అనంతరం సిద్ధార్థ పాఠశాలలో సభ నిర్వహిస్తారు. భోజనం అనంతరం పట్టణం మీదగా వజ్రవాళ్యం, చీపులేటి, అయ్యవారిపల్లి గ్రామాల మీదగా పాదయాత్ర సాయంత్రానికి బుళ్ల సముద్రం గ్రామానికి చేరుకుంటారు. అక్కడే రాత్రి బస చేస్తారు. గురువారం బుల్లసముద్రంలో ఉదయం 9 గంటలకు పాదయాత్ర ప్రారంభమై పరిగి మండలం ధనాపురం క్రాస్ మీదగా సేవా మందిరం చేరుకుంటుంది. ఆరోజు రాత్రి అక్కడే బస చేస్తారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు సేవ మందిరం నుంచి హిందూపురం పట్టణానికి చేరుకొని 78వ మహాత్మా గాంధీ వర్ధతి సందర్భంగా విగ్రహం వద్ద నివాళి అర్పించి అక్కడే సభ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మంగళవారం మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ సిద్ధాంతాలైన శాంతి, సత్యం అనే సోదరభావాన్ని చాటిచెప్పడానికి, దేశ సమగ్రత కోసం నేటి కాలంలో గాంధీజీ మార్గం ఎంతో అవసరమని నమ్ముతూ మహాత్మా గాంధీ సందేశ యాత్ర పేరుతో పాదయాత్రను చేపడుతున్నారు. రాజకీయాలకు అతీతంగా కేవలం గాంధీజీ సిద్ధాంతాల వ్యాప్తి కోసం సామాజిక హితం కోసం చేస్తున్న ఈ పాదయాత్రలో మీరందరూ పాల్గొని. దీనిని విజయవంతం చేయవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుతున్నామన్నారు.

## కాణిపాకంలో యువగళం మొక్కులు తీర్చుకున్న శాప్ చైర్మన్

కాణిపాకం, జనవరి 27 ప్రభాతవార్త: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రకు నేటికి మూడేళ్ళు పూర్తయిన సందర్భంగా శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు మంగళవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో తన అనుచరులతో కలసి మొక్కులు తీర్చుకున్నారు. ఈమేరకు ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన ఆలయ అఖిలాండం వద్ద 116 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడేళ్ళ క్రితం రాష్ట్రంలో వున్న విపత్కర పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి శాశ్వత పరిష్కార మార్గాలు చూపాలనే సంకల్పంతో టిడిపి జాతీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చారిత్రక యువగళం పాదయాత్రను చేపట్టినట్లు తెలిపారు. ఈపాదయాత్రకు అప్పటి ప్రభుత్వం ఎన్నో అవాంతరాలు సృష్టించిందని తెలిపారు. ఆ క్లిష్ట సమయంలో కాణిపాకం స్వామివారిని ప్రార్థించి పాదయాత్ర విజయవంతంగా పూర్తై ప్రభుత్వ ఏర్పడిన అనంతరం మొక్కులు చెల్లించుకుంటామని మనస్ఫూర్తిగా సంకల్పించినట్లు రవినాయుడు తెలిపారు. ఈమేరకు స్వామివారి ఆశీస్సులతో యువగళం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తికావడం, కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో పాటు లోకేష్ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో స్వామివారికి కాణిపాకం ఆలయంలో 116 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నట్లు శాప్ ఛైర్మన్ రవినాయుడు తెలిపారు. సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు స్వామివారి ఆశీస్సులుండాలని, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా వుండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఈయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాణిపాకం ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఐరాల మండల టిడిపి అధ్యక్షుడు హరిబాబునాయుడు, నాయకులు మధుసూదన్ రావు, తిరుపతి గంగమ్మ గుడి ఛైర్మన్ మహేష్ యాదవ్, కాపు కార్పొరేషన్ డైరక్టర్ తోట వాసుదేవ్, తెలుగు యువత అధ్యక్షుడు కృష్ణ యాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.




## మండపం విషయంలో హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయండి

**ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయండి**

**మాజీ మంత్రి రోజా వినతి**



నేషనల్ హైవే పిడికి వినతిపత్రం ఇస్తున్న రోజా

పుత్తూరు (నగరి), జనవరి 27 ప్రభాతవార్త: నగరి మునిసిపాలిటీ పరిధిలో కొండచుట్టు మండపాన్ని తొలగించవద్దని హైకోర్టు ఈనెల 20వ తేదీన ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి ఆర్.కె.రోజా భారత జాతీయ రహదారుల అధికార సంస్థ ప్రాజెక్ట్ అమలు విభాగం చెన్నై ప్రాజెక్ట్ డైరక్టర్ ఎం.రవీంద్రరావును కోరారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా నగరి మునిసిపాలిటీ పరిధిలోని కొండచుట్టు మండపాన్ని తొలగించవద్దని మాజీ మంత్రి చొరవతో చెంగమనాయనం ట్రస్ట్ ద్వారా హైకోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులను పొందిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి మంగళవారం చెన్నైలోని పిడిని కలిసి ఆమె ఒక వినతిపత్రం సమర్పించారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు కొండచుట్టు మండపం తొలగించకుండా వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరారు. వందల ఏళ్ల వారసత్వ సంపదగా నిలిచిన కొండచుట్టు మండపాన్ని పరిరక్షిస్తూ దానికి ప్రత్యామ్నాయంగా జాతీయ రహదారి మార్గాన్ని మార్చాలని విజ్ఞప్తి చేశారు. 600 ఏళ్ల క్రితం సాళువ రాజుల పాలనతో నిర్మితమైన ఈ మండపంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజల నిత్య పూజలతో పాటు, ప్రతి ఏటా జనవరి నెలలో వచ్చే ముక్కనుమ రోజున కొండచుట్టు ఉత్సవం నిర్వహిస్తారని ఆ సందర్భంగా 21 దేవతా మూర్తులను మండపంలో కొలువు చేస్తారని పిడికి వివరించారు. తర్వాత కార్వేటినగరం సంస్థానం, నగరి పాలెగాళ్ల ఈ సంస్కృతిని కొనసాగించారన్నారు. హిందూ సంస్కృతితో పాటు స్థానికుల మనోభావాలతో ముడిపడి వున్న కొండచుట్టు మండపాన్ని పరిరక్షించే దిశగా హైకోర్టు కూడా ఉత్తర్వులు ఇచ్చినందున మండపాన్ని కూల్చకుండా జాతీయ రహదారి మార్గాన్ని మార్చాలని కోరారు. అలాగే పుత్తూరు మునిసిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన డివైడరు వల్ల కె.ఎం.అగ్రహారం, మహాలక్ష్మిపురం, తిమ్మాపురం వెళ్లేందుకు దగ్గరగా వున్న మార్గం దూరమైందని తెలిపారు. డివైడరు అడ్డంగా వుండడం వల్ల ప్రజలు తమ గ్రామాలకు వెళ్లేందుకు ఒక కిలోమీటరు దూరం ప్రయాణించి యుటర్న్ తీసుకుని రావాల్సి వస్తోందన్నారు. అందువల్ల ఈ మూడు గ్రామాల ప్రజల సౌకర్యార్థం ఈ గ్రామాల వద్ద వున్న డివైడర్ తొలగించి మార్గం ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో నగరి మునిసిపల్ ఛైర్మన్ పి.జి.నీలమేఘం, వైస్ ఎంపిపి కన్నియప్ప, మండప నిర్వాహకులు మణిగండన్, మాజీ ఎజిపి బి.రవీంద్ర, కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## మెట్ట ప్రాంత అభివృద్ధికి పరిశ్రమల ఏర్పాటుకు కృషి

**నెల్లూరు కలెక్టర్ హిమాన్స్ శుక్ల**

వింజమూరు (నెల్లూరు), జనవరి 27 ప్రభాతవార్త: ఉదయగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఒక ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్తుందని వెనుకబడిన ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో నిరుద్యోగతను తగ్గించి ఆర్థిక పరిపుష్టిని సాధించడమే లక్ష్యంగా ప్రణాళికను రూపొందిస్తామని జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల తెలిపారు. మంగళవారం నియోజకవర్గంలోని దుత్తలూరులో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని ముగించుకుని వింజమూరుకు వస్తూ మార్గమధ్యలో నందిగుంట గ్రామంలో గోకుల షెడ్లను పరిశీలించారు. తరువాత వింజమూరులోని చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్ర నిర్వహణ పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సంపద కేంద్రంలో తయారు చేస్తున్న వర్మీ కంపోస్టు ఎరువును ఇతర ప్రాంతాలకు కూడా పంపడం పట్ల కార్యదర్శి రామారావును, ఎంపీడీవో కే.శ్రీనివాస్‌రెడ్డిని అభినందించారు. అనంతరం బొమ్మరాజు చెరువు ప్రాంతంలో ఉపాధి హామీ పథకం ద్వారా రైతు సాగు చేస్తున్న నిమ్మ తోటను పరిశీలించారు. రైతును పలు విషయాలను అడిగి ప్రభుత్వ పథకాలను గురించి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో వనరుల ఉత్పాదకశక్తి ఎక్కువగా ఉందని, సద్వినియోగపరుచుకునే విధంగా రైతులకు బిందు సేద్యం పరికరాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. దీని వలన ఉద్యాన పంటల సాగు పెరిగే అవకాశం ఉందన్నారు. నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో అధిక దిగుబడి సాధించే విధంగా కృషి చేస్తామన్నారు. అంతే కాకుండా గొర్రెలు, మేకలు యూనిట్లను అందజేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు. ఈ ప్రాంతంలో చిన్న తరహా పరిశ్రమలు ప్రోత్సాహానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నిస్తామన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ అవకాశాలు స్థానికులకు అధికంగా లభించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎన్.సుజనా రాయుడు, మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గురజాల గోపి, సొసైటీ డైరక్టర్ కోడూరు నాగిరెడ్డి, పాములపాటి మాల్యాద్రి, దుద్దిగుంట శ్రీనివాసులు రెడ్డిలు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ, డీపీఓ వసుమతి, సీఈఓ శ్రీధర్‌రెడ్డి, ఏపీడీ మృదుల, ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో కే.రామారావు, నాయకులు కాటం రమణారెడ్డి, ఎనపల్లి పెంచలరావు, పల్లా మధు, ఎన్.రాయుడు తదితరులు ఉన్నారు.

28-1 pg 9.qxd:28-1 pg 9.qxd 1/1/02 6:43 AM Page 1





# గణిత శాస్త్రవేత్తకి అత్యున్నత గౌరవం..

**క్వాంటమ్ కంప్యూటింగ్... భవిష్యత్ సాంకేతికత... దీనికి గణితమే కీలకం అంటారు నళినీ జోషి, అంతర్జాతీయ గణిత శాస్త్రవేత్తగా పేరొందిన ఈమె తాజాగా 'ఎన్ఎస్ఈబ్ల్యూ(న్యూ సౌత్ వేల్స్) సైంటిస్ట్ ఆఫ్ ద ఇయర్(2025)'గా ఎంపికయ్యారు. ఓ గణిత శాస్త్రవేత్తకి ఈ అత్యున్నత గౌరవం దక్కడం ఇదే తొలిసారి.**

నళినీ జోషి.. భారత సంతతికి చెందిన ఆస్ట్రేలియన్. ప్రఖ్యాత అనువర్తిత గణిత శాస్త్రజ్ఞురాలు. సిడ్నీలో జరిగిన ప్రీమియర్స్ ప్రైజెస్ ఫర్ సైన్స్ వేడుకలో జోషి 'సైన్స్ ఆఫ్ ద ఇయర్' అనే ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్నారు. వాతావరణం నుంచి సురక్షి త డిజిటల్ కమ్యూనికేషన్ల వరకూ అన్ని రంగాల్లో ఎదురయ్యే సాంకేతిక సవాళ్లను ఎదుర్కోవ డానికి గణితం ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది. సిడ్నీ యూనివర్సిటీలో గణితశాస్త్ర ప్రొఫెసర్‌గానూ అప్లైడ్ మ్యాథమెటిక్స్ చైర్‌గా పనిచేస్తున్నారు జోషి... ఈ పదవిని అందుకున్న తొలి మహిళ కూడా. ఫైబర్ ఆప్టిక్స్, నాన్ లీనియర్ ఫిజిక్స్‌లను నిర్వచించే గణిత నమూనాలమీద పరిశోధన చేశారీమె. ఇంటిగ్రేబుల్ సిస్టమ్స్ లోనూ విశేష కృషి చేశారు. 'ఇరవయ్యేళ్ల క్రితం స్మార్ట్‌ఫోన్ లేదు. ఇప్పుడు కాఫీ చెల్లింపు నుంచి బ్యాంక్ బ్యాలెన్స్ తనిఖీ లరకూ అన్నీ ' అందులోనే. మరో ఇరవై ఏళ్లలో క్వాంటమ్ డబ్బుతో నిండిన పరికరాలతో తిరుగుతాం. అప్పుడు మనల్ని మనం రక్షి ంచుకోవడానికి ఇప్పుడు జ్ఞానం సరిపోదు. అందుకే క్వాంటమ్ క్రిప్టోగ్రఫీకి ఉపయోగపడే గణిత పరిశోధనలమీద దృష్టిపెట్టా. దీనిని సురక్షి తంగా ఉంచే శాస్త్రం. క్వాంటమ్ కంప్యూటింగ్ మున్ముందు డ్రగ్ డిజైన్, మెటీరియల్ సైన్స్ ఇలా ఎన్నో రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకురానుంది. అదేసమయంలో దీనివల్ల సైజ భద్రతా వ్యవస్థలకీ ముప్పు రావొచ్చు. దీన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు, పరిశ్రమలు సిద్ధంగా లేవు. కాబట్టి గణితశాస్త్ర పరిశోధకుల సంఖ్య పెరగాలి. వైద్యం, ఇంజినీరింగ్, పర్యావరణం ఏ శాస్త్ర పురోగతికైనా గణితమే ఆధారం అంటారు జోషి, ఎందరో యువ పరిశోధకులకు మార్గదర్శిగానూ నిలిచారు. ప్రతిగా ఆస్ట్రేలియాలో యూరేకా ప్రైజ్నాఅందుకున్నారు. ఇంటర్నేషనల్ మ్యాథమెటికల్ యూనియన్‌కి తొలి ఆస్ట్రేలియన్ వైస్ ప్రెసిడెంట్. లండన్ మ్యాథమెటికల్ సొసైటీలో గౌరవ సభ్యురాలు కూడా.

ఆస్ట్రోనాట్ కావాలనుకున్నా! జోషి తండ్రి మయన్మార్ సైన్యంలో వైద్యుడుగా పనిచేశారు. 70లో అక్కడ జరిగిన సామాజిక తిరుగుబాటుతో ఈమె కుటుంబం ఆస్ట్రేలియాకి వలసవెళ్లింది. చిన్నప్పుడు వన్యప్రాణుల మధ్యే స్వేచ్ఛగా గడిపేదాన్ని, పన్నెండేళ్ల వయసులో మా కుటుంబం ఈ దేశానికి వలస వచ్చినప్పుడు నాన్న దగ్గరున్నది నాలుగు డాలర్లే. బర్మాలో ఆయన పేషెంట్‌కు చెందిన కుటుంబసభ్యులే వాళ్లింటికి తీసుకెళ్లి, నాన్నకి ఉద్యోగం వచ్చేవరకూ ఆదరించారు. చిన్నప్పటి నుంచి లెక్కలకు 'సమాధానం రాబట్టడం ఆనందాన్ని ఇచ్చేది. నాకిష్టమైతే చాలా వేగంగా చేసేదాన్ని. అయితే అప్పట్లో నాకు అంతరిక్షమంటేనే ఆసక్తి. ఆస్ట్రోనాట్ కావాలనుకున్నా. అందుకే ముందు డిగ్రీలో ఫిజిక్స్‌నే తీసుకున్నా, కానీ నావల్ల కాదనిపించింది. గణితానికి మారిపోయా అంటారీమె. సిడ్నీ యూనివర్సిటీలో డిగ్రీలో టాపర్‌గా నిలిచి,

## బరువు తగ్గించే బ్రాకలీ..



శీతకాలం వచ్చిందంటే చాలు వెచ్చదనం కోసం కాఫీ, టీలు ఎక్కువగా తాగుతాం. మరి బరువు సంగతేంటి? వేళాపాళా లేకుండా ఎప్పుడంటే అప్పుడు తాగితే ఆరోగ్యానికి చేటు తయారు చేస్తారు. అందుకే ఈ సీజన్‌లో ఎక్కువగా దొరికే బ్రాకలీ రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు బరువు తగ్గుతుంది.

- బ్రాకలీలో కెలోరీలు తక్కువగా, పీచుపదార్థం ఎక్కువగా ఉండి ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగి స్తుంది. దీనివల్ల అనవస రంగా తినే చిరుతిళ్లకు అడ్డుకట్ట వేస్తుంది.
- విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండి జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి.
- ఇందులో గ్లూకోసినోలెట్లు, ఫినోలిక్ యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల శరీరంలో కొవ్వు, లిపిడ్లు పేరుకోకుండా చేస్తాయి. నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. దాంతో ఆహారం తక్కువగా తీసుకుంటారు.
- విటమిన్ ఎ, సి, కెలతోపాటూ కాల్షియం, పొటాషియం, ఐరన్ మెండుగా ఉండి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులోని పోషకాలు పోకుండా ఆవిరిమీద ఉడికించి నిమ్మరసం, వెల్లుల్లితో కలిపి తీసుకుంటే నోటికి రుచిగానూ, ఆరోగ్యంగానూ ఉంటుంది. □

## మేకప్ వేసుకోవడం ఓ కళ



కొంతమంది మేకప్ వేసుకోవడాన్ని ఓ కళా నైపుణ్యంగా భావిస్తున్నారు. ఇందులోనే ట్రెండ్‌ను కొత్త మేకప్ లుక్స్ కోసం ప్రయత్నించు.. తమలోని ప్రత్యేకతను చాటుకోవాలని ఆరాటపడుతుంటారు. ఇలా మేకప్ను తమలోని సృజనాత్మకతను చాటుకొనే అంశంగా పరిగణిస్తారు. ఈ వీడియోనే సోషల్ మీడియాలో తరచూ ఫొటోలు, వీడియోలు, టిప్స్ పోస్ట్ చేస్తూ మేకప్పై మీకున్న ఇష్టాన్ని చాటుకుంటారు.

- ఒక్కొక్కరికీ ఒక్కోలా రడీ అవడమంటే ఇష్టముంటుంది. ఈ లుక్ సందర్భానుసారం కొంతమంది సింప్లిసిటీని ఇష్టపడితే మరికొందరు మేకప్‌లో మెరిసిపోవాలనుకుంటారు. తమ ఆత్మవిశ్వాసాన్ని చాటుకుంటారు.
- తమ మనసుకు నచ్చిన పనిలోనే సంతోషాన్ని వెతుక్కుంటారు కొందరు. అలా మేకప్తో సంతోషాన్ని, సంతృప్తిని పొందే వారు కొందరుంటారు. ఇది వారికి ఓ థెరపీలా పనిచేస్తుంది. మనసుకు ప్రశాంతతను అందిస్తుంది. అందుకే ఎంత ఉన్నా మేకప్‌కి తగిన సమయమిస్తూ స్వీయ ప్రేమను పెంచుకుంటారు.
- మొటిమలు, కళ్ల కింద నల్లటి వలయాలు, చర్మ ఛాయ.. ఇలాంటి సౌందర్య లోపాల్ని సరిచేయడానికి మేకప్ అవుతుంది. ఇలా తమలోని అభద్రతను దూరం చేసుకొని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే అంశుగా మేకప్ని ఇష్టపడే వారు మరికొందరు.
- మేకప్ మన బాహ్య సౌందర్యాన్ని రెట్టింపు చేస్తంది వయసును తగ్గించి చూపిస్తుంది. అందుకే నవయవ్వనంగా, అందంగా కనిపంచాలన్న ఆరాటం ఉన్న వారు మేకప్‌ని ఇష్టపడుఏతున్నల్లు నిపుణులు చెబుతున్నారు. □

## గురువు త్రిమూర్తి స్వరూపం



దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవా లంటారు పెద్దలు. ఇందులో రెండు అర్థాలున్నాయి. చీకటి అలుముకుంటే కనిపించదు కనుక వెలుగు ఉన్నప్పుడే సరిచూసుకోవాలన్నది బాహ్యార్థం. పరిమితమైన జీవితకాలంలో వృథాకాలక్షేపం చేయకుండా పరమార్థం సాధించాలన్నది అంతరార్థం. గురువు అంటే కాపాడేవాడని అర్థం. అజ్ఞానం అనే అంధకారంలో దీపంలా మార్గదర్శనం చేసే గురువును జ్ఞానభాస్కరుడు అంటారు. సూర్యుడికి నమస్కరించినట్లే గురువుకు వందనాలు సమర్పించటం తక్షణ కర్తవ్యం. తల్లిదండ్రులు జన్మకు కారకులైతే.. గురువు పునర్జన్మ ప్రసాదించే వాడు. అజ్ఞానం అనే అంధకారం నుంచి ప్రకాశం దిశగా పయనించటం పునర్జన్మతో సమానమే మరి. ఇంకా చెప్పాలంటే.. గురువు త్రిమూర్తి స్వరూపం. బ్రహ్మ జన్మకు కారణం. విష్ణువు జీవన ప్రదాత. శివుడు లయకారుడు. గురుబ్రహ్మ విద్య అనే శరీరాన్ని ప్రసాదిస్తాడు. నూతన జీవితాన్ని కొనసాగించమని విష్ణువుల దారి చూపిస్తాడు. పరమేశ్వరుడై అజ్ఞానాన్ని రూపుమాపుతాడు. గురువు ఒకే తల ఉన్న బ్రహ్మ. రెండే చేతులున్న విష్ణువు. మూడో కన్ను లేని పరమశివుడు. సకల సంపదల్లోకీ జ్ఞానధనం అమూల్యమైంది. ఒక దీపంతో ఎన్నో దీపాలను వెలిగించవచ్చు. అలాంటి జ్ఞానజ్యోతి గురువు. అవిద్య నుంచి సత్య జ్ఞానానికి, చీకటి నుంచి వెలుతురుకు, మృత్యువు నుంచి అమృతత్వానికి పయనించాలని బృహదారణ్యక ఉపనిషత్తు చెబుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే మనల్ని సన్మార్గంలో నడిపి, గమ్యానికి చేర్చగల దైవం గురువు. కనిపించని పరదేవతల కన్నా వరమిచ్చే ప్రత్యక్ష దైవం గురువు, ఆయనను సేవిస్తే పరమాత్మను పూజించినట్లే శివపూజ మరిచినా, గురుపూజ మరవకూడదు. □

## ఫ్రెండ్ మాట్లాడట్లేదా..



స్నేహబంధం శాశ్వతమైనది.. అయితే కొన్ని సందర్భాల్లో ప్రాణ స్నేహితుల మధ్య గొడవలు జరగచ్చు.. ఆపై అవతలి వారి ప్రవర్తన, ప్రాధాన్యాల్లోనూ మార్పులు రావచ్చు. ఇలాంటప్పుడు వారిపై మనకు కోపం రావడంతో వారిని దూరం పెట్టడం.. కానీ ఈ సమయంలోనే సంయమనంతో వ్యవహరిస్తే ఇద్దరి మధ్య పెరగకుండా జాగ్రత్తపడవచ్చని నిపుణులు అంటున్నారు. ప్రతి ఒక్కరిలోనూ మార్పు సహజం. అలాగే మన ప్రాణ స్నేహితుల ప్రవర్తనలోనూ అప్పుడప్పుడూ పలు మార్పులు కనిపిస్తుంటాయి. అయితే అవి ఎలాంటి మార్పులో ముందు గమనించాల్సి ఉంటుంది. అంటే ఎప్పటిలా మీతో మాట్లాడకపోవడం, కావాలని మిమ్మల్ని దూరం పెట్టడం, మీరు కాల్ చేసినా కట్ చేయడం. మెసేజ్ చేసిన రిప్లై లేకపోవడం మీ కోపతాపాల్ని పక్కన పెట్టి.. మీ పట్ల తను అలా ప్రవర్తించడానికి కారణమేంటో తెలుసుకునే ప్రయత్నం చేయండి. మీకు తెలియకుండా ఏదైనా పొరపాటు చేశారా? లేదంటే మీ స్నేహాన్ని జీర్ణించుకోలేని మూడో వ్యక్తి మీపై లేనిపోనివి కల్పించి చెప్పారా? అదీ కాదంటే తనే కావాలని అలా చేస్తోందా? అన్నీ వారితో కూర్చొని మాట్లాడితేనే ఓ కొలిక్కి వస్తాయి. ఇక అసలు కారణం తెలిశాక.. పొరపాటు ఎవరిదైతే వారు క్షమాపణ కోరితే సమస్య సద్దుమణుగుతుంది.. స్నేహబంధం తిరిగి పరిమళిస్తుంది. □



## చెరకు మురుకులు

**కావలసినవి :** చెరకు రసం – అర కప్పు బియ్య ప్పిండి కప్పు వెన్న రెండు టేబుల్స్పూన్లు (కరిగించుకోవాలి) .. నువ్వులు టీస్పూన్ ఉప్పు టీస్పూన్ డీప్ ఫ్రైకి నూనె సరిపడ.

**తయారు చేసే విధానం:** ఒక గిన్నెలో బియ్యప్పిండి, వెన్న, నువ్వులు, ఉప్పు వేసి కలుపుకోవాలి. ఆపై ఇందులో చెరకు రసాన్ని కొద్దికొద్దిగా పోసుకుంటూ, చపాతీ పిండిలా కలుపుకోవాలి. ఇప్పుడు స్టౌ పై బాండీ పెట్టి అందులో డీప్ ఫ్రైకి సరిపడా నూనె పోసి వేడి చేసుకోవాలి. ఇందాక తయారుచేసుకున్న పిండి మిశ్రమాన్ని మురుకుల ప్రెస్‌బర్స్‌లో చేసుకొని నూనెలో ఒత్తుకోవాలి. వీటిని డీప్ ఫ్రై చేసుకుంటే ఎంతో టేస్టీగా ఉండే చెరకు మురుకులు రడీ అయినట్లే . □

## పుస్తక పఠనమే బిబ్లియో థెరపీ



ఇటీవల యంగ్లోవ్స్ ఇండియా చేసిన అధ్యయనంలో... ఒత్తిడికి గురైన వారిలో మహిళలూ, అమ్మాయి ల సంఖ్య ఎక్కువగా వెల్లడైంది. ఈ సమస్యతో సతమతం అవుతూ నిద్ర పట్టని వారూ ఎక్కువేనట. దీన్నుంచి బయటపడాలని ప్రయాణాలు, తోటల పెంపకం, చిత్రలేఖనం... వంటి హాబీలను అలవరచుకుంటున్నారు కదా! వీటితోపాటూ 'బిబ్లియో థెరపీ'ని ప్రయత్నించమంటున్నారు నిపుణులు. పుస్తక పఠనాన్నే బిబ్లియో థెరపీ అంటారు. అయితే మానసిక సమస్యలతో బాధపడుతున్న వాళ్లకి వాళ్లున్న దశ. సమస్యకు సంబంధించిన పుస్తకాన్ని, క్యారెక్టర్‌ని చదవాల్సిందిగా సిఫార్సు చేస్తారు. దీనివల్ల, ఒత్తిడి 68 శాతం తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. బాగా ఒత్తిడిలో ఉన్నప్పుడు నడవడం, సంగీతం వినడం జరుగుతుంది కదా. వీటన్నింటి కన్నా ఇలాంటి ఓ పుస్తకం చదవడం మరింత ప్రభావవంతంగా పనిచేస్తుందట. మనసుకు విశ్రాంతి లభించి, నిద్రకు సహకరిస్తుందనీ చెబుతున్న అధ్యయనాలు. □

తెర

## 'దేవగుడి' ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది




'దేవగుడి" సినిమా నటుడిగా నాకు మంచి పేరు తీసుకొస్తుందని నమ్ముతున్నాను యాక్టర్, మ్యూజిక్ డైరెక్టర్ రఘు కుంచె..పుష్యమి ఫిలిం మేకర్స్ బ్యానర్ పై బెల్లం సుధారెడ్డి సమర్పణలో బెల్లం రామకృష్ణా రెడ్డి రచనా దర్శకత్వంలో స్వీయ నిర్మాతగా aa ASsase Were lo aa fwd q రూపొందిన చిత్రం "దేవగుడి". ఈ సినిమాలో ఈ అభినవ శౌర్య, నరసింహ, అనుశ్రీ, రఘు కుంచె ప్రధాన పాత్రల్లో నటించారు. "దేవగుడి" సినిమా ఈ నెల 30న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు దర్శక నిర్మాత బెల్లం రామకృష్ణా రెడ్డి, నటుడు రఘు కుంచె.దర్శక నిర్మాత బెల్లం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. నేను ఉద్యోగం చేస్తున్న టైమ్ లో భగవద్గీత ఆధారంగా యధాతథం అనే కాన్సెప్ట్ మతగ్రంథం అనుకుంటారు గానీ అది సైంటిఫిక్ గా నిజమని ఐన్ స్టీన్, అబ్దుల్ కలాం గారు చెప్పారు. ఆ కాన్సెప్ట్ తో మూవీ నిర్మించాలని శ్రీకాంత్ గారిని హీరోగా పెట్టి ప్రొడ్యూస్ చేశాం. ఆ టైమ్ లో శ్రీకాంత్ గారు సినిమాలో నా ఇన్వాల్వ్ మెంట్ చూసి మీలో దర్శకుడు కూడా ఉన్నారు. మీరే డెరెక్ట్ చేయొచ్చు కదా అని ఎంకరేజ్ చేశారు. ఆ మూవీ తర్వాత దృశ్యకావ్యం సినిమాను నా దర్శకత్వంలో తెరకెక్కించాను. ఇప్పుడు "దేవగుడి" సినిమా రూపొందించాను. ఇది దర్శకుడిగా నా రెండో మూవీసినిమా ఇండస్ట్రీలో కొత్త వాళ్లను ఎలా యూజ్ చేసుకుంటారో మీకు తెలుసు. గత చిత్రాల విషయంలో నాకు ఎదురైన అనుభవాల దృష్ట్యా ఈ సినిమాను జాగ్రత్తగా రూపొందించాను. నేను ఇంజినీర్ ను కాబట్టి పక్కా ప్లానింగ్ తో అనుకున్న టైమ్ లోనే షూటింగ్ కంప్లీట్ చేశాం. జస్ట్ ఓ 10 పర్సెంట్ బడ్జెట్ మేము అనుకున్న దానికంటే ఎక్కువైంది.ఉంది.

## శరవేగంగా 'ఉస్తాద్ భగత్ సింగ్'



శుభ ముహూర్తంలో డబ్బింగ్ పనులు ప్రారంభండబ్బింగ్ కార్యక్రమాలలో పాల్గొననున్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తెలుగు సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం కీలకమైన పోస్ట్ ప్రొడక్షన్ దశలోకి ప్రవేశించింది. శుభ ముహూర్తంలో డబ్బింగ్ పనులు ప్రారంభమయ్యాయి. తన శక్తివంతమైన రచన, మాస్ మెచ్చే సంభాషణలకు పేరుగాంచిన హరీష్ శంకర్ ను అభిమానులు ముద్దుగా 'కల్ట్ కెప్టెన్' అని పిలుస్తారు. ఆ పేరుకి తగ్గట్టుగానే 'ఉస్తాద్ భగత్ సింగ్'ను కల్ట్ చిత్రంగా మలచడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలను దర్శకుడు హరీష్ శంకర్ వేగంగా ముందుకు తీసుకెళ్తున్నారు. సినిమా అనుభూతిని మరో స్థాయికి తీసుకెళ్లేలా.. ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించే, ప్రేక్షకుల చేత ఈలలు వేయించే సంభాషణలకు ఈ చిత్రం హామీ ఇస్తుంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ త్వరలో డబ్బింగ్ కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఇది అభిమానులలో, సినీ ప్రేమికులలో మరింత ఉత్సాహాన్ని పెంచుతుంది. 'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్‌కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కలయికలో రూపొందుతోన్న చిత్రం కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి ఎక్కడా రాజీ పడకుండా ప్రతిష్ఠాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## 'రణబాలి' టైటిల్ గ్లింప్స్ రిలీజ్ సెప్టెంబర్ 11న వరల్డ్ వైడ్ రిలీజ్



విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో టీ సిరీస్ సమర్పణలో ప్రెస్టీజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న క్రేజీ మూవీకి "రణబాలి" అనే టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్ గ్లింప్స్ విడుదలతో పాటు సినిమా రిలీజ్ డేట్ ను కూడా అనౌన్స్ చేశారు. ఈ సినిమా సెప్టెంబర్ 11న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కు రాబోతోంది. "రణబాలి" సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు.ఈ సినిమా గ్లింప్స్ లో రణబాలి అనే యోధుడి పాత్రలో విజయ్ దేవరకొండ కనిపించిన తీరు ఆకట్టుకుంటోంది. తన మాతృభూమి కోసం ప్రాణాలు ఒడ్డి పోరాడే రణబాలి పాత్రలో విజయ్ ఒదిగిపోయారు. హీరోయిన్ రశ్మిక మందన్న జయమ్మగా కనిపించింది. ప్రతినాయకుడు సర్ థియోడోర్ హెక్టార్ పాత్రలో 'మమ్మీ' సినిమా ఫేమ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ నటించారు. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య బ్రిటీష్ పాలనా కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా "రణబాలి" సినిమా రూపొందుతోంది. 'డియర్ కామ్రేడ్, 'ఖుషి' వంటి సక్సెస్ ఫుల్ సినిమాల తర్వాత మైత్రీ మూవీ మేకర్స్, విజయ్ కలిసి చేస్తున్న మూడో చిత్రమిది.

## 'డేవిడ్ రెడ్డి' ఫస్ట్ లుక్ పోస్టర్స్ రిలీజ్



రాకింగ్ స్టార్ మంచు మనోజ్ నటిస్తున్న కొత్త సినిమా "డేవిడ్ రెడ్డి". ఈ సినిమాను వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్, ట్రూ రాడిక్స్ బ్యానర్స్ పై నల్లగంగుల వెంకట్ రెడ్డి, భరత్ మోటుకూరి నిర్మిస్తున్నారు. డైరెక్టర్ హనుమ రెడ్డి యక్కంటి రూపొందిస్తున్నారు. బ్రిటీష్ కాలం నాటి బ్యాక్ డ్రాప్ తో ఇంటెన్స్ యాక్షన్ డ్రామా కథతో భారీ పాన్ ఇండియా చిత్రంగా "డేవిడ్ రెడ్డి" సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రంలో మారియా ర్యబోషప్క హీరోయిన్‌గా నటిస్తోంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడలో ఈ సినిమా రూపొందుతోంది. ఈ రోజు రిపబ్లిక్ డే సందర్భంగా 'డేవిడ్ రెడ్డి' సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్స్ లాంఛ్ చేశారు.'డేవిడ్ రెడ్డి' ఫస్ట్ లుక్ పోస్టర్స్‌లో రూత్ లెస్, బ్రూటల్ అనే రెండు లుక్స్‌లో మంచు మనోజ్ ఇంటెన్స్‌గా కనిపించి 1897 నుంచి 1920 మధ్య బ్రిటీష్ పాలనా కాలాన్ని నేపథ్యంగా తీసుకుని "డేవిడ్ రెడ్డి" సినిమాను ప్రతిష్ఠాత్మకంగా మేకర్స్ రూపొందిసున్నారు. ఈ సినిమాలో బ్రిటీష్ క్రూర పాలనకు ఎదురు నిలిచి పోరాడిన యోధుడి పాత్రలో మనోజ్ నటిస్తున్నారు. ఈ సినిమా నుంచి త్వరలో మరిన్ని అప్డేట్స్ ఇవ్వబోతున్నారు.

## CAT ఫస్ట్ లుక్ లాంచ్ చేసిన బుచ్చిబాబు



CAT ఫస్ట్ లుక్ VRGR మూవీస్ బ్యానర్ పై Y. గంగాధర్ IPS సమర్పణ లో, రజని గొంగటి నిర్మాతగా నూతన దర్శకుడు బి.జు. నాయుడు దర్శకత్వం వహించిన చిత్రం CAT... ఫస్ట్ కాపీ రెడీ చేసుకుని త్వరలో రిలీజ్ కాబోతున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ ని ప్రముఖ దర్శకులు బుచ్చిబాబు సోమవారం హైదరాబాద్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు బుచ్చిబాబు మాట్లాడుతూ.. ఇప్పుడే CATమూవీ పోస్టర్ లాంచ్ చేసాము, దర్శకుడు కమ్ యాక్టర్ జి.వీ నాయుడు నాకు ఎప్పటినుంచో తెలుసు, CAT స్టోరీ కూడా చెప్పారు. వినూత్నంగా చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. ఈ సినిమా పెద్దహిట్ అవ్వాలని అందరికి పేరు తీసుకురావాలని, త్వరలో విడుదలకు సిద్ధమైన ఈ సినిమాని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను. దర్శక, నిర్మాతలకు, నటీనటులకు, సాంకేతిక నిపుణులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పి దితిగి చిత్ర విజయం పొందాలని బుచ్చి బాబు ఆకాంక్షి ంచారు. డ్రామా, థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో జి.వి.నాయుడు , వి.జె.. బాలు, లావణ్య, కళ్యాణి రాణి ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి ఫోటోగ్రఫీ : పంకజ్ తొట్టాడ ఎడిటింగ్ : డి.వెంకటప్రభు మ్యూజిక్ : మారుతి రాజా కథ, స్క్రీన్ ప్లే, మాటలు : విసిహెచ్. శేఖర్ ముద్దు దర్శకత్వం : జివి.నాయుడు (గొంగటి వీరాంజనేయులు)

## 'సోల్ ట్రిప్' హోస్ట్‌గా విజయ్ దాట్ల



రిజ్వాన్ ఎంటర్‌టైన్మెంట్ సమర్పణలో స్టార్ హీరోలతో ఓ ట్రావెల్ బేస్డ్ అడ్వెంచరస్ టాక్ షో ప్రారంభం కానుంది.. అదే 'సోల్ ట్రిప్' ఈ అడ్వెంచరస్ టాక్ షోలో మన టాలీవుడ్ స్టార్ హీరోస్‌తో ఈ టాక్ షో ప్రేక్షకులను అలరించనుంది. ఇది వరకు పోస్టర్, అన్వేషి వంటి సినిమాలు చేసిన హీరో, నిర్మాత విజయ్ దాట్ల తన సొంత బ్యానర్ గండభేరుండ ఆర్ట్స్ పై ఈ సెలబ్రిటీ టాక్‌షో సీజన్1ను ముగించుకుని, త్వరలోనే ప్రముఖ ఓటీటీ ఛానెల్‌లో రిలీజ్ చేయబోతున్నారు. గణతంత్య దినోత్సవం సందర్భంగా "సోల్ ట్రిప్థ్ టాక్ షో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ మొదటి సీజన్‌లో హీరో జగపతి బాబు, శ్రీకాంత్, స్టార్ కమెడియన్ అలీ, హీరోయిన్స్ శివానీ రాజశేఖర్, శివాత్మిక రాజశేఖర్, వర్ష బొల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

28-1pg10.qxd:28-1pg10.qxd 1/1/02 6:19 AM Page 1






# ఆస్ట్రేలియన్ ఓపెన్ సెమీఫైనల్‌కు అల్కరాజ్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్-2026లో డి మినార్‌ను ఓడించి కార్లోస్ అల్కరాజ్ తొలిసారిగా విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకున్నాడు రాడ్ లావర్ అరీనాలో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో స్పానిష్ ప్రపంచ నంబర్ వన్ ఆటగాడు, తన హోమ్ హోప్ అలెక్స్ డి మినార్‌ను 7-5, 6-2, 6-1 తేడాతో ఓడించాడు. 22 ఏళ్ల టాప్ సీడ్ అల్కరాజ్ ఆస్ట్రేలియన్ ఆరో సీడ్ తో పోటీలో దూసుకుపోయాడు. అతను అన్ని గ్రాండ్ స్లామ్ లలో చివరి ఎనిమిది స్థానాలకు చేరుకున్నాడు. తొలి సెట్‌లో ఆరుసార్లు మేజర్ ఛాంపియన్ అయిన అల్కరాజ్ 3-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. కానీ డి మినౌర్ వరుసగా మూడు ఆటలను 3-3తో ముగించాడు. అయితే వ్యూహాత్మకంగా ఆడిన అల్కరాజ్ 5-3 ఆధిక్యాన్ని సాధించినా, ఆ తర్వాత సెట్‌ను ముగించే అవకాశాన్ని వృధా చేసుకుని విఫలమయ్యాడు. తరువాతి రెండు గేమ్‌లను గెలిచి సెట్‌ను కైవసం చేసుకోవడానికి అల్కరాజ్ తీవ్రతను పెంచినప్పుడు 5-5తో సమంగా ఉన్నారు. డి మినౌర్ తన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోవడంతో అల్కరాజ్ 44 నిమిషాల్లో రెండవ సెట్‌ను చేజిక్కించుకున్నాడు. అదే ఊపుతో మూడో సెట్‌లో అతను 20 నిమిషాల కంటే తక్కువ సమయంలోనే 3-0 ఆధిక్యాన్ని సాధించి, తన ఐదవ ఏస్‌తో ఆధిక్యాన్ని సాధించాడు. అంతకుముందు జర్మన్ మూడో సీడ్ జ్వెరెవ్ అమెరికాకు చెందిన లెర్నర్ టియెన్‌పై 6-3, 6-7 (5/7), 6-1, 7-6 (7/3) తేడాతో 24 ఏస్‌లు సంధించి తన చివరి నాలుగు స్థానాన్ని బుక్ చేసుకున్నాడు.



# వరల్డ్ టెన్నిస్ జూ. సింగిల్స్‌లో సృష్టికి టైటిల్

**న్యూఢిల్లీ:** వరల్డ్ టెన్నిస్ టూర్ జూనియర్స్ టోర్నమెంట్‌లో కమాండింగ్, అద్భుతమైన ప్రదర్శనతో భారత్ టెన్నిస్ స్టార్ సృష్టి కిరణ్ వరుసగా నాలుగో ఐటిఎఫ్ జూనియర్ సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. మెక్సికోలో జరిగిన ఈ ఫైనల్స్‌లో సృష్టి కెనడాకు చెందిన నటాలీ సత్సలాష్విలిపై 6-4, 6-1 తేడాతో వరుస సెట్లలో గెలిచింది. అంతకు ముందు సెమీఫైనల్లో 21 సింగిల్స్ మ్యాచ్‌ల విజయాలు సాధించిన యుఎస్‌ఎకు చెందిన నటాలియా ఎలెనా మార్టినెజ్‌తో జరిగిన మ్యాచ్‌లో సృష్టి రెండవ సెట్‌ను కోల్పోయిన తర్వాత పుంజుకుని 7-5, 1-6, 7-5 తేడాతో విజయం సాధించింది. అలాగే డబుల్స్‌లో సృష్టి మెక్సికోకు చెందిన తమరా హెర్మన్‌తో కలిసి టాప్ సీడ్ జోడీగా నిలిచి రన్నరప్‌గా నిలిచింది. ఈ జంట అమెరికా జంట క్రిస్టినా లి-నటాలియా ఎలెనా మార్టినెజ్ చేతిలో 2-6, 6-4, 6-10 తేడాతో మ్యాచ్ టైబ్రేక్‌లో ఓడిపోయి ఆల్ రౌండ్ వారాన్ని ముగించింది.




# రంజీ ట్రోఫీ: ఛాంపియన్‌గా బీహార్

## 568 భారీ రన్స్ తేడాతో మణిపూర్

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ ప్లేట్ డివిజన్ 2025-26 ఫైనల్లో బీహార్ జట్టు మణిపూర్‌ను 568 పరుగుల భారీ తేడాతో ఓడించి, టైటిల్‌ను గెలుచుకుని ఛాంపియన్‌గా నిలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన బీహార్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 522 పరుగుల భారీ స్కోరు చేసింది. వికెట్ కీపర్‌బ్యాటర్ బిపిన్ సౌరభ్ 143 పరుగులు సాధించగా, కెప్టెన్ సకిబుల్ గని 108 పరుగులు చేశాడు. సూరజ్ కశ్యప్ కూడా 83 పరుగులు చేసి బీహార్ భారీ స్కోరు సాధించడంలో సహాయపడ్డాడు. మణిపూర్ బౌలర్లలో రెక్స్ రాజ్ కుమార్ 4 వికెట్లతో రాణించగా, ఫిరోయిజామ్ జోతిన్, బిశ్వోర్జిత్ కొంథౌజామ్ తలా 2 వికెట్లు పడగొట్టారు. తదుపరి 523 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో మణిపూర్ తొలి ఇన్నింగ్స్‌లో 264 పరుగులకు ఆలౌట్ అయింది. రోనాల్డ్ లాంగ్‌జామ్ 79 పరుగులతో అత్యధిక స్కోరు సాధించాడు. కానీ మిగిలిన బ్యాటింగ్ లైనప్ నుండి అతనికి మద్దతు లభించలేదు. సూరజ్ కశ్యప్ 3/34తో ముగించగా, ప్రశాంత్ సింగ్ మరియు హిమాన్షు సింగ్ తలా 2 వికెట్లు పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో 258 పరుగుల ఆధిక్యంతో, బీహార్ రెండో ఇన్నింగ్స్‌లో పోటీపై పట్టు బిగించింది. ఓపెనర్ పియూష్ సింగ్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు, 322 బంతుల్లో 216 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు, ఇన్నింగ్స్‌ను ఆకట్టుకున్నాడు. రఘువేంద్ర ప్రతాప్ సింగ్ 90 పరుగులు చేయగా, ఖలీద్ ఆలం 81 పరుగులు జోడించి అతనికి మంచి మద్దతు ఇచ్చాడు. బీహార్ తన రెండో ఇన్నింగ్స్‌ను ఆరు వికెట్లకు 505 పరుగుల వద్ద డిక్లేర్ చేయడంతో మణిపూర్‌కు 764 పరుగుల కష్టతరమైన లక్ష్యాన్ని నిర్దేశించింది. భారీ స్కోరును ఛేదించే క్రమంలో మణిపూర్ రెండో ఇన్నింగ్స్‌లో 195 పరుగులకే ఆలౌట్ అయింది. ఫిరోయిజామ్ జోతిన్ 74 పరుగులతో పోరాట పటిమను ప్రదర్శించగా, ఎల్. కిషన్ సింఘా 30 పరుగులు చేశాడు. అయితే, సూరజ్ కశ్యప్ 32 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టడంతో బీహార్ బౌలర్లు మరోసారి మ్యాచ్‌లో ఆధిపత్యం చెలాయించారు. హిమాన్షు సింగ్ కూడా మూడు వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు, మణిపూర్ 57 ఓవర్లలోనే కుప్పకూలింది. ఇటీవల విజయ్ హజారే ట్రోఫీలో బీహార్ మంచి ప్రదర్శన చేసింది, ప్లేట్ గ్రూప్ ఫైనల్‌లో మణిపూర్‌ను ఓడించి ఎలైట్ గ్రూప్‌కి పదోన్నతి పొందింది.




# పంజాబ్ విజయం

## ప్రో రెజ్లింగ్ లీగ్‌లో 5-4 తేడాతో మహారాష్ట్ర ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రో రెజ్లింగ్ లీగ్-2026లో మహారాష్ట్ర కేసరిపై పంజాబ్ రాయల్స్ కీలక విజయాన్ని నమోదు చేసింది. ప్రో రెజ్లింగ్ లీగ్ 2026 మ్యాచ్ 12లో పంజాబ్ రాయల్స్‌పై 4-5 తేడాతో మహారాష్ట్ర గెలుపొందింది. పంజాబ్ తొలి అర్ధభాగంలో ఆధిపత్యం చెలాయించడంతో 4-1 ఆధిక్యంలోకి వెళ్లిన తర్వాత మహారాష్ట్ర 6, 7 బౌట్స్‌లో బలమైన పోరాట పటిమను ప్రదర్శించి పోటీని సజీవంగా ఉంచింది. ఈ ఫలితంతో మహారాష్ట్ర 4 మ్యాచ్‌ల్లో 3 విజయాలతో, ఆరు పాయింట్లు, 23 బౌట్‌లతో ప్రచారాన్ని ముగించింది. పంజాబ్ 4 మ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లు, 18 బౌట్‌ల విజయాలతో మూడవ స్థానానికి చేరుకుంది. పారిస్ ఒలింపిక్ రజత పతక విజేత గుజ్మాన్ లోపెజ్ యుస్నీలిస్‌పై మీనాక్షి ద్వారా పంజాబ్ ప్రారంభ 53 కిలోల మహిళల పోటీలో 6-0 తేడాతో క్లీన్ విజయాన్ని అందించింది. 74 కిలోల పురుషుల పోటీలో ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్ చంద్రమోహన్ నిరంతర దాడులతో యష్‌ను ఓడించాడు. మొదటి, రెండు పీరియడ్‌లలో చంద్రమోహన్ పదే పదే టేక్‌డౌన్‌లు, టర్న్‌లతో విజృంభించి 18-0 టెక్నికల్ సుపీరియారిటీ విజయాన్ని నమోదు చేశాడు. 76 కిలోల మహిళల టైలో పంజాబ్‌కు చెందిన ప్రియా ప్రారంభంలోనే గోల్ చేసి పంజాబ్‌ను 3-1తో ఆధిక్యంలోకి నెట్టింది. 86 కిలోల పురుషుల బౌట్‌లో అమిత్, సందీప్ మాన్ ఉత్కంఠభరితమైన పోరాటం జరిగింది. సందీప్ టేక్‌డౌన్, పుష్‌అవుట్‌తో 8-7 తేడాతో స్వల్ప విజయాన్ని సాధించి పంజాబ్ ఆధిక్యాన్ని సంపాదించింది.

# నేడే నాలుగో టి20

## పరువు కోసం న్యూజిలాండ్ పట్టు.. ఇప్పటికే టీమిండియా సిరీస్ కైవసం

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌ను మరో 2 మ్యాచ్‌లు మిగిలి ఉండగానే కైవసం చేసుకున్న టీమిండియా మరో పోరుకు సిద్ధమైంది. మ్యాచ్ గెలిచి ఓటమితో పోయిన పరువును నిలబెట్టుకోవాలని న్యూజిలాండ్ పట్టుదలతో ఉంది. ఈ నెల 28, బుధవారం విశాఖపట్నం వేదికగా జరగనున్న నాలుగో టీ20లో న్యూజిలాండ్‌తో భారత్ తలపడనుంది. ఇప్పటికే సిరీస్ దక్కించుకోవడంతో ఆఖరి రెండు మ్యాచ్‌ల్లో బెంచ్ ఆటగాళ్లను పరీక్షి ంచే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే తుది జట్టులో ఎవరిపై వేటు పడుతుంది, ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది. గౌహతి వేదికగా జరిగిన మూడో టీ20లో 3 వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన జస్‌ప్రీత్ బుమ్రాకు విశాఖ మ్యాచ్‌కు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. మెగా టోర్నీకి ముందు వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రాను ఈ మ్యాచ్ నుంచి పక్కనపెట్టనున్నారు. అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగనున్నాడు. బుమ్రాను కొనసాగించాలనుకుంటే హర్షిత్ రాణాపై వేటు పడుతుంది. మూడో టీ20కి దూరంగా ఉంచిన వరుణ్ చక్రవర్తి బరిలోకి దిగితే రవి బిష్ణోయ్ ఉద్వాసనకు గురవుతాడు. అయితే మూడో టీ20లో బిష్ణోయ్ 2 వికెట్లతో సత్తా చాటాడు. వాషింగ్టన్ సుందర్ గాయపడిన నేపథ్యంలో బిష్ణోయ్‌ను అతనికి బ్యాకప్‌గా సిద్ధం చేయాలనుకుంటుంది. ఈ క్రమంలోనే నాలుగో టీ20లోనూ అతన్ని కొనసాగించే అవకాశం ఉంది. అవసరమైతే వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్‌లో ఒకరికి విశ్రాంతి ఇచ్చి మరీ బిష్ణోయ్‌ను బరిలోకి దించవచ్చు. ఇక వరుసగా మూడు టీ20ల్లో విఫలమైన సంజూ శాంసన్‌ను ఆఖరి అవకాశంగా నాలుగో టీ20లో ఆడించవచ్చు. అదే జరిగితే శ్రేయస్ అయ్యర్‌కు మరోసారి నిరాశే ఎదురు కానుంది. చివరి రెండు టీ20 మ్యాచ్‌లకు తిలక్ వర్మ దూరమవ్వడంతో అయ్యర్‌ను జట్టులో కొనసాగించారు. తిలక్ వర్మకు బ్యాకప్‌గా అయ్యర్‌ను రెడీ చేయాలనుకుంటే నాలుగో టీ20లో అతను ఆడవచ్చు. అప్పుడు సంజూ శాంసన్ లేదా ఇషాన్ కిషన్‌లో ఒకర్ని తప్పించవచ్చు. అవసరమైతే అభిషేక్ శర్మకు రెస్ట్ ఇవ్వవచ్చు. సిరీస్ గెలిచిన నేపథ్యంలో చివరి రెండు మ్యాచ్‌లను పూర్తిగా ప్రయోగాలకు వాడుకునే ఛాన్స్ ఉంది. ఓపెనర్ అభిషేక్ శర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. రింకూ సింగ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యాకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు. బ్యాటింగ్ ప్రాక్టీస్ కోసం ఆర్డర్‌లో మార్పులు చేయవచ్చు.





# రికవరీ అవుతున్న భారత్ రూపాయి




**ముంబయి,జనవరి 27:** ప్రపంచ కరెన్సీ మార్కెట్లలో తీవ్ర ఒడిదొడుకులు కొనసాగుతున్నాయి. ప్రధాన కరెన్సీలతో పోలిస్తే అమెరికా డాలర్ బలహీనపడుతుండగా, భారత రూపాయి మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. డాలర్ బలహీనత కారణంగా భారత్‌లోకి విదేశీ సంస్థాగత పెట్టుబడులు (ఎఫ్‌ఐఐ) పెరిగే అవకాశం ఉందని ఎమ్‌కే వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ మంగళవారం విడుదల చేసిన నివేదికలో అంచనా వేసింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను మరింత తగ్గించవచ్చన్న అంచనాలు, అంతర్జాతీయ పరిణామాల కారణంగా డాలర్ విలువ పడిపోతోంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ సుమారు రూ.90 వద్ద నిలకడగా ఉందని, స్వల్పకాలంలో ఇదే స్థాయిలో కన్సాలిడేట్ కావొచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నట్లు తెలిపింది. భారత్ నికర దిగుమతిదారుగా ఉండటం రూపాయిపై భారం మోపుతున్నప్పటికీ, విదేశీ పెట్టుబడులకు అవకాశాలు మెరుగుపడటం మద్దతుగా నిలుస్తుందని వివరించింది. గత 18 నెలలుగా భారత ఈక్విటీ మార్కెట్లలో విదేశీ సంస్థలు నికర అమ్మకందారులుగా ఉన్నాయి. దీంతో పలు రంగాల్లో షేర్ల విలువ ఆకర్షణీయంగా మారింది.

అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే, డాలర్‌పై రాబడి తగ్గి, భారత్ వంటి వర్ధమాన మార్కెట్ల వైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. బలహీనపడిన డాలర్, వర్ధమాన మార్కెట్ల వైపు పెట్టుబడుల మళ్లింపు వంటివి అవకాశాలను, అదే సమయంలో నష్టభయాలను కూడా సృష్టిస్తున్నాయి. భారత్‌లో స్థిరమైన ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో విదేశీ పెట్టుబడులు కొనసాగితే, ప్రపంచ ఒడిదొడుకులు ఉన్నప్పటికీ రూపాయి ప్రస్తుత స్థాయిలోనే కొనసాగవచ్చని ఎమ్‌కే వెల్త్ మేనేజ్‌మెంట్ సేల్స్ హెడ్ పరాగ్ మోరే వివరించారు. 2025 ప్రారంభం నుంచి డాలర్ ఇండెక్స్ దాదాపు 9 శాతం పడిపోయి 98.60 వద్ద ఉంది. సముద్ర రవాణా మార్గాలకు అంతరాయాలు లేదా ముడిచమురు సరఫరాలో సమస్యలు తలెత్తితే స్వల్పకాలంలో డాలర్‌కు మళ్లీ డిమాండ్ పెరిగే ప్రమాదం ఉందని, కాబట్టి హెడ్జింగ్ వ్యూహాలు పాటించడం మంచిదని నివేదిక సూచించింది.




# ఉద్యోగాల్లో భారీ కోతపెడుతున్న అమెజాన్

**వాషింగ్టన్,జనవరి 27:** అమెజాన్ మరోసారి ఉద్యోగాల్లో భారీ కోత పెడుతోంది. 30 వేల మంది కార్పొరేట్ ఉద్యోగులను తొలగించే ప్లాన్‌లో భాగంగా, ఇప్పటికే మొదటి విడతలో సగం మందిని విధుల నుంచి తొలగించింది. మిగతా వారిని కూడా తొలగించేందుకు సిద్ధమవుతోంది. ఇది అమెజాన్ చరిత్రలోనే అతిపెద్ద ఉద్యోగ తగ్గింపు ప్రక్రియ. 2025 అక్టోబర్‌లో మొదటి దశలో సుమారు 14 వేల మంది కార్పొరేట్ ఉద్యోగులను తొలగించగా, రెండో దశలో కూడా అదే స్థాయిలో కోతలు ఉండే అవకాశం ఉంది.

ఈ కోతలు ప్రధానంగా అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఎడబ్ల్యుఎస్), రిటైల్ విభాగం, ప్రైమ్ వీడియో, పీపుల్ ఎక్స్‌పీరియన్స్ అండ్ టెక్నాలజీ (హెచ్‌ఆర్) విభాగాలను తీవ్రంగా ప్రభావితం చేయనున్నాయి. అమెజాన్ మొత్తం 15 లక్షల మంది ఉద్యోగుల్లో ఇది కేవలం 2 శాతం మాత్రమే అయినప్పటికీ, కార్పొరేట్ స్థాయిలో దాదాపు 10 శాతం ఉద్యోగాలు తగ్గుతాయి. గతంలో ఉద్యోగ కోతలకు లాభాలు తగ్గడం, ఖర్చులు పెరగడం, ఎఐవల్ల ఆటోమేషన్ వచ్చినట్లు కంపెనీలు చెప్పేవి. కానీ అమెజాన్ సిఇఒ ఆండీ జాస్సీ ఈసారి కొత్త కారణం చెప్పారు. కల్చర్ అంటే సంస్థలో ఏర్పడిన బ్యూరోక్రసీ, లేయర్లు పెరగడం, నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం జరగడం. ఉద్యోగులు పెరిగేకొద్దీ టీమ్‌లు పెరిగాయి, మేనేజర్లు మరో మేనేజర్లను నియమించుకున్నారు. ఒక్క నిర్ణయానికి అనేక అనుమతులు, సమీక్షలు, చర్చలు అవసరమవుతున్నాయి. బాధ్యత ఎవరిది అనేది స్పష్టంగా లేకుండా పోయింది. దీంతో కంపెనీ నెమ్మదిగా ముందుకు సాగుతోందని జాస్సీ భావిస్తున్నారు. అందుకే ఈ తొలగింపులను ఆర్థిక సమస్యగా కాకుండా సంస్థ నిర్మాణాన్ని సరిచేసే చర్యగా చూపిస్తున్నారు. ఎఐ పాత్ర లేదని పూర్తిగా చెప్పలేం.

గతంలోనే జాస్సీ ఎఐ వల్ల భవిష్యత్తులో కార్పొరేట్ ఉద్యోగాలు తగ్గుతాయని చెప్పారు. ఈసారి ప్రత్యక్ష కారణం ఎఐ కాకపోయినా, అది అమెజాన్ సామర్థ్య వ్యూహంలో భాగమే అని నిపుణులు అంటున్నారు. ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ కోతలు గోదాములు, డెలివరీ సిబ్బందిపై పడలేదు. కీలక సిబ్బంది, కార్పొరేట్ ఉద్యోగులపైనే పడుతోంది. అక్టోబర్‌లో తొలగించిన ఉద్యోగులకు 90 రోజుల జీతం సెవరెన్స్ ప్యాకేజీ ఇచ్చారు. ఆ సమయంలో కంపెనీలోనే మరో ఉద్యోగం చూసుకోవచ్చు లేదా బయట అవకాశాలు వెతుక్కోవచ్చని చెప్పారు.

# వాట్సాప్ ప్రైవసీపై అమెరికా కోర్టులో దావా



**శాన్‌ఫ్రాన్సిస్కో, జనవరి 27:** ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వినియోగించే మెసేజింగ్ యాప్ వాట్సాప్ ప్రైవసీపై ఫిర్యాదులు పెరిగిపోయాయి. తమ సంభాషణలు ఎండ్‌టుఎండ్ ఎన్‌క్రిప్షన్‌తో అత్యంత సురక్షితమని భావిస్తున్న యూజర్లను కలవరపరిచేలా, వారి ప్రైవేట్ మెసేజ్‌లను మాతృ సంస్థ మెటా చదవగలదని ఆరోపిస్తూ అమెరికాలో ఒక దావా దాఖలైంది. ఈ పరిణామంతో ప్రముఖ మెసేజింగ్ యాప్‌ల భద్రతపై మరోసారి పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో కోర్టులో ఈ నెల 23న ఈ దావా దాఖలైంది. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, మెక్సికో దేశాలకు చెందిన కొందరు యూజర్లు ఈ పిటిషన్ వేశారు. వారి ఆరోపణల ప్రకారం వాట్సాప్ ఎండ్‌టుఎండ్ ఎన్‌క్రిప్షన్ విధానం బూటకమని, మెటా ఉద్యోగులు అంతర్గత టూల్స్ ఉపయోగించి యూజర్ల చాట్స్‌ను యాక్సెస్ చేయగలరని వారు ఆరోపించారు. యూజర్ ఐడీ ఆధారంగా ఇంజినీర్ల అనుమతితో మెసేజ్‌లను దాదాపు రియల్ టైంలో చూడొచ్చని, చివరకు డిలీట్ చేసిన కంటెంట్‌ను కూడా వీక్షించగలరని ఆరోపణల్లో పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలకు మద్దతుగా పిటిషనర్లు ఎలాంటి సాంకేతిక ఆధారాలను కోర్టుకు సమర్పించలేదు. ఈ దావాను మెటా సంస్థ తీవ్రంగా ఖండించింది. ఇవి పూర్తిగా తప్పుడు, అసంబద్ధమైన ఆరోపణలని కొట్టిపారేసింది. వాట్సాప్ ఎండ్‌టు ఎండ్ ఎన్‌క్రిప్షన్ పకడ్బందీగా పనిచేస్తుందని, ఎన్‌క్రిప్షన్ కీలు కేవలం యూజర్ల డివైజ్‌లలోనే ఉంటాయని స్పష్టం చేసింది. అందువల్ల తాము గానీ, తమ ఉద్యోగులు గానీ మెసేజ్‌లను డీక్రిప్ట్ చేయడం లేదా చదవడం సాంకేతికంగా అసాధ్యమని మెటా పునరుద్ఘాటించింది. ఈ వివాదంలోకి టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా ప్రవేశించారు. వాట్సాప్ సురక్షితం కాదు అని సోషల్ మీడియాలో వ్యాఖ్యానించిన ఆయన, ఇతర ఎన్‌క్రిప్టెడ్ యాప్‌ల విశ్వసనీయతను కూడా ప్రశ్నించారు. దీనికి బదులుగా తమ ఎక్స్ చాట్ ఫీచర్‌ను ప్రయత్నించాలని యూజర్లకు సూచించారు.

# సెన్సెక్స్, నిఫ్టీలకు ఇండో యూరప్ ట్రేడ్ డీల్ సపోర్ట్

## లాభాల్లో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు

**ముంబయి, జనవరి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నాడు లాభాలతో ముగిశాయి. రోజంతా తీవ్ర ఒడిదుడుకులకు లోనైనప్పటికీ, భారత్‌యూరోపియన్ యూనియన్ కూటమి(ఈయూ) మధ్య కీలక వాణిజ్య ఒప్పందం కుదరడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. దీంతో సూచీలు సానుకూలంగా స్థిరపడ్డాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి నిఫ్టీ 126.75 పాయింట్లు లాభపడి 25,175.40 వద్ద నిలిచింది. సెన్సెక్స్ కూడా 319.78 పాయింట్లు పెరిగి 81,857.48 వద్ద ముగిసింది. భారత్, ఈయూ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం మార్కెట్లకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ డీల్ పరిధిలో 2032 నాటికి భారత్‌కు ఈయూ నుంచి వస్తువుల ఎగుమతులు రెట్టింపు అవుతాయని అంచనా. భారత్‌కు వచ్చే దాదాపు 96.6 శాతం యూరోపియన్ వస్తువులపై సుంకాలను తగ్గించడం లేదా పూర్తిగా తొలగించడం జరుగుతుంది. అదే సమయంలో, భారత్ నుంచి దిగుమతి చేసుకునే 99.5 శాతం వస్తువులపై ఈయూ సుంకాలను తగ్గించనుంది. ఇది ఇరుపక్షాల మధ్య వాణిజ్య అవకాశాలను గణనీయంగా పెంచుతుందని భావిస్తున్నారు. మార్కెట్లలో ఇవాళ రోజంతా అస్థిరత కనిపించింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐటిసి, మారుతీ సుజుకీ వంటి హెవీవెయిట్ షేర్లు 4 శాతం వరకు నష్టపోయి మార్కెట్లపై ఒత్తిడి పెంచాయి. మరోవైపు, యాక్సిస్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, ఎన్టీపిసి, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, ఎస్‌బీఐ వంటి షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. ఈ షేర్లు 5 శాతం వరకు లాభపడి సూచీలకు మద్దతుగా నిలిచాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ మెటల్ ఇండెక్స్ 3 శాతం దూసుకెళ్లింది. అయితే, నిఫ్టీ మీడియా 1.4 శాతం, నిఫ్టీ ఆటో 0.9 శాతం చొప్పున నష్టపోయాయి. మిడ్‌క్యాప్; స్మాల్‌క్యాప్ మార్కెట్లలో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, స్మాల్‌క్యాప్ 100 సూచీలు కూడా లాభాల్లోనే ముగిశాయి.

# క్షీణించిన ఏసియన్ పెయింట్స్ నికరలాభం



**ముంబయి, జనవరి 27:** ఏసియన్ పెయింట్స్ మంగళవారం 4.6శాతం నికరలాభాలు క్షీణించింది. గత ఏడాది 1110.5 కోట్లు లాభం ఆర్జిస్తే ఈసారి 1059.9 కోట్లు మాత్రమే ఆర్జించింది. కంపెనీ లేబర్‌కోడ్స్ అమలు ద్వారా ఒక్కసారిగా 63.74 కోట్లు అదనపు భారం భరించింది. కంపెనీ అనుకోకుండా వచ్చిన ఆకస్మిక ఖర్చులు 157.61 కోట్లు ఉన్నట్లు తెలిపింది. అలాగే గ్రాట్యుటీ భారం కూడా 52.88 కోట్లుగా ఉంది. మరో 10.86 కోట్లు కూడా ఉద్యోగుల సంక్షేమంపైనే ఖర్చుచేసింది. వైట్‌టీక్ కొనుగోలుద్వారా మరో 93.87 కోట్లు అదనపు భారం వల్లనే నికరలాభాల్లో తగ్గినట్లు కంపెనీ చెపుతోంది. ముంబయి కేంద్రంగా ఉన్న ఈ కంపెనీ రాబడుల ద్వారా రూ.8849.72 కోట్లు ఆర్జించింది. గత ఏడాదితోపోలిస్తే 3.85శాతంపెరిగింది. డెకొరేటివ్ వ్యాపారం 7.9శాతం వృద్ధి ఉన్నట్లు తెలిపింది. మొత్తంగా కోటింగ్ బిజినెస్ 4.4శాతంగా ఉంది. పన్నులు,వడ్డీ చెల్లింపులకు ముందు పిబిడిఐటి 8.8శాతం వృద్ధితో 1781 కోట్లు ఆర్జించినట్లు ప్రకటించింది. శ్రీలంక యుఎఇ, ఇథియోపియా బిజినెస్ 869.6 కోట్లుగా ఉంది. బాత్ ఫిట్టింగ్స్‌లో అమ్మకాలు 4.1శాతం క్షీణించింది. కిచెన్ వ్యాపారం 2.6శాతంగా ఉంది. వైట్‌టీక్ నికర అమ్మకాలు 12.4శాతం పెరిగి 29.2కోట్లు చేరింది. ఎపిపిజి నెట్ సేల్స్ 16.5శాతం పెరిగి రూ.334.7 కోట్లుగా ఉంది. పిపిజిఎపి నికర విక్రయాలు కూడా 16.9శాతం పెరిగి 713.3కోట్లుగా ఉన్నట్లు ప్రకటించింది. ఏసియన్‌పెయింట్స్ షేర్లు 2.6శాతం క్షీణించి 2630 చొప్పున బిఎస్ఇలో ట్రేడ్ అయ్యాయి.




# రూ.447 కోట్లు మారికో నికరలాభం!

**ముంబయి, జనవరి 27:** ఎఫ్ఎంసిజి మేజర్ కంపెనీ మారికో తన నికరలాభాల్లో 12.03 శాతం పెరిగినట్లు ప్రకటించింది. మూడో త్రైమాసికంలో కంపెనీ రూ.447 కోట్లు ఆర్జించినట్లు మంగళవారం ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలంలో రూ.399 కోట్లు మాత్రమే సాధించిన లాభాలు ఈసారి పెరిగినట్లు వెల్లడించింది. కంపెనీ రాబడులు కూడా 26.6శాతంపెరిగాయి. రూ.3537 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే కాలంలో 2794 కోట్లు మాత్రమే ఆర్జించింది. రాబడులు కూడా రూ.3458 కోట్లనుంచి 1.58శాతం పెరిగినట్లు కంపెనీ ప్రకటించింది. ప్రధాన కేటగిరీల్లో లాభదాయకత పెరిగింది. ఫుడ్ డిజిటల్‌ఫస్ట్ బిజినెస్ ధోరణుల్లో కొంతమేర మెరుగుపడ్డాయి.

అంతర్జాతీయ వాణిజ్యం కంపెనీకి గ్రోత్ ఇంజిన్‌గా మారినట్లు చెప్పింది మార్కెట్లలో ఈసారి మూడోత్రైమాసికంలో మంచి ఫలితాలు రాబట్టుకోగలిగామని ఎండి సిఇఒ సౌగత గుప్తా చెప్పారు. వార్షికవృద్ధి 11శాతంగా ఉన్నట్లు వెల్లడించింది. ఎబిడిటా మార్జిన్‌కూడా 16.7శాతంగా ఉంది. అయితేకంపెనీపై లేబర్‌కోడ్‌ల అమలు ద్వారా ఆరుకోట్లు అదనపు భారం పడిందని వివరించింది. భారత్‌లో కంపెనీ రాబడులు రూ.2681 కోట్లుగా ఉన్నాయి. మంగళవారం మార్కెట్లలో మారికో షేర్లు రూ.747.20గా కొనసాగాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 28, జనవరి 2026




## విశాఖ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా ఫ్లవర్ షో

### ఏర్పాట్లను పరిశీలించిన విఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం,జనవరి 27,ప్రభాతవార్త

విశాఖ ఉత్సవాల్లో భాగంగా విఎంఆర్డీఏ సెంట్రల్ పార్క్‌లో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక ఫ్లవర్ షో ఏర్పాట్లను విఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ కే.రమేష్, చీఫ్ ఇంజనీర్ వినయ్ కుమార్, సీఏవో హరి ప్రసాద్, ఇంచార్జి ఐఖీూ వరుణ్ కార్తీక్ అధికారు లు తదితరులు పాల్గొన్నారు. ఫ్లవర్ షో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 8వ పేజీలో..

### పార్టీ శ్రేయస్సుకు అంకితభావం..

# పల్లాకు ప్రత్యేక గుర్తింపు



### నారా లోకేష్ విశ్వాసాన్ని గెలుచుకున్న సీనియర్ నేత -క్రమశిక్షణ, అంకితభావంతో దూసుకెళ్తున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు

గాజువాక, జనవరి 27,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడు, రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. పార్టీ శ్రేయస్సే పరమావధిగా, క్రమ శిక్షణే ఆయుధంగా ఆయన చేస్తున్న కృషికి పార్టీలో మరోసారి ప్రత్యేక గుర్తింపు లభించింది. ముఖ్యంగా పార్టీ యువనేత, మంత్రి నారా లోకేష్ ఇటీవల జరిగిన పార్టీ సమావేశంలో పల్లా పై తనకున్న అభిప్రాయాన్ని వ్యక్తం చేయడంతో పూర్తి విశ్వాసాన్ని పొందిన నేతగా పల్లా ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారారు.

**విశ్వాసానికి మారుపేరుగా..**

గత ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన పల్లా శ్రీనివాస రావు, అప్పటి నుంచి పార్టీ బలోపేతం కోసం అలుపెరగకుండా శ్రమిస్తున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా వెనుకాడకుండా నిలబడటం, అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థంగా నిర్వర్తించడం ఆయనకు అగ్రనాయకత్వంతో సన్నిహిత సంబంధాలను తెచ్చిపెట్టాయి. క్రమశిక్షణను తూచా తప్పకుండా పాటించే పల్లా, పార్టీ లైన్ దాటి వెళ్లే విషయంలో ఏమాత్రం రాజీ పడరని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

**లోకేష్ అడుగుజాడల్లో..**

నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర నుంచి నేటి వరకు ఆయన వ్యూహాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో పల్లా కీలక పాత్ర పోషించారు. లోకేష్ ఇచ్చిన ఆదేశాలను 8వ పేజీలో

### భారత్, న్యూజిలాండ్ మధ్య టి-20

# సమరం నేడే..



**రాత్రి ఏడు గంటలకు మ్యాచ్ ప్రారంభం -స్టేడియంలో ధనాధన్ పరుగులే పరుగులు -ట్రాఫిక్ మళ్లింపుపై ఇప్పటికే పోలీసు యంత్రాంగం ప్రకటన**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

అంతర్జాతీయ టీ20 సిరీస్ భాగంగా బుధవారం నాల్గో మ్యాచ్ ఆడేందుకు భారత్- న్యూజిలాండ్ లు సిద్ధమయ్యాయి. ఇప్పటికే మూడు మ్యాచ్‌లను కైవసం చేసుకొని.. ఆధిక్యం ప్రదర్శిస్తూ.. దాదాపుగా భారత్ సిరీస్‌ను సొంతంచేసుకుంది. బుధవారం రాత్రి నగర పరిధి మధురవాడ ఏసీఏ, వీడీసీఏ స్టేడియంలో జరిగే నాల్గో మ్యాచ్‌లో విజయం సాధించి.. పరువు దక్కించుకోవాలనే యోచనతో న్యూజిలాండ్ జట్టు పట్టుదలగా వున్నట్టు తెలుస్తోంది. బుధవారం నాల్గో మ్యాచ్‌లో పాల్గొనేందుకు ఈ నెల 26వ తేదీన భారత్-న్యూజిలాండ్ జట్లు విశాఖ చేరుకున్నాయి. ఇరు జట్లు మంగళవారం నెట్ ప్రాక్టీస్‌లో పాల్గొన్నాయి.

**విశాఖ వేదికగా న్యూజిలాండ్‌కు ఇదే తొలి టీ20 మ్యాచ్**

విశాఖ వేదికగా న్యూజిలాండ్‌కు ఇదే తొలి టీ20 మ్యాచ్. ఇప్పటి వరకు న్యూజిలాండ్ ఇక్కడ మైదానంలో టీ20 మ్యాచ్‌లో ఆడలేదు. ఇప్పటికే సిరీస్ భారత్ దక్కించుకోవడంతో ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టు పరుగుల వర్షం కురిపిస్తుందా? లేదా అనేది చూడాల్సి వుంది. భారత్ మాత్రం మూడు మ్యాచ్‌ల్లో విజయం సాధించి మంచి ఊపు మీద వుంది. నాల్గో మ్యాచ్ కావడంతో.. మూడు మ్యాచ్‌ల్లో బెంచ్‌కు పరిమితమైన ఆటగాళ్ళకు ఇక్కడ జరిగే మ్యాచ్‌లో 8వ పేజీలో

# స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం పునఃప్రారంభం



విశాఖపట్నం, జనవరి 27,ప్రభాతవార్త

నగర నడిబొడ్డున ఉన్న స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం ఆధునీకరణ పనులు పూర్తయి శుక్రవారం ఘనంగా పునఃప్రారంభమైంది. సుమారు రూ.16.90 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన ఈ స్టేడియాన్ని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం శ్రీ భరత్, నగర మేయర్ పిలా శ్రీనివాసరావు, విశాఖ ఉత్తర శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ, విశాఖ నగరానికి ఒక పెద్ద స్థాయి ఇండోర్ స్టేడియం అందుబాటులోకి రావడం ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశమని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి 8వ పేజీలో



### 'కణితి' రోడ్డు విస్తరణ

# వంకర టింకర..!

**మాస్టర్ ప్లాన్‌కు మసి..! -అస్మదీయులకు మేలు... సామాన్యులకు శిక్షలా -డిజైన్ పక్కనబెట్టి ఇష్టారాజ్యంగా విస్తరణ..**

గాజువాక, జనవరి 27,ప్రభాతవార్త :

కణితి రహదారి విస్తరణ పనులు మాస్టర్ ప్లాన్?ను పక్కనబెట్టి, అధికారుల ఇష్టారాజ్యంగా, ఎంపిక చేసిన వ్యక్తులకు అనుకూలంగా కొనసాగుతున్నాయన్న తీవ్రమైన ఆరోపణలు గాజువాకలో కలకలం రేపుతున్నాయి. కొత్తగాజువాక మార్కెట్ నుంచి జగ్గు జంక్షన్ వరకు వంటిల్లు కూడలి మీదుగా చేపడుతున్న ఈ విస్తరణ పనులు, పట్టణ ప్రణాళిక నిబంధనలకు విరుద్ధంగా వంకర...టింకరగా సాగుతున్నాయని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ఈ రహదారిని 100 అడుగుల వెడల్పుతో విస్తరించాల్సి 8వ పేజీలో



## వారానికి ఐదు రోజులు పని దినం అమలు చేయాలి

### విశాఖలో బ్యాంకు ఉద్యోగులు,అధికారుల ధర్నా



10లో

### పోర్ట్ మీడియా వ్యవహారాలు పర్యవేక్షకుడు

## శ్రీరామ్ రెడ్డికి ప్రశంసాపత్రం



10లో

### అప్పు తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగినందుకు

## వృద్ధుడిని సజీవదహనం చేసిన దంపతులు



10లో

## మద్యం మత్తుల్లో మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి



10లో

## గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థుల "బై ది బే -2026" కార్యక్రమం



10లో

### ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన

## యువగళం యాత్రకు మూడేళ్లు



### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ

విశాఖపట్నం, జనవరి 27,ప్రభాతవార్త

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన 'యువగళం' పాదయాత్రకు మూడేళ్లు పూర్తయ్యాయని, ఇది ప్రజల సమస్యలకు స్వరం ఇచ్చి రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశ చూపిన చారిత్రాత్మక ప్రయాణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ పేర్కొన్నారు. యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' 8వ పేజీలో..

# మీటర్ రీడర్స్ రిలే దీక్షలకు విశాఖ సంఘీభావం

## -విజయవాడకు ఈపీడీసీఎల్ రాష్ట్ర నాయకులు



గాజువాక,జనవరి 27,ప్రభాతవార్త

ఈ నెల 29వ తేదీ నుంచి విజయవాడలో ప్రారంభం కానున్న విద్యుత్ మీటర్ రీడర్స్ రిలే దీక్షల నేపథ్యంలో, ఈపీడీసీఎల్ నుంచి రాష్ట్ర నాయకులు ఎల్. రామకృష్ణ ఉపాధ్యక్షులు శివారెడ్డి విజయవాడకు వెళ్తున్నట్లు తెలియజేశారు. ఈ దీక్షలకు సంఘీభావంగా విశాఖపట్నం జిల్లా మీటర్ రీడర్స్ తమ పూర్తి మద్దతును ప్రకటించారు. మీటర్ రీడర్స్ సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఈ ఉద్యమానికి రాష్ట్రవ్యాప్తంగా స్పందన పెరుగుతోందని వారు పేర్కొన్నారు. దీక్షల ద్వారా తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం దృష్టి సారించాలని, సమస్యలు పరిష్కరించే దిశగా సానుకూల చర్యలు తీసుకోవాలని మీటర్ రీడర్స్ నాయకులు కోరారు.

# హక్కుల రక్షణకై 'స్టీల్ సమ్మె'ను జయప్రదం చేయండి -అఖిలపక్ష కార్మిక సంఘాలు

గాజువాక,జనవరి 27,ప్రభాతవార్త



విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా చేపట్టబోయే సమ్మెను జయప్రదం చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. మంగళవారం ఉక్కు నగరంలో సమ్మె గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సకాలంలో జీతాలు చెల్లించకపోవడం, హెచ్ఆర్ఏ నిలుపుదల, కరెంటు చార్జీల పెంపు,క్యాంటీన్ సౌకర్యాల రద్దుతో యాజమాన్యం కార్మికులను వేధిస్తోందని మండిపడ్డారు. లేబర్ కోడ్ల అమలుకు ప్లాంట్?ను ప్రయోగశాలగా మార్చారని, ఈ దోపిడీని అడ్డుకోవడానికి ప్రతి కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, అయోధ్యరామ్, ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అల్లు రమణ యాదవ్



గాజువాక,జనవరి 27,ప్రభాతవార్త

అఖిల భారత యాదవ మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం మంగళవారం విజయ వాడలో ఘనంగా జరిగింది. జాతీయ కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర కమిటీని పునర్వ్యవస్థీకరిం చారు. ఇందులో భాగంగా 10 మందితో కూడిన స్టేట్ బాడీని,ఐదు జిల్లాలకు కొత్త అధ్యక్షులను ఎంపిక చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అల్లు రమణ యాదవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అల్లు రమణ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన జాతీయ అధ్యక్షులు జస్టిస్ డాక్టర్ రవీంద్ర సింగ్ యాదవ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గత 30 ఏళ్లుగా యాదవ కుల సంక్షేమం కోసం, బీసీ కులాల అభివృద్ధి కోసం తాను చేస్తున్న కృషిని గుర్తించి ఈ పదవిని ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యాదవుల ఐక్యత కోసం, వారి సామాజిక, రాజకీయ ఎదుగుదల కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అల్లు రమణ హామీ ఇచ్చారు. బీసీ కుల సంఘాల బలోపేతానికి తన అనుభవాన్ని వినియోగిస్తానని, అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలువురు యాదవ సంఘం నేతలు, ప్రతినిధులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమ మద్యంపై పోలీసుల ఉక్కుపాదం

## ఐదుగురి అరెస్ట్ -మల్కాపురం, దువ్వాడ పరిధిలో మెరుపు దాడులు

## -50 మద్యం సీసాలు, 5 వాహనాల స్వాధీనం

గాజువాక,జనవరి 27,ప్రభాతవార్త



విశాఖ నగరంలో అక్రమ మద్యం విక్రయాలే ధ్యేయంగా సాగుతున్న దందాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. మల్కాపురం,దువ్వాడ పోలీస్ స్టేషన్ల పరిధిలో సాగుతున్న అక్రమ విక్రయాలపై పక్కా సమాచారంతో మంగళవారం దాడులు చేసి నిందితులను అరెస్ట్ చేశారు. ఈ దాడుల్లో నిందితుల వద్ద నుంచి 50 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు రవాణాకు ఉపయోగిస్తున్న, ఎటువంటి పత్రాలు లేని 5 వాహనాలను సీజ్ చేశారు. బెల్ట్ షాపులు, రహస్య విక్రయ కేంద్రాలే లక్ష్యంగా ఈ దాడులు కొనసాగాయి. సమర్థవంతంగా పనిచేసి అక్రమ విక్రయదారుల గుట్టురట్టు చేసిన పోలీస్ సిబ్బందిని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎటువంటి అక్రమ కార్యకలాపాలనైనా సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్యంగా గంజాయి, అక్రమ మద్యంపై నిరంతర నిఘా ఉంటుందని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన..

7వ పేజీ తరువాయి ..

పాదయాత్ర మూడు సంవత్సరాల క్రితం ప్రారంభమై, కేవలం రాజకీయ కార్యక్రమంగా కాకుండా ప్రజల హృదయాలను తాకిన సామాజిక ఉద్యమంగా నిలిచిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు, యువత నుండి రైతుల వరకు, మహిళల నుండి కార్మికుల వరకు ప్రతి వర్గం సమస్యలను నేరుగా విన్న పాదయాత్రగా ఇది రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించిందని తెలిపారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ, యువగళం పాదయాత్ర ప్రజల గుండెచప్పుడిగా మారిందని, అది ఒక నాయకుడి నడక మాత్రమే కాకుండా ప్రజల ఆశలు, ఆకాంక్షలు, బాధలు, భవిష్యత్తు కోసం చేసిన పోరాటమని, మూడేళ్లు గడిచినా ఆ స్వరం ఇంకా ప్రజల్లో ప్రతిధ్వనిస్తోందని అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా శ్రీ నారా లోకేష్ వేల కిలోమీటర్లు నడిచి, వందలాది గ్రామాలు సందర్శించి, లక్షలాది మంది ప్రజలతో నేరుగా మమేకమయ్యారని చెప్పారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడుతున్న వర్గాల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటిని ప్రజా వేదికపై ఉంచిన అరుదైన రాజకీయ యాత్రగా ఇది గుర్తింపు పొందిందన్నారు. యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లోనే ఒక పెద్ద కీలక మలుపుగా నిలిచిందని, ప్రజలతో నేరుగా మమేకమయ్యే నాయకత్వానికి ఇది కొత్త ప్రమాణంగా మారిందని సాయికృష్ణ పేర్కొన్నారు.

నిరుద్యోగ యువత సమస్యలను వెలుగులోకి తెచ్చి ఉపాధి అవకాశాల కోసం పోరాడటం, రైతుల ఆర్థిక కష్టాలు మరియు పంటల సమస్యలపై గళమెత్తడం, మహిళల భద్రత మరియు స్వయం ఉపాధిపై చైతన్యం కల్పించడం వంటి అనేక కీలక అంశాలను ఈ యాత్ర ముందుకు తీసుకువచ్చిందని ఆయన వివరించారు. ప్రజల సమస్యలు కేవలం వినబడడమే కాకుండా, రాజకీయ అజెండాలో ప్రాధాన్యత దక్కేలా చేసిన మలుపుగా యువగళం నిలిచిందన్నారు. యువగళం కేవలం పాదయాత్ర మాత్రమే కాకుండా భావితరాల ఆశయాలకు ఇచ్చిన హామీ అని ఆయన అన్నారు. యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో ప్రజలతో మమేకమయ్యే నాయకత్వానికి కొత్త ప్రమాణంగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల మధ్య నడిచి వారి బాధలను పంచుకున్న నాయకుడిగా శ్రీ నారా లోకేష్ నమ్మకమైన ప్రజానాయకుడిగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించారని సాయికృష్ణ తెలిపారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్య ఉండి వారి సమస్యల కోసం పోరాడవచ్చని యువగళం నిరూపించిందని, ఇది భవిష్యత్ రాజకీయాలకు మార్గదర్శి అని అన్నారు. మూడేళ్లు గడిచిన తరువాత కూడా యువగళం జ్ఞాపకాలు ప్రజల్లో సజీవంగా ఉన్నాయని, పాదయాత్రలో కలిసిన కుటుంబాలు, వినిపించిన కథలు, ఇచ్చిన హామీలు ఇప్పటికీ ప్రజల చర్చల్లో నిలిచేలా చేశాయని చెప్పారు. ఇది ఒక రోజు కార్యక్రమం కాదు, ప్రజా చైతన్యానికి శ్రీకారం చుట్టిన ఉద్యమమని పేర్కొన్నారు. యువగళం ఒక యాత్ర కాదు, అది ప్రజల గళమని, ఆ గళం ఆగదని, బలహీనపడదని, ప్రజల పక్షాన నిలిచే రాజకీయానికి ఇది ప్రేరణ అని కర్రి సాయికృష్ణ అన్నారు.

# 'కణితి' రోడ్డు విస్తరణ

7వ పేజీ తరువాయి ..

ఉండగా, మొదట దాన్ని 80 అడుగులకు కుదించిన అధికారులు, చివరికి క్షేత్రస్థాయిలో మాత్రం కేవలం 66 అడుగుల వెడల్పుతోనే పనులు చేపడుతున్నారు. ఈ మేరకు మార్కింగ్ చేసినప్పటికీ, వాటిని అమలు చేయడంలో తీవ్ర విరుద్ధతలు కనిపిస్తున్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. మార్కింగ్‌కు అడ్డుగా ఉన్న నిర్మాణాలను తొలగించాల్సిన చోట, అవి యథాతథంగా వదిలేసి, పక్కాగా ఉన్న విలువైన స్థలాల మీదుగా మాత్రమే విస్తరణ పనులు జరపడం పలు అనుమానాలకు తావిస్తోంది. 'అధికారులను మచ్చిక చేసుకుంటే ఒక న్యాయం... లేదంటే మరో న్యాయం' అన్న భావన ఈ ప్రాంతంలో బలంగా వినిపిస్తోంది. ప్రధానంగా వంటిల్లు జంక్షన్ నుంచి జగ్గు జంక్షన్ వరకు చేపడుతున్న విస్తరణ పనుల్లో, కొంతమందికి ప్రత్యక్ష లాభం చేకూరుతుండగా, మరికొంతమందికి తీవ్ర నష్టం వాటిల్లుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇరువైపుల సమానంగా తొలగింపులు చేపట్టాల్సి ఉండగా, ముస్లిం స్మశాన వాటిక వైపు వదిలేసి, దానికి ఎదురుగా ఉన్న ప్రైవేట్ స్థలాల మీదుగా విస్తరణ చేపట్టడం అన్యాయమని బాధితులు మండిపడుతున్నారు. ఇప్పటికే పక్కా భవనాలు ఉన్న చోట్ల తొలగింపులు లేకుండా, ఖాళీగా ఉన్నా విలువైన భూములనే లక్ష్యంగా చేసుకుని విస్తరణ చేయడం ద్వారా అధికారులు తమకు నచ్చినవారికి మేలు చేస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. దీని వల్ల తాము కోట్ల విలువైన భూములను కోల్పోతున్నామని, ఆర్థికంగా పూర్తిగా నష్టపోతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో పట్టణ ప్రణాళిక నిబంధనలు, సమానత్వ సూత్రం పూర్తిగా విస్మరించబడ్డాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా కమిషనర్ స్వయంగా జోక్యం చేసుకుని, మాస్టర్ ప్లాన్?కు అనుగుణంగా, డిజైన్ ప్రకారం, ఎవరికి మేలు--ఎవరికి నష్టం అనే తేడా లేకుండా రహదారి విస్తరణ చేపట్టాలని బాధితులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థుల "బై ది బే -2026" కార్యక్రమం

విశాఖపట్నం, జనవరి 27,ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో మంగళవారం తేది: 27-01-2026 స్థానిక బీచ్ రోడ్?లో "బై ది బే -2026" అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. భవిష్యత్తు ఆర్కిటెక్ట్?ను ప్రేరేపించడానికి మరియు యువతలో సృజనాత్మకతను పెంపొందించడానికి ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో భాగంగా గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు, అధ్యాపకులు సాంప్రదాయ తరగతి గదుల నుంచి బయటకు వచ్చి బహిరంగ ప్రదేశంలో కూర్చుని కేన్వాస్ పై ఆర్కిటెక్చర్ నమూనాలను చిత్రించారు. నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్కిటెక్చర్ విద్యార్థులు కాన్వాస్ పై స్కెచ్?లను చిత్రీకరించి, నగర ప్రజలకు మరియు వివిధ పాఠశాలల విద్యార్థులకు తమ ఆలోచనలను కాన్వాస్ పై ఎలా ఉంచాలో మార్గనిర్దేశం చేశారు. ఈ వినూత్న ప్రయత్నం ద్వారా విద్యార్థులు మరియు అధ్యాపకులకు సామాజికంగా ఆర్కిటెక్చర్ పట్ల ప్రజలలో అవగాహన పెంచడానికి ఉపయోగపడింది. పేపర్ ఉపయోగించి వివిధ రకాల ఆకృతులు, నిర్మాణాలను రూపొందించడం ద్వారా ఆర్కిటెక్చర్?పై కొత్త అవగాహన పొందారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్ ప్రొఫెసర్ విభూతి సత్యదేవ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం యువతను ఆర్కిటెక్చర్?ను కెరీర్?గా అన్వేషించేందుకు ప్రేరేపించడానికి రూపొందించామని అలాగే సమాజంలో కలసి పని చేయడానికి, ఆర్కిటెక్చర్ పట్ల యువతలో ఉన్న అభిరుచిని పంచుకోవడానికి ఉపయోగపడగలదన్నారు.

# వారానికి ఐదు రోజులు పని దినం అమలు చేయాలి

విశాఖపట్నం, జనవరి 27 ప్రభాతవార్త

యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ల (యూఎఫ్‌బీయూ) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన సమ్మెలో భాగంగా సోమవారం విశాఖపట్నంలో బ్యాంకు ఉద్యోగులు, అధికారులు భారీగా పాల్గొన్నారు. వారానికి ఐదు రోజులు పని దినాన్ని అమలు చేయాలన్న న్యాయసమ్మతమైన డిమాండ్‌తో దేశవ్యాప్తంగా సుమారు 8 లక్షల మంది బ్యాంకు ఉద్యోగులు, అధికారులు సమ్మెకు దిగినట్లు యూనియన్ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఐసి బిల్డింగ్ వద్ద బ్యాంకు ఉద్యోగులు, అధికారులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యు ఎఫ్ బి యు విశాఖపట్నం కన్వీనర్ కామ్రేడ్ సుష్మ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉద్యోగులు, అధికారులు, కార్మికుల న్యాయసమ్మతమైన చట్టబద్ధ హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం ద్వారా దేశ స్వాతంత్ర్యం నుంచి కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను దెబ్బతీస్తోందని ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కూడా అవహేళన చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపన్న వర్గాల ప్రయోజనాలకే పని చేస్తున్నాయని ఆయన అన్నారు. ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే ఉపసంహరించుకోకపోతే దీర్ఘకాలిక ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ శ్రీనివాస్, బ్యాంక్ ఆఫ్ ఇండియా కామ్రేడ్ శాంసన్ , ఏఐబి ఓసి నుంచి కామ్రేడ్ రమేష్ నాయుడు. ఎన్సిబిఇ కామ్రేడ్ సతీష్ ఎన్ సి బి ఈ పంజాబ్ నేషనల్ బ్యాంక్ కామ్రేడ్ శ్రీనివాస్ ,ఇండియన్ బ్యాంక్ కామ్రేడ్ గిరి కెనరా బ్యాంక్ కామ్రేడ్ రామ్ రతన్ కుమార్ , బ్యాంక్ ఆఫ్ బరోడా కామ్రేడ్ భాస్కరం, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పార్టీ శ్రేయస్సుకు అంకితభావం..

7వ పేజీ తరువాయి ..

తక్షణమే అమలు చేస్తూ, కార్యకర్తలకు మార్గదర్శిగా నిలుస్తున్నారు. ప్రతి శుక్రవారం నియోజకవర్గాల్లో 'గ్రీవెన్స్' నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్న లోకేష్ పిలుపును పల్లా అత్యంత గట్టిగా అమలు చేయిస్తున్నారు. ఈ చిత్తశుద్ధే ఆయనను లోకేష్‌కు అత్యంత నమ్మకమైన నేతగా మార్చింది.

### కార్యకర్తల్లో నూతనోత్సాహం..

కేవలం పదవులకే పరిమితం కాకుండా, సామాన్య కార్యకర్తకు కూడా అందుబాటులో ఉంటూ వారిలో భరోసా నింపుతున్నారు. పల్లా శ్రీనివాసరావు వంటి అంకితభావం ఉన్న నాయకులకు పార్టీలో సముచిత గుర్తింపు లభించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. భవిష్యత్తులో పార్టీ చేపట్టబోయే కీలక రాజకీయ కార్యాచరణలో పల్లా పాత్ర మరింత ప్రాధాన్యత సంతరించుకోనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# విశాఖ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా ఫ్లవర్ షో

7వ పేజీ తరువాయి ..

విశాఖ ఉత్సవాల్లో ఫ్లవర్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలవాలని నిర్వాహకులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఫ్లవర్ షోను పెద్ద సంఖ్యలో ప్రజలు సందర్శించే అవకాశం ఉన్నందున, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. బెంగళూరు, కలకత్తా సహా ఇతర రాష్ట్రాల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన వివిధ రకాల అరుదైన పుష్పాలు, ఆకర్షణీయమైన పుష్ప అలంకరణలు, థీమ్ ఆధారిత ఫ్లవర్ డిజైన్లను పరిశీలించారు. పుష్పాల అమరికలో నాణ్యత, కొత్తదనం స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సందర్శకుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, రద్దీ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు, త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫైర్ సేఫ్టీ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. అలాగే ఫ్లవర్ షోకు "స్వచ్ఛ్ ఆంధ్ర – స్వర్ణాంధ్ర" థీమ్‌ను తీసుకొని, పర్యావరణ పరిరక్షణ, శుభ్రత, హరిత అభివృద్ధి అనే సందేశం ప్రజల్లోకి వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ ఫ్లవర్ షో విశాఖ నగరానికి మరింత గౌరవాన్ని తీసుకువచ్చేలా ఉండాలని చైర్మన్ అన్నారు. విశాఖ ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఈ ఫ్లవర్ షో ప్రజలకు మంచి అనుభూతిని అందించడమే కాకుండా, పర్యాటకులను ఆకర్షించే విధంగా ఉండాలని విఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ స్పష్టం చేశారు.

# స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం పునఃప్రారంభం

7వ పేజీ తరువాయి ..



క్రీడా పోటీలు, ట్రోఫీల నిర్వహణకు అనువైన వేదికగా స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం సిద్ధమైందన్నారు. రూ. 16.90 కోట్లతో ఆధునీకరణ చేపట్టి గతంతో పోలిస్తే మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించామని చెప్పారు. క్రీడాకారులపై భారం పడకుండా స్టేడియం నిర్వహణ చేస్తామని స్పష్టం చేశారు. ఆధునీకరణలో భాగంగా స్టేడియంలో సెంట్రల్ ఎయిర్ కండిషనింగ్, నూతన సిట్టింగ్ ఏర్పాట్లు, ఆధునిక ఫైర్ ఫైటింగ్ పరికరాలు, 6 బ్యాడ్మింటన్ కోర్టులు, 1750 సీట్ల సామర్థ్యం, అలాగే పూర్తి స్థాయి సీసీ కెమెరా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశారు. విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ, క్రీడాకారులకు అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన ఇండోర్ స్టేడియాన్ని నగరానికి అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమని అన్నారు. ఆరోగ్య వికాసానికి క్రీడలు అవసరమని, యువత క్రీడలవైపు ఆకర్షితులయ్యేలా ఈ స్టేడియం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, డిప్యూటీ మేయర్ డి గోవింద్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత్, న్యూజిలాండ్ మధ్య టి-20..





7వ పేజీ తరువాయి ..

అవకాశమివ్వొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.


### నెట్ ప్రాక్టీస్‌లో ఇరు జట్లు

ఇరు జట్ల క్రికెటర్లు మంగళవారం మధ్యాహ్నం నెట్ ప్రాక్టీస్‌లో బిజీబిజీగా గడిపారు. బుధవారం జరిగే మ్యాచ్‌లో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన వారిలో... భారత్ ఆటగాళ్లలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, అక్షర పటేల్, శ్రేయాస్ అయ్యర్, రింకు సింగ్, శివం దుబే, ఇషాన్ కిషన్, అభిషేకశర్మ, హార్దిక్ పాండ్యా, కులదీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, సంజు శాంసన్, హర్షిత్ రాణా, అక్షరదీప్సింగ్, రవి బిష్ణోయి, బుమ్రాతోపాటు కోచ్ గౌతమ్ గంభీర్, న్యూజిలాండ్ జట్టు కెప్టెన్ శాంతర్, టిమ్ రాబిన్స న్, జాకబ్స్, ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మైకేల్ బ్రేస్వెల్, జాక్ ఫౌల్కెస్, మార్క్ చాంపన్, జేమ్స్ నీషమ్, టిమ్ షీఫెర్ట్, ఆడమ్ మిల్నే, జాకబ్ దుఫీ, దారీ మిశ్చెల్, ఫిన్ అలెన్, దివోన్ కన్వే, లోకీ, క్రిస్టియన్ క్లార్క్, జామిసన్ ఉన్నారు.

### పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు

బుధవారం టీ20 సిరీస్‌లో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన క్రికెటర్ల నేపథ్యంలో.. పోలీసు యంత్రాంగం భారీ భద్రతా చర్యలు చేపట్టింది. 26వ తేదీన నగరానికి చేరుకున్న క్రికెటర్లు.. మంగవారం(27వ తేదీన) మధ్యాహ్నం ఇరు జట్లు నెట్ ప్రాక్టీస్‌లో పాల్గొన్నాయి. ఈ మ్యాచ్ సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు చర్యలను కూడా పోలీసు యంత్రాంగం చేపట్టింది.

# శాస్త్రబద్ధంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ భక్తుల మనోభావాలను గౌరవించాలి- ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ సూచన



విశాఖపట్నం, జనవరి 27 ప్రభాతవార్త

విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన ఐదు ఆలయాలకు నూతనంగా నియమితులైన ధర్మకర్తల మండలి అధ్యక్షులు, విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్‌ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ మాట్లాడుతూ, ఆలయాల నిర్వహణలో శాస్త్రబద్ధమైన విధానాలను పాటిస్తూ, దూపదీప నైవేద్యాలకు ఎలాంటి లోటు లేకుండా భక్తి భావనతో బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. ఆలయాల పవిత్రతను కాపాడుతూ, భక్తుల మనోభావాలను గౌరవించే విధంగా నిర్ణయాలు తీసుకుంటే ప్రజల మన్ననలు పొందగలరని అన్నారు. నూతనంగా నియమితులైన ధర్మకర్తల మండలి అధ్యక్షులు పాల్గొన్నారు. వారిలో25వ వార్డు సీతమ్మపేట దుర్గా గణపతి ఆలయం చైర్మన్ నమ్మి రవికుమార్,26వ వార్డు రామకృష్ణా నగర్ లోని రామలింగేశ్వర స్వామి ఆలయం చైర్మన్ కొత్తూరు శ్రీనివాస్,42వ వార్డు రైల్వే న్యూకాలనీ శ్రీలక్ష్మీ గణపతి ఆలయం చైర్మన్ దువ్వి కాళీ ప్రసాద్, 53వ వార్డు సాయినగర్‌లోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం చైర్మన్ సురభి వెంకట రమణ మూర్తి, 54వ వార్డు జై సంతోషిమాత సహిత సాయిబాబా ఆలయం చైర్మన్ వ్యాసం మాధవరావు ఉన్నారు.

# మద్యం మత్తుల్లో మతిస్దిమితం కోల్పోయిన వ్యక్తి

## కూరలో విషం కలిపి ప్రాణాలు పోగొట్టుకున్నాడు.. అదే కూర తిని మృత్యువుతో పోరాడుతున్న ఐదుగురు చిన్నారులు..చింతూరు మన్యంలో హృదయవిధాకర ఘటన



చింతూరు జనవరి 27 ప్రభాతవార్త



చింతూరు మన్యంలో జరిగిన ఒక హృదయ విధారక ఘటన చూపరులను సైతం కన్నీళ్ళు పెట్టించేలా ఉంది. చింతూరు మండలం ఇర్కంపేట(వలస ఆదివాసి గ్రామం) గ్రామానికి చెందిన మడకం పోసయ్య(45) అనే గిరిజనుడు మద్యం మత్తులో మతి స్దిమితం కోల్పోయి ఇంట్లో భార్య వండిన ఆనపకాయ కూరలో పిట్టల మందు కలిపి తాను తిని అస్వస్దతకు గురై ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. మతి స్దిమితం లేని వ్యక్తి మద్యం మత్తులో చేసిన పొరపాటుతో ఆ కుటుంబం మొత్తం ఆసుపత్రి పాలు అయ్యింది. ముక్కుసచ్చలారని చిన్నారులు ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు. అత్యంత నిరుపేద కుటుంబం కావటంతో పాటు వలస ఆదివాసి కుటుంబం కావటం. సరిగా భాషా కూడా రాక భాధ చెప్పె పరిస్దితి కూడా లేదు. ఈ ఘటన సంబంధించిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మడకం పోసయ్య చింతూరు మండలం ఇర్కంపేట గ్రామములో నివసిస్తున్నాడు. అతనికి ఆరుగురు సంతానం. అందులో ఐదుగురు ఆడపిల్లలే. సోమవారం ఉదయం పోసయ్య భార్య హడమమ్మ, పెద్ద కూతురు లక్ష్మి కూలీ పనులకు వెళ్తూ ఇంటి వద్ద ఆనపకాయ కూర, అన్నం వండి ఇంట్లో ఉంచి వెళ్ళరు. మధ్యాహ్నం మద్యం మత్తులో కూరలో పిట్టల మందు కలిపి తాను తిన్నాడు పోసయ్య. ఇంట్లో ఓ మూలన పడుకున్నాడు. సాయంత్రం కూలీ పనుల నుంచి వచ్చిన భార్య, కూతురు పోసయ్య పరిస్దితి గమనించి ఏడుగురాళ్ళపల్లి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పోసయ్య మృతిచెందాడు. పోసయ్యకు ఏమైందో తెలియని ఆ కుటుంబలోని ఐదుగురు చిన్నారులను ఇంటి వద్ద ఒంటరిగా వదలేక, పోసయ్యకు అక్క అయిన ముచ్చిక ఐతమ్మ, ఆమె కూతురు లక్ష్మిని ఇంటి వద్ద వదిలేసి వెళ్ళారు. రాత్రి కావటంతో పిల్లలు ఆకలి అనటంతో ఐతమ్మ అన్నం వండి ఇంట్లో ఉన్న కూరను పిల్లలకు పెట్టింది. తాను కూడా తిన్నది. కాని కూరలో విషం కలిపినట్టు ఆమె గుర్తించ లేదు. అయితె పోసయ్య కుమారుడు వయస్సు రెండుసంవత్సరాలు అన్నం తినటానికి నిరాకరించాడు. దాంతో ఆ ప్రమాదం నుంచి బయట పడ్డాడు. అయితె రాత్రి కావటంతో ఎక్కడి వాళ్ళు అక్కడ పడుకున్నారు. పిల్లలు, ఐతమ్మ అందరికి వాంతులు, విరేచనాలు కావటంతో ఏదో జరిగింది అని ఊహించిన ఐతమ్మ చింతపండు రసం తీసి అందరికి తాగించింది. రాత్రి 10గం॥ ప్రాంతంలో మృతదేహంతో ఇంటికి చేరిన హడమమ్మ, ఆమె కూతురు, బంధువులు ఇంట్లో ఉన్న అందరు చిన్నారులు, ఐతమ్మ పరిస్దితి చూసి తల్లడిల్లిపోయారు. ఒక వైపు శవం, మరో వైపు ఆరుగురి పరిస్దితి విషమం. కారుచీకటి, కమ్యూనికేషన్ లేని గ్రామం. అలాగే తెల్లవారే వరకు గడిపి మంగళ వారం ఉదయం ఏడుగురాళ్ళపల్లి ఆసుపత్రికి తరలించగా ప్రాధమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఐదుగురు చిన్నారులు, మృతుడి అక్క పరిస్దితి నిలకడగా ఉంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఆ గ్రామానికి చేరుకోని పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వద్ద మృతుడి భార్య, కుమార్తెతో పాటు బంధువులు, గ్రామస్తులు ఆసుపత్రి ముందు కూర్చోని అమాయకంగా చూస్తున్న దృశ్యం చూరులను సైతం కంట తడిపెట్టించేలా ఉంది. ఆ కన్నతల్లి కడుపులోని భాధను వర్ణించలేము. ఒక వైపు భర్త మృతదేహంతో చింతూరు ఆసుపత్రిలో, కడుపులో పుట్టిన నలుగురు చిన్నారులు, మేనకోడలు, వదిన భద్రాలం ఆసుపత్రిలో ఏ తల్లికి కూడా ఇటువంటి అగ్ని పరీక్ష రాకూడదు దేవుడా అనేలా ఉంది పరిస్దితి. మత్యం మత్తుల్లో మతిస్దితిమితం కోల్పోయి చేసిన అప్పు అతని ప్రాణాలు తీయగా కడుపులో పుట్టిన నలుగురు బిడ్డలు, అక్కడ, అక్క కూతురు ప్రాణాల మీదకు తెస్తుందని మృతుడు కూడా ఊహించిఇ ఉండడు. ఇది తాజా పరిస్దితి. ఇటువంటి నిరుపేల కుటుంబానికి బాసటగా నిలచే ప్రయత్నం చేయాలని కోరుకుంటూ...

# అప్పు తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగినందుకు

పాడేరు,జనవరి27, ప్రభాతవార్త

అప్పు ఇచ్చిన డబ్బులు అడిగినందుకు గిరిజన వృద్ధుడిని ఇంట్లో బంధించి నిప్పుపెట్టి అతి దారుణంగా సజీవ దహనం చేసిన కిరాతక దంపతుల వైనం అల్లూరి జిల్లాలో సంచలనంగా మారింది. వివరాల్లోకి వెళితే.. అల్లూరి జిల్లా పాడేరు మండలం అయినాడ పంచాయతీ చింతలపాలెం గ్రామ కొండపై శుక్రవారం ఈ దారుణఘటన చోటు చేసుకుంది. ఈ కిరాత ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మారుమూల శివారు గ్రామం చింతలపాలెం వంతల సోమన్న,దేవీ దంపతులు నివాసం ఉంటున్నారు. పూల గరువు ఇసుకరాయి గ్రామానికి చెందిన కొర్ర రామన్న తాటాకు ఇంట్లో నివాసం ఉంటున్నాడు. చింతలపాలెం గ్రామానికి చెందిన వంతల సోమన్న,దేవీ దంపతులు కొర్ర రామన్న (73) వృద్ధుడు వద్ద రూ/- 5609 రూపాయలు అప్పుగా తీసుకున్నారు. దీంతో డబ్బు అవసరాలు నిమిత్తం రామన్న శుక్రవారం అప్పు తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వమని సోమన్న, దేవీ దంపతులను అడగగా వీరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో కొర్ర రామన్న వృద్ధుడిపై దాడి చేసి ఇంట్లో బంధించి ఇంటికి నిప్పు పెట్టీ రామన్న ను సజీవ దహనం చేశారని పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ దీనబంధు స్తానిక విలేకరులకు తెలిపారు. అప్పు ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగినందుకు అతి కిరాతకంగా సజీవ దహనానికి దంపతులు ఒడిగట్టారు. సంఘటనపై సమాచారం అందుకున్న సిఐ దీన బంధు మంగళవారం సంఘటనా స్థలానికి చేరుకుని సజీవ దహనం ఐఉన్న రామన్న మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం అంబులెన్స్ లో పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించినట్టు సిఐ తెలిపారు. ఈ సజీవ దహనం సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఈ సంఘటనకు పాల్పడిన సోమన్న,దేవి దంపతులు ప్రస్తుతం పరారీలో ఉన్నట్టు సిఐ పేర్కొన్నారు.

# పోర్ట్ మీడియా వ్యవహారాలు పర్యవేక్షకుడు

7వ పేజీ తరువాయి ..

గణతంత్ర దినోత్సవం వేడుకలలో భాగంగా తమ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు పోర్ట్ యాజమాన్యం ప్రశంసా పత్రాలను అందజేసింది. ఈ కోవలోనే విశాఖపట్నం మీడియా వ్యవహారాల పర్యవేక్షకుడు శ్రీరామి రెడ్డి.మర్రికి అధికారులు ప్రశంసా పత్రం అందజేశారు. అక్కయ్య పాలెం పోర్ట్ స్టేడియం లో జరిగిన గణతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా పోర్ట్ చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు, ఐఏఎస్, డిప్యూటీ చైర్ పర్సన్ శ్రీమతి రోష్ని అపరంజి కొరటి, ఐఏఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. తన పనితీరు ను గుర్తించి సత్కరించడంపై చైర్ పర్సన్, డిప్యూటీ చైర్పర్సన్ తో పాటు ఇతర ఉన్నతాధికారులకు శ్రీరామి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

మహా విశాఖ నగర పాలక సంస్థ
పబ్లిక్ నోటీస్
లేఔట్ అనుమతిపై ప్రజల అభ్యంతరాలు / సూచనలు
TLP No. 1086/0004/LP/Z6/2025, dt.27.01.2026
అలకనంద టౌన్ షిప్స్ ప్రైవేటు లిమిటెడ్ రిప్రజెంటడ్ బై మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వాసపల్లి రాజశేఖర్ వారు నరవ గ్రామము, జోన్-8 నందలి సర్వే నెంబరు. 210/1పిలో ఉన్న 3.998 ఎకరములు (16179.332 చ..మీ) గల భూమిని లేఔట్ నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తును ఈ కార్యాలయం వారు ఆన్‌లైన్ APDPMS నెం. 1086/0004/LP/Z6/2025లో పరిశీలన నిమిత్తం ఉన్నది.
కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తము ఎవరికైనా అభ్యంతరములు/ సలహాలు కలిగి యున్న యెడల జి.వి.యం.సి. ద్వారా వెలువడిన ఈ నోటిఫికేషన్ తేది నుండి 07 రోజులలోపు జి.వి.యం.సి. కార్యాలయము వారికి రాతపూర్వకముగా తెలియజేయవలెను. అభ్యంతరములు / సూచనలు మొదలగునది లేని యెడల సదరు లేఔట్ దరఖాస్తుపై తదుపరి చర్యలు తీసుకోనబడునని తెలియజేయడమైనది.
SD/- కమీషనర్, జి.వి.యం.సి.

# టెలిగ్రామ్ బెట్టింగ్ ముఠాపై విశాఖ పోలీసుల ఉక్కుపాదం

**ఏపీ-తెలంగాణలో తొలిసారి 'క్రికెట్ ప్రిడిక్షన్' ముసుగులో బెట్టింగ్ ప్రచారం -నలుగురు అనలిస్టుల అరెస్టు -దుబాయ్ బుకీల లింకులు, కోట్లు దోచుకున్న ముఠా బట్టబయలు -ఫార్చ్యూనర్ కార్, ల్యాప్?టాప్?లు, మొబైల్లు స్వాధీనం**



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌ను సోషల్ మీడియా, ముఖ్యంగా టెలిగ్రామ్ ఛానళ్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్న బెట్టింగ్ ముఠాపై విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో సైబర్ క్రైమ్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో తొలిసారి టెలిగ్రామ్ ఛానళ్ల ద్వారా అక్రమ ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న నలుగురు ప్రముఖ క్రికెట్ ప్రిడిక్షన్ అనలిస్ట్-కమ్-బుకీలను అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు ప్రధాన నిందితులను అరెస్ట్ చేయగా, లోతైన దర్యాప్తులో మరో నలుగురి పాత్ర వెలుగులోకి వచ్చింది.

### టెలిగ్రామ్ ఛానళ్లే ఆయుధం

"నాని క్రికెట్ ప్రిడిక్షన్, వినయ్ రెడ్డి క్రికెట్ కింగ్, మురళి క్రికెట్ అనలిస్ట్,, అజయ్ క్రికెట్ అనలిస్ట్, అజయ్ క్రికెట్ అనలిస్ట్ను పేర్లతో టెలిగ్రామ్ ఛానళ్లను నిర్వహిస్తూ ఖచ్చితమైన ప్రిడిక్షన్స్, భారీ లాభాలు,త్వరిత విత్?డ్రావల్స్' అంటూ ప్రజలను ఆకర్షించినట్టు పోలీసులు గుర్తించారు.ఈ ఛానళ్ల ద్వారా స్కై ఎక్స్చేంజ్, మురుగన్ బుక్,ఫైర్ ప్లే, విన్బుజ్, రెడ్డి అన్న, సౌత్ బుక్ వంటి అక్రమ బెట్టింగ్ వెబ్?సైట్లను ప్రచారం చేసినట్టు తేలింది.

### దుబాయ్ బుకీలతో లింకులు

విచారణలో నిందితులు దుబాయ్ కేంద్రంగా పనిచేస్తున్న బుకీల ఆదేశాల మేరకు బెట్టింగ్ యాప్?లను ప్రమోట్ చేస్తూ, కమిషన్ల రూపంలో నెలకు లక్షల నుంచి కోట్ల రూపాయల వరకు సంపాదించినట్టు వెల్లడైంది. తరచూ దుబాయ్ ప్రయాణాలు చేస్తూ అక్కడి నుంచి కార్యకలాపాలు సాగించినట్టు పోలీసులు తెలిపారు.

### కోట్లు నష్టపోయి... మోసగాళ్లుగా మారిన చదువుకున్న యువకులు

బీటెక్, ఎంఎస్సీ చదివిన ఈ నలుగురు మొదట ఆన్‌లైన్ బెట్టింగ్‌లో పాల్గొని ఒక్కొక్కరు రూ.1.5 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు నష్టపోయారు. ఆ తర్వాత క్రికెట్ ప్రిడిక్షన్ అనలిస్టులుగా మారి, అదే బెట్టింగ్ ముఠాకు ఏజెంట్లుగా పని చేసినట్టు దర్యాప్తులో వెల్లడైంది.

### అరెస్టయిన నిందితులు వీరే

చంద్రగిరి మండలంకు చెందిన దేశినేని సుమంత్ అలియాస్ నాని (25) ఇతను 1.49 లక్షల ఫాలోవర్లతో నాని క్రికెట్ ప్రిడిక్షన్ ఛానల్ నిర్వహిస్తూ నెలకు రూ.20 లక్షలకుపైగా ఆదాయం సంపాదిస్తున్నాడు. లంకీపల్లి గణేష్ (27) అనే మరో నిందితుడు వినయ్ రెడ్డి క్రికెట్ ప్రిడిక్షన్ ఛానల్ (60 వేల సబ్‌స్క్రైబర్లు)ను నిర్వహిస్తున్నాడు. గుంటూరు జిల్లాకు చెందిన కొప్పోలు మురళి (21) అనే మరో నిందితుడు మురళి క్రికెట్ బెట్టింగ్ ప్రిడిక్షన్ ఛానల్‌ను నడుపుతున్నాడు. మేడం బద్రేశ్వర్ రెడ్డి (22) అనే మరో నిందితుడు సోషల్ మీడియాలో బెట్టింగ్ ప్రమోషనల్ వీడియోలు, రీల్స్ చేస్తున్నట్టు దర్యాప్తులో తెలిపారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నవి ఇవే నిందితుల నుంచి బెట్టింగ్ ప్రచారానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్లు ల్యాప్‌టాప్‌లు, మైకులు అక్రమ ఆదాయంతో కొనుగోలు చేసిన టయోటా ఫార్చ్యూనర్ కారులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కోర్టు 14 రోజుల జుడీషియల్ రిమాండ్ విధించింది.


### తప్పుడు ప్రచారాలు నమ్మి మోసపోవద్దు: పోలీసుల సూచనలు

సోషల్ మీడియా, టెలిగ్రామ్‌లో వచ్చే "ఖచ్చితమైన ప్రిడిక్షన్స్", "తక్కువ పెట్టుబడితో భారీ లాభాలు" వంటి ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని పోలీసులు హెచ్చరించారు. అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండాలని, బెట్టింగ్ నిర్వహించినా, ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి www.cybercrime.gov.in టోల్ ఫ్రీ నెంబర్: 1930 విశాఖపట్నం పోలీస్ కమిషనర్: 7995095799ను సంప్రదించాలని సూచించారు.

# టీ20 క్రికెట్ మ్యాచ్‌కు ట్రాఫిక్ ఆంక్షలు

**స్టేడియంకు వచ్చే వాహనదారులకు విశాఖ పోలీసుల కీలక సూచనలు -వేర్వేరు మార్గాలు- ప్రత్యేక పార్కింగ్‌లు - పోలీసుల ఆదేశాలు తప్పనిసరిగా పాటించాలనీ విజ్ఞప్తి**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నగరంలో జరగనున్న నేడు జరగనున్న ప్రతిష్టాత్మక క్రికెట్ మ్యాచ్ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా విశాఖ పట్నం సిటీ పోలీసులు సమగ్ర ట్రాఫిక్ ప్రణాళికను అమలు చేస్తున్నారు. మ్యాచ్ వీక్షించేందుకు వచ్చే ప్రేక్షకులు తమ వాహనాలను తప్పనిసరిగా నిర్దేశించిన పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలపాలని, అనుమతిలేని చోట్ల పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

### వివిఐపి, వీఐపీలకు ప్రత్యేక ఏర్పాట్లు

వివిఐపి పార్కింగ్ పాసులు కలిగిన వాహనదారులు ఎన్.హెచ్-16 మీదుగా స్టేడియం చేరుకొని ఏ గ్రౌండ్ (పి-1) లో వాహనాలు నిలపాల్సిందిగా సూచించారు. విఐపి పాస్ ఉన్నవారు స్టేడియం సమీపంలోని బి గ్రౌండ్ (పి-2) లో పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు.

### నగరం వైపు నుంచి వచ్చే వారికి..

విశాఖపట్నం నగరం వైపు నుంచి వచ్చే ఇతర టికెట్ హోల్డర్లు ఎన్.హెచ్-16 మార్గంలో వచ్చి విజాగ్ కన్వెన్షన్ సెంటర్ (పి-3) వద్ద వాహనాలు నిలపాలి. సాధారణ వాహనదారులు హోల్ట్ హోం జంక్షన్ వద్ద ఎడమవైపు తిరిగి సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్ (పి-4), ఏఎస్ఆర్ నగర్?లోని జీవీఎంసీ పార్క్?లు లో పార్కింగ్ చేయాలని తెలిపారు.

### బీచ్ రోడ్ మార్గం వినియోగించాలి..

హనుమంతవాక, విశాఖ వ్యాలీ, ఎండాడ జంక్షన్?ల వద్ద కుడివైపు తిరిగి బీచ్ రోడ్ మీదుగా వచ్చే వాహనదారులు ఎంవివి సిటీ రోడ్ (పి-7) లేదా లా కాలేజీ రోడ్ (వి-11) వద్ద తమ వాహనాలు నిలపాలని పోలీసులు సూచించారు.

### శ్రీకాకుళం -విజయనగరం వైపు నుంచి వచ్చే వారికి

శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం, గంభీరం, బోయపాలెం, కొమ్మాది వైపు నుంచి వచ్చే వాహనాలు కారు షెడ్ జంక్షన్ వద్ద మలుపు తిరిగి సాంకేతిక కాలేజ్ పార్కింగ్ గ్రౌండ్ (పి-4) చేరుకోవాలని తెలిపారు. ప్రత్యామ్నాయంగా ఎంవివి సిటీ డబుల్ రోడ్డు, పోలిశెట్టి వేణుగోపాలరావు గ్రౌండ్, లా కాలేజీ రోడ్‌లలో పార్కింగ్ ఏర్పాట్లు ఉన్నాయని పేర్కొన్నారు.

### మీడియా, అధికారులకు ప్రత్యేక పార్కింగ్

పత్రికా విలేకరులకు గేట్ నెం.10 అండ్ 11 వద్ద పి-5 మీడియా పార్కింగ్ కేటాయించారు. డ్యూటీ అధికారుల 4 వీలర్ వాహనాలకు పి- 10, ద్విచక్ర వాహనాలకు పి-4 పార్కింగ్ ఏర్పాటు చేశారు.

### ఆర్టీసీ స్పెషల్ బస్సులకు ప్రత్యేక మార్గాలు

నగరం నుంచి వచ్చే ఆర్టీసీ స్పెషల్ బస్సులు బీచ్ రోడ్--ఐటీ ససెజ్ మార్గంలో వచ్చి లా కాలేజీ రోడ్ (పి-11)లో నిలపాలి. శ్రీకాకుళం, విజయనగరం వైపు నుంచి వచ్చే బస్సులు మారికవలస-తిమ్మాపురం రోడ్డు మీదుగా వచ్చి అదే పార్కింగ్‌లో నిలపాల్సిందిగా ఆదేశించారు.

### మ్యాచ్ అనంతరం తిరుగు ప్రయాణం

మ్యాచ్ ముగిసిన తర్వాత సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజ్ పార్కింగ్‌లో వాహనాలు నిలిపిన వారు విజేత సూపర్ మార్కెట్-కార్ షెడ్ మార్గం ద్వారా వెళ్లాలని, నగరానికి వెళ్లేవారు ఎండాడ మార్గం వినియోగించాలని తెలిపారు.ప్రజలు ట్రాఫిక్ పోలీసుల సూచనలకు పూర్తిగా సహకరించాలని, నిర్దేశిత మార్గాలు, పార్కింగ్‌లను మాత్రమే వినియోగించాలని విశాఖ సిటీ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# శ్రీనగర్‌లో వైభవంగా మాతంగీశ్వరీ నవరాత్రి ఉత్సవాలు



గాజువాక,జనవరి 27,ప్రభాతవార్త

శ్రీనగర్?లో వల్లూరు బ్రహ్మానాయుడు ఆధ్వర్యంలో శ్రీ రాజశ్యామల (మాతంగీశ్వరీ) దేవి ప్రథమ నవరాత్రి యాగ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అర్చకులు సుబ్రమణ్య పణిశర్మ, సీతారామకృష్ణ శర్మల పౌరోహిత్యంలో ప్రతిరోజూ చండీ హోమం, కుంకు మార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 28న మహాపూర్ణాహుతి, అన్న దానంతో ఈ ఉత్సవాలు ముగియనున్నా యని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు పరమేశ్వరావు, వెన్నా శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ భాగర్ హాట్ జైల్ నుంచి విడుదలైన 23 మంది భారతీయ మత్స్యకారులు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

బంగ్లాదేశ్ ప్రభుత్వము భారతీయ మత్స్యకారులు 23 మందిని మంగళవారం బాగాహట్ జైలు నుంచి విడుదల చేసినట్టు ఈస్ట్ కోస్ట్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు వాసుపల్లి జానకిరామ్ ప్రకటనలో తెలిపారు..బంగ్లాదేశ్ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నుంచి డిప్యూటీ సెక్రటరీ మహమ్మద్ అఫీజ్ ఆల్ అసాద్ హోమ్ మినిస్టర్ ఆఫ్ రిపబ్లిక్ బంగ్లాదేశ్ ప్రత్యేకంగా బంగ్లాదేశ్ రాజధాని డాకా నుంచి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మన భారత ప్రభుత్వం తరఫున డిప్యూటీ హై కమిషన్ శ్రీ చంద్ర జీత్ (అసిస్టెంట్ హై కమిషన్ ఆఫ్ ఇండియా కుల్నా - బంగ్లాదేశ్, హై కమిషన్ కౌన్సిలర్‌తో పాటు జైలుకు వచ్చి డిప్యూటీ హోమ్ సెక్రటరీ, బంగ్లాదేశ్ బాగర్హాట్ జైల్ సూపర్నెంట్, బాగర్హాట్ డిస్టిక్ మెజిస్ట్రేట్ వారితో ప్రత్యేకంగా సమావేశం అయ్యి మత్స్యకారులు 23 మంది విడుదలకు సంబంధించినటువంటి డాక్యుమెంటేషన్ ను ఈస్ట్ కోస్ట్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ కలిసి పూర్తి చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సెక్రటరీ భారతీయ మత్స్యకారుల పట్ల జైల్లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్న విషయం మత్స్యకారుల సమక్షంలో వివరించారు. అదేవిధంగా మత్స్యకారులను జైలు అధికారులు ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా చూసుకున్నారా లేదా అనే విషయాన్ని మత్స్యకారులను అడిగి తెలుసు కున్నారు. బంగ్లాదేశ్ భారత్ మధ్యలో ప్రస్తుత ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతిన్న సందర్భంలో కూడా భారతీయుల మత్స్యకారులకు ఎటువంటి ఇబ్బందులు జైల్లో జరగకుండా ప్రత్యేక అధికారులను అప్పుడప్పుడు జైలుకు పంపించి పర్యవేక్షించామని వాసుపల్లి జానకిరామ్‌కు బంగ్లాదేశ్ హోం డిప్యూటీ సెక్రటరీ వివరించారు. సమావేశం అనంతరం భారతీయ మత్స్యకారులందరిని బాగర్హాట్ జైల్ నుంచి విడుదల చేసి అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య మోంగ్లా పోర్టు కు మత్స్యకారులను తరలించారు. మోంగ్లా పోర్టులో చేరుకున్న తర్వాత మోంగ్లా పోలీస్ స్టేషన్ కస్టడీలో ఉన్నటువంటి బోట్ల వద్దకు మత్స్యకారులను తీసుకొని వచ్చి ఇండియాకు పంపించనున్నారు. ఈ కార్యక్రమంలో మోంగ్లా పోర్టు పోలీస్ అధికారులు, భాగ్రహాట్ జెల్ సూపర్ ఇండెంట్, బాగర్హాట్ జైలర్, బంగ్లాదేశ్ కోస్ట్ గార్డ్ అధికారులు భావిహార్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ ఈ అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రస్తుతానికి బంగ్లాదేశ్ పోలీస్ స్టేషన్లో పరిధిలో సీజ్ చేసినటువంటి బోట్ల తాలూకా రిపేర్ పనులు జరుగుతున్నాయి. రేపటి కల్లా బోట్ల రిపేర్లు పూర్తిచేసి ముందుగా నిర్ణయించిన తేదీ ప్రకారం 29వ తేదీ నాటికి అంతర్జాతీయ జలాల్లో బంగ్లాదేశ్ -ఇండియా కోస్ట్ గార్డ్ అధికారులు జైల్ల నుంచి విడుదల చేసిన మత్స్యకారులను భారత్ బంగ్లాదేశ్ విదేశాంగ ఒప్పందం ప్రకారం ఇచ్చిపుచ్చుకునే విధానంలో మత్స్యకారులను వారి వారి స్వదేశాలకు పంపించనున్నారు. రేపు అధికారుల సమక్షంలో భారతదేశానికి మత్స్యకారులు బయలుదేరుతున్నారు. మత్స్యకారుల విడుదలకు సహాయం చేసినటువంటి ఇండియన్ హై కమిషన్ ఆఫ్ డాకా, అసిస్టెంట్ హై కమిషన్ ఆఫ్ ఇండియా, కుల్నా-బంగ్లాదేశ్ కమిషన్ డిప్యూటీ కమిషన్ వారికి ,బంగ్లాదేశ్ ప్రభుత్వ అధికారులకు, జైలు, పోలీస్, భాగ్రహాట్ డిస్టిక్ మెజిస్ట్రేట్ వారికి, అడ్వకేట్ మిలిన్ బెనర్జీ కి అదేవిధంగా మత్స్యకారు విడుదల కోసం ప్రయత్నం చేసిన భారతదేశం వివిధ రాజకీయ పార్టీ నాయకులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు అందరికీ భారతీయ మత్స్యకారుల తరఫున జానకిరామ్ కృతజ్ఞతలు తెలియజేశారు. మత్స్యకారులు మోంగ్లా పోర్టుకి చేరుకున్న తర్వాత 9 మంది ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల కుటుంబాలతో జైలు నుంచి విడుదలైన మత్స్యకారులు ఫోన్‌తో మాట్లాడి కన్నీటిపర్యంతమై భావోద్వేకానికి గురయ్యారు. 9 మంది మత్స్యకారులు క్షేమంగా ఉన్నారని నాలుగు, ఐదు రోజుల్లో విశాఖపట్నం చేరుకుంటారని అంతవరకు కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని జానకిరామ్ వారికి తెలియజేశారు.

# ఉత్సాహంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాలు

పద్మనాభం, జనవరి 27, ప్రభాతవార్త



మండలంలో రేవిడి,పద్మనాభం, మద్ది, అనంతవరం, గందవరం,విజయానందపురం, రెడ్డిపల్లి, తాలల్లవలస,పాండ్రంగి గ్రామాలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల వార్షికోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా నిర్వహించారు. ప్రధాన ఉపాధ్యాయులు ఆయా పాఠశాలలు, విద్యార్థుల ప్రగతిని ప్రధాన ఉపాధ్యాయులు వివరించారు. అలాగే ఆర్ వి పురం పాఠశాల పదివ తరగతి విద్యార్థులకు గ్రామ వైసీపీ నాయకుడు కోన రమణ పరీక్షా సామగ్రినిని అందజేసారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు గంగరాజు, అప్పలనాయుడు, సర్పంచ్ కర్రి రమణ పాల్గొన్నారు.

# కంచరపాలెం పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యం


(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




కంచరపాలెం పరిధిలోని రెండు వేరువేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యమయ్యారు. మంగళవారం పోలీసులు అందించిన వివరాల మేరకు, స్థానిక మురళి నగర్ లో నివాసం ఉంటున్న చల్ల శ్యామ్ లలిత్ కుమార్ (23) నగరంలోని ఓ ప్రైవేట్ సంస్థలో డెలివరీ బాయ్ గా పని చేస్తున్నారు. గత ఏడాది డిసెంబర్ 18న తగరపువలస లోని చర్చి ప్రాంతంలో 15 రోజులు ఉండి వస్తానని తల్లికి చెప్పి లలిత కుమార్ వెళ్లారు. 15 రోజులు దాటిన ఇంటికి చేరకపోవడంతో తండ్రి సిహెచ్ ప్రసాద్ కుమార్, కుమారుని ఆచూకీ కోసం వెతికిన ఫలితం లేకపోవడంతో కంచరపాలెం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. భార్యతో గొడవపడి బయటికి వెళ్లిన భర్త అదృశ్యం అయ్యారు. స్థానిక ఇంద్రానగర్ లో నివాసం ఉంటున్న కానుకల సూర్యనారాయణ (38) కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వంట పనులు చేస్తూ సూర్యనారాయణ కుటుంబాన్ని నెట్టుకు వస్తున్నాడు. ఈ నెల 21న భార్యతో గొడవపడి బయటికి వెళ్లిన సూర్యనారాయణ తిరిగి ఇంటికి చేరలేదు. దీంతో భర్త కోసం భార్య కానుకల అరుణ చుట్టుపక్కల ప్రాంతాల్లో, కుటుంబ సభ్యుల వద్ద వెతికిన ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసులు నమోదు చేశారు. సీఐ కే రవికుమార్ ఆధ్వర్యంలో కంచరపాలెం హెచ్ సీ నాగమణి కేసులను దర్యాప్తు చేస్తున్నారు.

# భువనేశ్వర్ హరిహర లింగరాజు స్వామి దర్శనం చేసుకున్న కేఎన్ఆర్

గాజువాక,జనవరి 27,ప్రభాతవార్త :



భువనేశ్వర్‌లో లింగరాజు స్వామి వారిని బిజెపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్, గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు మంగళవారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ శతాబ్దంలో సోమవంశ రాజు జజుతి కేశరి నిర్మించారని అన్నారు. ఈ ఆలయం ఎత్తు 180 అడుగులని తెలిపారు. శివకేశవుల సమ్మేళనం, హరిహరులు ఒకే రూపంలో లింగరాజుగా భక్తులకు దర్శనమివ్వడం గొప్ప విషయమన్నారు. ఈ ఆలయంలో దీపం వెలిగించి అభిషేకం చేస్తే సకల దోషాలు తొలగి పోతాయని, అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం అని అన్నారు. స్పర్శ దర్శనం ద్వారా కొత్త అనుభూతిని పొందానని అన్నారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో శశికుమార్ ,రాజశేఖర్,రమణరాజు తదితరులు ఉన్నారు.



# గాజువాకలో 'చండీయాగం'

గాజువాక,జనవరి 27,ప్రభాతవార్త

జీవీఎంసీ 71వ వార్డు శ్రీరామ్ నగర్ పైడితల్లి అమ్మ వారి ఆలయంలో వల్లూరి బ్రహ్మానాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చండీ యాగంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ దేవాలయాల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 100 పురాతన ఆలయాలను గుర్తించి పునర్నిర్మిస్తున్నామని, అందులో భాగంగా సింహాచలం దేవస్థానాభివృద్ధికి రూ. 59 కోట్లు కేటాయించామని వెల్లడించారు. వేల ఏళ్ల చరిత్ర కలిగిన ఆలయాలను కాపాడటంలో స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పప్పు రాజారావు, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మా ఊరి గోపాలకృష్ణ " సినిమా పోస్టర్ విడుదల

విశాఖపట్నం,జనవరి 27,ప్రభాతవార్త



మా ఊరి గోపాలకృష్ణ " సినిమా పోస్టర్‌ను విశాఖపట్నం వి.జేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో అతిరథ మహారథుల సమక్షంలో ఘనంగా విడుదల చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ డిప్యూటీ మేయర్ సినీ నిర్మాత నటుడు దాడి సత్యనారాయణ, సినిమా ఆర్టిస్ట్, యాక్టింగ్ స్కూల్ అధినేత రవితేజ, ఎస్ఎఫ్ఎక్స్ స్టూడియో అధినేత డాక్టర్ శ్యాం కుమార్, జూనియర్ నాగార్జున రవి నాగ్ విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దర్శకుడు గోవిందరాజు అడివరపు, నటులు రమేష్ నాయుడు, అప్పల నరసయ్య, కొయిలాడ శ్రీనివాసరావు, కళ ఈవెంట్స్ రాము, శ్రీనివాసరావు అడివరపు, కత్తిరి దుర్గాప్రసాద్, ఆనంద్ చిన్ని నైనవరపు, సుభాష్ ఆరుద్ర, భాస్కర్ సాహూ, పిల్లి కుమార్ రాజా, ప్రణీత్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో సరికొత్త శకం..'ధనిక్ భారత్' విద్యా సంస్థల ఆవిర్భావం

**మధురవాడ కార్ షెడ్ జం, వద్ద నూతనంగా ఏర్పాటుకు సర్వం సిద్ధం**

**సంస్థ వ్యవస్థాపకులు విక్రం నారాయణరావు**




మధురవాడ-(ప్రభాతవార్త)

భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకురావడానికి 'ధనిక్ భారత్' విద్యా సంస్థలు శ్రీకారం చుట్టాయి. మధురవాడ కార్ షెడ్ జంక్షన్ (పీఎం పాలెం) వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఈసంస్థల ప్రారంభోత్సవం సందర్భంగా నగరంలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ ప్రతినిధులు వివరాలను వెల్లడించారు.విలువలతో కూడిన విద్యే అసలైన సంపద లాయిడ్ గ్రూప్ సీఎండీ,సంస్థ వ్యవస్థాపకులు విక్రం నారాయణరావు దూరదృష్టితో,ప్రముఖ సివిల్స్ మెంటర్ బాలలత మల్లవరపు అకాడెమిక్ మార్గదర్శకత్వంలో ఈ సంస్థ రూపుదిద్దుకుంది."ధనిక్ అంటే కేవలం ఆర్థిక సంపద మాత్రమే కాదు.. జ్ఞానం, సాంకేతిక ప్రావీణ్యం, నైతిక విలువల కలయిక" అని వారు పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన అకాడెమిక్ బోర్డ్ సంస్థకు వెన్నుముకగా తెలుగు రాష్ట్రాల్లోని దిగ్గజ విద్యావేత్తలు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా వ్యవహరిస్తున్నారు. శ్రీ విక్రం సురేంద్ర బాబు..30 ఏళ్ల అనుభవం, జోనల్ బ్యాచ్ మోడల్ సృష్టికర్త. పెండేల మస్తాన్ రావు.. వేలాది మందిని ఐఐటీ,ఎన్ఐటీలకు పంపిన గణిత నిపుణులు, కొండముడి రవీంద్ర కుమార్..ఫిజిక్స్ నిపుణులు, పలు అకాడెమిక్ పుస్తక రచయిత, ఏ.గిరి బాబు ఏఐ, డేటా ఆధారిత అకాడెమిక్ అడ్మినిస్ట్రేటర్ అంచా రాంబాబు ఐఐటీ ఢిల్లీ పూర్వ విద్యార్థి, టాప్ ర్యాంకుల సృష్టికర్త కె.సాంబశివ రావు విద్యా పరిపాలన, వ్యూహకర్త, డా.సలీం లైఫ్ స్కిల్స్, విద్యార్థుల వ్యక్తిత్వ వికాస నిపుణులు. ఇంటర్మీడియట్‌తో పాటు ఐఐటి, జేఈఈ,నీట్, యూపీఎస్సీ,పునాది తరగతుల నిర్వహణ.కంఠస్థం చేసే పద్ధతికి స్వస్తి చెప్పి, విశ్లేషణాత్మక, సమస్య పరిష్కార నైపుణ్యాలపై దృష్టి. తక్కువ విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తితో ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత మెంటార్షిప్,మారుతున్న సాంకేతికత ఏ.ఐ., ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా శిక్షణ. 2026-2027 విద్యా సంవత్సరం నుండి తమ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని, తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ విద్యను కొత్త పుంతలు తొక్కించడమే తమ లక్ష్యమని సంస్థ డైరెక్టర్ బాలలత స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అజయ్,ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు.

# పద్మనాభం మండల కాంప్లెక్స్‌లో సామాజిక తనిఖీ ప్రజా వేదిక

పద్మనాభం, జనవరి 27, ప్రభాతవార్త



పద్మనాభం మండల కాంప్లెక్స్ ఆవరణలో మంగళవారం ఎంపిడిఒ నగేష్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమంను నిర్వహించారు. అయితే 2024 ఏప్రిల్ నుండి 2025 సంవత్సరం మార్చి వరకు పలు గ్రామాలలో ఉపాధి హామీ పథకం నిధులతో 17 కోట్ల 24 లక్షల 15 వేల రూపాయలతో చేపట్టిన చెరువులు తవ్వకాలు, భవనాల నిర్మాణాలు, బి టి రోడ్లు, సి సి రోడ్లు, కాలువలు తదితర పనులనుపై ఇటీవల డి ఆర్ పిలు సామాజిక తనిఖీ చేసారు. అయితే దూమా పిడి పూర్ణిమాదేవి అధ్యక్షతన నిర్వహించిన ప్రజా వేదికలో పలు గ్రామ పంచాయతీలలో మస్తర్లు తప్పుడుగా వేయడంతో వి ఆర్ పి ల నుండి 18 వేల 900 రూపాయలు రికవరీకి ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దామోదరరావు,ఎస్ ఆర్ పి రామచంద్రరావు, ఎ పి ఒ లు సత్యగౌరి, వరలక్ష్మీ పాల్గొన్నారు.

# పారదర్శకంగా వైసీపీ గ్రామ కమిటీలు నియామకం



పద్మనాభం,జనవరి 27, ప్రభాతవార్త

మండలంలో అయినాడ గ్రామంలో వైసీపీ గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీలు నియామకం ప్రక్రియను మంగళవారం ఎంపీపీ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు కె లక్ష్మణరావు చేపట్టారు. అయితే ఈ కమిటీలు ఏర్పాటు వారం రోజులలో పూర్తి చేస్తారని వారు అన్నారు. అయితే గ్రామాలకి నేరుగా వెళ్లి ఆగ్రామ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయాలకి అనుగుణంగా పారదర్శకంగా సమన్వయ కర్త చిన్నశ్రీను ఆదేశాలు మేరకు ఈ కమిటీలను పూర్తి చేస్తారని అన్నారు. జెడ్పీటీసీ గిరిబాబు, నాయకులు శివరామకృష్ణ, కోరాడ రమేష్ పాల్గొన్నారు.

# నేటి నుండి జైళ్ల శాఖ జాతీయ సదస్సులు

**సదస్సులో హాజరుకానున్న యూనియన్ మినిస్టర్ బండి సంజయ్, రాష్ట్ర హోంమంత్రి అనిత**

ఆరిలోవ, జనవరి 27, ప్రభాతవార్త



భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ పోలీస్ రీచార్జ్ అండ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జైళ్ల శాఖ జాతీయ స్థాయి తొమ్మిదవ కాన్ఫరెన్సుకు విశాఖ వేదిక గానుంది. నేటి నుండి రెండు రోజుల పాటు 28, 29వ తేదీ లలో రుషికొండ సాయి ప్రియ రిసార్ట్స్ లో ఈ నేషనల్ కాన్ఫరెన్స్ లు జరుగునున్నట్లు జైళ్ళ శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ (ఐజి) డాక్టర్ ఇండ్ల శ్రీనివాసరావు తెలిపారు. ఈ జాతీయ సదస్సుకు ముఖ్య అతిథులుగా బుధవారం యూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ హోమ్ ఎఫైర్స్ ఆఫ్ ఇండియా బండి సంజయ్ కుమార్ అదేవిధంగా 29వ తేదీ గురువారం రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత విచ్చేయునున్నట్లు తెలిపారు. జైళ్ల అడ్మినిస్ట్రేషన్, ఖైదీల సంక్షేమం మొదలగు అంశములపై ఈ నేషనల్ సదస్సులో చర్చిస్తారని, ఈ జాతీయ సదస్సుకు 75 మంది జైళ్ల శాఖ అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు. డిజి, ఐజి, డి ఐ జి స్థాయి అధికారులు హాజరవుతారని, జైలు శాఖలలో తీసుకోవలసిన సంస్కరణలు, వివిధ రాష్ట్రాల జైలు అధిపతులు వారి అనుభవాలు ఈ సదస్సులో తెలుసుకునేందుకు మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# విశాఖలో అట్టహాసంగా ప్రారంభమైన 'నేషనల్ సీనియర్ టెన్నిస్ ఛాంపియన్షిప్'

**350 మంది మేటి క్రీడాకారుల భాగస్వామ్యం - క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్, రూ. 4 కోట్ల నగదు ప్రోత్సాహకాలు: శాప్ ఛైర్మన్ రవి నాయుడు**




విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

నగరంలోని ఆఫీసర్స్ క్లబ్ వేదికగా 19వ ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ అసోసియేషన్, అధ్వర్యం లో ఆల్ ఇండియా నేషనల్ ర్యాంకింగ్ ఛాంపియ న్షిప్ పోటీలు మంగళవారం సాయంత్రం ఘనంగా ప్రారంభ మయ్యాయి. విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్ ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఛైర్మన్ రవి నాయుడు ఈ పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి సుమారు 350 మంది సీనియర్ క్రీడాకారులు పాల్గొంటున్నారు.

### క్రీడలే ప్రాణవాయువు కావాలి: ఎంపీ శ్రీ భరత్

ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ, విశాఖపట్నంలో జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలు జరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. "టెన్నిస్ అనేది శారీరక దృఢత్వంతో పాటు అపారమైన ఏకాగ్రత అవసరమైన క్రీడ. సాధారణంగా ఆటగాళ్లు 4 నుండి 5 గంటల పాటు నిరంతరాయంగా కోర్టులో శ్రమించాల్సి ఉంటుంది. క్రీడాకారులు కేవలం పోటీల కోసమే కాకుండా, జీవితాంతం ఆరోగ్యంగా ఉండటానికి నిత్యం క్రీడల్లో పాలుపంచుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు. రవి నాయుడు గారు శాప్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో క్రీడల కళ మళ్ళీ కనిపిస్తోందని, రాబోయే మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను క్రీడల హబ్‌గా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.

### క్రీడాకారులకు కొండంత అండ: శాప్ ఛైర్మన్ రవి నాయుడు

శాప్ ఛైర్మన్ రవి నాయుడు తన ప్రసంగంలో కూటమి ప్రభుత్వం క్రీడా రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. క్రీడాకారుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ ప్రభుత్వ ఉద్యోగాల్లో 3 శాతం సమాంతర రిజర్వేషన్?ను కచ్చితంగా అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వివిధ క్రీడల్లో రాణిస్తున్న ప్రతిభావంతులైన క్రీడాకారులకు సుమారు 4 కోట్ల రూపాయల మేర నగదు ప్రోత్సాహకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం భీమిలిలో క్రీడల అభివృద్ధి కోసం కేటాయించిన భూములను గత ప్రభుత్వం హెలిప్యాడ్ కోసం దారి మళ్ళించటం దురదృష్టకరమని, ప్రస్తుత ప్రభుత్వం ఆ స్థలాన్ని తిరిగి క్రీడాకారులకే కేటాయిస్తూ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు.

### ఘనంగా నిర్వహణ - ప్రముఖుల హాజరు

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ ఎన్. సాంబశివరావు, ఈ పోటిల డైరెక్టర్ కే. సతీష్, ఆఫీసర్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సంతారం, సీఎమ్మార్ గ్రూప్ అధినేత మావూరి వెంకట రమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డీఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు. 35 నుండి 75 ఏళ్ల వయస్సు గల సీనియర్ క్రీడాకారుల కోసం సింగిల్స్ మరియు డబుల్స్ విభాగాల్లో జనవరి 30 వరకు ఈ పోటీలు కొనసాగనున్నాయి. టోర్నమెంట్ విజేతలకు రూ. 4 లక్షల ప్రైజ్ మనీతో పాటు ర్యాంకింగ్ పాయింట్లు లభించనున్నాయి.

## ఘనంగా ముగిసిన మెగా క్రికెట్ టోర్నమెంట్

### విజేతలకు నగదు బహుమతి..షిల్డు అందజేసిన కొట్టగుల్లి సుబ్బారావు, సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి



పాడేరు,జనవరి27,ప్రభాతవార్త

2026 సంక్రాంతి సందర్భంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, పాడేరు మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతలు నిలిచిన గణేష్ ఎలివేన్స్ జట్టుకు లక్ష రూపాయలు నగదుతో పాటు షిల్డును, అలాగే రెండో బహుమతి గెలుచు కున్న ఏంసిసి క్రికెట్ క్లబ్ 50 వేల రూపాయలను షిల్డును టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, పాడేరు మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి చేతుల అందజేశారు.పాడేరులో మొట్టమొదటిగా వైట్ క్రికెటబాల్‌తో కండక్ట్ చేసి మూడవ ఎంపైర్, డిఆర్ఎస్ సిస్టం ప్రథమంగా ప్రవేశపెట్టారు. ఈ టోర్నమెంట్‌లో 52 టీంలు తలపడగా ప్రతి ఒక్క టీంకి బహుమతులతో ఆదతీయించారు. మెగా క్రికెట్ టోర్నీ విజయవంతం చేసిన క్రీడాకారులకు, యువకు లకు,క్రికెట్ జట్లకు ఏంసిసి క్రికెట్ క్లబ్ చైర్మన్ కొట్టగుల్లి సుబ్బారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల అధికారులకు ప్రశంసా పత్రాలు కలెక్టర్ దినేష్ కుమార్ అందజేత





పాడేరు,జనవరి27, ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా సచివాలయం అధికారులకు, ఉద్యోగులకు, వైద్య ఆరోగ్య ఉద్యోగులకు, పోలీస్‌శాఖ అధికారులకు, కాఫీ ఉద్యోగులకు, వ్యవసాయ శాఖ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్,జేసి ఇంచార్జి తిరుమణి శ్రీ పూజ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో సాధారణ వైద్యపరీక్షలు చేయించుకున్న అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం

పాడేరు,జనవరి27,ప్రభాతవార్త:



అరకు శాసన సభ్యులు రేగం మత్యలింగం సాధారణ ఆరోగ్య పరీక్షలు నిమిత్తం జిల్లా కేంద్రం పాడేరు శ్రీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి సందర్శించారు. ఎమ్మెల్యే రేగం మత్యలింగంకు సాధారణ వైద్య పరీక్షలు ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ వేణుగోపాల్, డా.తమర్బ నరసింగ రావు నిర్వహించారు. శ్రీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి సౌకర్యాలు, ఏఏ వైద్యపరీక్షలు, సర్జరీలు నిర్వహిస్తారు. ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలపై ఎమ్మెల్యే మత్యలింగం వైద్యులను అడిగితెలుసుకున్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి :పాడేరు ఆర్టీసీ డిఎం శ్రీనివాస్




పాడేరు,జనవరి27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో జాతీయ రహదారి భద్రత మహోత్సవాల సందర్భంగా పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఆర్టీసీ ఉద్యోగులతో పాటు డిపో మేనేజర్ శ్రీనివాస్ రక్తదానం చేసి వారి సేవా దృక్పథాన్ని ధాతుత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆర్టీసీ డిఎం శ్రీనివాస్,రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగరాజు మాట్లాడుతూ జిల్లాలోని అనేకమంది గర్భిణీలు బాలింతలు ప్రాణాపాయంలో ఉన్న రోగులకు ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు.రక్తదానం చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడినవారు అవుతామని అందరూ గ్రహించి స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.తమ ఉన్నత అధికారులు సూచనలు మేరకు రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా రెడ్ క్రాస్ సొసైటీ తమకు సహకారం అందిస్తుందని అన్నారు.రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లా వ్యాప్తంగా అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించి అత్యవసర పరిస్థితుల్లో రోగులకు ఉచితంగా రక్తాన్ని అందిస్తున్నామని ప్రజలందరూ అవగాహన కలిగి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని మండల కేంద్రాలలో రక్తదాన శిబిరాలు విరివిగా నిర్వహిస్తున్నామని జిల్లా అధికారులు మండల అధికారులు తమకు సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు.రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆకాంక్షించారు. ఈ రక్త దాన శిబిరానికి 18 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులు బొర్రానాగరాజు, ప్రధాన కార్యదర్శి గోరే శంకర్,కోశాధికారి సూర్యారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రసాద్ నాయుడు, సుబ్రహ్మణ్యం ఆర్టీసీ సిబ్బంది శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

## సీఎం పర్యటనను విజయవంతం చేయాలి : టిడిపి మండల అధ్యక్షుడు కే ఆనందరావు

డుంబ్రిగుడ జనవరి 27, ప్రభాతవార్త



ఈనెల 29వ అరకు చలి ఉత్సవాలకు విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని స్థానిక టిడిపి మండల అధ్యక్షుడు కె ఆనందరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో గల కిడారి కమ్యూనిటీ భవనంలో మండల పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు నియోజకవర్గం ఇన్చార్జి దొన్నుదొర ఆదేశాల మేరకు మండలంలో గల 18 పంచాయతీలు నుండి ఎంపిటిసిలు సర్పంచులు గ్రామపంచాయతీ కమిటీలు మండల మహిళా విభాగ నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని చలి ఉత్సవాల్లో పాల్గొనే కార్యకర్తలు ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్క గ్రామ పంచాయతీకి రాకపోకలకై బస్సులను ఏర్పాటు చేశారని దీనిని దృష్టిలో పెట్టుకొని టిడిపి నాయకులు సమస్యలు తలెత్తకుండా బాధ్యతగా వ్యవహరించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యుడు టి సుబ్బారావు, అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎం స్వామి, టిడిపి అరకు నియోజకవర్గం ప్రతినిధి టీ గిన్ను, పరకు మాజీ సర్పంచ్ వెంకట్రావు, పోతంగి పంచాయతీ సూపర్ ఎంపీటీసీ ఎం సింహాద్రి, పోతంగి పంచాయతీ ఎం. భీమరాజు, బొంజు బాబు రవి తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాల ప్రదానం

అడ్డతీగల జనవరి 27, ప్రభాతవార్త



పోలవరం జిల్లా రంపచోడవరంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి, ఈ సందర్భంగా అడ్డతీగల మండలంలో విశేష సేవలందిం చిన పలువురు అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ స్వరణ్ రాజ్ మరియు ఎస్పీ పంకజ్ కుమార్ మీనా చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు. ఈ అవార్డులు అందుకున్న వారిలో ఎంపీడీఓ ఎ.వి.వి. కుమార్, అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ సావిత్రి, సోమన్నపాలెం పంచాయతీ కార్యదర్శి రాంబాబు, వీరవరం వెల్ఫేర్ అసిస్టెంట్ ఆనంద్, మరియు ఎంపీపీ కార్యాలయం టైపిస్ట్ ఉమామహేశ్వరి ఉన్నారు. ఇదే క్రమంలో, గత ఆరు సంవత్సరాలుగా అడ్డతీగల మండలంలో ఏపీఈపీడీసీఎల్ జూనియర్ లైన్మెన్ గా నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్న బచ్చల లోవరాజు, పాడేరు సర్కిల్ ఆఫీస్ నందు సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ ఈ) చేతుల మీదుగా ఉత్తమ లైన్మెన్ అవార్డును అందుకున్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఈ అధికారులందరినీ స్థానిక ప్రజలు మరియు తోటి ఉద్యోగులు ఘనంగా అభినందించారు.

## వారపు సంతలో ట్రాఫిక్ ఇబ్బందులు

అడ్డతీగల జనవరి 27, ప్రభాతవార్త



వారపు సంతలో వ్యాపారస్తులు తమకు కేటాయిం చిన షెడ్లను వినియోగించకుండా, ప్రధాన రహదారిపైనే వ్యాపారాలు సాగిస్తుండటంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ స్తంభించి గంటల తరబడి అంతరాయం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మార్కెట్ షెడ్లు నిరుపయోగంగా దర్శనమిస్తుండగా, రోడ్డుపై క్రయవిక్రయాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, వ్యాపారస్తులందరూ తమకు కేటాయించిన షెడ్లలోనే వ్యాపారాలు చేసుకునేలా చర్యలు చేపట్టాలని, తద్వారా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## తాగునీటి ఎద్దడి నివారణకై ముందస్తు ప్రణాళికలు ఎంపీడీవో ప్రేమ్ సాగర్



డుంబ్రిగూడ, జనవరి 27, ప్రభాతవార్త

రానున్న తాగునీటి ఎద్దడి నివారణకై ముందస్తుగా ప్రణాళిక చర్యలు చేపడుతున్నట్లు స్థానిక ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రానున్న వేసవి లో ఏర్పడే తగునీటి సమస్య నివారణ దృష్టిలో పెట్టుకొని 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రతి ఒక్క గ్రామంలోని మరమ్మతులకు గురైన బోర్లను మరమ్మతులు చేపట్టి తాగునీటి సమస్య లేకుండా పరిష్కార మార్గానికి చర్యలు చేపట్టనున్నామని ఆయన చెప్పారు. వచ్చేనెల ఒకటి నుండి మార్చి 15 వరకు 45 రోజులు మండలంలోని 18 గ్రామపంచాయతీ లోని నెలకొన్న బోర్ల మరమ్మత్తులు తాగునీటి కల్పనకై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో మండలంలోని 18 గ్రామ పంచాయతీలో తాగునీటి సమస్య బోర్ల మరమ్మత్తులు కొరకు ఆయా గ్రామ పంచాయతీల ప్రజా ప్రతినిధులు ప్రజలు లిఖితపూర్వకంగా మండల పరిషత్ కార్యాలయానికి ఆశ్రయిస్తే ఆయా గ్రామ పంచాయతీల తాగునీటి సమస్యపై తక్షణ చర్యలు చేపడతామన్నారు. ఈ విషయాన్ని 18 గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు ప్రజలు సద్వినియోగం చేసుకొని తాగునీ టి సమస్య పరిష్కారానికి తోడ్పాటు ఇవ్వగలరని ఎంపీడీవో కోరారు.

## అరకులోయలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ముమ్మరం చేసిన జిల్లా కలెక్టర్

అరకులోయ, జనవరి 27, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 29వ తేదీ గురువారం అరకు పర్యటనకు రానున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తోంది. అరకులోయ లో ఘనంగా నిర్వహించనున్న “చలి ఉత్సవ్” కార్యక్రమంలో ముఖ్య మంత్రి పాల్గొననున్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పర్యటన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ అరకులోయలోని ప్రధాన వేదిక, హెలిపాడ్, హోమ్ స్టే ప్రాంతాలను సందర్శించారు. హెలిపాడ్ వద్ద భద్రతా ప్రమాణాలు, బారికేడింగ్ పనులను పరిశీలించి, పైలట్ల నిబంధనల మేరకు పనులు ఉండాలని సూచించారు. సభకు వచ్చే గిరిజన ప్రజలకు, పర్యాటకులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, నీడ, మొబైల్ టాయిలెట్ల సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ “అరకు చలి ఉత్సవం జిల్లా ప్రతిష్టను పెంచే కార్యక్రమన్నారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా ఎక్కడా చిన్న పొరపాటుకు కూడా తావు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, ట్రాఫిక్ మళ్లింపులు, భద్రతా ఏర్పాట్లపై పోలీసు శాఖతో సంప్రదించి చర్యలు తీసుకోవాలి” అని తెలిపారు. ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీపుజ, సహాయ కలెక్టర్ సాహిత్, ఆర్డీవో లోకేశ్వరరావు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అరకు ఉత్సవ్ పోస్టర్‌ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



అరకులోయ,జనవరి 27, ప్రభాతవార్త

అరకులోయలో ఈనెల 29వ తేదీ నుండి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు నాలుగు రోజులు పాటు అత్యంత ఘనంగా జరగనున్న అరకు ఉత్సవ్ కు సంబంధించిన పోస్టర్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఉత్సవ్ జరిగే ప్రాంగణంలో విడుదల చేశారు. పోస్టర్ విడుదల చేసిన వారి లో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తో పాటు జిల్లా ఎస్పి అమిత్ బర్దర్, పాడేరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం వి ఎస్ లోకేశ్వరరావు, పాడేరు డి ఎస్ పి అభిషేక్ తదితరులు ఉన్నారు.

## పాడేరులో ఘనంగా ఎలక్ట్రిషియన్ డే

పాడేరు,జనవరి27,ప్రభాతవార్త:



పాడేరు కేంద్రంలో జిల్లా ఎలక్ట్రిషియన్ డే శ్రీ మోద ఉమా నీలకంఠేశ్వర ఎలక్ట్రికల్ మరియు ప్లంబింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిషియన్ డే బుధవారం ఘనంగా నిర్వహించారు. నేషనల్ ఎలక్ట్రిషన్ దినోత్సవంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో ఎలక్ట్రిషియన్ దినోత్సవం ఆ సంఘం గౌరవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సహాయ కార్మిక శాఖ అధికారి సూర్యనారాయణ, విద్యుత్ శాఖ సహాయ అధికారివి. కృష్ణమూర్తి పాల్గొనీ కజెండా ఆవిష్కరణ చేసి, అనంతరం అతిథులు ఎలక్ట్రిషియన్ల సేవల ప్రాముఖ్యతపై ప్రసంగించారు. విద్యుత్ రంగంలో ఎలక్ట్రిషియన్లు చేస్తున్న సేవలు సమాజానికి అమూల్యమైనవని, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.దామోదర్, సంఘం మండల అధ్యక్షులు పి.బబ్లూ, జిల్లా కోశాధికారి యం.స్వామి నాయుడు,ముఖ్య సలహాదారులు కొమ్ము సురేష్ బాబు, సంఘం ఉపాధ్యక్షులు వరప్రసాద్, సభ్యులు బంగరు ప్రకాష్, పట్నాయక్ శేఖర్, శివశంకర్, శ్రీనివాస్, గిరిపత్రుడు, సత్యరావు, మరియు హుకుంపేట మండల అధ్యక్షులు పి.వెంకట రమణమూర్తి, అరమ పాలకొండ, పెద్ద సంఖ్యలో ఎలక్ట్రిషియన్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అమ్మవారి భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు



పాడేరు,జనవరి27,ప్రభాతవార్త:

పాడేరు గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగు బంగారం పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఈరోజు పాడేరు సి ఆర్ పి ఎఫ్ పోలీస్ శాఖ సిబ్బంది సహయసహకారాలతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ దన్నేటి ప రాశి రాము కిల్లు చంద్రమోహన్ కుమార్ కొణతాల సతీష్ కూర రాము కారం దేవుడు లకే రత్నాబాయ్ పలాసి రమణమ్మ మోద స్వరూప జంపారంగి సత్తిబాబు ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్యప్రకాష్ ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చికిలింతలో సింగరాజులు బాబులు పండుగ


రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాతవార్త



చికిలింత గ్రామంలో మంగళవారం నుండి సింగరాజులుబాబులు పండుగలు ప్రారంభమయ్యాయి. కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం రమణయ్య పేట గ్రామంలో ముందుగా అడవిరాజులు ఆలయం వద్ద ఉత్సవాలు ప్రారంభమవుతాయి. మరుసటి రోజునుండి గిరిజన ప్రాంతంలో అడవిరాజులు బాబులు పండుగలను చేస్తారు. చికిలింత గ్రామంలో గొరవలు (గిరిజనుల పెద్ద ) ఇద్దరు చిన్నారులను దైవంగా బావించి బుట్టలు ఎత్తుకొని డప్పులుతో గ్రామంలో ఊరేగింపు చేస్తారు. ప్రతీ ఇంటి వద్ద పసుపు, కుంకుమ, పళ్ళు, ఫలహారాలను వారు తెచ్చిన బుట్టల్లో వేసి పూజలను చేస్తారు. సాయంత్రం వరకూ ఇలా చేస్తారు. ఆలయం వద్ద మొక్కులను చెల్లించుకొని ప్రతీ రైతు వారి పొలాల్లో అడవి రాజులు పండుగలను చేసుకొంటారు. గిరిజన ఆచార పండుగల్లో అడవిరాజులు పండుగ ప్రధానంగా చెప్పవచ్చు. పండుగ లో పురుషులు మాత్రమే పాల్గొంటారు. కార్యక్రమంలో కాకర శంకురుమయ్య,(గొరవలు), సర్పంచ్ కొన్ల సూరిబాబు, జనుమూరి సత్తిబాబు, బచ్చల సోమరాజు, కాకర జోగిరాజు, కోసూరి శ్రీరాములు, పాకల వెంకటరమణ, జనుమూరి సిద్దు, అవూరి అబ్బాయిరెడ్డి, జనుమూరి రాజబాబు, బచ్చల నాగరాజు, చిన్నారులు జర్తా వాసిరెడ్డి, కాకర జోగేంద్ర, యర్రా కల్యాణ్, కోసూరి భార్గవ్ రెడ్డి పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శిపై అర్ధరాత్రి దాడి ..దాడిని ఖండించిన వైస్సార్సీపీ నేతలు

### ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే పరామర్శ



రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాతవార్త

26 తేదీన పోలవరం జిల్లా కేంద్రమైన రంపచోడవరంలో జరిగిన 77 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని రాజవొమ్మంగి మండలం దూసారపాము జంక్షన్ నుండి లబ్బర్తి గ్రామంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మీని కారులో ఇంటికి తీసుకొని వెళ్తుండగా మార్గమధ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు కారు ఆపి కారు నడుపుతున్న జిల్లా వైస్సార్సీపీ కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజును తీవ్రంగా కొట్టి గాయపర్చి వెళ్లిపోయారు. రాజవొమ్మంగి పోలీసులకు వెంకటేష్ రాజు పిర్యాదు చేసారని మండల వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. సమాచారం తెలిసిన వెంటనే తనతో బాటు రాష్ట్ర వైస్సార్సీపీ యువజన జాయింట్ సెక్రటరీ కొంగర మురళీ కృష్ణ ప్రమాదప్రాంతానికి చేరుకొని ఎంపిపి వెంకటలక్ష్మి, వెంకటేష్ రాజులను పోలీసులు సహకారంతో రాజవొమ్మంగి ఆసుపత్రికి తీసుకొని వెళ్ళామని రామకృష్ణ తెలిపారు. పి.హెచ్.సి నుండి మా వైస్సార్సీపీ నాయకులు కె.దుర్గాప్రసాద్, కె.వీరబాబు, ఎన్.కుశరాజు, పాత్రికేయులు సహకారంతో అడ్డతీగల ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. దాడిని ఖండి స్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. కన్ను, చేయికి గాయాలుతో గోకవరం ప్రవేటు ఆసుపత్రిలో వైద్య సేవలను పొందుతున్న వెంకటేష్ రాజు ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పరామర్శించి జరిగిన సంఘటనను తెలుసుకొన్నారు. కె. దుర్గా ప్రసాద్, అడపా కామేశ్వరరావు, చింతలపూడి వెంకటరమణ, కొనకం వరలక్ష్మి, నేతలు చీడిపల్లి అప్పారావు, నోరి దత్తాత్రేయ, సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్, పరామర్శించారు. 26 తేదీ రాత్రి రాజవొమ్మంగి పి.హెచ్.సిలో ఉన్న వెంకటేష్ రాజు, ఎంపిపిను మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు పరామర్శించారు. రాజవొమ్మంగి పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## రూ. 1.30 లక్షలు విలువైన మైక్ సెట్ డ్రమ్ము పాఠశాలకు బహుకరణ



రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాతవార్త

రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాలకు నూతనంగా 13 మంది మహిళా ఉపాధ్యాయులు మెగా డిఎస్సీ లో ఎంపికై విధుల్లో చేసి బోధన చేస్తున్నారు. ఈ పాఠశాలకు అత్యవసరమైన మైక్ సెట్, పెరేడ్‌కు డ్రమ్మును రూ. 1లక్ష 30 వేలుతో కొనుగోలు చేసి వాటిని మంగళవారం ప్రిన్సిపాల్ సత్యవేణికి అందజేశారు. ఈ పాఠశాలలో మంది విద్యార్థినులు విద్యాభ్యాసం చేస్తున్నారు. వివిధ కార్యక్రమాలు నిర్వహణకు ఈ రెండు వస్తువులు అవసరం. నూతన ఉపాధ్యాయులు ఔదార్యాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థినులు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. ఫణి శ్రీ, జె. సుగంధ, బి. రాజేశ్వరి ఎన్. ఉమ, పి.అంజలి, ఎస్. సోనియా, ఏ. సుజాత, కె. శిరీష ఎం. విజయ, కె విజయలక్ష్మి ఏ గీత, పి నిర్మలజ్యోతి, యం. దేవి ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించాలి.. ఏ. ఓ చక్రధర్

రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాత వార్త



ప్రకృతి వ్యవసాయం పై రైతులు దృష్టిని సారించాలని మండల వ్యవసాయాధికారి చక్రధర్ రైతులకు సూచించారు. మంగళవారం రాజవొమ్మంగి పంచాయితీ వయ్యాడలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఏ.ఓ చక్రధర్ మాట్లాడుతూ పురుగు మం దుల వడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేసుకో వాలని తెలిపారు, అధిక మోతాదులో యూరియా వాడడం వల్లన పంటల కి పురుగులు, తెగుళ్ళు ఎక్కువుగా వ్యాప్తి చెందుతాయన్నారు, భూసారం తగ్గుతుందన్నారు. ఎరువులు ఎక్కువుగా వాడడం వల్ల విషపూరిత ఉత్పత్తులు వస్తునాయన్నారు. వాటిని వాడటం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. పంట నమోదు వారికి మాత్రమే యూరియా సరఫరా చెయ్యడం జరుగుతుందన్నారు. తెలుయచేసారు. ఏ.ఇ. ఓ భవానీ, సచివాలయ సహాయకులు భరద్వాజ్, సాయి, రైతులు పాల్గొన్నారు.

## అరకు పండుగకు వేళాయే

### జనవరి 29 నుంచి 'అరకు ఫెస్ట్, రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహణ : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

అరకులోయ, అరకు రూరల్ , జనవరి 27, ప్రభాతవార్త




ప్రకృతి ఒడిలో సేదతీరాలనుకునే పర్యాటకులకు శుభవార్త, అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయలో ఈ నెల (జనవరి) 29వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ‘అరకు ఫెస్ట్ – 2026’ అట్టహాసంగా జరగనుంది. గతేడాది ‘చలి అరకు ఫెస్టివల్’ విజయవంతం కావడంతో, గిరిజన సంస్కృతిని, అరకు అందాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ ఉత్సవాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. మంగళవారం అరుకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ జనవరి 29 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరకులోయలోని డిగ్రీ కాలేజీ గ్రౌండ్స్‌లో ఈ వేడుకలను అధికారికంగా ప్రారంభిస్తారన్నారు. పర్యటనలో భాగంగా సిఎం చొంపి గ్రామాన్ని సందర్శించి, అక్కడ అమలు చేస్తున్న హోమ్?స్టే పాలసీని పరిశీలించనున్నారని తెలిపారు. గిరిజన ఇళ్లలో పర్యాటకుల బస, వారి ఆతిథ్యంపై ముఖ్యమంత్రి స్వయంగా గిరిజనులతో చర్చించనున్నారన్నారు. పర్యాటకులకు థ్రిల్లింగ్ అనుభూతిని అందించేందుకు ఈసారి భారీగా ఏర్పాట్లు చేశారని, మాడగడ ప్రాంతంలో పారా గ్లైడింగ్, పారా మోటరింగ్?తో పాటు, పర్యాటకుల కోసం ప్రత్యేకంగా హెలికాప్టర్ (చాపర్) రైడ్, హాట్ ఎయిర్ బెలూన్లను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు . వైజాగ్ టీమ్ ఆధ్వర్యంలో తొలిసారిగా స్కూబా డైవింగ్ వంటి సాహస క్రీడలను ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. అలాగే గాలి కొండ, సుంకరమెట్ట ప్రాంతాల్లో ట్రెక్కింగ్ ఉంటుందని, జనవరి 31న 5ఖ రన్ (అరకు మారథాన్) నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ?దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల గిరిజన తెగలు తమ సంప్రదాయ నృత్యాలు, కళలతో భారీ కార్నివాల్? నిర్వహించనున్నా రన్నారు. ఈశాన్య రాష్ట్రాలు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, తెలంగాణ వంటి రాష్ట్రాల నుంచి వచ్చే కళాకారులు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ లభించే గిరిజన హస్తకళా వస్తువులను పర్యాటకులు రాయితీ ధరలకే కొనుగోలు చేయవచ్చునని, అలాగే పద్మాపురం గార్డెన్స్‌లో అద్భుతమైన ఫ్లవర్ షో, సరికొత్త ‘అరకు బొకే’ ఆవిష్కరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయన్నారు. తిరుపతి ఇండియన్ క్యులినరీ ఇన్స్టిట్యూట్ సహకారంతో విశిష్ట గిరిజన వంటకాలను పర్యాటకులకు వడ్డించనున్నారని, ప్రతిరోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖ గాయని సునీత లైవ్ కాన్సర్ట్ ఉంటుందని తెలిపారు. ముగింపు వేడుకల్లో భాగంగా ఫిబ్రవరి 1న ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. థమన్‌తో లైవ్ షోతో పాటు, ఆకాశంలో అద్భుతమైన డ్రోన్ షో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. ఈ వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ‘శ్రేయాస్ మీడియా’ ఈవెంట్ మేనేజర్‌గా వ్యవహరిస్తున్నట్లు అధికారులు జిల్లా కలెక్టర్ తెలిపారు. పర్యాటకులు మారథాన్, సైక్లింగ్ పోటీలకు ఆన్?లైన్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ పత్రికా సమావేశంలో ఎస్పీ అమిత్ బర్దర్, డిఎస్పి అభిషేక్ ఉన్నారు.

## ఐటీడీఏ టూరిజం కార్మికులు 28న జరిగే సమ్మె తాత్కాలికంగా వాయిదా

అరకు రూరల్, జనవరి 27, ప్రభాతవార్త



అరకులోయ గిరిజన మ్యూజియం, పద్మావతి గార్డెన్, కొత్తవలస హెచ్ఎన్‌టిసి ఫారం కార్మికులు న్యాయమైన డిమాండ్ల పరిష్కారంకై గత కొంతకాలంగా పోరాడుతున్నారు. ఈనెల 8న సమస్యలు పరిష్కారం కై ఐటీడీఏ ఉన్నతాధికారులకి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి దాడి రాజు యూనియన్, అధ్యక్షులు వి ఉమా మహేశ్వర రావు తెలిపారు. ఐటిడిఏ ఏపీవో వెంకటేశ్వరరావు మంగళవారం యూనియన్ నాయకులతో సంప్రదించి డిమాండ్లు పరిష్కారానికి సానుకూలంగా స్పందించడం జరిగింది. అరకు ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఉండడంతో ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని యూనియన్ నాయకులు ఏపీఓ హామీతో 28 నుండి జరిగే సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## సీఎం రాకతో చొంపి రహదారికి మోక్షం




అరకు రూరల్, జనవరి 27, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 29వ తేదీ నాడు అరకులోయకు విచ్చేసి చొంపి గ్రామాన్ని సందర్శించనుండడంతో ఆ గ్రామ రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. ఎన్నో ఏళ్లగా చొంపి రహదారి అద్వానంగా మారి వాహన చోధకులు పాదచారులను ఇబ్బందికి గురి చేస్తూ ఉండేది. అయితే స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొంపి గ్రామాన్ని సందర్శించడంతో అధికారులు ఆగమేఘాల మీద అద్వాన రహదారిని అభివృద్ధి పరుస్తున్నారు. రహదారికి మధ్యలో అక్కడక్కడ పెద్దపెద్ద గోతులుగా మారి నరకయాతనగా మారిన చొంపి రహదారికి మోక్షం లభించడంతో చొంపి గ్రామస్తులతో పాటు ఆ రహదారి మీదగా ప్రయాణించే ప్రయాణికులు పాదాచారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇతర ప్రముఖులు వస్తేనే తప్పా అభివృద్ధి జరగడం లేదని గిరిజన ప్రాంతంలో ఎన్నో గ్రామాలకు రహదారి సౌకర్యం అంతంత మాత్రంగా ఉంటుందని. వాటిపై కూడా పాలకులు ఉన్నతాధికారులు దృష్టి కేంద్రీకరించి అభివృద్ధి దిశగా చర్యలు చేపట్టాలని అరకులోయ మండల వాసులు కోరుతున్నారు.

## చింతూరు ఘాట్ రోడ్‌లో బోల్తా కొట్టిన రెండు లారీలు

### స్వల్ప గాయాలతో బయటపడ్డ డ్రైవర్లు .. సహాయం చేయబోయి తీవ్ర ప్రమాదానికి గురైన మరో లారీ

చింతూరు జనవరి 27 ప్రభాతవార్త



చింతూరు మారేడుమిల్లి ఘాట్ రోడ్ లో రెండు లారీలు బోల్తా కొట్టి ఒకే చోట ప్రమాదం జరిగిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. చైనా వాల్ అని పిలవబడే ప్రాంతంలో నిత్యం ప్రమాదాలు జరగటం షరా మామూలే. రాజమండ్రి వైపు నుంచి చింతూరు వైపు వస్తున్న ఐసర్ వ్యాన్ చైనావాల్ మలుపు వద్ద ప్రమాదానికి గురై పడిపోయింది. అదే సమయంలో ఆ ఐసర్ వ్యాన్ వెనుక వస్తున్న లారీ పూల మొక్కలతో చింతూరు వైపు వస్తుంది. ప్రమాదం జరిగిన విషయాన్ని గమనించిన ఆ లారీ డ్రైవర్ లారీని, ఆపుచేసి ప్రమాదానికి గురైన వ్యాను డ్రైవర్ కు మంచినీళ్లు అందించి సహాయం చేయటం కోసం లారీని నిలిపివేశాడు. లారీని నిలిపివేసి, ఐసర్ వ్యాను పడిపోయిన ప్రాంతానికి ఆయన చేరుకొని ఆ డ్రైవర్ కు సహాయం చేస్తుండగా తాను ఆపిన లారీ లోయ వైపు దూసుకుని వెళ్లి దాదాపు 50 అడుగుల లోతుల లోయలో పడింది. లారీ లోని మొక్కలు మొత్తం తునా తు నకలు తోలుకలవడంతో పాటు లారీ కూడా తీవ్రంగా దెబ్బతింది. ఒక్కరి మేలు చేయడానికి ప్రయత్నించిన వ్యక్తి యొక్క లారీ తీవ్ర ప్రమాదానికి గురి కావడం చాలా బాధాకరం. చింతూరు సిఐ గోపాలకృష్ణ ప్రమాదం జరిగిన సంఘటన ప్రాంతాన్ని పరిశీలించి, ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు చేపట్టనున్నారు.

## ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం ఉద్యమం జయప్రదం చేయండి

### ఫిబ్రవరి 5న మండల కేంద్రాల్లో ధర్నాలు



పాడేరు,జనవరి27,ప్రభాతవార్త:

మోడీ ప్రభుత్వం ప్రజలు ఆలోచించేలోపే వేగంగా నిరంకుశ చట్టాలను అమల్లోకి తెస్తోందని, ఇందులో భాగంగానే విబిజీ రాంజీ, విద్యుత్ చట్టాల సవరణ, లేబర్‌కోడ్లు, సీడ్‌బిల్లు, మినీ అణువిద్యుత్‌ప్లాంటు బిల్లులను ఒకేసారి తీసుకోస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనరసవిమర్శించారు. మంగళవారం ఉదయం పాడేరు మండలం, ఇరాడపల్లి పంచాయితీ, డి. సోలాములు గ్రామాల్లో ప్రచారం క్యాంపిన్ నిర్వహించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస మాట్లాడారు. ఉపాధిహామీ చట్టాన్ని గతంలో ఉన్నదాన్నే అమలు చేయాలని కోరుతూ ఈ నెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. జనవరి 30 మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు పోరాడతామని ప్రతిజ్ఞ చేస్తామని, రెండోతేదీ వరకూ సంతకాల సేకరణ చేసి గ్రామ సచివాలయాల్లో మహజర్లు సమర్పిస్తామని, ఐదోతేదీ వరకూ విస ?తత ప్రచారం చేసి 5న అన్ని మండల కార్యాలాయాల ముందు ధర్నాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. విబిజీరాంజీతో ప్రజలకు తీవ్ర హాని జరుగుతుందని, కేంద్రం తనకు నచ్చిన రాష్ట్రాలకు నిధులిచ్చుకునే విధంగా చట్టంలో మార్పులు చేర్పులు చేసిందని, పనిదినాల్లోనూ కోత పెట్టిందని అన్నారు. చట్టం అమల్లోకి వస్తే రాష్ట్రాలు అప్పుల పాలవుతాయని అన్నారు. కొత్త పథకం వల్ల దేశంలో సామాజికన్యాయ పూర్తిగా దెబ్బతిని,ఆదివాసీలు, దళితులు, పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఇటీవల చేసిన కొన్ని సవరణలతో కూలీలకు పని కల్పించడం కష్టమై, పథకం నిర్వీర్యమవుతుందని అన్నారు. కూలీల అవసరాలకు వీలుగా కాకుండా కేంద్రానికి తోచిన సమయంలో పని ఇచ్చే విధంగా సవరణ పెట్టారని, దీనివల్ల పని కల్పించడం కష్టమవుతుందని అన్నారు. విద్యుత్ చట్టానికి సవరణలు చేయడం ద్వారా పేదలకు అందే క్రాస్?సబ్సిడీ రద్దవుతుందని పేర్కొన్నారు. రెగ్యులేటరీ కమిషన్ హక్కులను కూడా కేంద్రం లాగేసుకుంటుందని, పేదలపై మోయలేని భారం పడుతుందని తెలిపారు. వీటితోపాటు ఆస్పత్రులు, విద్యా సంస్థలకు ఇచ్చే సబ్సిడీని ఎత్తేస్తారని ఆయన పేర్కొన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి లేబర్‌కోడ్లు అమల్లోకి వస్తాయని చెబుతున్నారని, దీనివల్ల కార్మికులు కనీస హక్కులతోపాటు సమ్మె హక్కునూ కోల్పోతారని, ఎనిమిది గంటల పనివిధానం రద్దవుతుందని అప్పల నరస అన్నారు. యూనియన్ల కోసం కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులన్నీ నిర్వీర్యం అవుతాయని తెలిపారు.

### సీఎం ప్రకటించిన లక్ష రూపాయలు పీఎం జన్మను లబ్ధిదారులకు వెంటనే చెల్లించాలి

పిఎం జన్మన్ లో బకాయి పడ్డ కోట్లాది రూపాయలు లబ్ధిదారులకు చెల్లించలేదని అయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పెంచిన లక్ష రూపాయలు రాష్ట్రంలో ఏ ఒక్క పివిటిజి లబ్ధిదారులకు అందలేదన్నారు. ఇప్పటికి ఉన్న ఇల్లులు పీకేసుకొని కొత్త ఇల్లు నిర్మాణం కోసం తీవ్ర అవస్థలు పడుతున్న ఆదివాసులను చూసి ప్రభుత్వం మానత దృక్పథంతో కూడా ఆలోచనంచలేదు. మొండి గోడలతో పిఎం జన్మన్ ఇల్లు దర్శనమిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ నాయకులు, పాడేరు మండలం పార్టీ కార్యదర్శి ఎస్ చిట్టిబాబు మరియు నాయకులు జగన్ సరస్వతి గ్రామ పెద్దలు ప్రజలందరూ పాల్గొన్నారు

## పార్టీలో నిబద్ధతతో పనిచేసేవారే కమిటీల్లో తీసుకోవాలి..

పాడేరు,జనవరి27,ప్రభాతవార్త:



మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పాడేరు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాడేరు మండల కమిటీల విస్తృత స్థాయి సమావేశం ఎమ్మెల్యే అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకులు అందరు శరవేగంగా గ్రామస్థాయిలో కమిటీలు త్వరితగతి పూర్తి చెయ్యాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలే కీలకం ఆ కార్యకర్తలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉండేందుకు ఐడీ కార్డులు ఇచ్చి ఇన్సూరెన్స్ పాలసీ కూడ ఇచ్చే కార్యక్రమం చేపట్టారన్నారు. కార్యకర్తలకు గుర్తించినందుకు జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. పాడేరు అరకు నియోజకవర్గాల పరిశీలకులు ఏడువాక సత్యారావు కార్యకర్తలకు దిశ నిర్దేశించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి కూతంగి సూరిబాబు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తెడబరికి సురేష్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, సర్పంచుల పోరం అధ్యక్షులు వనుగు బసవన్న దొర, రాష్ట్ర మరియు జిల్లా వివిధ అనుబంధ విభాగాల నాయకులు వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,.

## ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులకు ఎంపిపి లక్ష్మీ భూమి పూజ

వి.ఆర్.పురం,జనవరి 27,ప్రభాతవార్త



మండలంలోని రేఖపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ఉమ్మడివరం, చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల కన్నాయిగూడెం గ్రామాల్లో నిర్మించతలపెట్టిన జల్ జీవన్ మిషన్ రక్షిత తాగునీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులకు మంగళవారం ఎంపిపి కారం.లక్ష్మి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి టెంకాయలు కొట్టి భూమి పూజ చేశారు. ఈ పథకం క్రింద పై రెండు గ్రామాలతోపాటుగా, జల్లివారిగూడెం, తమ్మయ్యపేట, గుర్రంపేట గ్రామాల్లోను రక్షిత తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకులు మంజూరయ్యెట్లు సంభందిత ఆర్. డబ్ల్యు.ఎస్ శాఖ అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో చిన్నమట్టపల్లి సర్పంచ్ పిట్ట.రామారావు, ఎంపిటిసి పునెం.ప్రదీప్ కుమార్, రేఖపల్లి సర్పంచ్ పునెం.సరోజిని, ఎంపిటిసి బంధం.విజయలక్ష్మి, సిపిఎం నాయకులు సున్నం.రాజులు, సిపిఎం మండల కార్యదర్శి పులి.సంతోష్ కుమార్, ఆ పార్టీ మండల నాయకులు పొడియం.శ్రీరామ్మూర్తి, వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కారు బోల్తా 5 గురుకి గాయాలు

హుకుంపేట, జనవరి 28,ప్రభాతవార్త



అరుకు నుండి పాడేరు వైపు వస్తు న్న కారు అదుపుతప్పి బోల్తా పడింది.మంగళ వారం ఉదయం జరిగిన సంఘటన వివరాలు ఈవిధంగా ఉన్నాయి.విజయవాడ, విశాఖపట్నం,అరుకు, నుండి పాడేరు వస్తున్న మారుతి బలినో కారు రాళ్లగెడ్డ వద్ద అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ సంఘటనలో తెలంగాణకు చెందిన రోహిత్, రేవంత్ ,సుసంత్ ,ముఖేష్ ,అభిషేక్ , స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కారు బోల్తా పడిన వెంటనే గ్రామస్తులు హుటాహుటిన హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని గాయాలు తగిలిన వారిని పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న హుకుంపేట పోలీస్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకునికేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నారు.

## 31 న జరిగే గౌరీ పరమేశ్వరుల ఉత్సవాన్ని జయప్రదం చేయాలి

అనకాపల్లి జనవరి 27 (ప్రభాత వార్త)



అనకాపల్లి లో ఈ నెల 31న జరిగే గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవాన్ని జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు పిలుపునిచ్చారు. చిన్న నాలుగు రోజుల జంక్షన్ లోని ప్రైవేట్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగే ఈ ఉత్సవం లో దాదాపు 35 స్టేజ్ ప్రోగ్రాములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. ఈ సందర్భంగా గడచిన 26వ తేదీన ఇప్పటికే పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించడం జరిగిందన్నారు.. 600 మంది యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని సద్వినియోగం చేసుకోవడం జరిగిందన్నారు. బుధవారం పెద్ద ఎత్తున అమ్మవారికి సారే ఊరేగింపు కనీ విని ఎరుగని రీతిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. .29న గురువారం పెద్ద ఎత్తున కిమ్స్ ఐకాన్ వారిచే మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు.. మనోహర్ నాయుడు విగ్రహం వద్ద శుక్రవారం తీర్థం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.అలాగే 31న గౌరీ పరమేశ్వరుల ఉత్సవం సందర్భంగా శనివారం పరమేశ్వరి పార్క్ జంక్షన్లో ఉత్తరాంధ్ర స్థాయి ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే రోజు రాత్రి పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు జాతర నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. మెయిన్ రోడ్ లోని రింగ్ రోడ్ జంక్షన్లో భారీ ఎత్తున బాణాసంచా కాల్చడం జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు జానపద నృత్యాలు నేల వేషాలతో అమ్మవారిని తాశామేళాలతో ఊరేగించడం జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాలను తిలకించి జయప్రదం చేయాలని అప్పారావు నాయుడు కోరారు. అనంతరం ఉత్సవ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. కొణతాల మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి లుపిని రమణ, దాడి కృష్ణ, పీవీ సత్యనారాయణ, సూరిశెట్టి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి : ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ



అనకాపల్లి జనవరి 27 (ప్రభాత వార్త):

ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతల రామకృష్ణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రవాణా శాఖ, అనకాపల్లి డిపో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో జనవరి 1 తేదీ నుంచి జనవరి 31 2026 వరకు జరుగు శిక్షణతో భద్రత - సాంకేతిక ద్వారా పరివర్తనం అనే నినాదంతో జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక రింగ్ రోడ్ జంక్షన్ నందు రోడ్డు భద్రత మారథాన్ కార్యక్రమంలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు రోడ్డు భద్రత విషయంలో మన కుటుంబ బాధ్యత మన మీద ఉందని కుటుంబంలో ఏ ఒక్కరిని కోల్పోయిన తిరిగి తీసుకురాలేమని, 18 సంవత్సరాలు నిండకుండా , లైసెన్స్ లేకుండా, ఆల్కహాల్ తీసుకొని వాహనం నడపరాదని, హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, బాధ్యతగల పౌరునిగా వ్యవహరించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రోడ్డు భద్రత మారథాన్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవరా కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర , ఆర్డీవో, రవాణా శాఖ అధికారులు, పోలీస్ శాఖ, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ అధికారులు, ఇతర అధికారులు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మె విజయవంతం

అనకాపల్లి జనవరి 27: (ప్రభాతవార్త)



యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ పిలుపు మేరకు మంగళ వారం ఒక్కరోజు సమ్మె విజయవంతమైంది. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న వారానికి ఐదు రోజులు పని దినాల డిమాండ్‌పై అనకాపల్లిలో సమ్మె జరిగింది. ఈ సమ్మెలో అనకాపల్లి లో ఉన్న అన్ని బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కాండ్రేగుల హరికృష్ణ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్ఐసి ఆఫ్ ఇండియా, షేర్ మార్కెట్లకు, ఖాదీ బోర్డు కు, జి ఐసి, ఇతర ఇన్సూరెన్స్ కంపెనీలకు వారాలకి ఐదు రోజులు పని దినాలు కల్పిస్తున్న ప్రభుత్వం మరి బ్యాంకు ఉద్యోగులకు ఎందుకు వారానికి ఐదు రోజులు పది దినాలు కల్పించలేకపోతున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జాతీయ బ్యాంకులలో సుమారు రెండు లక్షల పైగా ఖాళీలు ఉన్నాయి. వాటిని భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. సిబ్బంది పై ఉన్న పని ఒత్తిడి ని తగ్గించాలని, అన్ని కేటగిరీలో సిబ్బంది నియామకాలు పెరగాలని, ఉద్యోగుల భద్రత, పదోన్నతులు కల్పించాలని, 12వ వేతన ఒప్పందంలో సంతకాలు పెట్టి కూడా ఆచరణలో ప్రభుత్వం అమలు చేయకపోవడాన్ని నిరసిస్తున్నామని, బ్యాంకులలో సిబ్బంది నియామకాలు లేక ఉద్యోగులు తీవ్రంగా పని ఒత్తిడికి గురవుతున్నారని వెంటనే వారానికి ఐదు రోజులు పని దినాలు కల్పించవలసిందిగా హరికృష్ణ తెలిపారు. ఈ సమ్మెలో దేశం మొత్తం సుమారు ఎనిమిది లక్షలు మంది సిబ్బంది ఈ సమ్మెలో పాల్గొన్నారు. 9 యూనియన్లు పాల్గొన్నారని హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో శరగడం శ్రీనివాస్, ఆడారి అప్పారావు, టి శ్రీనివాసరావు, ఆడారి రాము, గౌరీ శంకర్, యూనియన్ బ్యాంక్ క్యాషియర్ జగదీష్, ఎన్ గోపి ,ధనవంత్రి, మాలతి, లక్ష్మి, రామలక్ష్మి, శ్రీదేవి, రమణమూర్తి, తామరం నవీను, జగన్నాథం, రామకృష్ణ, అచ్చురాజు, మంగ, ఆడారి వెంకట్ రాజా, మంగ, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ డే...



ఎలమంచిలి జనవరి 27, ప్రభాతవార్త

పట్టణంలోని తులసి నగర్‌లో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల యాన్యువల్ డే, వీడ్కోలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కేసుశీల అధ్యక్షత వహించారు. సందర్భంగా కే సుశీల మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, సమాజంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన మలుపు అని రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ప్రతి ఒక్కరు ప్రణాళికబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో 10వ తరగతి ఉపాధ్యాయులు, కుసుమ కుమారి, పద్మావతి కనకేశ్వరి, విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇ.వి.ఎం. గొడౌను తనిఖీ

అనకాపల్లి, జనవరి 27,ప్రభాత వార్త



ఇ.వి.ఎం. గొడౌను నెలవారీ తనిఖీలలో భాగంగా జిల్లా రెవిన్యూ డివిజినల్ అధికారి వై. సత్య నారాయణరావు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఎస్.పి. కార్యాలయ ప్రాంగణంలో గల ఇ.వి.ఎం. గొడౌను మంగళవారం తనిఖీ చేసారు. గొడౌను సీళ్లను, సిసి కెమెరాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసారు. నిరంతరం అప్రమత్తంగా ఉండవలసినదిగా సిబ్బందికి సూచించారు. ఎలక్షన్ సెక్టను డి.టి. షేక్ ముజీర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి కె. హరినాధ్ బాబు, బి.జె.పి. పార్టీ ప్రతినిధి వి. రమేష్, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి జె. రమేష్, జనసేన పార్టీ ప్రతినిధి డి. వేణుగోపాల కిరణ్, భారతజాతీయకాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జి.గున్నబాబు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలి

### జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు



అనకాపల్లి, జనవరి 27 (ప్రభాత వార్త)

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను వెంటనే నియమించి, వివరాలు అందజేయాలని జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు తెలిపారు. నెలవారీ సమావేశాలలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతోమంగళవారం ఆయన చాంబరులో ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలో 1529 పోలింగు బూతులు ఉన్నాయని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలన్నీ ప్రతి పోలింగు బూత్ నకు బూత్ లెవల్ ఏజెంటును నియమించి, ఏజెంటు వివరాలను అందించాలని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో మ్యాపింగు జరుగుతున్నదని, తదుపరి ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివ్యూ (ఎస్.ఐ.ఆర్.) జరుగనున్నందున ఆ సమయానికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు విషయంలో బూత్ లెవల్ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని, శుద్ధమైన ఓటర్లజాబితా తయారీలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెక్టను డి.టి. షేక్ ముజీర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి కె. హరినాధ్ బాబు, బి.జె.పి. పార్టీ ప్రతినిధి వి. రమేష్, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి జె.రమేష్, జనసేన పార్టీ ప్రతినిధి డి.వేణుగోపాల కిరణ్, భారతజాతీయకాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జి.గున్నబాబు పాల్గొన్నారు.

## గొబ్బూరులో పశు వైద్య శిబిరం

కసింకోట, జనవరి 27, ప్రభాతవార్త;

కసింకోట మండ`లంలోని గొబ్బూరు గ్రామంలో మంగళ వారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని నర్సిం గబిల్లి పశువైద్యాధికారి డా. ఆల్ఫోన్సా జార్జ్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. డా. ఆల్ఫోన్సా జార్జ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుపోష కుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక పథకాలలో భాగంగా ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శిబిరంలో పెద్ద జంతువులు, దూడలు, గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు (డీ--వార్మింగ్) అందించి ఉత్పాదకత, రోగనిరోధక శక్తి పెంపు, మరణాల తగ్గింపునకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అదేవిధంగా అనారోగ్యంతో ఉన్న జంతువులకు చికిత్స, గర్భ కోస వ్యాధులు చికిత్స చేశారు. ఈ కార్యక్రమానికి పాల సంఘం ప్రెసిడెంట్ పప్పల అప్పారావు కూటమి నాయకులు మళ్ళ బాబు పచ్చికోర శ్రీను బొద్దపు గోపి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నేటి నుండి కేశవ స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాలు



చోడవరం, జనవరి 27, ప్రభాతవార్త:

చోడవరంలో గల పురాతన శ్రీదేవి భూదేవి సమేత శ్రీశ్రీశ్రీ కేశవస్వామి 753 వ వార్షిక కళ్యాణోత్సవాలు ఈనెల 28 నుంచి నిర్వహించనున్నట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్వి సత్యనారాయణమూర్తి మంగళవారం తెలిపారు. ఈ ఉత్సవాలు ఫిబ్రవరి 4వ తేదీ వరకు జరుగుతాయి అన్నారు. దీనిలో భాగంగా ఈనెల 29న స్వామివారి కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. కాబట్టి చోడవరం ప్రాంతంలో గల భక్తులు ప్రజలందరూ పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఫిబ్రవరి 8న అఖండ అన్న సమారాధన చేపడుతున్నట్లు చెప్పారు.ఈ ఆలయానికి అనువంశిక ధర్మకర్తగా పూసపాటి అశోక గజపతిరాజు వ్యవహరిస్తున్నారు.

## దుర్గమ్మ ను దర్శించుకున్న మాజీ మంత్రి అమర్నాథ్

చోడవరం, జనవరి 27, ప్రభాతవార్త:



చోడవరం మండలం అంకుపాలెం గ్రామంలో జరుగుతున్న దుర్గమ్మ తీర్థ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, చోడవరం నియోజవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పెద్ద ప్రసాదాలు స్వీకరించారు. గ్రామ సర్పంచ్ చందు రాంబాబు, దుర్గాదేవి ఆలయ కమిటీ సభ్యులు చోడవరం మండల పట్టణ నాయకులు గూనురు రామకృష్ణ, చిటికెల నగేష్, దొడ్డి వెంకటరమణ (డివిఆర్), బొడ్డు శ్రీరామమూర్తి, దేవరపల్లి సత్య పాల్గొన్నారు.

## అచ్చుతాపురంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

(రాంబిల్లి జనవరి 27 ప్రభాతవార్త)

అచ్చుతాపురం సబ్ డివిజన్ కార్యాలయంలో గురువారం నిర్వహించు విద్యుత్ వినియోగదారు ల సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని అనకాపల్లి తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ ఈఈ కె. రాజశేఖర్ మరియు రాంబిల్లి ఎఈ ఎస్. నాగరాజు ఒక ప్రకటనలో కోరారు, ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు జరిగే ఈ వేదికలో పాల్గొనే ఉన్నతాధికారులు వినియోగదారుల నుంచి అందిన ఫిర్యాదులను పరిష్కరిస్తారని చెప్పారు, ఈ అవకాశాన్ని సమస్యలున్న వినియోగదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సంపద కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



(రాంబిల్లి జనవరి 27 ప్రభాతవార్త)

రాంబిల్లి మండలంలో సంపద కేంద్రాన్ని, స్వచ్ఛ రథాన్ని సోమవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర సాధనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని జనసేన ఎమ్మెల్యే అన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నగరాల నుంచి గ్రామాల వరకు ప్రజారోగ్యం దృష్ట్యా పారిశుధ్యం పై దృష్టి సారించారని ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రంలో మండల పరిషత్తు పంచాయితీ సాధారణ నిధులు రూ8 లక్షలతో నిర్మించిన సంపద కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని అన్నారు, సంపద కేంద్రాల పరిధిలో ఉన్న పంచాయతీల్లో రహదారులు ఖాళీ స్థలాల్లో చెత్త పడేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు, సంపద కేంద్రాలు ఉన్నా సరే చెత్తను రోడ్లపై పడవేస్తున్నారని ఈ పరిస్థితి పునరావృతం కాకూడదని అధికారులతో అన్నారు. స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి ప్రారంభించి కొంతమంది మహిళలు తీసుకువచ్చిన పాత సామాన్లు తీసుకొని వారికి కావలసిన వస్తువులను అందజేశారు. స్థానిక తహసిల్దార్ ఏ.శ్రీనివాసరావు ఎంపీడీవో ఎన్.జయ మాధవి అదనపు ఎంపీడీవో బివిఎస్. రాజు కూటమి నాయకులు పప్పల నూకన్న దొర, వి.దినుబాబు, చోడిపల్లి సత్య నారాయణ, కలిదిండి. రఘురాజు, బయలపూడి. రాందాస్, భూపతిరాజు వర్మ రాజు, కారే రాముడు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలు అనందించేలా అనకాపల్లి ఉత్సవ్

### 30,31 తేదీల్లో జరగనున్న కార్యక్రమ ఏర్పాట్లపై కొణతాల, దాడితో కలిసి స్పీకర్ అయ్యన్న సమీక్ష

అనకాపల్లి, జనవరి 27, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాలో వివిధ పర్యాటక ప్రాంతాల్లో ఈ నెల 30, 31 తేదీల్లో జరగనున్న అనకాపల్లి ఉత్సవ్‌లో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభా స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు అనందించేలా అనకాపల్లి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో వివిధ పర్యాటక ప్రదేశాలలో అనకాపల్లి ఉత్సవాలు నిర్వహిస్తున్న దృష్ట్యా మంగళవారం ఉదయం అనకాపల్లి స్థానిక ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేయనున్న పుష్ప ప్రదర్శన, ఎన్టీఆర్ గ్రౌండ్‌లో జరుగు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, కలెక్టర్ విజయ కృష్ణన్, మాజీ మంత్రి దాడి వీరభద్రరావులతో కలిసి సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్పీకర్ మాట్లా డుతూ అనకాపల్లి జిల్లాలో కూడా ఉత్సవాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లాలో రెండు రోజుల ఉత్సవాలను నిర్వహించనున్నామన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ముందుగా ప్రకటించిన 29,30 తేదిలను మార్పు చేస్తూ 30,31 తేదీల్లో అనకాపల్లి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి ఆశీస్సులతో అక్కడి నుంచి ర్యాలీగా బయలు దేరి ప్రారంభించాలన్నారు. పనిఒత్తిడితో ప్రజలందరూ నిత్యం పలు ఇబ్బందులకు గురవుతూ ఉంటారని అందువలన ప్రజలంతా కుటుంబంతో ఆనందంగా ఉత్సాహంగా గడపాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం రెండురోజుల పాటు అనకాపల్లి జిల్లాలో అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవ, పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం బీచ్, అనకాపల్లి లో ఎన్టీఆర్ స్టేడియం, ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో నిర్వహిస్తోందన్నారు. సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాల వివరాలను శ్రేయస్ మీడియా ప్రతినిధులను అడిగి తెలుసుకుని ప్రతి ప్రోగామ్ లో ముందుగా నూకాలమ్మ తల్లి విశిష్టతను తెలుపుతూ అనకాపల్లి ఉత్సవ్ ను ప్రారంభించాలని శ్రేయస్ మీడియా ప్రతినిధులను ఆదేశించారు. అనంతరం అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవ నది పరివాహక పర్యాటక ప్రాంతాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తో కలిసి స్పీకర్ సందర్శించారు. అక్కడ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 'మిషన్ పునర్వనం' కింద రోడ్డు విస్తరణలో తొలగించిన భారీ వృక్షాలను తిరిగి నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ను స్పీకర్ అభినందించారు. అనంతరం పరవాడ మండలంలో పర్యాటక ప్రాంతమైన ముత్యాలంపాలెం బీచ్ వద్ద ఏర్పాటు చేయన్నున బోట్ షికారు, పారా మొటరింగ్ లను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు తో కలిసి పరిశీలించారు. పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు కల్యాణి, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, ఆర్డీవో అయేషా, డీఎస్పీ శ్రావణి, జోనల్ కమిషనర్ చక్రవర్తి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, పాల్గొన్నారు.



## ఘనంగా గంగాదేవి పండుగ మహోత్సవం

కసింకోట, జనవరి 27, ప్రభాతవార్త;



మండలంలో తాళ్లపాలెం సంత వద్ద గల శ్రీ గంగాదేవి అమ్మవారి పండగ మహోత్సవం మంగళవారం భీమవరం, సింగవరం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. భారత చైతన్య యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ అమ్మవారిని దర్శించుకున్నారు. రామచంద్ర యాదవ్ ను ఉత్సవ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు జరిపించి సాలువ కప్పి సత్కరించారు. ఇంకా మండల రాజకీయ నాయకులు అమ్మవారిని దర్శించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ హనుమంతు వెంకట్, ఉప సర్పంచ్ కొంద్ర శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు పచ్చి కూర విజయ్, ద్వారపరెడ్డి సత్తిబాబు, ఎంపీటీసీ, కిల్లాడి నాని బాబు, గారా తాతబాబు, పంచాయతీ పెద్దలు పాల్గొన్నారు. కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు ఆధ్వర్యంలో ఎస్సైలు లక్ష్మణరావు, మనోజ్ కుమార్, మణి కుమారి పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



## పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

కంచిలి, జనవరి 27 ప్రభాతవార్త:
డ్వాక్రా మహిళా సంఘాల ఉన్న ప్రతి మహిళ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఐకెపి ఏపిఎం అప్పల నరసమ్మ అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో సీడ్ క్యాపిటల్ శిక్షణా తరగతుల్లో పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడుతూ సంఘాల్లో ప్రభుత్వం బ్యాంకుల ద్వారా అందిస్తున్న డ్వాక్రా రుణాలను వ్యాపారాలు చేస్తూ మహిళా పారిశ్రామిక వేత్తలుగా తయారవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షులు, సీసీలు, కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం :హెచ్ఎం ఎన్.విశ్వనాథం

కవిటి, జనవరి 27 (ప్రభాతవార్త)

క్రమశిక్షణతో విలువలతో కూడిన విద్య అవసరమంటూ హెచ్ఎం ఎన్.విశ్వనాథంతో పాటు స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. మంగళవారం కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన మాజీ జెడ్పిటిసి బెందాళం రమేష్, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, ఎస్ఎంసి చైర్మన్ తెప్పల మోహనరావులతోపాటు ఉషోదయ అధ్యక్ష కార్యదర్శులు ఆరంగి కృష్ణారావు, పుల్లయ్య, రుద్రయ్య, ఉపాధ్యక్షులు బెందాళం చక్రి లతోపాటు పలువురు మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైనదని మీరంతా క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేసి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని హితవు పలికారు. వార్షికోత్సవాల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలానే వివిధ క్రీడల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించే కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బెందాళం జానకిరామ్, పుల్లాయి వాసుదేవరావులతో పాటు పలువురు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. మండలం బి గొనపపుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం, అలానే వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం వీరభద్రరావు విద్యార్థులంతా ఉత్తమ ఫలితాలను సాధించాలని ఇందుకు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు కూడా సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## వాహన చోదకులు నియమ నిబంధనలు పాటించాలి




కవిటి, జనవరి 27 ప్రభాతవార్త:
వాహనాన్ని నడిపే ప్రతి ఒక్కరూ ప్రభుత్వం తెలిపిన ప్రకారం రహదారి భద్రత నియమ నిబంధనలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ గోవింద రాజులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ యాడ్ ప్రాంగణంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా ఆటో యూనియన్ సభ్యుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా డ్రైవర్ వాహనాన్ని నడిపేటప్పుడు ప్రయాణికులకు ఎటువంటి నష్టం కలగకుండా గమ్యస్థానాలకి చేర్చాలని, వాహనాన్ని నడిపేటప్పుడు నియమ నిబంధనలు ముందుగా తెలుసుకోవాలని చెప్పారు. వాహనాన్ని అజాగ్రత్తగా నడపకుండా ఎల్లప్పుడూ ప్రయాణికుల రక్షణ కోరే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమములో కంచిలి ఎస్సై పి.పారినాయుడు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాదిన రామారావు, ట్రాక్టర్, ఆటో యూనియన్ నాయకులు బొడ్డేపు కామేష్ రెడ్డి, పాండవ చంద్ర శేఖరం, రహదారి భద్రత అధికారి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారుల సూచనలు మేరకు పురుగు మందులు వినియోగించాలి

**రణస్థలం వ్యవసాయాధికారి విజయ్ భాస్కర్**

రణస్థలం, జనవరి 27 ప్రభాతవార్త

వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మొక్కజొన్న రైతులు పురుగు మందులను వినియోగించాలని మండల వ్యవసాయాధికారి డి.విజయ్ భాస్కర్ సూచించారు. మండలంలోని కొండములగాంలో మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ప్రస్తుతం వాతావరణం దృష్ట్యా మొక్కజొన్న పంటకు తెగుళ్లు, పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుందని వాటిని నివారించేందుకు వినియోగించే పురుగు మందులను వ్యవసాయ అధికారుల సూచనల మేరకు వాడాలని ఆయన ఈ సందర్భంగా రైతులను కోరారు. అలాగే వ్యవసాయ సాగులో రైతులంతా ఆధునిక సాంకేతికత పద్ధతులను అనుసరించాలని, యూరియాను తగిన మోతాదులో వినియోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవనశాఖ అధికారి టి.అమరేశ్వరీ, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని అందరి కళింగ వైశ్యులను బీసీలో చేర్చాలి


కోటబొమ్మాళి, జనవరి 27 (ప్రభాతవార్త):
రాష్ట్రంలోని అన్ని జిల్లాలో నివాసముంటున్న కళింగకోమటి వైశ్యులందరిని బీసీలో చేర్చాలని రాష్ట్ర కళింగకోమటి కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. మంగళవారం విజయవాడలోని టిడిపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బీసీ శాఖామంత్రి ఎస్.సవితకు వినతిపత్రం అందజేశారు. ఎన్టీఆర్ జిల్లా కళింగ వైశ్య సంఘం అధ్యక్షులు వడ్డి వాసు, సెక్రటరీ గోపాలశెట్టి సత్యనారాయణ, కోశాధికారి కొత్తకోట నరసింహమూర్తి, రాష్ట్ర కళింగకోమటి సాధికారిక సభ్యులు కొత్తకోట శ్రీనివాస్, మరియు ఇతర సంఘ సభ్యులు ఉన్నారు.

## సస్యరక్షణ, ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన

కోటబొమ్మాళి, జనవరి 27(ప్రభాతవార్త):

మొక్క జొన్న పంటలో తీసుకోవలసిన సస్య రక్షణ మరియు ఎరువుల యాజమాన్యంపై టెక్కలి వ్యవసాయ ఉప సంచాలకులు కె.జగన్మోహన్‌రావు రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలో గల జీయన్నపేట గ్రామంలో మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. మొక్క జొన్న పంటకు ఎక్కువగా కత్తెర పురుగు ఉండని దీని నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ మందును 100 గ్రాములు ఒక ఎకరాకు స్ప్రే చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సంఖాల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సంఖాల రాజశేఖర్, వీఏఏ ప్రవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పోలమ్మ తల్లి సన్నిధిలో మహా అన్న సమారాధన


సంతబొమ్మాళి, జనవరి 27 ప్రభాతవార్త
మండల కేంద్రం సంతబొమ్మాళిలోని శ్రీ గోదావరి పోలమ్మ తల్లి ఆలయ సన్నిధానంలో మంగళవారం మహా అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఏటా రథ సప్తమి అనంతరం మంగళవారం రోజున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం 33ఏళ్ళ నుంచి కొనసాగుతుంది. పోలమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సంతబొమ్మాళి గ్రామ పంచాయతీకి చెందిన 8గ్రామాల ప్రజలు సంఘటితంగా సహాయ సహకారాలు అందించి ఈ కార్యక్రమును ఘనంగా నిర్వహించారు. అలాగే దండుగోపాలపురం, తాళ్లవలస, చిన్న తుంగాం, నవరోటి, వడ్డివాడ, కోటబొమ్మాళి గ్రామాల నుంచి దాదాపు 10 వేల మంది భక్తులు ఈ అన్న సమారాధనలో పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. అలాగే స్థానిక పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్‌స్టేషన్ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది అమ్మవారి ప్రసాదం ఆరగించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు సేవలు అందించారు. ఈ సందర్భంగా సాయంత్రం అమ్మవారి సన్నిధిలో భజన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం, వీడ్కోలు వేడుకలు

పాతపట్నం, జనవరి 27 ప్రభాతవార్త :

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు మరియు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయులు నవల కిషంరావు అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్య జీవితంలో ప్రధాన భూమిక పోషిస్తుందని, విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నడవడిక నేర్చుకుంటుందని అన్నారు. ఈ విద్యాలయం ఎన్నో విజయాలను నియమాని కొనియాడుతూ, గత సంవత్సరంలో సాధించిన ప్రగతి నివేదికను ఆయన చదివి వినిపించారు. పదవ తరగతి పరీక్షలలో విజయం సాధించడానికి అవసరమైన మెళకువలు తెలియజేశారు. విద్యార్థులకు ఆటల పోటీలు, వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో తమ అనుభూతులను ఉపాధ్యాయులతో పంచుకున్నారు. వివిధ వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని సంతోషంగా గడిపారు. విద్యార్థులకు మధ్యాహ్నం ప్రీతిపాత్రమైన విందును ఆరగించి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకరికొకరు బాధాతప్త హృదయాలతో కన్నీటి వర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు భార్గవి, సుధారాణి, అప్పారావు, కోటేశ్వరరావు మరియు ఇతర సిబ్బంది, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువగళం ఒక చారిత్రాత్మక ఘట్టం- రాష్ట్ర బీసీ కార్పోరేషన్ డైరెక్టర్ రాము


రణస్థలం, జనవరి 27 ప్రభాతవార్త :
రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో మూడేళ్ల క్రితం యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్ర ఒక చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర బీసీ కార్పోరేషన్ డైరెక్టర్ గురజాపు రాము పేర్కొన్నారు. 2023 జనవరి 27న చిత్తూరు జిల్లా కుప్పంలో ప్రారంభమైన యువగళం పాదయాత్రకు నేటికి మూడేళ్ళు కావస్తున్న నేపథ్యంలో ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేవలం రాజకీయ కార్యక్రమమే కాకుండా ప్రజా సమస్యలకు ప్రతిబింబంగా ఈ యువగళం పాదయాత్ర రూపుదిద్దుకుందన్నారు. 400 రోజులకు పైగా కొనసాగిన పాదయాత్రలో లోకేష్ 3100 కిలోమీటర్లు పైగా నడిచి రాష్ట్ర వ్యాప్తంగా 97 నియోజకవర్గాల్లో ఈ పాదయాత్ర కొనసాగిందన్నారు. యువగళం పాదయాత్ర ప్రభావం 2024 ఎన్నికల్లో స్పష్టంగా కనిపించిందన్నారు. మంత్రి లోకేష్‌కు ఆయన అభినందనలు తెలిపారు.

## ఘనంగా ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం

సరుబుజ్జిలి, జనవరి 27 ప్రభాతవార్త :

రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు సరుబుజ్జిలి మండల కేంద్రంలో గల సరుబుజ్జిలి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు అధ్యక్షతన ప్రారంభించారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఇల్లాకుల ప్రభాకర్ రావు ముఖ్య అతిథులుగా హాజరు కాగా పలువురు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగు విద్య క్రమశిక్షణలో దిశా నిర్దేశం చేస్తూ 10వ తరగతి నుంచి ఇంటర్మీడియట్‌లో ఉన్నత చదువుకు వెళ్ళవలసిన విద్యార్థులకు కావలసిన సలహాలు, సూచనలు మరియు పాటించవలసిన జాగ్రత్తలు తెలియపరిచారు. పలువురు పెద్దలు విద్యార్థులను ఉద్దేశించి మంచి నడవడికి కావలసిన సలహాలను, పిల్లలు డ్రగ్స్ అలవాటు పడకూడదని, ఉన్నతి విద్యను అధిరోహించే విధంగా సరైన ప్రణాళికలు తయారుచేసుకొని ఆ దిశగా ముందుకు సాగాలని తద్వారా మంచి స్థాయిలోకి ఎదగాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షులు ధవల సింహాచలం, గ్రామ టిడిపి అధ్యక్షులు కోమానాపెల్లి రవికుమార్, డాక్టర్ దొరబాబు, సీపాన తవిటినాయుడు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వ హయాంలో దోపిడీపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన


ఆమదాలవలస, జనవరి 27 (ప్రభాతవార్త)
జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి సంఘాల సమావేశంలో బడ్జెట్ సమావేశం జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్యే, పీయుసీ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ గత వైకాపా పాలనలో హౌసింగ్ మరియు పెన్షన్స్‌తో పాటు మిగిలిన అన్ని విభాగాలలో అవినీతి చేశారని ఎమ్మెల్యే రవికుమార్ ధ్వజమెత్తారు. గత వైకాపా పాలనలో కక్షపూరిత ప్రభుత్వం నడిపి నిజమైన లబ్ధిదారులకు అభివృద్ధి ఫలాలు అందచేయకుండా వైకాపా నాయకులు అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జిల్లా అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందని, ప్రజల నిధులను దోపిడీ చేయడమే లక్ష్యంగా పరిపాలన సాగిందని ఆరోపించారు. జిల్లా పరిషత్ నిధులు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో తీవ్ర అవకతవకలు చోటు చేసుకున్నాయని మండిపడ్డారు. ప్రత్యేకంగా సంఘాల నిధుల వినియోగంలో పారదర్శకత లేకపోవడం, అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితం కావడం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఎమ్మెల్యే రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి రూపాయి ప్రజల సంక్షేమం కోసమే ఖర్చు చేసే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని, రాబోయే రోజుల్లో జిల్లా పరిషత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ, జడ్పీటీసీలు, పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాలల వార్షికోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, జనవరి 27 ప్రభాతవార్త:

ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 100 రోజుల ప్రణాళికలో భాగంగా వార్షికోత్సవం ఘనంగా ప్రదానోపాధ్యాయులు తమ్మయ్య అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ అతిధిగా డా.వెచ్చా సంతోష్ ఈదుపురం (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) హాజరయ్యారు. విద్యార్థులకు భవిష్యత్ మార్గదర్శనం చేసారు. మాజీ ఎంపిపి దక్కత డిల్లీరావు, దక్కత కామేశ్వరరావు, చైర్మన్ సీరపు నరసింహమూర్తి, వైస్ చైర్మన్ గోరకల పద్మా 10వ తరగతి విద్యార్థులకు సూచనలు, పరీక్షలు గురించి చెప్పారు. కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, ఈదుపురం ఉపాద్యాయులు, విద్యార్థులు పరీక్షలు గురించి సూచనలు చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమలతో అలరించారు. కొలిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమీల కుమారి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ మహంతి పాల్గొని 10వ తరగతి విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లోపింటి పద్మనాభం, ప్రకాష్ నాయక్, గిన్ని బాలరాజు, వలపల రమణ, సంతోష్ మండల, రామారావుతో పాటు పాఠశాల సముదాయంలో గల వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు హాజరయ్యారు. విద్యార్థుల చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. వారితో పాటు బిర్లంగి తోటూరు నుండి వచ్చిన ఉపాధ్యాయిని సునీత తమ అందమైన స్వరంతో పిల్లలకు ఆకట్టుకునేలా మంచి పేరడీ పాటను పాడుతూ విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేంద్ర నాథ్ పట్నాయక్, రామ్మోహన్, భాస్కర్, శ్రీనివాస్, నిలీప్, గొలివి పాపారావు, అమిత, స్వప్న, జ్యోతి, రేణుక, స్వప్న, దేవకి, వాణి, చంద్రవదన, రాజ్యలక్ష్మి, ఫర్హానా షేక్, భార్గవి, ధర్మరాజు, ఉప్పాడ పాపారావు, కోటేశ్వరరావు, కిరణ్, టున్న, పాల్గొన్నారు.

## కొల్లివలస పంచాయతీ భవనానికి రూ.10 లక్షలు మంజూరు : ఎమ్మెల్యే కూన


ఆముదాలవలస, జనవరి 27 (ప్రభాతవార్త)
ఆమదాలవలస నియోజవర్గంలో బుర్జ మండలం కొల్లివలస గ్రామపంచాయతీ కార్యాలయానికి 10 లక్షలు రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ మంగళవారం తెలిపారు. కొల్లివలస గ్రామపంచాయతీలో కార్యాలయ భవనం అసంపూర్తిగా ఉండిపోవడంతో ప్రజల అవసరాల మేరకు జిల్లా పరిషత్ నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ఈ భవనాన్ని త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని ఎమ్మెల్యే రవికుమార్ అధికారులకు ఆదేశించారు.

## శరవేగంగా నిర్మాణం అవుతున్న శ్రీ ఆది దేవుని ఆలయం

సంతబొమ్మాళి, జనవరి 27 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో నిర్మాణం చేపట్టిన శ్రీ ఆది దేవుని ఆలయం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గ్రామస్తులు సహకారంతో పలువురు దాతలు విరాళాలతో నిర్మాణం చేపట్టిన ఆరోగ్యప్రధాత శ్రీ సూర్య నారాయణ స్వామి ఆలయ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. సూర్య మారుతీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత ఏడాది మార్చి 31తేదిన ఈ ఆలయం నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భూమి పూజ చేశారు. అప్పట్లో మంత్రి మండల కేంద్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చి దిద్దుతానని ప్రకటించారు. సుమారు రూ. 60లక్షలు నిర్మాణ వ్యయంతో చేపట్టిన పనులకు పలువురు దాతలు, భక్తులు నుంచి ఇప్పటి వరకు రూ 14లక్షలు విరాళాలు వచ్చాయని, అయితే దాదాపు రూ. 25లక్షలు వరకు నిర్మాణం వ్యయం జరిగిందని కమిటీ అధ్యక్షులు పప్పు రాజు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది మర్చిలో ఆలయం మిగతా పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సన్నాహాలు చేస్తున్నట్లు కమిటీ తెలిపారు. ఇప్పటి వరకు చాలా మంది దాతలు సహకారం అందించారు. అయితే నిర్మాణ వ్యయం ఎక్కువ కావడంతో రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు మరింత మంది దాతలు, సహకారం అందించి ఆలయం నిర్మాణంలో భాగస్వాములు కావాలని కమిటీ అధ్యక్షులు, ప్రతినిధులు కోరారు.



## ఉత్తమ సేవకు ప్రశంసాపత్రం

ఆమదాలవలస, జనవరి 27 (ప్రభాతవార్త)
ఆమదాలవలస మండలం కనుగులవలస గ్రామానికి చెందిన బొడ్డేపల్లి కోదండ రామ గణపతికు గణతంత్ర దినోత్సవ సందర్భంగా విధి నిర్వహణలో భాగంగా విశిష్ట సేవకు కలెక్టర్, ఎమ్మెల్యే గోండు శంకర్ ప్రశం సాపత్రం అందించారు. రామ గణపతి ఎల్ఎన్ పేట మండలంలో మండల సర్వేయర్‌గా పని చేస్తున్నారు. గణపతికు ఉత్తమ విశిష్ట సేవా పథకం ప్రశంసా పత్రం అందించడంపై మండల తహసిల్దార్ జె.ఈశ్వరమ్మతో పాటు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు


కోటబొమ్మాళి, జనవరి 27 ప్రభాతవార్త:
భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబీన్‌కు హరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన జిల్లా బీజేపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మెట్ట తిరుమలరావు అభినందనలు తెలిపారు. నబీన్ సమర్థమైన నాయకత్వంలో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సామాన్య కార్యకర్త నుంచి జాతీయ అధ్యక్షుడి వరకు నబిన్ ఎదిగారన్నారు.

# శ్రీకాకుళం వార్త



## రెడ్డిక సామాజిక వర్గానికి కరెంట్ బిల్లు రాయితీ ఇవ్వాలి


ఇచ్ఛాపురం, జనవరి 27 ప్రభాతవార్త:
రెడ్డిక సామాజిక వర్గానికి కరెంట్ బిల్లులో రాయితీ ఇవ్వాలని రాష్ట్ర బి.సి. రెడ్డిక వెల్ఫేర్ అండ్ డెవలంమెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి కోరారు. విజయవాడ బీసీ భవన్‌లో బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అధ్యక్షతన బిసి కుల కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఇందులో భాగంగా బిసి రెడ్డిక కులస్తుల బాగోగుల కోసం మాట్లాడుతూ రిప్రజెంటేషన్ అందించారు. రెడ్డిక కులస్తులు రాష్ట్రంలో బాగా వెనుకబడిన కులమని విద్య, ఆర్థిక సామాజిక పరంగా వెనుకబడి ఉన్నత స్థితికి రావడానికి చేయుత, ప్రభుత్వ సహకారం అందించగలరని కోరారు. రెడ్డిక బీసీ రెసిడెన్సియల్ స్కూల్ ఏర్పాటు చేయలని, ప్రతి రెడ్డిక కుటుంబానికి కరెంట్ వినియోగంలో రాయితీ కల్పించాలని ఆర్థికంగా నిలద్రొక్కుకోవడానికి బ్యాంక్ ద్వారా సుబ్బడి రాయితీ రుణాలు రెడ్డిక కుటుంబ సభ్యులకు మంజూరు చేయుట గురుంచి కోరారు. పోటి పరీక్షల కోసం మా విద్యార్థి విద్యార్థినులు కొరకు బీసీ రెడ్డిక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి త్వరిత గతిన సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## శ్రీమహాలక్ష్మితల్లి జాతర ఏర్పాట్లును పర్యవేక్షించిన జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

రణస్థలం, జనవరి 27 ప్రభాతవార్త:

మండలంలోని కమ్మసిగడాం శ్రీ మహాలక్ష్మి తల్లి జాతర ఏర్పాట్లును మంగళవారం పర్యవేక్షించేందుకు విచ్చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌కు ఆలయ కమిటీ స్వాగతం పలికింది. ఆయన ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావుతో కలిసి జాతర ఏర్పాట్లను పరిశీలించారు. జాతర యొక్క విశేషాలను జేసీకి ఎమ్మెల్యే ఎన్ఇఆర్ వివరించారు. పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ సమన్వయంతో వ్యవహరించి భక్తులకు మెరుగైన సేవలందించాలని జేసీ సూచించారు. జే ఆర్ పురం సీఐ అవతారం, తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీఓ ఈశ్వరరావు, ఎస్ఐ చిరంజీవి, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## పశుపోషణతో గ్రామీణ ప్రజలకు మంచి ఉపాధి : డాక్టర్ అనిల్


పాతపట్నం, జనవరి 27 ప్రభాతవార్త:
మండలంలోని కొరసవాడ పశు చికిత్సలయం పరిధిలో గల తిడ్డిమి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ పశు ఆరోగ్య శిబిరాన్ని సర్పంచ్ ప్రతినిధి తూలుగు ప్రవీణ్, పాతపట్నం మండల టిడిపి ఉపాధ్యక్షులు శివాల చిన్నయ్య ప్రారంభించారు. పశువైద్యులు డాక్టర్ పారసెల్లి అనిల్ మాట్లాడుతూ గ్రామీణ యువత, ప్రజలకు పాడి పెంపకం, గొర్రెలు మేకలు పెంపకం, కోళ్ల పెంపకం ద్వారా మంచి లాభాలు పొందవచ్చు అని తెలియజేశారు. ఎదకి రానటువంటి పశువులకు, చూడి కట్టిన పశువులకు శిబిరంలో చికిత్స అందించి మందులు పంపిణీ చేశారు. ఈ ఆరోగ్య శిబిరంలో పాడి రైతులు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా విద్యార్థి విభాగం కార్యనిర్వాహకుడుగా ప్రశాంత్


కోటబొమ్మాళి, జనవరి 27 (ప్రభాతవార్త):
జిల్లా విద్యార్థి విభాగం కార్యనిర్వాహకుడుగా స్థానిక మేజరు పంచాయతీ ప్రకాష్‌నగర్ కాలనీకి చెందిన గంధాపు ప్రశాంత్‌ను నియమిస్తూ వైకాపా అధిష్టానం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. తనపై నమ్మకంతో ఇంతపెద్ద భాధ్యతను అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి, వైకాపా పార్టీ అద్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, వైకాపా జిల్లా అద్యక్షులు ధర్మాన క్రిష్ణదాస్, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్‌లకు రణపడి ఉంటానని, విద్యార్థుల సమస్యలు పోరాడి పార్టీ గెలుపుకోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రశాంత్ తెలిపారు. ప్రశాంత్ ఎంపిక పట్ల మండల వైకాపా అద్యక్షులు హేమసుందరరాజు, పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

## తోటాడ మాజీ సర్పంచ్ సూరిబాబు మృతి


సంతబొమ్మాళి, జనవరి 27 ప్రభాతవార్త
సంతబొమ్మాళి మండలం తోటాడ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఎర్నాగుల సూర్యనారాయణ (65) మంగళవారం అకాల మరణం చెందారు. ఈయనకు భార్య పిల్లలు ఉన్నారు. సుదీర్ఘ కాలం పాటు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సభ్యులుగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఈయన మృతి పట్ల తోటాడ పంచాయతీ సర్పంచ్ ఎర్నాగుల సునీత రాజుతో పాటు, మండలంలోని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఏపి మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు


పాతపట్నం, జనవరి 27 ప్రభాతవార్త:
స్థానిక ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ప్రిన్సిపల్ రత్నకుమారి వార్షిక విద్యా ప్రగతి నివేదికను తెలియజేశారు. ఈ విద్యాసంవత్సరంలో పాఠశాల సాధించిన వివిధ విజయాలను ప్రస్తావించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది ఎమ్మెల్యే గోవిందరావును దుశ్శాలువ జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య సమాజ మార్పుకు మూలాధారమని, విద్యార్థులు క్రమశిక్షణతో పాటు లక్ష్యసాధనపై దృష్టి సారించి ముందుకు సాగాలని సూచించారు. పాఠశాలలో పొందిన విద్యను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తల్లిదండ్రుల ఆశలను మరియు ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చే విధంగా కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాఠశాల విద్యపై ప్రత్యేక దృష్టి సాధించారని, విద్యార్థులకు సర్వేపల్లి విద్యామిత్ర కిట్స్, తల్లికి వందనం వంటి సౌకర్యాలతో పాటు అనేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాల అభివృద్ధి కోసం 20 వేల రూపాయలును ప్రిన్సిపల్ రత్నకుమారికి ఎమ్మెల్యే గోవిందరావు అందజేశారు. విద్యార్థిని, విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆహుతులను అలరించారు. తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులుకు, వంద శాతం అటెండెన్స్ ఉన్న విద్యార్థులుకు మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, వైస్ ప్రిన్సిపల్ ప్రసాదరావు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయం - క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం

పాతపట్నం, జనవరి 27 ప్రభాతవార్త

కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, పెద్దలక్ష్మీపురం సర్పంచ్ ప్రతినిధి అన్నెపు ఉమామహేశ్వరరావు మంగళ వారం తన బృందంతో కలిసి గ్రామ రైతులను కలిసి విజి రామ్ జి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. రైతులకు అండగా ఉంటూ, ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికీ చేరవేయడమే తమ లక్ష్యమని ఆయన తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి, సంక్షేమం వైపు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఉమామహేశ్వరరావు అన్నారు.

## మేఘవరం జెఎల్ఎం హేమసుందర్‌కు ఘన సన్మానం


సంతబొమ్మాళి, జనవరి 27 ప్రభాతవార్త:
మరువాడ, మేఘవరం పంచాయతీలకు సంబంధించిన జూనియర్ లైన్మెన్ నౌవగాన హేమసుందర్‌కు మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. ఈయనకు ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీ ఈపీడీసీఎల్), ఆధ్వర్యంలో ఉత్తమ జె ఎల్ ఎం గా ఎంపికై గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతులు మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మేఘవరం సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మరువాడ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు, మేఘవరం మాజీ సర్పంచ్ ప్రతినిధి పరపటి రాజశేఖర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు హాజరై హేమసుందర్‌ను దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.

## వ్యాసరచన పోటీల్లో డిగ్రీ కళాశాల విద్యార్థులకు బహుమతులు




నెల్లిమర్ల,జనవరి 27, ప్రభాతవార్త

విజయనగరం రామనారాయణం వారధి -2026 సంస్థ ప్రతినిధులు ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. వ్యక్తిత్వ వికాసము, నైతిక విలువలు పెంపొందించే దిశగా వాల్మీకి రామాయణంలో విలువలు, నేటి యువతకు తెలియపరచు ఉద్దేశంతో, వాల్మీకి రీసెర్చ్ సెంటర్, రామనారాయణపై పోటీలను నిర్వహించారు. సుమారు పదివేల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, కోడిబోయిన వేణు, జాలాది శాంతారావు విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. రామనారాయణంలో జరిగిన కార్యక్రమంలో విజేతలకు ఎన్.సి.ఎస్ గ్రూపు అధినేత చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. విద్యార్థులను కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్. కే.రేఖ, తెలుగు, ఆంగ్ల అధ్యాపకులు డా.రమా గీతాదేవి, డి.మాధురిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.బి. అప్పారావు, ఐ క్యూ. ఏ.సి.కోఆర్డినేటర్ డాక్టర్ జీ.వీ.ఎస్ జయపాల రావు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## పరిపాలనలో భాగస్వామ్యం కానున్న వైకాపా సైన్యం

### క్షేత్ర స్థాయి కమిటీలు రెట్టింపు ఉత్సహంతో పనిచేయాలి..శాసనమండలి విపక్ష నేత బొత్స

గరివిడి జనవరి,27 ప్రభాత వార్త



క్షేత్ర స్థాయిలో ఏర్పడే వైకాపా సైన్యం పరిపాలనలో భాగస్వామ్యం కానుందని, క్షేత్ర స్థాయి కమిటీసభ్యులు, కార్యకర్తలు ఆలోచనలతోనే ప్రభుత్వం ముందుకు వెళుతుందని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో 10 వేలు మంది పైచిలుకు కమిటీల సభ్యులు పార్టీకి దిక్సూచిగా, వెన్నెముకగా నిలబడటం అభినందనీయమన్నారు. పార్టీ కార్యక్రమాల్లో రాష్ట్రంలోనే చీపురుపల్లి నియోజకవర్గం ముందుంటుందని అదే పంథా కొనసాగించి వచ్చే నెల 10వతేదీ కల్లా గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి డిజిటలైజ్ చేయాలని ఆయన స్పష్టం చేశారు. అన్ని కమిటీల సభ్యులకు గుర్తింపు కార్డులను పార్టీ అధిష్టానం అందిస్తుందన్నారు. నియోజకవర్గ వైకాపా నాయకులుడాక్టర్ బొత్స అనూష, కెవి సూర్యనారాయణ రాజు, మీసాల విశ్వేశ్వర రావు, వలిరెడ్డి శ్రీనివాసులు నాయుడు, ఇప్పిలి అనంత్, కోట్ల విశ్వేశ్వర రావు, సిరువూరి వెంకట రమణ రాజు,వాకాడ శ్రీను,మీసాల వరహాల నాయుడు, పొట్నూరు సన్యాసి నాయుడు,తాడ్డి వేణుగోపాల్ నాయుడు, కొనిసి కృష్ణం నాయుడు, వలిరెడ్డి లక్ష్మణరావు, పి.కుమార్, ముల్లు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోటికి పెంటలో ఇంటికి త్రాగునీటి కొళాయిలు ప్రారంభించిన సర్పంచ్ ఇజ్జడ



పాచిపెంట జనవరి 27 ప్రభాతవార్త

మండలంలో కోటికి పెంట గ్రామంలో ఎస్సీ కాలనీ వాసులకు 15వ ఆర్థిక నిధులతో ఇంటింటి త్రాగునీటికొలాయిలను సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మతల బలరాం టిడిపి నాయకులు పాపారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇంటింటి కొళాయిలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జరజాపు పేటలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం వేడుకలు

నెల్లిమర్ల జనవరి 27 ప్రభాతవార్త



నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.కామేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని అన్నారు. పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె సూచించారు. విద్యా, క్రీడా రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతమైంది.



## వంగపల్లి పేటలో పారిశుద్ధ్యం పనులు

చీపురుపల్లి జనవరి 27 ప్రభాతవార్త

చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని వంగపల్లి గమంలో మే మంగళవారం డిప్యూటీ ఎంపీడీవో అప్పలనాయుడు సారథ్యంలో పారిశుధ్య పనులను చేపట్టారు. దీనిలో భాగంగా గ్రామంలోని ప్రధాన కాలువ నుండి ఎస్సీ కాలనీ మీదుగా గ్రామ శివారులలోని చెరువుకు పోవు ప్రధాన కాలువను పూడిక తొలగించి శుభ్రం చేశారు. కాలువలో పేరుకుపోయిన చెత్త నిల్వలను తొలగించి శుభ్రం చేశారు. జెసిబి యంత్రాలతో పూడికలను తొలగించి చెత్త నిల్వలను వాహనాల ద్వారా మళ్ళించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ జూనియర్ సహాయకులు ఎన్ మోహన్ రావు, ఎస్ ఈశ్వరరావు జగదీష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్తు లభిస్తుంది : సిఐ శంకర్రావు

చీపురుపల్లి జనవరి 27 ప్రభాతవార్త




10వ తరగతి దశలోనే ప్రతి విద్యార్థి కష్టపడి చదవడం ద్వారా మంచి భవిష్యత్తును పొందగలరని చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శంకర్రావు అన్నారు. చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభను సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ చట్టాల పైన అవగాహన పెంచుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదని, సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన వివరించారు. మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి కీలకమని రానున్న పది సంవత్సరాలు ఇష్టంతో కష్టపడి చదువుకుంటే ప్రతి విద్యార్థి ప్రభుత్వ అధికారిగా ఉద్యోగాలు సంపాదించుకోగలరని వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఉమామహేశ్వరి, ఉపాధ్యాయులు ఆర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## తాజుద్దీన్ బాబా బోధనలు అందరికీ మార్గదర్శకం.. ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



నెల్లిమర్ల, జనవరి 27, ప్రభాతవార్త

దాకమర్రి గ్రామంలో గల హజరత్ తాజుద్దీన్ బాబా ఆశ్రమంలో మంగళవారం జరిగిన బాబా 165వ జయంతి వేడుకల్లో ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు సతీ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం బంగార్రాజు మాట్లాడుతూ హజరత్ తాజుద్దీన్ బాబా బోధించిన శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వ సందేశాలు సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో, ఐక్యతతో జీవించాలని బాబా ఆశీర్వాదాలు అందరికీ కలగాలని ఆకాంక్షించారు.

## నేత్ర శస్త్ర చికిత్సలు కోసం వృద్ధులు తరలింపు

కురుపాం జనవరి 27 ప్రభాతవార్త



నేత్ర శాస్త్ర చికిత్సలు కోసం 35 మంది వృద్ధులకు కురుపాం సిఎహ్‌సి నుండి విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించినట్లు జిల్లా నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ చైర్మన్ డా.ప్రభాకరరెడ్డి ఆదేశాలమేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా భాస్కరరావు ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి పర్యవేక్షణలో నేత్రాలయ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రామక్రిష్ణ, కార్యదర్శి జీరు శిరీష రెడ్డి సహకారంతో జిల్లాలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరాలలో బాగంగా కురుపాం, గుమ్మ లక్ష్మీపురం, కొమరాడ మండలంలో వున్న సచివాలయంల పరిధిలో నిర్వహించారు. ఉచిత రవాణా, వసతి, భోజనం, కళ్ళ జొల్లు, మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలకు వెళుతున్న రోగులకు పలు సూచనలు, జాగ్రతలు వివరించారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

విజయనగరం, జనవరి 27 ( ప్రభాతవార్త)

గణతంత్ర దినోత్సవం సందర్భంగా నెల్లిమర్లలో విశాఖ భట్రాజు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘానికి చెందిన విద్యార్థినులకు సైకిళ్లు, పుస్తకాలు, బ్యాగులు, ఇతర స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం ఉపాధ్యక్షుడు సతీష్ రాజు మాట్లాడుతూ మున్ముందు సేవా కార్యక్రమాలను విస్తృతం చేసి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## ప్రమాద వాసత్తు కరెంటు పోల్ మీద పడి మహిళ మృతి

లక్క వరపు కోట జనవరి 27 ప్రభాతవార్త

మండలం లోని రంగా పురం గ్రామం లో చెట్టు కొమ్మ కరెంటు పోల్ పై విరిగి పడి ఆ దాటికి కరెంటు పోల్ విరిగి పోల్ క్రింద బట్టలు ఉతుకుతున్న అవాల అప్పల కొండ (57) అనే మహిళ మృతి చెందినట్లు ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ తెలిపారు అయన తెలిపిన వివరాలు ప్రకారం మృతు రాలు అప్పల కొండ ఉదయం తమ ఇంటి ముందు బట్టలు ఉతుకుతున్న సమయం లో ఈమె ఇంటికి దగ్గర లో ఈమె బావ చెట్టు నరకగా ఆ కొమ్మ అనుకోకుండా కరెంటు పోల్ పై పడటం తో ఆ దాటికి అప్పల కొండ దగ్గర లో గల కరెంటు పోల్ విరిగి పోయి ఆమె పై పడటం తో తలకు గాయం అవడం తో ఆమెని అంబులెన్సు లో ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకొని వెళ్లగా వైద్యులు ఆమె ని పరీక్షించి మృతి చెంది నట్లు తెలిపారు అని మృతుడు అప్పల కొండ కుమారుడు అవాల ఎర్రి నాయుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అప్పల కొండ మృత దేహం పోస్ట్ మార్టం నిమిత్తం ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ మార్చురి లో భద్ర పరిచి నట్లు ఎస్ ఐ తెలిపారు ఆకస్మికంగా జరిగిన ప్రమాదం వలన ఒకరి ప్రాణం పోవడం తో గ్రామం లో విశాద ఛాయలు అలము కొన్నాయి



## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

మెరకముడిదాం, జనవరి 27, ప్రభాతవార్త

ఎంపీపీ స్కూల్ చినబంటుపల్లిలో ప్రధానోపాధ్యాయులు ఆల్తి రాంబాబు ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఆల్తి రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు మానసికోల్లాసం మెరుగుదలకు ఆటపాటలతో జరిపే ఈ కార్యక్రమం బహు చక్కగా ఉంటుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలు నిర్దేశించుటకు మార్గదర్శకత్వం వహించే ఉపాధ్యాయులు అందరూ కూడా తమ వంతు సహకారం విద్యార్థులకు అందించాలని కోరారు. ఎంటిఎస్-ఎస్ కబీర్ సత్య హరిచంద్ర నాటకంలో పద్యాలు ఆలపించారు తెలుగు ఉపాధ్యాయులు గోపాల్ చక్కనైన నృత్యాలు చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. గణిత ఉపాధ్యాయులు రఘునాథరాజు ఆంగ్ల ఉపాధ్యాయులు అప్పలనాయుడు జీవశాస్త్ర ఉపాధ్యాయని ప్రసన్నకుమారి తెలుగు ఉపాధ్యాయులు గోపాల్,ఎస్జీటీలు శ్రీదేవి, సూర్య కుమారి,గౌరీశ్వరరావు పాల్గొన్నారు.


## విజన్ దిక్సూచిగా పనిచేస్తుంది : డిపిఎం లక్ష్మ నాయుడు

గజపతినగరం, జనవరి 27, ప్రభాతవార్త



విజన్ ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని,మనం చేసే పనికి మార్గదర్శిగా నిలుస్తుందని డిపిఎం జె.లక్ష్మనాయుడు అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో విజన్ బిల్డింగ్ మూడవ మాడ్యూల్‌పై ఏపీఎం పి.నారాయణరావు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ విజన్ అనేది ప్రస్తుత, అలాగే భవిష్యత్ కార్యాచరణలను ఎంపిక చేసుకోవడానికి స్పష్టమైన మార్గదర్శిగా పని చేస్తుందని అన్నారు. సమాఖ్యలను అభివృద్ధి చేయడానికి, భవిష్యత్‌లో అనుకున్న లక్ష్యాలను సాధించాడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. ఏపీఎం పి.నారాయణ రావు, ఐబి ఎపియం వి. విశ్వేశ్వరరావు, శిక్షకులు అరుణ, శేషగిరిరావు పాల్గొన్నారు.

## పైడిమారమ్మ అమ్మవారిని సందర్శించిన మాజీ కేంద్రమంత్రి కిషోర్ చంద్రదేవ్



కురుపాం, జనవరి 27ప్రభాతవార్త

కురుపాం గ్రామ దేవత శ్రీ పైడిమారమ్మ అమ్మ వారిని కేంద్ర మాజీ మంత్రి వైరిచర్ల కిషోర్ చంద్ర దేవ్ మంగళవారం సందర్శించారు. అనంతరం నూతన ఆలయ నిర్మాణంను, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు ఆకుల జగదీశ్వరరావు పాఠశాల అభివృద్ధి, పలువురు దాతలు అందజేస్తున్న విరాళాలలను వివరించారు. వడ్డి శ్రీనివాస రావు, కన్న, మూర్తి, బిఎల్ ప్రకాష్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, అనువంశిక సేవకులు బూరుబు నారాయణ రావు,గ్రామస్తులు కొత్త కోట సురేష్, చంద్రశేఖర్, రమణమూర్తి, జగధీష్, ప్రకాష్, శ్రీనివాస్, శ్రీనివాస్, అప్పలనాయుడు, బుజ్జి, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

గజపతినగరం, జనవరి 27, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో అన్ని ఉన్నత పాఠశాల లో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థిని, విద్యార్థులు పలు సాంస్కృతిక, సినిమా పాటలకు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థినిల కేరింతల నడుమ వార్షికోత్సవం వేడుకలు సందడిగా సాగాయి. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థినిలు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఏ విధంగా పరీక్షలకు సన్నిద్ధం కావాలో ఉపాధ్యాయులు సబ్జెక్టులు వారీగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సర్కిల్ ఇన్స్పెక్టర్గా "జిఏవి రమణ"



గజపతినగరం, జనవరి 27,ప్రభాతవార్త

స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.ఏ.వి రమణ జిల్లా ఉత్తమ సర్కిల్ ఇన్స్పెక్టర్గా అవార్డు అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా విజయనగరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి చేతుల మీదుగా సిఐ రమణ ఈ అవార్డుతో పాటు ప్రశంస పత్రం అందుకున్నారు. గజపతినగరం సర్కిల్ పరిధిలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఈ అవార్డుకు సిఐ రమణను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## జాతరను పర్యవేక్షించిన ఎస్పీ

మక్కువ జనవరి 27 ప్రభాతవార్త



సంబర పోలమాంబ జాతర ను చదురు గుడి వద్ద ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద మన్యం జిల్లా ఎస్పీఎన్ వి మాధవరెడ్డి, ఏఎస్ పి మనీషా రెడ్డిలు పర్యవేక్షించారు. జాతర మొత్తం ఐదు డ్రోన్ కెమెరాలతో చిత్రీకరిస్తున్నామని నిరంతరం లైవ్ డ్రోన్ కెమెరా ద్వారా సినిమాను భక్తులను పర్యవేక్షిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఒక్క పార్వతీపురం నుండి కాకుండా విజయనగరం అనకాపల్లి జిల్లాల నుండి సుమారు 1000 మంది పోలీస్ శాఖలో అన్ని విభాగాల పోలీసు సిబ్బంది పటిష్ట బందోబస్తు ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహిస్తున్నామన్నారు. మధ్యాహ్నం 2:30కు మొదలవ్వాల్సిన సినిమాను ఆలయ గ్రామస్తుల వలనే సాయంత్రం నాలుగున్నర వరకు ప్రారంభం కాలేదని అయినా 6:30కు ముగుస్తుందన్నారు.

## ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రం

రామభద్రపురం,జనవరి 27 ప్రభాతవార్త



77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రెవిన్యూ శాఖలో ఉత్తమ అధికారిగా స్థానిక మండల తహశీల్దార్ అజూరఫీజాన్ జిల్లా కలెక్టర్ యమ్ రామసుందరరెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యస్పీ ఏఆర్ దామోదర్, సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి తదితరులు పాల్గొన్నారు.ఉత్తమ అధికారిగా ఎంపికైన తహశీల్దార్ అజూరఫీజాన్ ను రెవిన్యూ సిబ్బంది, మండల స్థాయి అధికారులు,పలువురు ప్రజా ప్రతినిధులు తమ అభినందనలు తెలిపారు.

## సంబరాన్ని పర్యవేక్షించిన కలెక్టర్

మక్కువ జనవరి 27 ప్రభాతవార్త



సంబర పోలమాంబ జాతర ను పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, జెసి యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్లు ఆర్ వైశాలి, స్వప్నిల్ పవార్‌లు జాతర సినిమాను సంబరాన్ని మొత్తం వీక్షించారు. అనంతరం స్వయంగా అధికారులంతా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు కు అనుసంధానం చోటు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టామన్నారు.

## సీఎం చంద్రబాబు డిసిఎం పవన్‌కు రేగు మహేశ్ లేఖ

### కొఠియా భూభాగాన్ని కాపాడాలంటూ విజ్ఞప్తి

సాలూరు జనవరి 27 ప్రభాతవార్త



ఆంధ్రా ఒడిశా రాష్ట్రాల మధ్య దశాబ్దాల కాలంగా వివాదస్పదంగా ఉన్న కొఠియా గ్రామాల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం స్పం దించాలని, ఒడిశాపై సుప్రీం కోర్టులో ధిక్కారణ కేసు వెయ్యాలని కోరుతూ పట్టణ జనసేన పార్టీ నాయకులు అడ్వకేట్ రేగు మహేశ్వర రావు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు లేఖ రాసారు. ఆ వివరాలు మంగళవారం స్థానిక విలేకరులకు తెలిజేస్తూ ప్రస్తుతం కొఠియా గ్రామాల ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఒడిశా ప్రభుత్వం చేస్తున్న పనులను, ఏపీ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విమర్శించారు. ఈ వివాదం సుప్రీంకోర్టులో ఉండగా కోర్టువారు స్టేటస్కో విధించారన్నారు. ఒడిశా అధికారులు దూకుడును ప్రదర్శిస్తూ ఏపీ అధికా రులను తరచూ అడ్డుకుంటున్నారన్నారు. దీనిపై శ్రద్ధ వహించాలని సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని గిరిజనులు వ్యతిరేకిస్తున్నందున కూటమి సర్కార్ ఒడిశా ప్రభుత్వంతో మాట్లాడి పనులు జరగకుండా చూడాలని క్లారిటీ ఇచ్చారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25



## పేదలకు పండ్లు పంపిణి

దత్తిరాజేరు, జనవరి 27, ప్రభాతవార్త

మండలంలోని గడసాం గ్రామానికి చెందిన నేతేటి రామచంద్రరావు పుట్టిన రోజు సందర్భంగా అనాధాశ్రమంలో ఉన్న 30 మంది వృద్ధులకు భోజనాలు పెట్టానన్నారు రోడ్డుమీద ఆకులతో తిరుగుతున్న పదిమందికి భోజనం ప్యాకెట్లు అందజేశాన న్నారు. హాస్పిటల్లో ఉన్న రోగులకు నాలుగు రకాలైన పండ్లను పంపిణీ చేశామ న్నారు. పేదవారి ఆకలి తీర్చడం వల్ల నా పుట్టినరోజున నాకు ఎంతో సంతోషం కలిగిందన్నారు నా వెంట యువత పాల్గొన్నారు.

## చిన్న శంబర పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్..

పార్వతీపురం, జనవరి 27, ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం మరుపెంట గ్రామంలో వెలసిన శ్రీ చిన్న శంబర పోలమాంబ అమ్మవారిని నియోజకవర్గ నాయకులతో కలిసి మంగళవారం ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి దర్శించుకు న్నారు. ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, శాంతి సమృద్ధులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శంబర పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



పార్వతీపురం, జనవరి 27, ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు నియోజకవర్గం మక్కువ మండలంలోని శంబర గ్రామంలో వెలసిన గిరిజనుల కొంగుబంగారం, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ శంబర పోలమాంబ అమ్మవారిని మంగళవారం ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి దర్శించుకున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల కూటమి నాయకులతో కలిసి అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి తీసుకువచ్చిన సారెను ఎమ్మెల్యే శంబర పోలమాంబ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, సమృద్ధిగా ఉండాలని ఎమ్మెల్యే ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పోలీసుల తీరుపై మండిపడిన వాహనచోదకులు

వేపాడ, జనవరి 27, ప్రభాతవార్త



మండలంలోని బల్లంకి మరిడిమాంబ జాతర రెండో రోజైన మంగళవారం సాయంత్రం వాహన చోధకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతూ పోలీసుల పనితీరుపై మండిపడ్డారు. ఉత్తరాంధ్ర జిల్లాలలో ప్రసిద్ధిగాంచిన బల్లంకి మరిడిమాంబ జాతర మూడు రోజులపాటు జరుగుతుంది. మొదటిరోజు వేలాది మంది భక్తులు హాజరు కావడంతో జాతర నుండి తిరిగి వెళ్లడానికి పోలీసులు ట్రాఫిక్ నియంత్రణలో విఫలం కావడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగిందని పలు గ్రామాల ప్రజలు, భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రెండో రోజు కూడా జాతరకు ప్రజలు హాజరు తగ్గినప్పటికీ పోలీసులు అది పట్టించుకోకుండా, మొదటి రోజు కన్నా ఎక్కువగా హడావుడి చేసి ద్విచక్ర వాహనాలను కూడా వెళ్ళనీయకుండా అడ్డుకోవడంతో మరిన్ని ఇబ్బందులు గురయ్యామని పలు గ్రామాల వాహన చోధకులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా జాతర లోకి వెళ్లకుండా ఆర్ అండ్ బి రహదారి మీదుగా బానాది, ఎం సింగవరం, వేపాడ, గ్రామాలకు వెళుతున్న వాహన చోదకులను కూడా పోలీసులు అడ్డుకోవడం పట్ల ఆయా గ్రామాల ప్రజలందరూ అగ్రహాన్ని వ్యక్తం చేశారు. వలంపూడి ఎస్సై ఎస్ సుదర్శన్ అక్కడ ఉన్నప్పటికీ ఆయా గ్రామాల వారి పట్ల అవగాహన లేనట్లుగా వ్యవహరించడం పై మరింత మండిపడ్డారు. జాతరకు సుమారు కిలోమీటర్ దూరంలో ఆటోలు కార్లు వంటి వాహనాలతో పాటుగా ద్విచక్ర వాహనాలను కూడా నిలిపివేయడం పోలీసుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా మారిందన్నారు. జాతరలో రద్దీ లేనప్పుడు ట్రాఫిక్ నిబంధనలు సడలించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని,ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి మూడో రోజైన వాహనాల రాకపోకలకు ఇబ్బంది జరగకుండా చూడాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## తెర్లాంలో దొంగతనం

తెర్లాం జనవరి 27 (ప్రభాతవార్త)



తెర్లాం మండలం కేంద్రంలో జరిగిన ఇంటి దొంగతనం కలకలం రేపింది. స్థానికంగా నివసిస్తున్న కందులు పైడిరాజు ఈ నెల 25వ తేదీన కుటుంబంతో కలిసి వేరే గ్రామానికి వెళ్లారు. ఈ అవకాశాన్ని గమనించిన గుర్తుతెలియని దొంగలు ఇంట్లోకి చొరబడ్డారు. కిటికీ వద్ద ఉన్న గ్రిల్‌ను తొలగించి ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు బీరువాలో భద్రపరిచిన రూ.50,000 నగదును అపహరించారు. ఇంటి యజమాని తిరిగి వచ్చి దొంగతనం జరిగినట్లు గుర్తించి వెంటనే తెర్లాం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎస్సై సాగర్ బాబు తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. చుట్టుపక్కల నివసిస్తున్న వారిని విచారించారుఅని పోలీసులు తెలిపారు. దొంగలను త్వరలోనే గుర్తించి పట్టుకుంటామని ఎస్సై సాగర్ బాబు వెల్లడించారు.

## విద్యార్థులు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య నభ్యసించాలి

### తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయ డీన్ డాక్టర్ వైకుంఠ రావు

గరివిడి జనవరి,27 ప్రభాతవార్త



విద్యార్థులు విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యా బ్యాసం చేసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయం డీన్ (స్టూడెంట్స్ ఎఫైర్స్) డా. వి.వైకుంఠ రావు విద్యార్థి లోకానికి ఉద్బోధించారు. గరివిడి పశువైద్య కళాశాల మూడవ వార్షికోత్సవ వేడుకలు కళాశా లలో ఘనంగా జరిగాయి. కళాశాల అసోసి యేట్ డీన్ డాక్టర్ మక్కేన శ్రీను అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో రఘు ఇంజినీరింగ్ కళాశాల డీన్ డాక్టర్ పాలడుగు సతీష్ రామ చౌదరి, యనస్తీషియాలజిస్ట్, రచయిత డాక్టర్ కొచ్చర్లకోట జగదీష్, డాక్టర్ వై.అంబేద్కర్, డా.జ్యోతిశ్రీ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించారు. విద్యార్థులు తమ హావభావాలతో ప్రద ర్శించే నృత్య రూపకాలు సభికులను మంత్ర ముగ్ధులను చేశాయి. విద్యార్థులు ఆలాపించే గీతాలు శ్రోతలను తన్మయత్వ పరిచాయి. 2024-25 విద్యా సంవత్సరానికి టాపర్లుగా నిలిచిన ఈ.జ్ఞాన సంధ్యారాణి, జి.రాధిక, జె.వేవిన శ్రీ, బి.సుధాకర రెడ్డి,ఆర్.హర్షిత,లకు సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు. అలాగే ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన ఎం.ప్రణీతకు జ్ఞాపికతో సత్కరించారు.

## బీసీల రాజ్యాధికారమే బీసీవై పార్టీ ధ్యేయం

### శ్రీ గంగాదేవి తల్లీ జాతరకు విచ్చేసిన బోడే రామచంద్ర యాదవ్ -భారత చైతన్య యువజన పార్టీ జెండా ఆవిష్కరణ -బిసివై పార్టీ తీర్థం పుచ్చుకున్న సింగవరం గ్రామస్థులు

కసింకోట, జనవరి 27, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, కశింకోట మండలం సింగవరం గ్రామ శ్రీ శ్రీ గంగాదేవి అమ్మవారి జాతరకు భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపకులు బోడే రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. సింగవరం గ్రామ కమిటీ చైర్మన్ కిల్లాడి నానిబాబు ఆధ్వర్యంలో తాళ్లపాలెం నర్సీపట్నం మార్గంలో ప్రధాన రహదారిపై ఉన్న గంగాదేవి అమ్మవారి దేవాలయం కు గ్రామస్థులు రామచంద్ర యాదవ్ ను తీసుకువెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. పూజా కార్యక్రమం అనంతరం సింగవరం గ్రామానికి ఊరేగింపుగా తీసుకువెళ్లి ఆయనకు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో భారత్ చైతన్య యువజన పార్టీ జెండా ఆవిష్కరించిన రామచంద్రరావు యాదవ్ సింగవరం గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలను, నిర్మాణం లో ఆగిపోయిన దేవాలయాన్ని రామచంద్ర యాదవ్ పరిశీలించారు. గ్రామ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులంతా ఒక మాటగా బీసీవై పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రామచంద్ర యాదవ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రామచంద్ర యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ బీసీల రాజ్యం తన ధ్యేయం అన్నారు. బీసీలను అణగదొక్కడమే ప్రస్తుత ప్రధాన పార్టీలైన రెండు పార్టీల తీరు అన్నారు.. బీసీ ల యైక్యతకు నడుము కట్టవలసిన పరిస్థితి నేడు ఉందన్నారు. మీ నాయకత్వం కేవలం యాదవ వర్గానికే అన్న మాట వినిపిస్తుందన్న విలేకరుల ప్రశ్నకు బదులిస్తూ.. తను కేవలం యాదవ వర్గానికి మాత్రమే నాయకత్వం వహించటం లేదని నేను బీసీల ఐక్యతకు, బీసీల రాజ్యం కోసమే పోరాడుతున్నాను అన్నారు. ఈ జిల్లాలో ఉన్న ప్రధాన, షుగర్ ఫ్యాక్టరీ ఎన్నో ఏళ్లుగా మూతపడిందని, దీనివలన చెరుకు రైతులకు నష్టం జరిగిందని ఇక్కడ ప్రజా ప్రతినిధులు షుగర్ ఫ్యాక్టరీని తెరిపించలేకపోయారని విమర్శించారు. అలాగే అక్రమంగా మైనింగ్ కాలేజీకి పోతున్నారని అన్నారు. అన్ని శాఖల మంత్రి, ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నేతృత్వంలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందన్నారు.దానికి ప్రత్యేక నిదర్శనం సింగవరం ప్రభుత్వ పాఠశాల నిదర్శనం అన్నారు. నెల రోజుల్లో పాఠశాల భవనాన్ని పునర్ నిర్మించకపోతే తానే పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేస్తా అన్నారు. భారత చైతన్య యోజన పార్టీని గ్రామస్థాయి నుండి బలోపతం చేయడానికి కమిటీలు వేస్తానని ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ చెప్పారు. బీసీవై పార్టీకి అన్ని వర్గాలు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. సింగవరం పంచాయతీ విభజనకు బిసివై పార్టీ మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ మహాసభ అధ్యక్షుడు కోన గురవయ్య యాదవ్, బర్ల శ్రీనివాసరావు, పల్లా సతీష్, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ కొండ్ర శ్రీనివాసరావు, గారలోవరాజు, కిల్లాడ సత్తిబాబు, గార తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కన్నుల పండుగ ఫేర్వెల్ డే




ఎస్ రాయవరం జనవరి 27 ప్రభాతవార్త

ధర్మవరం అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఫేర్వెల్ డే, వీడ్కోలు మంగళవారం కన్నుల పండుగ జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా ప్రశాంతి మాట్లాడుతూ విద్యార్థులు గురువులు చెప్పే విద్యతోపాటు వినయాన్ని నేర్చుకోవాలని నేటి బాలలే రేపటి పౌరులుగాసమాజంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని పదవ తరగతి అనేది విద్యార్థులకు మొదటి మెట్టని జీవితంలో అత్యంత కీలకమైన మలుపు అని రాబోయే పదవ తరగతిపబ్లిక్ పరీక్షల్లో ప్రతి ఒక్కరు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు కనువిందు చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఐడెంటి కార్డులు పంపిణీ

(ఎస్ రాయవరం జనవరి 27 ప్రభాతవార్త)



ఎస్ రాయవరం జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు మంగళవారం విశాఖపట్నం జిల్లా వడ్లపూడి గ్రామం మానవత్వ సేవా చారిటబుల్ ట్రస్ట్ వారు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఐడెంటి కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి ఎం అప్పలరాజు.ఏ రాజేశ్వరరావు.రమణరాజు. డివి రావు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీసం ప్రసాదు. ఉపాధ్యాయులు సాదిక్. రామునాయుడు సత్యవతి. హేమావతి ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రస్తుత పరిస్థితులు గమనించి మార్కెట్ విలువలు పెంచండి

( నక్కపల్లి/ అడ్డరోడ్డు, ప్రభాతవార్త)



కొద్ది రోజుల్లో భూములు రిజిస్ట్రేషన్‌కి సంబంధించి పెంచునున్న మార్కెట్ విలువలకు రివిజన్, వాస్తవ విలువలను పరిగణలోకి తీసుకొని పెంచవలసిందిగా నక్కపల్లి సబ్ రిజిస్టార్ కు మంగళవారం పేట నియోజకవర్గ పరిధిలో ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు చిక్కాల శ్రీనివాసరావు,దనిశెట్టి తిరుమలేశ్వరావు సబ్ రిజిస్టర్ చెన్న నరసింహమూర్తికి వినతిపత్రం అందజేశారు. పాయకరావుపేట లోని అన్ని లేఔట్‌లో విలువలను ఒకే మాదిరిగా ఉంచారని వాస్తవానికి సర్వేనెంబర్ 58,88,54 తదితర బైపాస్ రోడ్ లోని ఉన్న స్థలాల మార్కెట్ విలువలు వాస్తవ ధర 2500నుంచి 3000 ఉండగా గత రివిజన్లోని ఎనిమిది వేలకు పెంచారని, మరలా పెంపు అనుమానం అయితే రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి సామాన్యులకు ఇబ్బంది కలుగుతున్నదని, ఈ మేరకు వాస్తు విలువలను సేకరించి ఆ మాదిరిగానే మార్కెట్ విలువలు పెంపు చేయాలని వీలైతే తగ్గించడానికి ప్రయత్నించాలని కలిసిన సందర్భంలో కోరారు.

## టిడిపి శిక్షణ తరగతులకు హాజరైన అనకాపల్లి జిల్లా పార్లమెంటరీ కమిటీ సభ్యులు

ఎలమంచిలి, జనవరి 27, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శిక్షణా తరగతులకు అనకాపల్లి జిల్లా పార్లమెంటరీ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులు ప్రాంతంలో అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతయ్య బాబు ఎలమంచిలి ప్రాంతానికి చెందిన టిడిపి జిల్లా పార్లమెంటరీ అధికార ప్రతినిధి దాడి రమేష్, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కొటారు సాంబశివరావు, ఇత్తంశెట్టి రాజు, శివ ప్రసాద్ రావు పాల్గొన్నారు.

## డ్యాన్స్ లతో అదరగొట్టారు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని పెదబోదుగల్లం హైస్కూల్‌లో మంగళవారం పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హెచ్.ఎమ్. ఎస్.జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ షేక్ ఫాతిమున్నీషా బేగం హాజరయ్యారు. ముందుగా పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నకారణంగా విద్యార్థులను ఉద్దేశించి పలు సూచనలను,ఆశీస్సులను అందించారు. పాఠశాల ప్రగతి నివేదికను హెచ్.ఎమ్.జయశ్రీ వివరించారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురు తల్లిదండ్రులను,గ్రామప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మదీనా,ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫాల్గుణరావు,ఎ.వి.ఎల్.ఎన్.కుమారి,వి.పద్మావతి, శ్రీదేవి,రమేష్ బాబు, నాగేశ్వరరావు ఫాల్గొన్నారు.

## పునరావాసం కల్పించకుండా బుల్డోజర్లతో నివాసాల కూల్చివేత అన్యాయం : సిపిఎం

(రాంబిల్లి జనవరి 27 ప్రభాతవార్త)



రాంబిల్లి మండలం కృష్ణం పాలెం గ్రామంలో నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వ యంత్రాంగం ఇళ్లను కూల్చడం అన్యాయమని సిపిఎం మండల కార్యదర్శి జి. దేవుడు నాయుడు అన్నారు. ప్రత్యేక ఆర్థిక మండలి (ఎస్ఇజెడ్) నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం చందక రామకృష్ణ అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది, ఈ సమావేశంలో పాల్గొన్న దేవుడునాయుడు మాట్లాడుతూ భూములు ఇచ్చిన కృష్ణం పాలెం నిర్వాసితులకు 18 ఏళ్లుగా తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఆరోపించారు, పరిశ్రమలు వస్తే అభివృద్ధి జరుగుతుందని నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు రావటంతో పాటు మెరుగైన పునరావాసం కల్పిస్తామని అధికార యంత్రాంగం చెప్పి నిర్వాసితులను మోసగించిందని ఆయన మండిపడ్డారు, అర్హులను పునరావసానికి గుర్తించకుండా పోలీస్ బలగాలతో రెవెన్యూ యంత్రాంగం నిర్వాసితుల ఇళ్లను జెసిబి లతో బుల్డోజర్లతో కూల్చేందుకు ప్రయత్నించడం అన్యాయమని అన్నారు, నిర్వాసితులందరికీ పునరావాసం కల్పించి వారికి కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు చేసిన తర్వాత ఇక్కడి నుంచి తరలించాలని లేనిపక్షంలో నిర్వాసితులందరినీ సమీకరించి రాబోయే కాలంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు, నిర్వాసితులకు అన్యాయం తలపెడుతూ పరిశ్రమలకు పెద్దపీట వేయడం దుర్మార్గమని దుయ్యబట్టారు, నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పునరావాస కాలనీ నిర్మించాలని డిమాండ్ చేశారు, నివాసాలు కోల్పోయిన అర్హులైన కుటుంబాలను పునరావాసానికి గుర్తించాలని కోరారు, ఈ సమావేశంలో సిపిఎం నాయకులు వై.రాము, సిహెచ్. శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఎం శ్రీనివాస్‌కు ఘన సత్కారం

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్న వెలుగు ఏపీఎం శ్రీనివాసరావును మంగళవారం ద్వాక్రా సంఘాల మహిళలు ఉద్యోగులు సత్కరించారు. సత్కరించిన వారిలో మండల సమాఖ్య అధ్యక్షులు అనంత లక్ష్మి ,తేజ, నాగలక్ష్మి, సీసీలు రాజు, కోటేశ్వర రావు, ప్రసాద్, సన్యాసిరావు, దీవెనమ్మ , గీత, శ్రీను ,లిఖిత పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో భయభ్రాంతులకు గురిచేసిన నాగుపాము



కసింకోట ,జనవరి 27, ప్రభాతవార్త;

కసింకోట ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో కి మంగళవారం నాగుపాము చొరబడి భయభ్రాంతులకు గురి చేసింది. సిబ్బంది అలజడి విని విద్యుత్ మీటర్లోకి దూరినక్కింది. ఇది గమనించిన వసతి గృహ సంక్షేమ అధికారి నిర్మల, సిబ్బంది అప్రమత్తమయ్యారు. కసింకోట సత్యా నగర్ ప్రాంతానికి చెందిన వద్దాది ఆనంద్ సాయంతో పాముని హత మార్చారు. ఎవరికి ఏమి కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## నేడు గూడుపమ్మ ఆలయ వార్షికోత్సవం..పూర్తయిన ఏర్పాట్లు!



(నక్కపల్లి రూరల్ ,ప్రభాతవార్త)

మండలంలోని రేబాక గ్రామంలో మెరక గ్రామాల ప్రజల ఆరాధ్యదేవతైన గూడుపమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరుగుతుంది. ఇందుకు సంబంధించి ఆలయ ధర్మకర్త, పెద్దల ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు. కొత్తగా పలు ఉపాలయాలు, దేవతా విగ్రహాలతో విశా లమైన స్థలంలో పునర్నిర్మించిన అమ్మవారి ఆలయాన్ని 2025 మాఘమాసం దశమి రోజున ప్రారంభించారు. ఈ నూతన ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని బుధవారం జరుగుతుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వర కూ భక్తుల దర్శనాలతో ఆలయం కిక్కిరిసిపోతుంది. మధ్యాహ్నం వేలాది మంది భక్తులకు శ్రీప్రకాష్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. గూడుపమ్మతల్లి ఆలయాన్ని పూలమాలలతో సుందరంగా ముస్తాబు చేశారు. సాయంత్రం నుంచి రాత్రి వరకూ పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగు తాయని శ్రీహరి రాజు చెప్పారు.

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మెరైన్ పోలీసులు

(రాంబిల్లి జనవరి 27 ప్రభాతవార్త)



రాంబిల్లి మండలం కొత్తపట్నం గ్రామ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు, విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా చదువుపైనే దృష్టి సారించాలని పూడిమడక మెరైన్ సీఐ ఎస్. సింహాద్రి నాయుడు కోరారు, మత్తు పదార్థాల వల్ల జరుగుతున్న అనర్థాలను, నష్టాలను, వివరిస్తూ వాటి జోలికి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు, ఎవరైనా మత్తు పదార్థాలను తీసుకున్న, విక్రయించిన, కొనుగోలు చేసిన తమకు సమాచారం ఇవ్వాలని కోరారు, అలాగే టోల్ ఫ్రీ నెంబర్ 1093 కు కూడా సమాచారం ఇవ్వవచ్చని సీఐ చెప్పారు, ఈ కార్యక్రమంలో మెరైన్ ఎస్ఐ బి.హెచ్.వి. ఎస్.ఎన్. రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ. శ్రీధర్ రెడ్డి, ఇంటిలిజెన్స్ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎలక్ట్రీషియన్ 7వ వార్షికోత్సవం

(ఎస్ రాయవరం, జనవరి 27 ప్రభాతవార్త)




మండలంలోని అడ్డరోడ్డు గ్రామంలో మంగళవారం ఉదయం ప్రైవేట్ ఎలక్ట్రిషన్ల ఏడవ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా సంఘం అధ్యక్షులు దారబోయిన గణేష్ ఆధ్వర్యంలో విద్యుత్ బల్బును కనుగొన్న థామస్ అల్వా ఎడిషన్, నికోలా టెస్లా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎలక్ట్రీషియన్ల యూనియన్ జెండా ఆవిష్కరణ చేసారు.కేకును కట్ చేసి అందరికి పంచారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త యస్ వి యస్ సారథి మాట్లాడుతూ.. ఎలక్ట్రిషన్ అందరు సంఘంగా ఏర్పడి వారి సమస్యలు పరిష్కారం కోసం పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. సభ్యులంతా ఐక్యమత్యంతో వుండి అందరికి ఆదర్శప్రాయంగా ఉండాలని సూచించారు. సీనియర్ ఎలక్ట్రీషియన్, పాత్రికేయులు ముత్తా గోవిందరావు మాట్లాడుతూ.. ఎలక్ట్రీషియన్లు ఒక సంఘంగా ఏర్పడడం అభినందనీయం అన్నారు. మీ సమస్యల పరిష్కారంలో ఏమైనా సహాయ సహకారం కావలితే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. నాగంబోయిన శేషు మాట్లాడుతూ గ్రామాల్లో ఎలక్ట్రీషియన్ పాత్ర చాలా కీలకమన్నారు. ప్రతి కుటుంబానికి ఎలక్ట్రీషియన్ అవసరం ఉందని, వారి అవసరాలను తీర్చాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్వాడి సంఘం అధ్యక్షులు సీతారామ్, ఎలక్ట్రీషియన్ షాప్ యజమానులు దంగేటి నానాజీ, నాగంబోయిన శేషు, నక్కపల్లి మండలం ఎలక్ట్రీషియన్ సంఘం అధ్యక్షులు తుమ్మల శ్యామ్ కుమార్, రాష్ట్ర కమిటీ మెంబర్ కొల్లాటి సాయి, యస్ రాయవరం మండలం ఎలక్ట్రీషియన్ సంఘం సభ్యులు పి సత్తిబాబు, యస్ కె ఏసోబు, పి మాధవ, రాజారావు, గోవింద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై పోలీసులు నిఘా భారీగా పట్టుబడుతున్న మద్యం !

### నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)



మండలంలోని వివిధ గ్రామాల్లో నిబంధనలను అతిక్రమించి గుట్టు చప్పుడు కాకుండా పక్క దారిన మద్యం విక్రయిస్తున్న వారి పైన నక్కపల్లి పోలీసులు పూర్తిస్థాయిలో నిఘా పెంచారు. సీఐ జూరెడ్డి మురళి ఆధ్వర్యంలో గ్రామాల్లో పాన్ షాపుల్లోని జాతీయ రహదారి ఆనుకొని ఉన్న ఉన్న హోటల్స్ లోని దాడులు పెంచారు. ఇటీవల చిన్న దొడ్డి గళ్ళు, చందనాడ గ్రామాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలను స్వాధీన పరుచుకున్న విషయం తెలిసినదే.! ఈ విధంగా ప్రతిరోజు దాడులు నిర్వహిస్తూ గ్రామాలపై నిఘా పెంచారు. సిఐ జూరెడ్డి మురళికి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో సమాచారం అందజేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. నిబంధనలను అతిక్రమించి ఏ ఒక్కరు వ్యవహరించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై లు సన్నీ బాబు, సాహిబా అంజుమ్ లు కలిసి తన సిబ్బందితో నిరంతరం దాడులు నిర్వహిస్తారని చెప్పారు. మండలంలోని చందనాడ గ్రామానికి చెందిన మేడిశెట్టి అప్పలరాజు షాపు వద్ద 91 మద్యం సీసాలు, 12 బీరు సీసాలు పట్టుకున్నట్లు వీటి విలువ సుమారు లక్ష రూపాయలు వరకు ఉంటుందని సన్నిబాబు చెబుతూ చిన్న దొడ్డి గళ్ళు గ్రామంలో పెద్ద ఎత్తున అక్రమంగా నిల్వ ఉన్న మద్యం స్వాధీనం తీసుకున్నామని ఈ మేరకు చెప్పారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న అప్పలరాజు పై కేసు నమోదు చేసి అరెస్ట్ రిమాండ్ కు తరలించామని తెలిపారు. గ్రామాల రహదారి ప్రధాన జంక్షన్ వద్ద నిరంతరం వాహనాలు తనిఖీ ఉంటుందని చెప్పారు.

## క్రమ శిక్షణతో విద్యాభ్యాసన చేస్తే మంచి భవిష్యత్తు

ఆనందపురం, జనవరి 27, ప్రభాతవార్త:



క్రమ శిక్షణతో కూడిన విద్యనభ్యసించిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి గంగరాజు చెప్పారు. ఆనందపురం హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం హెచ్ ఎం కామేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ విద్యతో పాటు పెద్దల పట్ల గౌరవం కలిగిఉండి సమాజ సేవలో ముందుండాలని చెప్పారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని వాటి సాధనకు నిరంతరం శ్రమించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల్లో సబ్జెక్టుల వారీగా వందకి వంద మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తామని పలువురు ఉపాధ్యాయులు ప్రకటించారు. ఫిజిక్స్‌లో వందకు వంద మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి రూ. 5వేలు నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో, వేములవలస పిఏసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, టిడిపి వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొట్యాడ రెడ్డి బాబు, జై జవాన్ ఫౌండర్ కుప్ప రాజశేఖర్, కొట్యాడ సత్యమూర్తి, చందక సూరిబాబు, బమ్మిడి తారక్, నాని, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## రాజమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాబు శ్రీ జన్మదిన వేడుక కార్యక్రమం



పాయకరావుపేట జనవరి 27 ప్రభాతవార్త:

పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుదేవులు ఆంగ్ల శత అవధాని వేద పండితులు శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి ,శిష్యులు శ్రీ బాబా శ్రీ జన్మదిన వేడుక సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు అమృత వ్యాఖ్యలతో విద్యార్థులు చక్కటి మార్గాన్ని అనుసరించేలా దిశా నిర్దేశం చేసి విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షలు రాయడానికి పరీక్షకిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన ఉపాధ్యాయులుసుందర రావు, సహచర ఉపాధ్యాయులు,గ్రామ యువత డైనమిక్ అసోసియేషన్ దాసరి అప్పారావు, దేవరపు అర్జున్, దాసరి గణేష్ కృష్ణ,నాగేశ్వరరావు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సత్కరించారు విద్యార్థులు అందరూ బాబుశ్రీ కి పాదాభివందనం చేసి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



( ఎస్.రాయవరం, ప్రభాతవార్త)

ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డు రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం ఆర్డిఓ వివి రమణ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రమేష్ బాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసలు అందుకున్న మండల స్థాయి అధికారులు









నక్కపల్లి, ప్రభాతవార్త

విధి నిర్వహణలో మండలంలోని వివిధ శాఖలో అంకితభావంతో పనిచేసిన పలువురు అధికారులు, ఉద్యోగులకు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అనకాపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ల చేతుల మీదుగా ఉత్తమ పుష్కరాలు అందుకున్నారు. ఊహించిన విధంగా నక్కపల్లి మండలం నుంచి అత్యధికంగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు. మండలం నుంచి ఉత్తమ ప్రశంసా పత్రాలు అందుకున్న సీఐ జూరెడ్డి మురళి, ఎస్సైలు సన్నిబాబు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు, వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ తో పాటు దుర్గా శంకర్ ,సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి సీనియర్ అసిస్టెంట్ షేక్ సిలార్, సివిల్ సప్లై గోడౌన్ ఇంచార్జ్ శ్రీపాదప్రసాద్, పలువురు అందుకున్నారు . వీరందరికీ అవార్డులు రావడం పట్ల సాటి ఉద్యోగులు పలువురు రాజకీయ నాయకులు, సంతోషం వ్యక్తం చేశారు.

## జనవాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న "బోడపాటి"



(నక్కపల్లి, ప్రభాతవార్త)

రాష్ట్రం నలుమూలల నుంచి వివిధ సమస్యలతో సతమతమవుతున్న పలువురు మంగళగిరిలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయానికి పెద్ద ఎత్తున చేరుకుంటున్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జనవాణి లో పేర్లు నమోదు చేయించుకుని వారి సమస్యను అక్కడున్న నిర్వాహకులకు వివరిస్తూ ఫిర్యాదులు స్వీకరించే విభాగానికి చేరుకుంటున్నారు. మంగళవారం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పోలవరం శాసనసభ్యులు బాలరాజు, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ,రాష్ట్ర పార్టీ కార్యదర్శి బోడపాటి శివ దత్తు, జనసేన పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు కలసి వినత పత్రాలను స్వీకరించారు. సమస్యలతో వచ్చిన వారిని గౌరవంగా ఆహ్వానిస్తూ వారి సమస్యలను క్షుణ్ణంగా విని సంబంధిత అధికారులకు ఆ సమస్యను క్షణాల్లోనే చేరవేసేటట్లు ఈ జనవాణిలో ప్రయత్నాలు చేస్తున్నారు.

## ఈ గవర్నెన్స్ దరఖాస్తులు అంశం పైన శిక్షణ.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



సుస్థిరత అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ ఈ గవర్నెన్స్ దరఖాస్తులు అనే అంశం పైన మంగళవారం నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరం నందు మంగళవారం క్లస్టర్ స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు రెండు రోజులపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో బి.చైతన్య అధ్యక్షతన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈ శిక్షణకు సంబంధించిన పలు అంశాలపైన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు, జ్యోతి, పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్య - సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల వార్షికోత్సవం



(రాంబిల్లి జనవరి 27 ప్రభాతవార్త)

రాంబిల్లి మండలం, దిమిలి గ్రామంలో ఉన్న శ్రీ భాగవతుల సోమన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు, విద్యాశాఖ ఆదేశాలతో మండలంలో ఉన్న పలు ఉన్నత పాఠశాలలో మంగళవారం వార్షికోత్సవాలు ఉత్సాహభరితంగా జరిగాయి, ఆటపాటలతో విద్యార్థులు ఉత్సాహంగా అలరించారు, నృత్యప్రదర్శన, ఆటపోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు, విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు తీసుకుంటున్న చర్యలను ప్రధానోపాధ్యాయులు వివరించారు, రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి సతశాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు, ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కొట్టాపు. లోవరాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పి ఆర్ పి లు పాల్గొన్నారు.

## వారానికి ఐదు రోజులు పని దినం అమలు చేయాలి

### విశాఖలో బ్యాంకు ఉద్యోగులు--అధికారుల ధర్నా

విశాఖ, జనవరి 27 ప్రభాతవార్త)



యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ల (యూఎఫ్‌బీయూ) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన సమ్మెలో భాగంగా సోమవారం విశాఖపట్నం లో బ్యాంకు ఉద్యోగులు, అధికారులు భారీగా పాల్గొన్నారు. వారానికి ఐదు రోజులు పని దినాన్ని అమలు చేయాలన్న న్యాయసమ్మతమైన డిమాండ్?తో దేశవ్యాప్తంగా సుమారు 8 లక్షల మంది బ్యాంకు ఉద్యోగులు, అధికారులు సమ్మెకు దిగినట్లు యూనియన్ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బ్యాంకు ఉద్యోగులు, అధికారులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విశాఖ జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి జీఎస్ జే అచ్చుతారావు ప్రారంభించారు. ప్రారంభ ఉపన్యాసంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉద్యోగులు, అధికారులు, కార్మికుల న్యాయసమ్మతమైన చట్టబద్ధ హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం ద్వారా దేశ స్వాతంత్ర్యం నుంచి కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను దెబ్బతీస్తోందని ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కూడా అవహేళన చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపన్న వర్గాల ప్రయోజనాలకే పని చేస్తున్నాయని ఆయన అన్నారు. ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే ఉపసంహరించుకోకపోతే దీర్ఘకాలిక ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో యూఎఫ్?బీయూ కన్వీనర్ ఆర్. వసంతరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పడాల గోవింద, నెయ్యల నాగభూషణరావు, సత్యనారాయణతో పాటు పెద్ద సంఖ్యలో బ్యాంకు ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిమాండ్ నోటును అధికారులకు సమర్పించినట్లు నాయకులు తెలిపారు.